చకితచకితమ్ (యథా తథా)= సంభ్రమముగ,
దృష్ట+ఉత్సాహః (సన్) = సంరంభము గలవాడగుచు,
సరస-నిచులాత్ = తడిగల ప్రబ్బలి చెట్లుగల,
అస్మాత్ స్థానాత్ = ఈ స్థానము నుండి,
పథి = ఆకాశ మార్గమునందుగల,
దిఙ్నాగానామ్ = దిగ్గజములయొక్క,
స్థూల-హస్త+అవలేపాన్ = లావైన తొండపు విసురులను,
పరిహరన్ = తప్పించుకొనుచు,
ఉదఙ్ముఖః (సన్) = ఉత్తరాభిముఖుడవై,
ఖమ్ = ఆకాశమును గూర్చి,
ఉత్పత = పైకి పొమ్ము.

తాత్పర్యము:- ఓ మేఘుడా! వాయువు చిత్రకూటపర్వతశిఖరమును పెకలించి తీసికొని పోవుచున్నదా యేమి'అని మోము పైకెత్తిన, తెలియనివారగు సిద్ధకాన్తలచేత సంభ్రమముగ, సంరంభముగలవాడవై తడిగల ప్రబ్బలిచెట్లుగల ఈ స్థానమునుండి ఆకాశ మార్గము నందుగల దిగ్గజముల యొక్క లావైన తొండపు విసురులను తప్పించు కొనుచు, ఉత్తరాభి ముఖుడవై ఆకాశమును గూర్చి పైకి పొమ్ము.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

పవనః-(ప్ర.ఏ.), అద్రేః-(ష.ఏ.), శృఙ్గమ్-(ద్వి.ఏ.), హరతి-(క్రియ), కిమ్+స్విత్>

(అవ్యయద్వయ సంయోగము), ఇతి-(అవ్య.), ఉన్ముఖీభిః-(తృ.బ.), ముగ్ధ... నాభిః -(తృ.బ.), చకితచకితమ్-(క్రియావిశేషణము), దృష్టోత్సాహః-(ప్ర.ఏ.), సరస నిచులాత్-(పం.ఏ.), అస్మాత్ స్థానాత్-(పం.ఏ.), పథి-(స.ఏ.), దిఙ్నాగానామ్-(ష.బ.), స్థూల...లేపాన్-(ద్వి.బ.), పరిహరన్-(ప్ర.ఏ.), ఉదఙ్ముఖః-(ప్ర.ఏ.), ఖమ్-(ద్వి.ఏ.), ఉత్పత-(క్రియ).

2) సమాసములు:-

అ) ఉన్నతం ముఖం యాసాం తాః, ఉన్ముఖాః (బహువ్రీహిః), తాభిః ఉన్ముఖీభిః.

ఆ) సిద్ధానామ్ అంగనాః సిద్ధాఙ్గనాః (షష్ఠీతత్పురుషః), ముగ్ధాః చ తాః సిద్ధాఙ్గనాః (కర్మధారయః), ముగ్ధసిద్ధాఙ్గనాః తాభిః, ముగ్ధసిద్ధాఙ్గనాభిః.

ఇ) దృష్ట ఉత్సాహో యస్య సః, దృష్టోత్సాహః (బహువ్రీహిః).

ఈ) సరసా నిచులా యస్మింస్తత్, సరసనిచులమ్ (బహువ్రీహిః), తస్మాత్, సరసనిచులాత్

ఉ) దిశాం నాగాః, దిఙ్నాగాః, (ష.త.), తేషామ్, దిఙ్నాగానామ్.

ఊ) స్థూలాశ్చ తే హస్తాః, స్థూలహస్తాః, తేషాం అవలేపః, స్థూలహస్తావలేపః, తాన్ స్థూలహస్తావలేపాన్ (ష.త.)

ఋ) ఉదక్ ముఖం యస్య సః, ఉదఙ్ముఖః, (బహువ్రీహిః).

3) పాఠాంతరములు:- 1) హరతి > వహతి, 2) దృష్టోత్సాహః > దృష్టోచ్ఛ్రాయః, 3) హస్తావలేపాన్ > హస్తావలేహాత్.

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణములు-కావ్యప్రయోగములు:-

అ) **దిఙ్నాగానామ్ : సరసనిచులాత్.**

'మేఘదూతమహాకావ్యము' నకు 'ప్రదీపః' అనుపేర వ్యాఖ్యను అందించిన శ్రీ దక్షిణావర్తనాథుని నుండి (ప్రథమముగ) చేజారిన (నిచుల-దిఙ్నాగుల వ్యవహార) భావజాలము తరువాత కాలమున ఈ మహాకావ్యమునకు వ్యాఖ్యలందించిన కొందఱు వ్యాఖ్యానకారులను అంటుకొనినది. దానిని ప్రామాణికముగ స్వీకరింప దగదని రూఢిగ చెప్పదగును. ఏలయన, 'మహాకవి శ్రీకాళిదాసు అసామాన్యుడు, అద్వితీయుడు, సంస్కృతసాహిత్యమున అమరుడు. పరమమాహేశ్వరాచార్యుడు ఐనటువంటి మహోన్నతుడు-ఈర్ష్యాళువు కానేకానేరడు'. 'దక్షిణావర్త, మల్లినాథాదులు మన్నింతురు గాక !' ఇట మీదు మిక్కిలి 'కాత్యాయనీ' వ్యాఖ్య చూడదగును.

ఆ) **నిచులః -** 1) (i) **నిచోలతి** సముచ్ఛ్రయతీతి । ని+చుల+'ఇగుపదజ్ఞేతి' క - ఇజ్జల వృక్షః, (ii) శ్లో॥ .... ఇజ్జలో **నిచులః** స్మృతః॥ 194., (iii) 'ఇజ్జలో హిజ్జలశ్చాపి **నిచుల**శ్చామ్బుజస్తథా' - ఇతి భావప్రకాశే. అని పేర్కొన్నది అభిధానరత్నమాలా.

2) శ్లో॥ **నిచోలః** ప్రచ్ఛదపటో-నిచులశ్చోత్తరచ్ఛదః॥ అని అభిధానచిన్తామణి(340) నాలుగు పేర్లు (నిచోలః, ప్రచ్ఛదపటః, నిచులః, ఉత్తరచ్ఛదః) పేర్కొన్నది.

ఇ) **దిఙ్నాగానామ్** - దిశాం నాగాః దిఙ్నాగాః. దిశో గజః దిగ్గజః.

శ్లో॥ ఐరావతః పుణ్డరీకః కుముదాఞ్జనవామనాః ।
పుష్పదన్తః సార్వభౌమః సుప్రతీకశ్చ దిగ్గజాః॥ ఇతి హలాయుధకోశే 104

1) ఐరావతము-Indra's elephant placed at the east quarter-తూర్పు.
2) పుణ్డరీకము-Agni's elephant placed at the south-east quarter-ఆగ్నేయము.
3) కుముదము-Pluto's (యముడు) elephant placed at the south quarter-దక్షిణము.
4) అంజనము-Nairit's elephant placed at the south-west quarter-నైరృతి.
5) వామనము-Neptune's (వరుణుడు) elephant placed at the west quarter-పడమర.
6) పుష్పదన్తము-Wind's(మరుత్తు)elephant placed at the north-west quarter-వాయవ్యం.
7) సార్వభౌమము-Kubera's elephant placed at the north quarter-ఉత్తరము.
8) సుప్రతీకము-Shiva's (ఈశానుడు) elephant placed at the east-quarter-ఐశాని.

5) క్రియారూపములు:- 1) హరతి, 2) ఉత్పత-ఉత్ ఉపసర్గ.

1) హృఞ్ (హృ)- హరణే (తీసికొనిపోవుట), భ్వా.ప్ర., అనిట్, ద్వికర్మకమ్, ఉభయపదీ, పరస్మైపదీ, లట్-ప్రథమపురుషైకవచనమ్, **హరతి**-హరతః-హరన్తి.

2) పత్ల (పత్)-గతౌ(క్రిందపడుట), భ్వాదిప్రకరణమ్, సేట్, అకర్మకమ్, పరస్మైపదీ. లోట్-మధ్యమపురుషైకవచనమ్, **ఉత్పత/ఉత్పతతాత్**-ఉత్పతతమ్-ఉత్పతత.

6) అలంకారములు:- 'సిద్ధాంగనలకు మేఘమునందు గిరిశిఖరమను భ్రాంతి గలుగుటచే నిట అభేదోక్తి'. కనుక **సందేహాలంకార** మనదగును. లక్షణమ్:-

శ్లో॥ విషయో విషయీ యత్ర సాదృశ్యాత్కవిసమ్మతాత్।
సందేహగోచరో స్యాతాం సందేహాలంకృతిశ్చ సా॥ -ప్రతాపరుద్రీయే-అ.ప్ర. - 59.

సఞ్జీవినీవ్యాఖ్యా:- అద్రేరితి । పవనో వాయురద్రేశ్చిత్రకూటస్య శృఙ్గం హరతి కిం స్విత్? 'కింస్విత్'- శబ్దో వికల్పవితర్కార్థాదిషు పఠితః । ఇతి శఙ్కయోన్ముఖీభిరున్నతముఖీభిః॥ "స్వాఙ్గాచ్చోపసర్జనాదసంయోగోపధాత్" (పా. 4. 1. 54) ఇతి ఙీప్ । ముగ్ధాభిర్మూఢాభిః॥ "ముగ్ధః సున్దరమూఢయోః" ఇత్యమరః । సిద్ధానాం దేవయోనివిశేషాణామఙ్గనాభిశ్చకిత చకితం చకితప్రకారం యథా తథా॥'ప్రకారే గుణవచనస్య' (పా. 8. 1. 12) ఇతి ద్విర్భావః॥ దృష్టోత్సాహో దృష్టోద్యోగః సన్ । సరసా ఆర్ద్రానిచులాః స్థలవేతసా యస్మింస్తస్మాత్ । "వానీరే కవిభేదే స్యాన్నిచులః స్థలవేతసే" ఇతి శబ్దార్ణవే । అస్మాత్స్థానాదాశ్రమాత్ పథి నభోమార్గే దిఙ్నాగానాం దిగ్గజానాం స్థూలా యే హస్తాః కరాస్తేషామవలేపానాక్షేపాన్ పరిహరన్ । "హస్తో నక్షత్రభేదే స్యాత్కరేభకరయోరపి" ఇతి॥ "అవలేపస్తు గర్వే స్యాత్క్షేపణే దూషణేఽపి చ" ఇతి చ విశ్వః । ఉదఙ్ముఖః సన్ । అలకాయా ఉదీచ్యత్వాదిత్యాశయః ।

ఖమాకాశమ్ । ఉత్పతోద్గచ్ఛ । అత్రేదమప్యర్థాన్తరం ధ్వనయతి – రసికో నిచులో నామ మహాకవిః కాళిదాసస్య సహాధ్యాయీ పరాపాదితానాం కాళిదాసప్రబన్ధదూషణానాం పరిహర్తా యస్మిన్స్థానే తస్మాత్స్థానాదుదఙ్ముఖో। నిర్దోషత్వాదున్నతముఖః సన్ పథి సారస్వతమార్గే । దిఙ్నాగానామ్ । పూజాయాం బహువచనమ్ । దిఙ్నాగాచార్యస్య కాళిదాసప్రతిపక్షస్య హస్తవిన్యాసపూర్వకాణి దూషణాని పరిహరన్ । "అవలేపస్తు గర్వే స్యాల్లేపనే దూషణేఽపి చ" ఇతి విశ్వః । అద్రేరద్రికల్పస్య దిఙ్నాగాచార్యస్య శృఙ్గం ప్రాధాన్యమ్ । "శృఙ్గం ప్రాధాన్యసాన్వోశ్చ" ఇత్యమరః । హరతి కింస్విదితి హేతునా సిద్ధైః సారస్వతసిద్ధైర్మహాకవిభిరఙ్గనాభిశ్చ దృష్టోత్సాహః సన్ ఖముత్పతోచ్చైర్భవేతి స్వప్రబన్ధమాత్మానం వా ప్రతి కవేరుక్తిరితి । "సంసర్గతో దోషగుణా భవన్తీత్యేతన్మృషా యేన జలాశయేఽపి । స్థిత్వానుకూలం నిచులశ్చలన్తమాత్మానమారక్షతి సిన్ధువేగాత్ ।" ఇత్యేతచ్ఛ్లోకనిర్మాణాత్తస్య కవేః 'నిచుల' సంజ్ఞేత్యాహుః ॥ 14 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా: – పాదవిజయోత్సవమాహ – అద్రేరితి । హే శ్రీకృష్ణ! త్వం అస్మాత్ స్థానాత్ శ్రీనీలాద్రేరధిత్యకాయా నవామ్బువృష్ట్యా సరసనిచులాత్ । ఉదఙ్ముఖః గుణ్డిచా నగరస్యోదీచ్యత్వాత్ । ఖముత్పత । రథానామభ్రంలిహత్వాత్ రథనీడసింహాసనం గన్తుమాకాశమారోహేత్యర్థః। త్వం కిమ్భూతః। రథస్యారోహణే నీలాద్రిసింహాసనాదవరోహణే వా తావత్కాలాత్పూర్వం రమణీయస్య దర్శనార్థమున్ముఖీభిర్ముగ్ధైరభినవాగతైర్మూర్ఖైర్వా, సిద్ధైర్జీవన్ముక్తైరఙ్గనాభిః స్త్రీభిశ్చ । "ద్వన్ద్వేఽన్తస్థపదలిఙ్గతా" । పవనః మరుదద్రేర్నీలాద్రేః, శృఙ్గం హరతి కిమ్? ఇతి హేతోశ్చకితచకితం యథా స్యాత్తథా దృష్టోచ్ఛ్రాయః, మూఢానాం అఙ్గనానాం చావివేకిత్వాత్సిద్ధానాం సమదర్శిత్వాత్తథాబుద్ధిః । ఉపరిపతనశఙ్కా భయా న్ముగ్ధాఙ్గనయోర్భయమ్ । అచలం విభుర్బ్రహ్మేతి స్వమతహానాపత్త్యా । సిద్ధానాం భయమ్। గుణసాదృశ్యే సమాసవచ్చైతద్ధి । పునః కీదృక్ । దిఙ్నాగానామిత్యాది । దిశో న న గచ్ఛన్తీతి దిఙ్నాగాః । పాదవిజనకారిణో దేవలకాః । తే హి ధనార్జనాయ దిశో గచ్ఛన్తి స్వస్థానే జలక్షేత్రాభావాత్ । నఞోనుత్తరపదరూపత్వాపత్వన్న భవతి న శబ్దో వా । వలవన్తశ్చే ఽ తస్తేషాం ఆనయనసమయే స్థూలైః హస్తైరవలేపాన్ గర్వజన్యక్షేపణాదీన్ పథి పరిహరన్ వఞ్చయన్ ముగ్ధః సౌమ్యేనవే మూఢే (?) ॥ 14 ॥

విద్యుల్లతావ్యాఖ్యా: – అథ ప్రతిజ్ఞాతం మార్గకథనమారభతే –– అద్రేః శృఙ్గమితి । అస్యేతి లభ్యతే, 'స్థానాదస్మాత్' ఇత్యుక్తేః । శృఙ్గం న తు శిలామాత్రమ్ । ఏతేన తుఙ్గత్వవిస్తృతత్వోక్తిః కిం స్విదితి । కింశబ్దో వికల్పే । స్విచ్ఛబ్దః ప్రశ్నే । 'క్షేపే వికల్పే కిమ్' ఇతి, 'ప్రశ్నే వికల్పే ను స్విచ్చ' ఇతి వైజయన్తీ। ఉన్ముఖీభిః ఉన్నమితవదనాభిః । చకితచకితం అతిభయవివశమ్ । గగనశిరసి కిమిదమనిలబలచలితమవనిధరశిఖరమ్, అపరముత కిమపి బృహదితి సరభసముపరిపరిపతనభయభరతరలనయనకువలయమనిభృతకుచముకులమభిరుచి తజనమనుయుఞ్జానాభిరిత్యర్థః। అత్ర హేతుః–ముగ్ధాభిః అనతినిర్భరయౌవనాభరణత్వాద

విదితవస్తుతత్త్వాభిః, సిద్ధాః ఖడ్గగులికాఞ్జనాదిధారిణో దేవయోనివిశేషాః తేషాం వధూభిః। సిషాధయిషితకార్యోద్యోగభారః ఉత్సాహః । అనేన త్రాసశఙ్కావిస్మయౌత్సుక్యతరఙ్గిత వివిధవిలాసభఙ్గిరఙ్గాణాం దివిచరాఙ్గనాపాఙ్గానాం ప్రథమత ఏవ భాజనం భవిష్యతీత్యహో ప్రథమఖనన ఏవ నిధిదర్శనమితి ద్యోత్యతే । సరసనిచులాత్ విమలసలిలబహులతయా సతతతరుణవేతసతరువిశేషాత్। 'నిచులో హిజ్జలోఽమ్బుజః' ఇత్యమరః । ఏతచ్చ మదజల నిఝరోద్గారమణ్డితగణ్డమణ్డలతయా చణ్డతాపవినోదనాయ శీతలతమమముం ప్రదేశ ముద్దిశ్య తేషామాగమనం సమ్భావ్యత ఇతి వ్యఞ్జయతి, ఇదానీమత్ర వృష్టిర్నాపేక్షితా, తత్ గమన ఏవోద్యుజ్యతామితి వా, త్వత్కృతేదానీన్తనవర్షనవీకృతతరుతయా యావ దాగమనమిహ న శోషశఙ్కేతి వా। సముత్పతేతి । సకలదేశదర్శనసౌకర్యాయ గగనశిఖర మారోహేత్యర్థః । దిజ్ నాగానామ్ ఐరావతాదీనామ్, బహుభిరేకస్య విరోధో న యుక్తోఽ పనయత్వాదితి భావః । ఏతేన సమరకాతరత్వశఙ్కామస్య పరిహరతి । పథి పరిహరన్నితి। తదాఘాతశఙ్కాయామపథేనాపి గన్తవ్యమితి భావః । స్థూలహస్తావలేపాన్ ప్రతిగజధియా సమరాయ వా, గిరితటబుద్ధ్యా వప్రక్రీడనార్థం వా, సమాక్రష్టుం ప్రసరతాం మహతాం శుణ్డాదణ్డానాం మదభరజనితాన్ యత్కిఞ్చిత్కారితాలక్షణాన్ వ్యాపారాన్, యథా కుమార సమ్భవే – 'తదీయాస్తోయదేష్వద్య పుష్కలావర్తకాదిషు । అభ్యస్యన్తి తటాఘాతం నిర్జితైరావతా గజాః' ఇతి । అత్ర ప్రథమపాదే సన్దేహాలఙ్కారః । అన్యత్ర స్వభావోక్తిః ॥ 14 ॥

శ్లో॥ రత్నచ్ఛాయావ్యతికర ఇవ ప్రేక్ష్యమేతత్పురస్తా
ద్వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుష్ఖణ్డమాఖణ్డలస్య।
యేన శ్యామం వపురతితరాం కాన్తిమాపత్స్యతే తే
బర్హేణేవ స్ఫురితరుచినా గోపవేషస్య విష్ణోః॥ 15

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- రత్న–చ్ఛాయా–అవ్యతికరః, ఇవ, ప్రేక్ష్యమ్, ఏతత్, పురస్తాత్, వల్మీక+అగ్రాత్, ప్రభవతి, ధనుః+ఖణ్డమ్, ఆఖణ్డలస్య। యేన, శ్యామమ్, వపుః, + అతితరామ్, కాన్తిమ్,+ఆపత్స్యతే,తే బర్హేణ, +ఇవ, స్ఫురిత–రుచినా, గోపవేషస్య, విష్ణోః॥

ప్రతిపదార్థము:- హే మేఘ! – ఓ మేఘుడా!

రత్న–చ్ఛాయా–అ వ్యతికరః ఇవ=పద్మరాగాది మణుల కాన్తుల కలయిక వలె
ప్రేక్ష్యమ్ = చూడదగిన,
ఆఖణ్డలస్య = ఇంద్రునియొక్క,
ఏతత్ ధనుః+ఖణ్డమ్ = ఈ ధనుస్సుయొక్క భాగము (వరదగుడి భాగము),
పురస్తాత్ = ఎదుటనున్న,
వల్మీక+అగ్రాత్ = **రామగిరి** పర్వతాగ్రమునుండి,

ప్రభవతి = పుట్టుచున్నది.
యేన = ఏ వరదగుడిచే,
తే = నీ యొక్క,
శ్యామమ్ = నల్లని,
వపుః = శరీరము,
స్ఫురితరుచినా = ఉజ్జ్వల కాన్తిగల,
బర్హేణ = పింఛముతో నున్న,
గోపవేషస్య విష్ణోః = గోపాలకృష్ణుని యొక్క,
అతితరామ్ = మిక్కిలి
కాన్తిమ్ = శోభను
ఆపత్స్యతే = పొందగలదో.

తాత్పర్యము:- ఓ మేఘుడా! పద్మరాగాది మణుల కాన్తుల కలయిక వలె చూడదగిన వరదగుడి భాగము ఎదుటనున్న **రామగిరి** పర్వతాగ్రమునుండి పుట్టుచున్నది. ఏ వరదగుడిచే నీ నల్లని శరీరము, ఉజ్జ్వలకాన్తిగల, పింఛముతోనున్న గోపాలకృష్ణునియొక్క అధిక శోభను పొందగలదు.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

రత్న....వ్యతికరః-(ప్ర.ఏ.), ఇవ-(అవ్య.), ప్రేక్ష్యమ్-(ప్ర.ఏ.), ఆఖణ్డలస్య- (ష.ఏ.), ఏతత్-(ప్ర.ఏ.), ధనుష్ఖణ్డమ్-(ప్ర.ఏ.), పురస్తాత్-(అవ్య.), వల్మీకాగ్రాత్ -(పం.ఏ.), ప్రభవతి-(క్రియ), యేన-(తృ.ఏ.), తే-(ష.ఏ.), శ్యామమ్-(ప్ర.ఏ.), వపుః-(ప్ర.ఏ.), స్ఫురితరుచినా-(తృ.ఏ.), బర్హేణ-(తృ.ఏ.), గోపాలవేషస్య -(ష.ఏ.), విష్ణోః-(ష.ఏ.), అతితరామ్-(అవ్య.). కాన్తిమ్-(ద్వి.ఏ.), ఆపత్స్యతే - క్రియ.

2) సమాసములు:-

అ) రత్నానాం ఛాయాః రత్నచ్ఛాయాః (ష.త.), ఆసమన్తతాత్ వ్యతికరః, ఆ వ్యతికరః తేషాం ఆవ్యతికరః (ష.త.), రత్నచ్ఛాయావ్యతికరః.

ఆ) వల్మీకస్య అగ్రమ్, వల్మీకాగ్రమ్, తస్మాత్, వల్మీకాగ్రాత్ (ష.త.)

ఇ) ధనుషః ఖణ్డమ్ - ధనుష్ఖణ్డమ్ (ష.త.)

ఈ) గోపానాం వేషః, గోపవేషః (ష.త.), తస్య గోపవేషస్య / గాం పాతీతి గోపః.

ఉ) స్ఫురితా రుచిః యస్య తత్, స్ఫురితరుచిః (బహుప్రీహిః), తేన, స్ఫురితరుచినా.

3) పాఠాంతరములు:- 1) రత్నచ్ఛాయావ్యతికరః > రత్నచ్ఛాయవ్యతికరః,
2) ఆపత్స్యతే > ఆలప్స్యతే.

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణములు-కావ్యప్రయోగములు:-

అ) **రత్నచ్ఛాయావ్యతికర ఇవ** :

1. "వజ్రం ముక్తా ప్రవాళం చ గోమేదశ్చేన్ద్రనీలకః వైడూర్యం
పుష్యరాగశ్చ పాచిర్మాణిక్యమేవ చ మహారత్నాని చైతాని".

(వజ్రము–ముత్యము–పగడము–గోమేధికము–ఇంద్రనీలము–వైఢూర్యము–పుష్యరాగము–మరకతము–మాణిక్యము) అనునవి నవమహారత్నములు.

2. **రత్నమ్–** ఉణాదిసూత్రమ్ (3–14) – రమేస్త చ। రత్నమ్.
వృత్తిః – ఐన్నాద్ రమేర్నప్రత్యయో యస్య తశ్చాదేశః । రమయతి హర్షయతీతి **రత్నమ్।** "జాతౌ జాతౌ యదుత్కృష్టం తద్ధి రత్నం ప్రచక్షతే!" అశ్వరత్నమ్, గజరత్నమ్, మణిరత్నమ్, స్త్రీరత్నమ్ ఇత్యాది. –భగవత్పాద శ్రీదయానందసరస్వతిస్వామివారు.

అ) **ఆఖణ్డలస్య –** 1) (i) ఆఖణ్డలః – ఆఙ్+ఖణ్డ్+కలచ్ – ఇంద్రః.

(ii) శ్లో॥ *ఇన్ద్రో దుశ్చ్యవనో హరిః సురపతిః సఙ్క్రన్దనో వాసవో*
వృత్రారిర్బలసూదనః శతమఖో వృద్ధశ్రవాః కౌశికః।
జిష్ణుర్వజ్రధరః సహస్రనయనో వాస్తోష్పతిర్గోపతిః
పర్జన్యో మఘవా వృషా హరిహయః ప్రాచీనబర్హిః స్మృతః॥ (52)

శ్లో॥ *పురుహూతః పృతనాషాట్ పురన్దరః పూర్వదిక్పతిః స్వారాట్।*
***ఆఖణ్డల** స్తురాషాట్ సుత్రామా గోత్రభిత్సునాసీరః॥* (53)

శ్లో॥ *శక్రః స్యాదుగ్రధన్వా చ హరివాన్పాకశాసనః।*
దివస్పతిర్విడౌజాశ్చ మరుత్వాన్మేఘవాహనః ॥ *(54)*

– అని హలాయుధకోశము 39 పేర్లను పేర్కొన్నది.

2) (i) ఆఖణ్డయతి భేదయతి పర్వతాన్, ఖణ్డ్–డలచ్–దస్య నేత్వమ్ –అని వాచస్పత్యము.

(ii) శ్లో॥ *అథోరుదేశాదవతార్యపాద–మాక్రాన్తిసమ్భావితపాదపీఠమ్।*
*సఙ్కల్పితార్థే వివృతాత్మశక్తి–**మాఖణ్డలః** కామమిదం బభాషే॥* –కు.సం. 3.11

'ఇంద్రుడు, శివుని చిత్తమును ఆకర్షించు విషయమునందు తన సామర్థ్యమును తెలిపిన మన్మథునితో, ఈ విధముగ మాట్లాడుట మొదలిడెను.'

ఇ) **ధనుష్ఖణ్డమ్ –** ఇది సరియైనరూపముగ భావింపవలయును.

1) *'నిత్యం సమాసేఽనుచర పదస్థస్య'* – అని అష్టాధ్యాయీ. 8–3–45.

2) శ్లో॥ *సూర్యస్య వివిధాః వర్ణాః పవనేన విఘట్టితాః సాభ్రే।*
వియతి ధనుః సంస్థానా యే దృశ్యన్తే తదిన్ద్రధనుః॥
– బృహత్సంహితా – వరాహమిహిరాచార్యులు.

3) "ఇంద్రచాపం కిల వల్మీకాన్తవ్యవస్థితమహానాగశిరోమణికిరణసమూహాత్సముత్పద్యతే । వాసుకి ఫణామణిగణద్యుతిర్వల్మీకరన్ధ్రన్నిఃసృత్య నభసి మేఘే శక్రధనురాకారమాపాద్యత ఇత్యాగమః।" – 'సారోద్ధారిణి'– 'భరతుడు' పేర్కొనినారు.

ఈ) వల్లీకాగ్రమన–రామగిరి పర్వతాగ్రమని Practical Sanskrit Dictionary పేర్కొనినది.

5) క్రియారూపములు:– 1) **ప్రభవతి**–పూర్వము చెప్పబడినది, 2) **ఆపత్స్యతే**–ఆఙ్ ఉపసర్గ.

2) పద (పద్)–గతౌ (నడచుట, వెళ్ళుట). ది.ప్ర., సకర్మకమ్, అనిట్, ఆత్మనేపదీ. లృట్–ప్రథమపురుషైకవచనమ్, **ఆపత్స్యతే**–ఆపత్స్యేతే–ఆపత్స్యన్తే.

6) అలంకారములు:– శ్లోక ప్రథమచతుర్థపాదముల శ్రౌతీ ఉపమాద్వయము. సాక్షాత్ సాదృశ్య ప్రతిపాదకయథేవాది శబ్దప్రయోగముచే శ్రౌతి. నిరపేక్ష స్థితి చేత 'సంసృష్టి యలంకారము' చెప్పదగును.

లక్షణమ్:– ***వరా విభూషా సంసృష్టిర్బహ్వాలఙ్కారయోగతః।***
రచితా రత్నమాలేవ సా చైవ ముదితా యథా ॥ *113–49*

'అనేక రత్నములను కూర్చి గ్రుచ్చిన రత్నమాలవలె, అనేకములైన అలంకారముల సంబంధముచే ఏర్పడిన సంసృష్టి ఉత్తమమైన అలంకారము. – కా.ప్ర. – బాలానందినీవ్యాఖ్యా

సఞ్జీవినీవ్యాఖ్యా:– రత్నేతి । రత్నచ్ఛాయానాం పద్మరాగాదిమణిప్రభాణాం వ్యతికరో మిశ్రణమివ ప్రేక్ష్యం దర్శనీయమాఖణ్డలస్యేన్ద్రస్యైతద్ధనుష్ఖణ్డమ్ । 'ఏతత్' ఇతి హస్తేన నిర్దేశో వివక్షితః। పురస్తాదగ్రే వల్మీకాగ్రాద్వామలూరువివరాత్। "వామలూరుశ్చ నాకుశ్చ వల్మీకం పుంనపుంసకమ్" ఇత్యమరః । ప్రభవత్యావిర్భవతి । యేన ధనుష్ఖణ్డేన తే తవ శ్యామం వపుః । స్ఫురితరుచినోజ్జ్వలకాన్తినా బర్హేణ పిచ్ఛేన । "పిచ్ఛబర్హే నపుంసకే" ఇత్యమరః । గోపవేషస్య విష్ణోర్గోపాలస్య కృష్ణస్య శ్యామం వపురివ । అతితరాం కాన్తిం శోభామాపత్స్యతే ప్రాప్స్యతే ॥ 15 ॥

బ్రహ్మప్రకాశవ్యాఖ్యా:–రథారోహానన్తరమగ్రతః ఐన్ద్రం ధనుః దృష్ట్వాహ–రత్నచ్ఛాయా వ్యతికర ఇవేతి । హే శ్రీకృష్ణ! పురస్తాదగ్రతః। రత్నానాం మాణిక్యాదినానావర్ణమణీనాం ఛాయావ్యతికర ఇవ। కాన్తిసమూహ ఇవ ప్రేక్షణీయం సున్దరతమమేతదాఖణ్డలస్య ధనుషః ఖణ్డం వల్మీకాగ్రాత్ ప్రభవతి। యేన విష్ణోస్తే తవ శ్యామం వపురతితరాం కాన్తిమాపత్స్యతే। స్ఫురితరుచినా బర్హేణ గోపవేషస్య భావిని కలౌ యుగే కృష్ణావతారం విధాయ వృన్దావనే విహరిష్యతస్తవేవ ॥ 15 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ మధ్యేమార్గకథనం గమనసమయే ప్రశస్తం దైవత ఏవోపపన్నం కిమపి మఙ్గలమవలోక్య తదుద్ధర్షణాయాహ–రత్నేతి । రత్నచ్ఛాయావ్యతికరః వ్యామిశ్రితానాం వజ్రాదీనాం విచిత్రాణాం నవానాం రత్నానాం సఙ్కీర్ణః ప్రభాప్రరోహ సన్దోహ ఇవేత్యర్థ, ఇన్ద్రధనుషో నానావర్ణత్వాత్ । ప్రేక్ష్యం పురస్తాత్ అగ్రతో భవతా దృష్టిర్దేయేత్యర్థః। అథవా దర్శనీయమితి ధనుషో విశేషణమ్। వల్మీకాగ్రాదపి పాకశాసన శరాసనోదయ ఇతి ప్రసిద్ధిః। ఉక్తం చ సంహితాయామ్ –– 'జలమధ్యేఽనావృష్టిర్భువి సస్యవధస్తరూత్థితే వ్యాధిః । వల్మీకే శస్త్రభయం నిశి సచివవధాయ ధనురైన్ద్రమ్' ఇతి । ఖణ్డం అపూర్ణస్వరూపమ్, ఉత్పద్యమానదశాకత్వాత్। ఆఖణ్డలః ఇన్ద్రః। అతితరామితి। పూర్వమేవ నయనహారి, ఏతత్సాహిత్యే కిమ్పునరితి భావః। బర్హేణేతి। జాతావేకవచనమ్।

ప్రాలమ్బాత్మనా గ్రథితైర్మయూరపిఞ్ఛైరిత్యర్థః, తేషామపి శబలవర్ణత్వాత్। స్ఫురితరుచినా శుద్ధశ్యామలే వపుషి శబలవర్ణస్య పరభాగలాభాత్ విభక్తోల్లసితలావణ్యేన । శ్యామమితి స్ఫురితరుచినేతి చ సాధారణో ధర్మః । గోపవేషస్య వల్లవానాం వేష ఇవ వేషో యస్య । ఆకల్పస్య కల్పనా వేషః । అనేన ధరణితలమవతీర్ణస్య పూర్ణాత్మనః పద్మనాభస్య కర్మబన్ధనిబన్ధనమన్తరేణైవ ధర్మసంస్థాపనాయ నటస్యేవ తత్తద్భూమికావలమ్బేన వివర్త, న తు వాస్తవః కశ్చిద్విగ్రహపరిగ్రహ ఇతి ద్యోత్యతే, 'జగతాముపకారాయ న సా కర్మనిమిత్తజా । చేష్టా తస్యాప్రమేయస్య వ్యాపిన్యవ్యాహతాత్మికా' ఇతి వచనాత్ । విష్ణోః వ్యాప్తత్వేన వేదశిరసి ప్రతిపాద్యమానస్య, 'వేదాన్తవేదిభిర్విష్ణుః ప్రోచ్యతే యో నతోఽస్మి తమ్' ఇతి వచనాత్ । అత్ర భగవత ఉపమానత్వాత్ ఉపమేయస్యాపి మేఘస్య సఙ్కోచవికాసశక్తత్వం స్వరసత ఏవ పరోపకారపరత్వం చ ద్యోత్యతే । 'తే' ఇతి కేవలమేఘస్యైవోపమేయత్వేన గోపవేషస్యేతి ధర్మాధిక్యమితి నాశఙ్కనీయమ్, తస్యైవ బర్హధారణోపపత్తేస్తద్విశిష్టస్యైవ విష్టరశ్రవస ఉపమానత్వాత్, శ్రీరామాయణే -- 'సుప్తైకహంసం కుముదైరుపేతం మహాహ్రదస్థం సలిలం విభాతి। శరత్ప్రసన్నం పరిపూర్ణచన్ద్రం తారాగణాకీర్ణమివాన్తరిక్షమ్ ॥' ఇత్యత్ర మహాహ్రదస్థమితివత్। ఉపమాత్రాలఙ్కారః । కస్యచిద్రాజ్ఞః ప్రస్థానారమ్భే కుతశ్చిత్పురుషాదనర్ఘరత్నాభరణోపహార ప్రాప్తిసమాధిరత్రానుసన్ధేయః। ఇన్ద్రధనుషో దర్శనస్య యాత్రాయాం మఙ్గలత్వముక్తమ్ । తథా చ మహాయాత్రాయామ్ -- 'చాపమైన్ద్రమనులోమమఖణ్డం ప్రోజ్జ్వలం బహలమాయ -తమిష్టమ్' ఇతి ॥ 15 ॥

శ్లో॥ త్వయ్యాయత్తం కృషిఫలమితి భ్రూవికారానభిజ్ఞైః
ప్రీతిస్నిగ్ధైర్జనపదవధూలోచనైః పీయమానః।
సద్యః సీరోత్కషణసురభి క్షేత్రమారుహ్య మాలం
కిఞ్చిత్పశ్చాద్వ్రజ లఘుగతిర్భూయ ఏవోత్తరేణ॥ **16**

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- త్వయి,+ఆయత్తమ్, కృషి-ఫలమ్, ఇతి, భ్రూ-వికార+అనభిజ్ఞైః, ప్రీతి-స్నిగ్ధైః,+జనపద-వధూ-లోచనైః, పీయమానః। సద్యః సీర+ఉత్కషణసురభి, క్షేత్రమ్, ఆరుహ్య, మాలమ్, కిఞ్చిత్,+పశ్చాత్,+వ్రజ, లఘు-గతిః, భూయః, ఏవ,+ఉత్తరేణ।

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

కృషి-ఫలమ్	=	సేద్యఫలమైనపంట,
త్వయి	=	నీయందు,
ఆయత్తమ్	=	ఆధారపడినది,

ఇతి = అని,
ప్రీతి-స్నిగ్ధైః = ప్రేమార్ద్రములును,
భ్రూ-వికార+అనభిజ్ఞైః = కనుబొమముడిపాటులను తెలియని,
జనపద-వధూ-లోచనైః = పల్లెపడుచుల కన్నులచేత,
పీయమానః (సన్) = ఆప్యాయముగ చూడబడినవాడవగుచు,
మాలమ్ = 'మాల' యని ప్రసిద్ధి చెందిన,
క్షేత్రమ్ = ఉన్నత సమతలమును,
సద్యః = ఆ క్షణమున,
సీర+ఉత్కషణసురభి(యథాతథా)= నాగళ్ళచేత దున్నుటచే పరిమళముట్టిపడునట్లుగా,
ఆరుహ్యా = ఎక్కి, (అభివర్షించి)
కిఞ్చిత్ = కొంచెము,
పశ్చాత్ = పశ్చిమముగ,
వ్రజ = పొమ్ము,
భూయః = మరల,
లఘు-గతిః (సన్) = శీఘ్రగమనము గలవాడవగుచు,
ఉత్తరేణ ఏవ = ఉత్తర దిక్కుగనే,
వ్రజ = పొమ్ము.

తాత్పర్యము:- ఓ మేఘుడా! 'సేద్యఫలమైన పంట నీ యందు ఆధారపడినది' అని ప్రేమార్ద్రములును, కనుబొమముడిపాటులును తెలియని పల్లెపడుచుల కన్నులచేత ఆప్యాయముగ చూడబడిన వాడవగుచు, 'మాల' యని ప్రసిద్ధిగల ఉన్నత సమతలమును, ఆ కాలమందే నాగళ్ళచేత దున్నుటచే పరిమళముట్టిపడునట్లుగా వర్షించి కొంచెము పశ్చిమముగా పొమ్ము. మరల శీఘ్రగమనమున ఉత్తరదిక్కుగనే పొమ్ము.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

కృషిఫలమ్-(ప్ర.ఏ.), త్వయి-(స.ఏ.), ఆయత్తమ్-(ప్ర.ఏ.), ఇతి-(అవ్య.), ప్రీతిస్నిగ్ధైః -(తృ.బ.), భ్రూ...భిజ్ఞైః-(తృ.బ.), జన...లోచనైః-(తృ.బ.), పీయమానః-(ప్ర.ఏ.), మాలమ్-(ద్వి.ఏ.), క్షేత్రమ్-(ద్వి.ఏ.), సద్యః-(అవ్య.), సీర...సురభి- (ప్ర.ఏ.), ఆరుహ్యా-(కృత్తు), కిఞ్చిత్-(అవ్య.), పశ్చాత్-(అవ్య.), వ్రజ- (క్రియ), భూయః -(అవ్య.), లఘుగతి-(ప్ర.ఏ.), ఉత్తరేణ-(అవ్య.), ఏవ-(అవ్య.)

2) సమాసములు:-

అ) కృషేః ఫలమ్, కృషిఫలమ్ (ష.త.)

ఆ) భ్రువః విలాసః, భ్రూవిలాసః (ష.త.), తేభ్యః అనభిజ్ఞైః, భ్రూవిలాసానభిజ్ఞైః (ష.త.)

ఇ) ప్రీత్యా స్నిగ్ధైః, ప్రీతిస్నిగ్ధైః (తృ.త.).

ఈ) జనపదస్య వధూః, జనపదవధూః, (ష.త.), తాసాం లోచనాని, జన...లోచనాని, (ష.త.), తైః, జనపదవధూలోచనైః.

ఉ) సీరైః ఉత్కషణం (తృ.త.), తేన సురభి, (తృ.త.), తద్ యథా తథా–క్రియావిశేషణమ్

3) పాఠాంతరములు:– 1) భ్రూవిలాసానభిజ్ఞైః > భ్రూవికారానభిజ్ఞైః, 2) సురభి క్షేత్రమ్ >సురభిక్షేత్రమ్, 3) వ్రజ లఘుగతిః>ప్రవలయగతిమ్, 4) కిఞ్చిదేవ>భూయ ఏవ.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **భ్రూవికారానభిజ్ఞైః :–** "గ్రామ్యత్వాత్ భ్రూవిభ్రమాచతురైః న తు ప్రీతేరభావాత్।" – అని 'వల్లభుడు', 'సుమతి', 'సారోద్ధారిణి' లు.

ఆ) **ప్రవలయ గతిమ్ –** "గతిం ప్రవలయ వ్యావర్తయ। మాలం హి దక్షిణాశాస్థం తేన చోత్తరాశా గన్తవ్యేతి గతి ప్రవలనమ్" – అని వల్లభదేవుడు.

ఇ) **...లోచనైః పీయమానః –**

శ్లో॥ తమేకదృశ్యం నయనైః పిబన్త్యో–నార్యో న జగ్ముర్విషయాన్తరాణి।
తథాపి శేషేన్ద్రియవృత్తిరాసాం–సర్వాత్మనా చక్షురివ ప్రవిష్టా॥ – కు.సం.7–64

శివుడు, హిమవన్నగర ప్రవేశమున – పురసుందరీమణుల విలాసచేష్టితములు– "ఒకే ఒక దర్శనీయుడైన ఆ స్వామిని (శివభగవానుని) తమ నేత్రములతోనే ఆత్రముగ త్రాగివేయుచు ఇతర విషయములను ఆ స్త్రీలు గ్రహించక మైమరచి పోయిరి. ఆ సుందరీమణుల సర్వేంద్రియవ్యాపారములూ వారి నేత్రములోనికి ప్రవేశించినవేమో అన్నట్లుగ నుండెను".

ఈ) **మాలమ్–**'మాలమన ఉన్నత సమతలము' ఇచట వైవిధ్యమున్నట్లు గమనించగలరు.

1) "It is not easy after the lapse of ages to ascertain precisely the site of several places enumerated in the poem before us. The easterly progress of the cloud, and the subsequent direction by which he is to reach the mountain Amrakuta, prove that the place here mentioned must be somewhere in the vicinity of Ratnapur, the chief town of the northern half of the province of Chattisgad"- Wilson.

2) "Here Mallinatha's sense is better, as the cloud would like to ascend an elevated spot rather than a district." - Kale.

3) తొలకరిలో భూమిని దున్నడం వలన, ఆ సమయంలో మేఘుడు వర్షించడం వల్ల భూమి సువాసనలను వెదజల్లుతుంది.

"తత్ర ద్రవ్యాణి పృథివ్యప్తేజోవాయ్వాకాశకాలదిగాత్మమానాంసి నవైవ।"

'తత్ర గన్ధవతీ పృథివీ'। అని తర్కశాస్త్రము పేర్కొన్నది.

'పృథివీ పృథవీ పృథ్వీ' ఇతి శబ్దార్ణవః। అని సుధావ్యాఖ్యానమ్ పేర్కొన్నది.

5) క్రియారూపము:– 1) **వ్రజ**

వ్రజ్ – గతౌ (వెళ్ళుట), భ్వాదిప్రకరణమ్, సకర్మకమ్, సేట్, పరస్మైపదీ.

లోట్–మధ్యమపురుషైకవచనమ్, **వ్రజ/వ్రజతాత్**–వ్రజతమ్–వ్రజత.

6) అలంకారములు:– 'పరివృత్త్యలఙ్కారము'. లక్షణమ్:–

కా॥ విశిష్టస్య యదాదానమన్యాపోహేన వస్తునః।
అర్థాన్తరన్యాసవతీ పరివృత్తి రసౌ యథా॥ – కావ్యాలఙ్కారః–3.41 (బాలానందినీవ్యాఖ్యా)

'విశిష్టము కాని దానిని విడచి విశిష్టమైన వస్తువును గ్రహించుట పరివృత్త్యలఙ్కారము. ఈ అలఙ్కారము అర్థాన్తరన్యాసముతో కలిసియుండును.' శ్లోక పూర్వార్ధము, ఉత్తరార్ధముచే సమర్థింపబడుటచే అర్థాన్తరన్యాసము.

సఞ్జీవినీవ్యాఖ్యా:– త్వయీతి। కృషేర్హలకర్మణః ఫలం సస్యం త్వయి। అధికరణవివక్షాయాం సప్తమీ। ఆయత్తమధీనమ్। "అధీనో నిఘ్న ఆయత్తః" ఇత్యమరః॥ ఇతి హేతోః ప్రీత్యా స్నిగ్ధైః, అకృత్రిమప్రేమార్ద్రైరిత్యర్థః। భ్రూవిలాసానాం భ్రూవికారాణాం అనభిజ్ఞైః; పామరత్వాదితి శేషః। జనపదవధూనాం పల్లీయోషితాం లోచనైః పీయమానః సాదరం వీక్ష్యమాణః సన్। మాలం మాలాఖ్యం క్షేత్రం శైలప్రాయమున్నతస్థలమ్। "మాలమున్నత భూతలమ్" ఇత్యుత్పలమాలాయామ్। సద్యస్తత్కాలమేవ సీరైర్హలైరుత్కషణేన కర్షణేన సురభి ఘ్రాణతర్పణం యథా తథా ఆరుహ్య,తత్రాభివృష్యేత్యర్థః।'సురభిర్ఘ్రాణ తర్పణః' ఇత్యమరః। కిఞ్చిత్పశ్చాల్లఘుగతిస్తత్ర నిర్వృష్టత్వాత్క్షిప్రగమనః సన్। "లఘు క్షిప్రమరం ద్రుతమ్" ఇత్యమరః। భూయః పునరపి, ఉత్తరేణైవోత్తరమార్గేణైవ వ్రజ గచ్ఛ। తృతీయావిధానే "ప్రకృత్యాదిభ్య ఉపసఙ్ఖ్యానమ్" (వా.1466) ఇతి తృతీయా। "క్షేత్రం శరీరే కేదారే సిద్ధస్థానకలత్రయోః" ఇతి విశ్వః। యథా కశ్చిద్బహువల్లభః పతిః కుత్రచిత్క్షేత్రే కలత్రే గూఢం విహృత్య దాక్షిణ్య భఙ్గభయాన్నీచమార్గేణ నిర్గత్య పునః సర్వాధ్యక్ష ఇవ సఞ్చరతి తద్వదితి ధ్వనిః॥16॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– త్వయ్యాయత్తమితి।హే శ్రీకృష్ణ! త్వమారూహ్య రథమితి శేషః। లఘుగతిర్వ్రజ। అలమత్యర్థం మా న (?) వ్రజ। కిమర్థం తత్రాహ – పశ్చిమస్యాం పర్వతస్యాసన్నత్వాన్నజనవహత్వముత్తరస్యాం తు సన్తి। త్వం కిం భూతః। పశ్చాత్ పశ్చిమస్యాం దిశి కిఞ్చిదల్పం యథాస్యాత్తథా। ఉత్తరేణ భూయ ఏవ క్షేత్రం ధాన్యోత్పత్తి స్థానం సద్యః సీరోత్కర్షణేన లాఙ్గలప్రహత్యా సురభి, అభివ్యాప్య। కృషిఫలం త్వయ్యాయత్తం త్వయి ప్రసన్న ఏవ కృషిఫలమన్యథాఽ నావృష్ట్యతివృష్ట్యాదిభిః న కిఞ్చిద్భవతి ఇతి హేతోః ప్రీతిస్నిగ్ధైః। భ్రూవికారానభిజ్ఞైరనాగరత్వాత్। ఈదృశైర్జనపదబధూనాం లోచనైః పీయమానః సాకాంక్షమీక్ష్యమాణః। తాసాం దర్శనాభిలాషసమాప్త్యర్థం శనైర్వ్రజేతిభావః। జన్మ జన్మయదభ్యస్తం ఇత్యత్రోపచరితకాలవత్క్షేత్రమిత్యత్రాప్యుపవరితా– ధ్యత్వాత్కాలాధ్వభ్యా మవిచ్ఛేద ఇతి ద్వితీయా (?)॥ 16॥

విద్యుల్లతావ్యాఖ్యా:– పునః ప్రకృతమనుసరతి –– త్వయీతి। కృషిఫలం కృషిః క్షేత్రసంస్కార బీజావాపాదికో వ్యాపారః, తస్య ఫలం సమ్పూర్ణసస్యసమ్పత్తిః తత్। త్వయి, అధీనం పరాపేక్షయా స్థితమ్, తస్య సముచితసమయసమ్భవివిశిష్టవృష్టినిష్పాద్యత్వాత్। ఇతి

శబ్దో హేతౌ। భ్రూవిలాసానభిజ్ఞైః ఆరేచితప్రభృతీనాం భ్రూచేష్టితానామకోవిదైః, ఉపలక్షణం చైతదన్యేషామపి నయనవిలాసానామ్, నగరసున్దరీనయనారవిన్దవత్ కృత్రిమవిలాస విరచనాస్వశిక్షితైరిత్యర్థః। ఏతేన స్వారసికవిలాసైరేవ తేషాం సహృదయచమత్కారకారిత్వం ధ్వనితమ్। **'అలసవలితైః ప్రేమార్ద్రార్ద్రైర్ముహుర్ముకులీకృతైః క్షణమభిముఖైర్లజ్జాలోలైర్నిమేష పరాఙ్ముఖైః। హృదయనిహితం భావాకూతం వమద్భిరివేక్షితైః కథయ సుకృతీ కోఽయం ముగ్ధే త్వయాద్య విలోక్యతే ॥'** ఇతి ముగ్ధానామప్యకృత్రిమవిలాససమ్ప్రతిపాదనాత్। తథా కిరాతే -- **'అకృత్రిమప్రేమరసాభిరామం రామార్పితం దృష్టివిలోభి దృష్టమ్'** ఇతి। **'పుంసః పూర్వాపరీభూతా సుఖిత్వేన వ్యవస్థితిః। బుద్ధేరున్మీలనీ గాఢం ప్రీతిత్వేన నిగద్యతే॥'** ఇతి దివాకరః। స్నిగ్ధైః అరూక్షైః। జనపదవధ్వః రాష్ట్రాణాం కృషీవలబహులతయా అర్థాత్తన్నివాసికృషీవలమహిలాః। పీయమానః స్నేహబహుమానౌత్సుక్యాతిరేకజనితేన దర్శనేన కబలీక్రియమాణః। సద్యః సీరోత్కషణసురభి సమనన్తరమేవ హలముఖోల్లిఖితేషు ధర్మతప్తేషు ప్రదేశేషు త్వదుపగమజనితనవవర్షావసేకాత్ ఘ్రాణేన్ద్రియప్రీణనగన్ధయుక్తమ్। 'అథో ఫలమ్। నిరీషం కూటకం ఫాలః కృషికో లాఙ్గలం హలమ్। గోదారణం చ సీర' ఇత్యమరః, 'సురభిర్ఘ్రాణతర్పణః' ఇతి చ। క్షేత్రం కేదారబహులత్వాత్ పుణ్యదేశత్వాద్వా। 'క్షేత్రం గృహే పురే దేహే కేదారే యోగిభార్యయోః। పుణ్యస్థానే సమూహే చ' ఇతి వైజయన్తీ। ఆరుహ్య, ఉన్నతస్థలత్వాత్। మాలమితి నామ్నా ప్రసిద్ధమ్। 'మేఘమన్మథ -యోర్మారో మారం మరణమిష్యతే। మాలా పుష్పాదిబన్ధే స్యాన్మాలమున్నతభూతలమ్' ఇత్యుత్పలమాలా। మాలయోగాన్మాలవ ఇతి హి దేశః ప్రసిద్ధః। కిఞ్చిత్ స్వల్పం పశ్చాత్ పశ్చిమాం దిశముద్దిశ్య, మార్గసౌన్దర్యానురోధేన। లఘుగతిః శీఘ్రగమనః, మధ్యే విశ్రమశైలాభావాత్। 'లఘు క్షిప్రమరం ద్రుతమ్' ఇత్యమరః। ఉత్తరేణ ఉత్తరదిగ్భాగేన। భూయః పునః, అఙ్గీకృతాయా ఉత్తరదిశో మధ్యే పరిత్యాగాత్। ఏవకారో భిన్నక్రమః, ఉత్తరేణైవ ప్రస్తుతేనేత్యర్థః। అత్ర స్వభావోక్త్యలఙ్కారః ॥ 16 ॥

శ్లో॥ త్వామాసారప్రశమితవనోపప్లవం సాధు మూర్ధ్నా
వక్ష్యత్యధ్వశ్రమపరిగతం సానుమానామ్రకూటః।
న క్షుద్రోఽపి ప్రథమసుకృతాపేక్షయా సంశ్రయాయ
ప్రాప్తే మిత్రే భవతి విముఖః కిం పునర్యస్తథోచ్చైః॥ **17**

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- త్వామ్, ఆసార-ప్రశమిత-వన+ఉపప్లవమ్, సాధు, మూర్ధ్నా,
వక్ష్యతి,+అధ్వశ్రమ-పరిగతమ్, సానుమాన్, ఆమ్రకూటః।
న, క్షుద్రః,+అపి, ప్రథమ-సుకృత+అపేక్షయా, సంశ్రయాయ,
ప్రాప్తే, మిత్రే, భవతి, విముఖః, కిమ్, పునః, యః, తథా,+ఉచ్చైః॥

ప్రతిపదార్థము:– హే మేఘ! – ఓ మేఘుడా!

ఆసార.... +ఉపప్లవమ్	=	వర్షధారలచే చల్లార్చబడిన దావాగ్ని గలవాడవును.
అధ్వ–.....–పరిగతమ్	=	మార్గాయాసమును పొందినవాడవును అగు,
త్వామ్	=	నిన్ను,
ఆమ్రకూటః	=	'ఆమ్రకూట' మను
సానుమాన్	=	పర్వతము,
సాధు	=	బాగుగా,
మూర్ధ్నా	=	శిరస్సుచేత,
వక్ష్యతి	=	వహింపగలదు.
క్షుద్రః+అపి	=	అల్పుడైనను,
మిత్రే	=	మిత్రుడు,
సంశ్రయాయ	=	ఆశ్రయముకొఱకు,
ప్రాప్తే (సతి)	=	వచ్చినవాడు కాగా,
ప్రథమ.....అపేక్షయా	=	ఇంతకు మునుపు చేసిన ఉపకారము నాలోచించుటచేత,
విముఖః	=	పెడమొగము పెట్టినవాడుగా,
న **భవతి**	=	ఉండలేదు.
యః	=	ఏ యామ్రకూటము,
తథా+ఉచ్చైః	=	ఆ విధముగ ఔన్నత్యముగలదో,
కిమ్ పునః	=	ఇక చెప్పనేల? (ఆశ్రమము కోరివచ్చిన వానిని నిరాదరించునా యేమి?)

తాత్పర్యము:– వర్షధారలచే చల్లార్చబడిన దావాగ్ని కలవాడవును, మార్గాయాసమును పొందిన వాడవగు ఓ మేఘుడా! నిన్ను, ఆమ్రకూటపర్వతము చక్కగా శిరస్సున వహించును. అల్పుడైన మిత్రుడు ఆశ్రయముకొఱకు వచ్చినవాడు కాగా, ఇంతకు మునుపు చేసిన ఉపకారము నాలోచించుటచేత పెడమొగము పెట్టిన వాడుగా ఉండలేదు. ఏ యామ్రకూటము ఆ విధముగ ఔన్నత్యముగలదో ఇక చెప్పనేల?

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

ఆసార...ఉపప్లవమ్–(ద్వి.ఏ.), అధ్వ...గతమ్–(ద్వి.ఏ.), త్వామ్–(ద్వి.ఏ.), ఆమ్రకూటః – (ప్ర.ఏ.), సానుమాన్–(ప్ర.ఏ.), సాధు–(క్రియావిశేషణమ్) మూర్ధ్నా–(తృ.ఏ.), వక్ష్యతి–(క్రియ), క్షుద్రః–(ప్ర.ఏ.),అపి–(అవ్య.),మిత్రే–(స.ఏ.),సంశ్రయాయ–(చ.ఏ.), ప్రాప్తే–(స.ఏ.), ప్రథమ...అపేక్షయా–(తృ.ఏ.), విముఖః–(ప్ర.ఏ.), న– (అవ్య.), భవతి–(క్రియ), యః–(ప్ర.ఏ.), తథోచ్చైః–(అవ్య.ద్వ.), కిమ్–(అవ్య.), పునః– (అవ్య.).

2) సమాసములు:–

అ) ఆసారేణ ప్రశమితో వనోపప్లవో యేన తమ్, ఆసారప్రశమితవనోపప్లవమ్, బహువ్రీహిః

ఆ) అధ్వనః శ్రమః అధ్వశ్రమః(ష.త.), తేన పరిగతః, అధ్వశ్రమపరిగతః, (తృ.త.), తమ్, అధ్వశ్రమపరిగతమ్.

ఇ) ఆమ్రాణాం కూటో రాశిః యత్ర సః - ఆమ్రకూటః బహువ్రీహిః (లేదా) ఆమ్రాః కూటేషు యస్య సః వ్యధికరణబహువ్రీహిః.

ఈ) ప్రథమం చ తత్ సుకృతం (కర్మధారయః), తస్య అపేక్షా. ప్రథమసుకృతాపేక్షా (ష.త.), తయా, ప్రథమసుకృతాపేక్షయా

ఉ) విరుద్ధం ముఖం యస్య సః, విముఖః, బహువ్రీహిః॥

3) పాఠాంతరములు:-

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణాలు-కావ్యప్రయోగములు:-

అ) **ఆమ్రకూటః :-** 1)ఆమ్రకూట is usually identified with 'అమరకణ్టక', the source of the Narmada, so called becauese it abounds in mango trees. The cloud would be obliging the mountain by extinguishing the forest fire on it, and the mountain in turn would be only too happy to welcome the cloud and to give him a proper shelter. - *Karmarkar.*

2) ఆమ్రః-మామిడిచెట్టు, ఆమ్రమ్-మామిడిపండు.

ఉణాదిసూత్రమ్ -(2-16) "అమితభ్యోర్దీర్ఘశ్చ". ఆమ్రమ్, తామ్రమ్.

వృత్తిః - *"అమ్యతే సమ్భుజ్యతే సేవ్యతే తత్ ఆమ్రమ్, చూతో వా।".*

3) శ్లో॥ *.......స్యాదామ్రశ్చూతశ్చ సహకారః॥* (192) - హలాయుధకోశః.

4) శ్లో॥ *ఆమ్రమామం జలస్విన్నం-మర్దితం దృఢపాణినా।*
సితాశీతామ్బుసంయుక్తం - కర్పూరమరిచాన్వితమ్॥

శ్లో॥ *ప్రపాణకమిదం శ్రేష్ఠం - భీమసేనేన నిర్మితమ్।*
సద్యోరుచికరం బల్యం - శీఘ్రమిన్ద్రియ తర్పణమ్॥ - రాజనిఘంటుః

ఆ) **సానుమాన్ (త్)** - "సానుర్విద్యతేఽస్యేతి । సాను+మతుప్".

శ్లో॥ *అచలశిలోచ్చయశైలక్షితిధరగిరిగోత్రపర్వతాహార్యాః।*
నగశిఖరిసానుమన్తో ధరాద్రికుధ్రాశ్చ తుల్యార్థాః॥ - హ.కోశము(165)

14 తుల్యనామములను పేర్కొనగా 15 నామములను 'అభిధానచిన్తామణి' పేర్కొన్నది.

శ్లో॥ *శైలోఽద్రిః శిఖరీ శిలోచ్చయగిరీ గోత్రోఽచలః* **సానుమాన్**
గ్రావా పర్వతభూధ్రభూధరధరాహార్యా నగో,......

(1. శలః, 2. అద్రిః, 3. శిఖరీ(రిన్), 4.శిలోచ్చయః, 5. గిరిః, 6. గోత్రః, 7. అచలః, 8. సానుమాన్(మత్), 9. గ్రావా (వన్), 10. పర్వతః, 11. భూధ్రః, 12. భూధరః, 13. ధరః, 14. అహార్యః, 15. నగః).

ఇ) **ఉపప్లవః**-'ఉప'-అవ్యయముగ ఎన్నివిధములుగ ప్రయోగింపబడునో గ్రహింపుడు.

శ్లో॥ *ఉప సామీప్యదాక్షిణ్యప్రజనారమ్భభేదనే।*
ఉత్కోచారాధనే జ్ఞానావజ్ఞాప్రస్తావశిక్షణే॥

శ్లో॥ *భోగాభోజనసాదృశ్యభూషాలిఙ్గనగర్హణే।*
సాన్త్వనానుగ్రహత్యాగాపకారే యజ్ఞకర్మణి॥

శ్లో॥ *యత్నచ్ఛాయా రహోభూషావిరామోద్వాహలేపనే।*
ఔద్ధత్యేఽ ఙ్గీకృతౌ యుక్తావాచాన్తావాసనేబలౌ।
లిప్సాసమ్పర్కగుహ్యేషు భృశాధ్యాహారవైకృతే॥ – *అని అవ్యయకోశమ్ (231)*

(సామీప్యే–దాక్షిణ్యే–ప్రజనే–ఆరమ్భే–భేదనే–ఉత్కోచే–ఆరాధనే–జ్ఞానే– అవజ్ఞాయామ్–ప్రస్తావే–శిక్షణే–భోగే–అభోజనే–సాదృశ్యే–భూషాయామ్–ఆలిఙ్గనే–గర్హణే–సాన్త్వనే–అనుగ్రహే–త్యాగే–అపకారే–యజ్ఞకర్మణి–యత్నే–ఛాయాయామ్–రహోభాషాయామ్–విరామే–ఉద్వాహే–లేపనే–**ఔద్ధత్యే**–అఙ్గీకృతౌ–యుక్తౌ–ఆచాన్తౌ–ఆసనే–బలౌ–లిప్సాయామ్–సమ్పర్కే–గుహ్యే–భృశే–అధ్యాహారే–వైకృతే).

"హీన–పశ్చాద్భావ–ఉద్యోగ–వ్యాప్తి–మారణ–మరణ–అనుకమ్పా–వీప్సాదయోఽ ప్యర్థా –అస్య గ్రన్థేషు నిర్దిష్టాః॥" అను అర్థములందును ప్రయోగింపబడునని తెలిపినది.

ఈ) **'ఉచ్చైః మహత్త్వే'** – 'ఉత్కృష్టే' ఇతి శాకటాయనః। అనిన అవ్యయకోశము, ఈ శ్లోకభాగమైన 'కిం పునర్యస్తథోచ్చైః' । అనుదాని నుదాహరించినది.

5) క్రియారూపములు:– 1) **వక్ష్యతి,** 2) **భవతి** – పూర్వము చెప్పబడినది.

1) వహ (వహ్) ప్రాపణే, మోయుట, ప్రవహించుట, ద్వికర్మకమ్, భ్వా.ప్ర., అనిట్, ఉభయపదీ. పరస్మైపదీ, లృట్–ప్రథమపురుషైకవచనమ్. **వక్ష్యతి**–వక్ష్యతః–వక్ష్యన్తి.

6) అలంకారములు:– ఈ శ్లోకమందలి పూర్వార్ధము ఉత్తరార్ధముచే సమర్థింపబడుటచే నిది అర్థాన్తరన్యాసాలంకారముగ చెప్పబడినది. లక్షణమ్ –

మూ॥ జ్ఞేయః సోఽ ర్థాన్తరన్యాసో వస్తు ప్రస్తుత్య కిఞ్చన।
తత్సాధనసమర్థస్య న్యాసో యోఽ న్యస్య వస్తునః॥ –కావ్యాదర్శః–2.169 బా.నం.వ్యా.

'ఒకానొక విషయమును ప్రస్తావించి, ఆ ప్రస్తుతమైన వస్తువును సమర్థించుటకు సమర్థమైన మరియొక అప్రస్తుత విషయముయొక్క ఏ ప్రతిపాదనము (ఉపన్యాసము) కలదో, అది అర్థాన్తరన్యాసాలంకారముగా తెలియదగినది'.

సఞ్జీవినీవ్యాఖ్యా:– త్వామితి । ఆమ్రాశ్చూతాః కూటేషు శిఖరేషు యస్య స ఆమ్రకూటో నామ సానుమాన్పర్వతః । "ఆమ్రశ్చూతో సరలోఽ సౌ" "కూటోఽ స్త్రీ శిఖరం శృఙ్గమ్" ఇతి చామరః । ఆసారో ధారావృష్టిః । "ధారాసమ్పాత ఆసారః" ఇత్యమరః । తేన ప్రశమితో వనోపప్లవో దావాగ్నిర్యేన తమ్, కృతోపకారమిత్యర్థః । అధ్వశ్రమేణ పరిగతం వ్యాప్తం త్వాం సాధు సమ్యఙ్మూర్ధ్నా వక్ష్యతి వోఢా । వహేర్లృట్ । తథా హి–క్షుద్రః కృపణోఽ పి। "క్షుద్రో దరిద్రే కృపణే నృశంసే" ఇతి యాదవః । సంశ్రయాయ సంశ్రయణాయ మిత్రే సుహృది । "అథ మిత్రం సఖా సుహృత్" ఇత్యమరః। ఆగతే సతి।

ప్రథమసుకృతాపేక్షయా పూర్వోపకారపర్యాలోచనయా విముఖో న భవతి యస్తథా తేన ప్రకారేణోచ్చైరున్నతః స ఆమ్రకూటః కిం పునర్విముఖో న భవతీతి కిము వక్తవ్య మిత్యర్థః। ఏతేన ప్రథమావసథే సౌఖ్యలాభాత్తే కార్యసిద్ధిరస్తీతి సూచితమ్ । తదుక్తం నిమిత్తనిదానే – "ప్రథమావసథే యస్య సౌఖ్యం తస్యాఖిలేఽధ్వని శివం భవతి యాత్రాయామన్యథా త్వశుభం ధ్రువమ్ ॥" ఇతి ॥ 17 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా: –అథ వలగణ్డీతి ప్రసిద్ధమార్గస్థం విశ్రామమణ్డపద్వయమత్యుచ్చత్వాత్పర్వతద్వయముత్ప్రేక్షతే శ్లోకద్వయేన – త్వామాసారేతి । శ్రీకృష్ణ! సార సమ్యక్ త్వం, సారాత్ ఆ ఆసారం సమ్యక్త్వపర్యన్తమిత్యర్థః । ప్రశమితః వనస్య ఉచ్చాభివృష్టస్య భూతలే ప్రవహతశ్చోభయతశ్చాపి జలస్య ఉపప్లవ ఉపద్రవో యత్ర । అత్యుచ్చత్వాదుపరి పాషాణాచన్నత్వాచ్చ జలాన్యుపప్లవవన్తి । ఏవం యథా స్యాత్ సాధ చ యథా స్యాత్తథా। అధ్వశ్రమపరిగతం త్వాం సానుమాన్ గిరిరివాత్యుచ్చో వలగణ్డీ పర్వతః । భవన్నైవేద్యార్థం భక్తైరానీయ స్థాపితానామామ్రాణాం కూటో యస్మిన్ తథాభూతః । ప్రాప్తే మిత్రే వయస్యే విముఖో న భవతి । యస్తథోచ్చైరనన్యసాధారణః పరమమిత్రం పరమేశ్వరశ్చ తస్మిన్ పరమాత్మని త్వయి, పాదరజీకృతాపవర్గే ప్రాప్తే కిం పునః । త్వద్విశ్రామార్థమర్ధమార్గే మయా ఘటితో దేవాలయోఽపి సఫలోఽస్తు ॥ 17 ॥

విద్యుల్లతావ్యాఖ్యా: – అథ దూరసరణిగమనఖిన్నస్య విశ్రమస్థానముపదిశతి –– త్వామితి। 'ఆసారః స్యాత్ప్రసరణే వేగవృష్టౌ సుహృద్బలే' ఇతి వైజయన్తీ। ప్రశమితః ప్రకర్షేణ నాశితః వనోపప్లవః దవప్లోషలతాశోషాదిస్తటకాననోపద్రవో యస్య । సాధు సమ్యక్ । మూర్ధ్నా శిఖరేణ, శిరసేతి చ । వక్ష్యతీతి, వహతేర్ధాతోర్లృటి । శిరసా వహనం నామ లక్షణయా సత్కారాతిశయః। అధ్వశ్రమపరిగతం మార్గగమనసమ్భృతేనాయాసేన సమేతమ్, తదానీం విశేషతః సత్కారస్యౌచిత్యమ్, అన్యథా తాటస్థ్యమపి నాతిదోషాయేతి భావః । సానుమాన్ పర్వతః। ఆమ్రకూట ఇతి నామ। కుతోఽత్ర నిశ్చయః, జనమనసామనవ –స్థానాదిత్యాశఙ్క్యాహ –– క్షుద్రః కులాదిభిర్నీచః । ప్రథమసుకృతాపేక్షయా స్వవిషయే పూర్వం తేన ప్రత్యుక్తముపకారమాలోచ్య । సంశ్రయాయ స్వగృహనివాసార్థమ్ । ప్రాప్తే నిధావివాత్మనాన్వేషణీయే స్వయముపగత ఇత్యర్థః । మిత్రే 'ఇహ లోకసుఖం మిత్రమ్' ఇతి లక్షితార్థస్య మిత్రశబ్దస్య ముఖ్యాభిధేయే పుంసి । అనేన అభఙ్గురప్రేమాస్పదత్వం సుహృదాం సూచితమ్। తథా కుమారసమ్భవే––'**ప్రమదాస్వనవస్థితం నృణాం న కలు ప్రేమ చలం సుహృజ్జనే**', ఇతి । అత్ర నృణామితి న తు సతామితి సదసత్సాధారణత్వమ్, న చలమిత్యభఙ్గురత్వం చ సుహృత్ప్రేమ్ణః ప్రకాశితమ్ । విముఖః ప్రతినివృత్తముఖః, అనాదర ఇతి యావత్ । కిం పునర్యః స ఇత్యాక్షిప్యతే, తస్య స్వప్నేఽపి వైముఖ్యం నాశఙ్కనీయమితి భావః । తథేతి, అనుభవాభినయః । ఉచ్చః ఉన్నతః, ప్రాణాత్యయేఽప్యనుచితేష్వదత్తదృష్టిరిత్యర్థః। అత్ర పూర్వార్ధే సమాసోక్తిమూలాప్రస్తుతప్రశంసా, ఉత్తరార్ధేఽర్థాన్తరన్యాసః ॥ 17 ॥

శ్లో॥ ఛన్నోపాన్తః పరిణతఫలద్యోతిభిః కాననామ్రై
స్త్వయ్యారూఢే శిఖరమచలః స్నిగ్ధవేణీసవర్ణే।
నూనం యాస్యత్యమరమిథునప్రేక్షణీయామవస్థాం
మధ్యే శ్యామః స్తన ఇవ భువః శేషవిస్తారపాణ్డుః॥ 18

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- ఛన్న+ఉపాన్తః, పరిణత-ఫల-ద్యోతిభిః, కానన+ఆమ్రైః, త్వయి,+ఆరూఢే, శిఖరమ్, అచలః, స్నిగ్ధ-వేణీ-సవర్ణే। నూనం, యాస్యతి,+అమర-మిథున-ప్రేక్షణీయామ్, అవస్థామ్, మధ్యే, శ్యామః, స్తనః, ఇవ, భువః, శేష-విస్తార-పాణ్డుః॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

పరిణత-ఫల-ద్యోతిభిః	=	పండిన పండ్లచేత ప్రకాశించునట్టి,
కానన+ఆమ్రైః	=	అడవి మామిడి చెట్లతో,
ఛన్న+ఉపాన్తః	=	కప్పబడిన పార్శ్వములుగల,
అచలః	=	ఆమ్రకూటపర్వతము,
స్నిగ్ధ-వేణీ-సవర్ణే	=	చిక్కనైన జడలతో సమానమైన వర్ణముగల,
త్వయి	=	నీవు,
శిఖరమ్	=	శిఖరమును,
ఆరూఢే (సతి)	=	అధిరోహించినవాడవగుచుండగా,
మధ్యే	=	నడుమ,
శ్యామః	=	నల్లనిదియు,
శేష-విస్తార-పాణ్డుః	=	మిగిలిన చోటంతయు తెల్లనిదియునైన,
భువః	=	భూమియొక్క,
స్తనః ఇవ	=	స్తనమువలె,
అమర...ప్రేక్షణీయామ్	=	ఆకాశమందు సంచరించు దేవతల జంటలచే చూడదగిన.
అవస్థామ్	=	స్థితిని,
నూనమ్	=	నిశ్చయముగ,
యాస్యతి	=	పొందును.

తాత్పర్యము:- ఓ మేఘుడా! పండిన పండ్లచేత ప్రకాశించునట్టి అడవి మామిడి చెట్లతో కప్పబడిన పార్శ్వములుగల ఆమ్రకూటపర్వతము, చిక్కనికేశములతో సమానమైన వర్ణము గల నీవు, పర్వతశిఖరమున అధిరోహించినవాడవగుచుండగా, నడుమ నల్లనిదియు, మిగిలినచోటంతయు తెల్లనిదియునై, భూమియొక్క స్తనమువలె, ఆకాశమందు సంచరించు దేవతల జంటలచే చూడదగిన స్థితిని నిశ్చయముగ పొందును.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

పరిణత...ద్యోతిభిః-(తృ.బ.), కాననామ్రైః-(తృ.బ.)., ఛన్నోపాన్తః-(ప్ర.ఏ.), అచలః

–(ప్ర.ఏ.), స్నిగ్ధ....సవర్ణే–(స.ఏ.), త్వయి–(స.ఏ.), శిఖరమ్–(ద్వి.ఏ.) ఆరూఢే–(స.ఏ.), మధ్యే–(స.ఏ.), శ్యామః–(ప్ర.ఏ.), శేష...పాణ్డుః–(ప్ర.ఏ.), భువః–(ష.ఏ.), స్తనః–(ప్ర.ఏ.), ఇవ–(అవ్య.), అమర...యామ్–(ద్వి.ఏ.), అవస్థామ్–(ద్వి.ఏ.), నూనమ్–(అవ్య.), యాస్యతి–(క్రియ).

2) సమాసములు: –

అ) ఛన్న ఉపాన్తో యస్య సః, ఛన్నోపాన్తః – బహువ్రీహిః.

ఆ) పరిణతాని చ ఫలాని పరిణతఫలాని (కర్మధారయః), తైః ద్యోతిభిః (తృ.త.), పరిణతఫలద్యోతిభిః.

ఇ) కాననే ఆమ్రః కాననామ్రః, తైః కాననామ్రైః (సప్తమీ తత్పురుషః).

ఈ) స్నిగ్ధయా వేణీ తస్యాః సదృశః వర్ణః యస్య సః, స్నిగ్ధవేణీసవర్ణః (బహువ్రీహిః), తస్మిన్, స్నిగ్ధ....సవర్ణే.

ఉ) అమరాణాం మిథునాని, అమరమిథునాని, (ష.త.), అమరమిథునానామ్ ప్రేక్షణీయా, అమరమిథనప్రేక్షణీయా (ష.త.), తామ్, అమర....యామ్.

ఊ) శేషే విస్తారః శేషవిస్తారః, శేషవిస్తారే పాణ్డుః, శేష ... పాణ్డుః (స.త.)

3) పాఠాంతరములు: – మధ్యే శ్యామః > మేఘశ్యామః

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు: –

అ) **స్తన ఇవ :** 1) స్తనః, 2) ఇవ

1) *స్తనః–స్తన్యతే శబ్ద్యతే కాముకైః, స్తనయతి కథయతి వక్షః, శోభామితి వా। స్తన్ శబ్దే + ఘఞ్.*

"ఉరసిజకుచవక్షోరుహపయోధరాః స్తనసమాన నామాని।"– హలాయుధకోశః–526.

శ్లో॥ *స నిర్విశ్య యథాకామం తటేష్వాలీనచన్దనౌ।*
***స్తనా**వివ దిశస్తస్యాః శైలౌ మలయదర్దురౌ॥* – రఘువంశమ్–4.51

"రఘుమహారాజు, దరులయందు వ్యాప్తమైన గంధవృక్షములును గంధలేపనము కలిగిన ఆ దక్షిణదిక్కుయొక్క స్తనములవలెనున్న మలయదర్దుర నామకములైన పర్వతములపై స్వేచ్ఛగా విహరించి....."

2) **ఇవ** – "ఇవ ఈషదర్థోపమోత్ప్రేక్షావాక్యాలఙ్కారేషు" (ఈషదర్థే–ఉపమాయామ్–ఉత్ప్రేక్షాయామ్–వాక్యాలఙ్కారే) వాక్యాలఙ్కారో నామ నిరర్థకత్వమ్ । నిదర్శనమపి ఉపమాయామేవ పర్యవస్యతి । అవధారణార్థేఽపి । – అని అవ్యయకోశము.

ఆ) The dark cloud on the summit of (ఆమ్రకూట) is compared to the dark nipple of the breast, and the slopes of mountain, yellowish green on account of the mango-trees, to the rest of the breast - Karmarkar.

ఇ) శ్లో॥ *నీలాలకే మేఘచయే–మేచకే స్తనచూచుకే।*
మణ్డలే కృష్ణసర్పాణాం–సర్పవేణీ నిగద్యతే॥ అని దక్షిణావర్తనాథుడు.

5) క్రియారూపములు :– 1) యాస్యతి

1) యా–ప్రాపణే (పొందుట, వెళ్ళుట), అ.ప్ర., సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ.
లృట్–ప్ర.పు.ఏ.వ. **యాస్యతి**–యాస్యతః–యాస్యన్తి.

6) అలంకారములు:– "ఆర్థీ ఉపమా" – 'స్నిగ్ధవేణీసవర్ణే' అనుచోట ఆర్థీఉపమాలఙ్కార మున్నదని చెప్పదగును. లక్షణమ్ –

కా॥ *సాధర్మ్యముపమా > భేదే పూర్ణా లుప్తా చ।*
సాగ్రిమా శ్రౌత్యార్థీ చ భవేద్వాక్యే సమాసే తద్ధితే తథా॥ –కావ్యప్రకాశః–10.1

వృత్తిః :– 1) ఉపమానోపమేయయో రేవ న తు కార్యకారణాదికయోః సాధర్మ్యం భవతీతి తయోరేవ సమానేన ధర్మేణ సంబన్ధః ఉపమా. భేదగ్రహణ మనన్వయవ్యవచ్ఛేదాయ.

2) ఉపమానోపమేయసాధారణధర్మోపమాప్రతిపాదకానాముపాదానే పూర్ణా. ఏకస్య ద్వయోస్త్రయాణాం వా లోపే లుప్తా.

3) అగ్రిమా పూర్ణా. యథేవ వాది శబ్దా యత్పరాస్తస్యైవోపమానతా ప్రతీతిరితి యద్య ప్యుపమాన విశేషణాన్యేతే తథాపి శబ్దశక్తిమహిమ్నా శ్రుత్యైవ షష్ఠీవత్ సంబన్ధం ప్రతిపాద యన్తీతి తత్సద్భావే **శ్రౌతీ ఉపమా**. తథైవ 'తత్ర తస్యేవ' ఇత్యనేన ఇవార్థే విహితస్య వతేః ఉపాదానే. 'తేన తుల్యం ముఖమ్' ఇత్యాదౌ ఉపమేయే ఏవ. 'తత్ తుల్యమ్ అస్య' ఇత్యాదౌ చ ఉపమానే ఏవ 'ఇదం చ తచ్చ తుల్యమ్' ఇత్యుభయత్రాపి తుల్యాది శబ్దానాం విశ్రాన్తిరితి సామ్యపర్యాలోచనయా తుల్యతాప్రతీతిరితి సాధర్మ్యస్యార్థత్వాత్ తుల్యాదిశబ్దోపాదానే ఆర్థీ. తద్వత్ 'తేన తుల్యం క్రియాచేద్వతిః' ఇత్యనేన విహితస్య వతేః స్థితౌ. 'ఇవేన నిత్యసమాసో విభక్త్యలోపః పూర్వపదప్రకృతిస్వరత్వం చ' ఇతి నిత్యసమాసే ఇవ శబ్దయోగే సమాసగా.

i) "ఉపమానోపమేయాలకు భేదం ఉంటుండగా సమానమైన ధర్మం కలిగి ఉండటం ఉపమ". ii) ఇది పూర్ణ, లుప్త అని రెండు విధాలు. iii) పూర్ణోపమ ముందుగా – a) **శ్రౌతీ**–శబ్దంచేత బోధింపబడేది. b) **ఆర్థీ**–(అర్థము ద్వారా లభ్యమయ్యేది). ఇవి వాక్యగతం అనీ, సమాసగతం అనీ, తద్ధితగతం అనీ మూడు విధములు.

'సిగ్నవేణీసవర్ణే' అనుచోట అర్థాన్నిబట్టి తరువాత తెలిసేది గనుక ఇది 'ఆర్థీఉపమా'.

సఞ్జీవినీవ్యాఖ్యా:– ఛన్నేతి । హే మేఘ! పరిణతైః పరిపక్వైః ఫలైర్ద్యోతన్త ఇతి తథోక్తైః । ఆషాఢే వనచూతాః ఫలన్తి పచ్యన్తే చ మేఘవాతేనేత్యాశయః । కాననామ్రైర్వనచూతై శ్ఛన్నోపాన్త ఆవృతపార్శ్వో౽ చల ఆమ్రకూటాద్రిః స్నిగ్ధవేణీసవర్ణే మసృణకేశబన్ధచ్ఛాయే,

శ్యామవర్ణ ఇత్యర్థః । "వేణీ తు కేశబన్ధే జలస్రుతౌ" ఇతి యాదవః । త్వయి శిఖరం శృఙ్గమారూఢే సతి । "యస్య చ భావేన భావలక్షణమ్" (పా. 2. 3. 37) ఇతి సప్తమీ । మధ్యే శ్యామః శేషే మధ్యాదన్యత్ర విస్తారే పరితః పాణ్డుర్హరిణః । "హరిణః పాణ్డురః పాణ్డుః" ఇత్యమరః । భువః స్తన ఇవ । అమరమిథునానామ్, ఖేచరాణామితి భావః । ప్రేక్షణీయాం దర్శనీయామవస్థాం నూనం యాస్యతి । 'మిథున' గ్రహణం కామినామేవ స్తనత్వేనోత్ప్రేక్షా సమ్భవతీతి కృతమ్ । యథా పరిశ్రాన్తః కశ్చిత్కామీ కామినీనాం కుచకలశే విశ్రాన్తః సన్ స్వపితి తద్వద్భువానపి భువో నాయికాయాః స్తన ఇతి ధ్వనిః ॥ 18 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– ఛన్నోపాన్త ఇతి । హే శేష! బలభద్ర! వేణ్యాః కేశవిన్యాసస్య సమానవర్ణః కృష్ణస్నిగ్ధః స యస్య, తస్మిన్ । ఈదృశీమవస్థాం యాస్యతి । కిమ్భూతః । పరిణతఫలద్యోతిభిః కాననామ్రైః త్వదర్థం వైష్ణవైః కృతానాం కాననానాముపవనానాం యే ఆమ్రవృక్షాస్తైః కాననామ్రైః । కాననం బ్రహ్మముఖమేవ ఆమ్రఫలానాం స్వాదసామ్యాత్ తత్ ప్రాప్తిహేతుతయా కారణే కార్యోపచారాద్వా । అత్రాపి ఆమ్రఫలాస్వాదో బ్రహ్మాస్వాద –సమ ఇతి భావః। తైః ఛన్నోపాన్తః। అతః స్వయం సుధాలిప్తః। పక్వామ్రైః ఛన్నోపాన్తః। తత్కాన్త్యా చ విస్తార – పాణ్డుః ఉత్ప్రేక్షతే । భవనం భూః భావే క్యప్ । ఉత్పత్తిరిత్యర్థః। సైవ స్త్రీ । మధ్యే ముఖే శ్యామః । సర్వతః పాణ్డుః పశ్యతాం ఆమ్రఫలాన్యర్పయతామ్ । వాజరీ (వాఉరీ) స్త్రియాః గర్భిణ్యాః స్తన ఇవ । అవస్థాం కిమ్భూతామ్ । అమరమిథునం దేవస్త్రీపుంసౌ ప్రేక్షణీయం యస్తాస్తాం, స్త్రియాః స్తనే పాణ్డౌ శ్యామముఖే చ సతి గర్భిణీతి జ్ఞాయతే । తస్యాః గర్భే స్త్రీపురుషో వోత్పస్యతే ఇతి చ । (అత్ర పశ్యతాం నివేదతామీభ్జని స్తా స్తనే తాదృశి)? దేవీ–స్త్రీ–పురుషో వా దేవో భవిష్యతీతి జ్ఞాతవ్యమ్ । ఏతస్మాదేవ జన్మనః స్త్రీపురుషో దేవీ దేవో వా భవిష్యతీత్యర్థః । వేణీ స్త్రీకేశబన్ధనే । నద్యాదేరన్తరే దేవతాం తే ఇతి చ ॥ 18 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– త్వదుపగమేన తస్య లోకోత్తరచమత్కారగోచరత్వం భవిష్యతీత్యాహ ––ఛన్నోపాన్త ఇతి । స్థగితః అర్థాత్ శిఖరసవిధప్రదేశో యస్య । పరిణతఫలద్యోతిభిః పాకపాణ్డురఫలభరోద్భాసిభిః । కాననామ్రైః తటవనరూఢచూతద్రుమైః । అనేన జనానుప భోగ్యత్వాత్సమగ్రఫలజాలకఞ్చుకితవిటపసఞ్చయత్వముక్తమ్ । సర్పవేణీసవర్ణే సర్పవేణీ నామ మేచకరుచిః కశ్చిత్ పదార్థః సర్పసదృశాకారః । 'నీలాలకే మేఘచయే మేచకే స్తనచూచుకే । మణ్డలే కృష్ణసర్పాణాం సర్పవేణీ నిగద్యతే ॥' ఇతి దివాకరః । కామినీకేశబన్ధ విశేషో వా, తత్సమానచ్ఛాయే । సర్పవేణీతి కృష్ణభుజఙ్గభోగమణ్డలమితి కేచిత్ । నూనం తర్కే । 'తర్కనిశ్చయయోర్నూనమ్' ఇతి వైజయన్తీ । అమరమిథునప్రేక్షణీయాం ధరణి తలోదన్తసన్దర్శనకుతూహలేన వియతి విమానేన సఞ్చరమాణానాం సురమిథునానాం ప్రకర్షేణేక్షణయోగ్యామ్ । మధ్యే చూచుకప్రదేశే । శేషవిస్తారపాణ్డుః తద్వ్యతిరిక్తే నిజమణ్డలా భోగే తారుణ్యజనితలావణ్యపాణ్డిమా, తథా రఘువంశే –– **'అథాస్య రత్నగ్రథితోత్తరీయ**

మేకాన్తపాణ్డుస్తనలమ్బిహారమ్' ఇతి । ఉత్ప్రేక్షాబలాత్ వృత్తోత్తుఙ్గనివేశత్వం గిరేరప్యవసీయతే। అత్ర లవణసాగరసలిలనీలపరిధానాయా వనజనపదనగనగరచిత్రతరపత్రభఙ్గభాజో గఙ్గాదితరఙ్గిణీపూరతారహారనికరహారిణ్యాః క్షితితరుణ్యా వికచకువలయమేచకచూచుకో ద్విరదరదనఖణ్డపాణ్డుమణ్డలః కుచకలశ ఇవాయమిదానీమవనిధర ఇత్యుత్ప్రేక్షమాణై ర్విలాసిభిరుల్లసితనర్మసంలాపైర్వైమానికమిథునైః సకౌతుకవిలోకనీయాం కామపి రమణీయతాముపలప్స్యత ఇత్యర్థః । ఉత్ప్రేక్షాత్రాలఙ్కారః ॥ 18 ॥

శ్లో॥ స్థిత్వా తస్మిన్వనచరవధూభుక్తకుఞ్జే ముహూర్తం
తోయోత్సర్గద్రుతతరగతిస్తత్పరం వర్త్మ తీర్ణః।
రేవాం ద్రక్ష్యస్యుపలవిషమే విన్ధ్యపాదే విశీర్ణాం
భక్తిచ్ఛేదైరివ విరచితాం భూతిమఙ్గే గజస్య॥ **19**

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- స్థిత్వా, తస్మిన్, వనచర-వధూ-భుక్త-కుఞ్జే, ముహూర్తమ్,
తోయ+ఉత్సర్గ-ద్రుతతర-గతిః, తత్పరమ్, వర్త్మ, తీర్ణః।
రేవామ్, ద్రక్ష్యసి,+ఉపలవిషమే, విన్ధ్య-పాదే, విశీర్ణామ్,
భక్తి-చ్ఛేదైః,+ఇవ, విరచితామ్, భూతిమ్, అఙ్గే, గజస్య॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

వనచర...భుక్త-కుఞ్జే	=	కిరాత స్త్రీలచే అనుభవింపబడిన పొదిరిండ్లుగల,
తస్మిన్	=	ఆ యామ్రకూటపర్వతమందు,
ముహూర్తమ్	=	ముహూర్తకాలము,
స్థిత్వా	=	నిలిచి,
తోయ...గతిః (సన్)	=	వర్షించుటచేత మిక్కిలి శీఘ్రగమనము గలవాడవగుచు,
తత్పరమ్	=	ఆపై,
వర్త్మ	=	మార్గమును,
తీర్ణః	=	దాటినవాడవై,
ఉపల-విషమే	=	రాళ్ళచే 'ఎగుడు దిగుడు' గా నున్న,
విన్ధ్య-పాదే	=	వింధ్యపర్వత సమీప ప్రదేశమునందు,
విశీర్ణామ్	=	అంతటను వ్యాపించిన,
రేవామ్	=	నర్మదానదిని,
గజస్య	=	ఏనుగుయొక్క
అఙ్గే	=	శరీరమున,
భక్తి-చ్ఛేదైః	=	రచనా భంగిమలచేత,
విరచితామ్	=	చేయబడిన,
భూతిమ్ ఇవ	=	భూతిని వలె (సోయగమును వలె)
ద్రక్ష్యసి	=	చూడగలవు.

తాత్పర్యము:– ఓ మేఘుడా! కిరాతస్త్రీలచే అనుభవింపబడిన పొదరిండ్లు గల ఆ యామ్రకూట పర్వతమందు ముహూర్తకాలమునిలిచి, వర్షించుటచేత, శీఘ్రగమనము గలవాడవగుచు, ఆపై మార్గమును దాటినవాడవై, రాళ్ళచే ఎగుడు దిగుడుగనున్న వింధ్య పర్వత సమీప ప్రదేశమునందంతటను వ్యాపించిన నర్మదానదిని, ఏనుగుయొక్క శరీరమున రచనాభంగిమలచేత చేయబడిన భూతివలె చూడగలవు.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

వనచర...కుఞ్జే–(స.ఏ.), తస్మిన్–(స.ఏ.), ముహూర్తమ్–(ప్ర.ఏ.), స్థిత్వా–(కృత్తు), తోయ...గతిః–(ప్ర.ఏ.), తత్పరమ్–(అవ్య.), వర్త్మ–(ద్వి.ఏ.), తీర్ణః–(ప్ర.ఏ.), ఉపలవిషమే–(స.ఏ.), విన్ధ్యపాదే–(స.ఏ.), విశీర్ణామ్–(ద్వి.ఏ.), రేవామ్–(ద్వి.ఏ.), గజస్య–(ష.ఏ.), అఙ్గే–(స.ఏ.), భక్తిచ్ఛేదైః–(తృ.బ.), విరచితామ్–(ద్వి.ఏ.), భూతిమ్–(ద్వి.ఏ.), ఇవ–(అవ్య.), ద్రక్ష్యసి–(క్రియ).

2) సమాసములు:–

అ) వనే చరన్తీతి వనచరాః (ఉపపదతత్పురుషః), తేషాం వధ్వః, తాభిః భుక్తాః కుఞ్జాః యస్మిన్, తస్మిన్, వనచరవధూభుక్తకుఞ్జే, బహువ్రీహిః.

ఆ) తోయస్య ఉత్సర్గః తోయోత్సర్గః,(ష.త.),తేన ద్రుతతరగతిః,(తృ.త), తోయోత్సర్గ...గతిః

ఇ) తస్మాత్ పరమ్ – తత్పరమ్, సుప్సుపేతి సమాసః.

ఈ) ఉపలేన విషమః ఉపలవిషమః, (తృ.త.) తస్మిన్ ఉపలవిషమే.

ఉ) వింధ్యస్య పాదే విన్ధ్యపాదే (ష.త.).

3) పాఠాంతరములు:– 1) స్థిత్వా తస్మిన్ > తస్మిన్స్థిత్వా, 2) తోయోత్సర్గ ద్రుతతర...> తోయోత్సర్గాద్ద్రుతతర, తోయోత్సర్గాల్లఘుతర, 3) విన్ధ్యపాదే > బన్ధ్యపాదే.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణాలు–కావ్యప్రయోగములు:–

అ) **ముహూర్తమ్:** 1)'హుర్ఛ్+క్త. ధాతోః పూర్వం ముట్ చ', ముహూర్తః. –వాచస్పత్యము.

2) *అష్టాదశనిమేషాస్తు కాష్ఠా, త్రింశత్తు తాః కలా।*
*తాస్తు త్రింశత్ క్షణః, తే తు **ముహూర్తో** ద్వాదశాస్త్రియామ్॥*
తేతు త్రింశదహోరాత్రః, పక్షస్తే దశపఞ్చ చ।
పక్షౌ పూర్వాపరౌ శుక్లకృష్ణౌ, మాసస్తు తావుభౌ॥ – అమరకోశము.

"పదునెనిమిది రెప్పపాట్ల కాలము కాష్ఠ" యనబడును. శేషం స్పష్టమ్.

ఆ) **విన్ధ్యపాదే** – విదధాతి కరోతి భయమ్ > విన్ధ్యః.

1) శ్లో॥ *మహేన్ద్రో మలయః సహ్యః శుక్తిమానృక్ష ఏవ చ।*
***విన్ధ్య**శ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః॥*

(మహేన్ద్రము–మలయము–సహ్యము–శక్తిమంతము–ఋక్షము–వింధ్యము–పారియాత్రము అనునవి సప్తకులపర్వతములు) – శివతత్త్వరత్నాకరము–4.1.19–20

2) శ్లో॥ *హిమవద్విన్ధ్యయోర్మధ్యం యత్ప్రాగ్వినశనాదపి।*
ప్రత్యగేవ ప్రయాగాచ్చ–మధ్యదేశః ప్రకీర్తితః॥

వింధ్య హిమాలయ పర్వతముల మధ్య, సరస్వతీ నదికి తూర్పున, ప్రయాగకు పడమరగ నున్న భాగము – మధ్యదేశము. – మనుస్మృతిః – 2–21.

3) శ్లో॥ *హిమవాన్నిషధో* ***విన్ధ్యో*** *మాల్యవాన్ పారియాత్రకః।*
గన్ధమాదనమన్యే చ హేమకూటాదయో నగాః॥ – అని అమరకోశము.

ఇ) **రేవామ్ –** 1) రేవా–రేవతే *ఉత్ప్లుత్యగచ్ఛతీతి । రేవ్+అచ్+టాప్.*

2) *.....మేఖలకన్యా చ నర్మదా* ***రేవా॥*** – హలాయుధకోశం.

3) శ్లో॥ *గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి ।*
నర్మదే సిన్ధు కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు॥ ఇవి సప్తనదములుగా ప్రసిద్ధి.

4) శ్లో॥ *యః కౌమారహరః స ఏవ హి వరస్తా ఏవ చైత్రక్షపా*
స్తే చోన్మీలిత మాలతీసురభయః ప్రౌఢాః కదమ్బానిలాః।
సా చైవాస్మి తథాపి 'తత్ర సురతవ్యాపారలీలావిధౌ
రేవా *రోధసి వేతసీ తరుతలే చేతః సముత్కణ్ఠతే॥'* – *కావ్యప్రకాశః 1.1*

ఈ శ్లోకం కాశ్మీరదేశీయురాలైన శిలాభట్టారిక రచించిన శ్లోకం అని ప్రసిద్ధి. మమ్మటార్యుడు, తన కావ్యప్రకాశమునందు ప్రథమోల్లాసమున కావ్యస్వరూపాన్ని విశదీకరించి ఈ శ్లోకము నుదాహరించినాడు.

"...మనస్సు రేవానదీతీరంలో నీటిప్రబ్బలితీగలు మండపంగా ఏర్పడిన వృక్షములలో సురతవ్యాపారం కోసం ఉవ్విళ్ళూరుతుంది."

5) శ్లో॥ *అస్యాఙ్కలక్ష్మీర్భవదీర్ఘబాహో–ర్మాహిష్మతీ వప్రనితమ్బకాఞ్చీమ్।*
*ప్రాసాదజాలైర్జలవేణిరమ్యాం–***రేవాం** *యది ప్రేక్షితుమస్తి కామః॥ –ర.వం.6.43*

"మాహిష్మతీ నగరముయొక్క ప్రాకారమనెడి పిరుదునకు మొలనూలైనదియును, తనయందలి జలప్రవాహముచే రమ్యమైనదియును అగు, ఈ **రేవా** నదిని రాజ ప్రాసాదపుకిటికీలనుండి నీవు చూచుటకు ఇష్టపడుదువేని దీర్ఘబాహుడైన ఈ ప్రతీపమహారాజుయొక్క అంకమునకు లక్ష్మివి కమ్ము."

5) క్రియారూపములు :– 1) ద్రక్ష్యసి

1) దృశిర్ (దృశ్) ప్రేక్షణే (చూచుట)–భ్వా.ప్ర., సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ.
లృట్– మ.పు.ఏ.వ.– **ద్రక్ష్యసి** – ద్రక్ష్యథః– ద్రక్ష్యథ.

6) అలంకారములు:– ఈ శ్లోకమున రేవావిన్ధ్యలయందు లింగకార్యముల సాదృశ్యము నాయికా నాయకులయందారోపితమగుటచే సమాసోక్తి. శ్రౌతీ ఉపమలు చెప్పబడినవి. ఉభయమునకు అంగాంగిభావమున సంకరాలఙ్కారము చెప్పదగును.

సమాసోక్తిః – లక్షణమ్: *వస్తు కిఞ్చిదభిప్రేత్య తత్తుల్యస్యాన్యవస్తునః। 28*
ఉక్తిః సమాసరూపత్వాత్సా సమాసోక్తి రిష్యతే।
అన్యాపదేశ ఇత్యస్యా నామాన్యచ్చోచ్యతే యథా॥ 29

సంకరః – లక్షణమ్: *"నానాలఙ్కారసంయోగాత్కథ్యతే సఙ్కరో" యథా॥ 49*
– అలఙ్కారసంగ్రహః – 5

సఞ్జీవినీవ్యాఖ్యా:– స్థిత్వేతి । హే మేఘ! వనే చరన్తి తే వనచరాః । "తత్పురుషే కృతి బహులమ్" (పా. 6. 3. 14) ఇతి బహుళగ్రహణాద్ లుగ్భవతి । తేషాం వధూభిర్భుక్తాః కుఞ్జా లతాగృహా యత్ర తస్మిన్ । "నికుఞ్జకుఞ్జౌ వా క్లీబే లతాదిపిహితోదరే" ఇత్యమరః । తత్ర తే నయనవినోదోఽస్తీత్యర్థః । తస్మిన్నామ్రకూటే ముహూర్తమల్పకాలమ్, న తు చిరమ్, స్వకార్యవిరోధాదితి భావః । "ముహూర్తమల్పకాలే స్యాద్ఘటికాద్వితయేఽపి చ" ఇతి శబ్దార్ణవే । స్థిత్వా విశ్రమ్య । తోయోత్సర్గే "త్వామాసార–" ఇత్యుక్తవర్షణేన ద్రుతతరగతిర్లాఘవాద్ధేతోరతిక్షిప్రగమనః సన్ । తస్మాదామ్రకూటాత్పరం తత్పరం వర్త్మ మార్గం తీర్ణోఽతిక్రాన్తః । ఉపలైః పాషాణైర్విషమే విన్ధ్యస్యాద్రేః పాదే ప్రత్యన్తపర్వతే। "పాదాః ప్రత్యన్తపర్వతాః" ఇత్యమరః । విశీర్ణాం సమన్తతో విసృమరామ్ । ఏతేన కస్యాశ్చిత్కాముక్యాః ప్రియతమచరణపాతోఽపి ధ్వన్యతే । రేవాం నర్మదామ్ । "రేవా తు నర్మదా సోమోద్భవా మేకలకన్యకా" ఇత్యమరః। గజస్యాఙ్గే శరీరే భక్తయో రచనాః, రేఖాః ఇతి యావత్ । "భక్తిర్నిషేవణే భాగే రచనాయామ్" ఇతి శబ్దార్ణవే । తాసాం ఛేదైర్భఙ్గిభిర్భాభిర్విరచితాం భూతిం శృఙ్గారమివ భసితమివ వా । "భూతిర్మాతఙ్గశృఙ్గారే జాతౌ భస్మని సమ్పది" ఇతి విశ్వః । ద్రక్ష్యసి, అయమపి మహాంస్తే నయనకౌతుకలాభ ఇతి భావః ॥ 19 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– వలగణ్డిసమీపస్థామష్టదిగ్ప్రణాలీం వర్ణయతి –– స్థిత్వేతి । రే వనచర! నావిక! ఆటవిక! వాజన! తోయే –– ప్రవృద్ధమహానదీజలే ఉత్సర్గాదర్థాన్నావా ద్రుతతరగతిః శీఘ్రమాగతస్త్వం వధూభిః (సుగన్ధి శారువౌ అధిభిరేవ) ? స్త్రీభిః భుక్తముప భుక్తం కుఞ్జం యస్య అస్మిన్ వలగణ్డీశైలే ముహూర్తం స్థిత్వా । తత్పరం వర్త్మ తీర్ణః సన్। హే ఉపలవిషమే పర్వతసమూహభువి ఆగతత్వాత్ తత్ర తత్ర పాషాణౌఘస్థిత దుర్లఙ్ఘ్యే దేవి! మహానది! హే విన్ధ్యపా! విన్ధ్యాచలనివాసిని! దేవి సుభద్రే! వాం యువాం ద్రక్ష్యసి। హే వనచరాటవిక! త్వమ్ । హే విన్ధ్యపాదేవి త్వమ్ । హే నావిక! వనచర! త్వమ్ । హే ఉపలవిషమే మహానది త్వం ద్రక్ష్యసీత్యర్థః । హే ఉపలవిషమే ! హే విన్ధ్యపాదేవి! మహానది! సుభద్రే! త్వఞ్చ త్వఞ్చ వాం యువయోర్విషయే । గజస్య గజాః సన్త్యస్యేతి,

అర్శ ఆద్యణ్ । గజపతిన్నపస్యేత్యర్థః । తస్య భూతిం – సమ్పత్తిం, ఉభయోరఙ్గే స్రోతసి అవయవే చ వద్ధాభరణయోః అర్పణేన శీర్ణాం సమాప్తామ్ । ఉత్ప్రేక్షతే । భక్తిచ్ఛేదైర్విరచితా మివ । నవ లక్షణయోర్భక్త్యోరుభయత్ర సమం విభజనాత్ ఛేదరష్టాదశభిః ఖణ్డైః అష్టాదశ ప్రణాలీరూపేణ విరచితామివ ద్రక్ష్యసి । గజపతేః సర్వస్వం మహానద్యాః వన్దకరణేన శ్రీదుర్గాయా వస్త్రాలఙ్కరణోపహారాదికరణేన చ సమం విభక్తమితి । భూతిమేవాష్టాదశ ప్రణాలీరూపేణాష్టాదశభక్తిచ్ఛేదైః కణమివ ద్రక్ష్యసీత్యర్థః । నావికా – శ్చేలికార్ణవాదాగతా ఆటవికాశ్చ మహానద్యా ఆగత్యాష్టాదశప్రణాలీమేవోత్తీర్య వలగణ్డిస్థ రథోత్సవం ద్రక్ష్యన్తీ త్యభిప్రాయః । 'వనే సలిలకాననే' వధూః స్త్రీశారివోషధావితి మేదినీ । విన్ధ్యం పాతీతి విన్ధ్యపా । క్విబన్త సమ్బోధనమ్ ॥ 19 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ విశ్రాన్తస్యానన్తరకరణీయమనువాదముఖేన విదధాతి – స్థిత్వా తస్మిన్నిత్యాది । వనచరవధూభుక్తకుఞ్జే పులిన్దసున్దరీభిః స్వవిహారేణ సఫలీకృతలతావితాన కుహరే । 'నికుఞ్జకుఞ్జౌ వా క్లీబే లతాదిపిహితోదరే' ఇత్యమరః । అనేన గహనవన బహులతయా విశిష్టవిలాసినామనుపభోగ్యత్వం ధ్వన్యతే । ముహూర్తం యావద్విశ్రమ లాభమ్, ద్రష్టవ్యాన్తరాభావాత్ । తోయోత్సర్గద్రుతతరగతిః తదనుగ్రహాయ తత్ర ప్రయుక్తేన వర్షేణ గలితగౌరవతయా శీఘ్రతరగమనః । తత్పరం తస్మాదూర్ధ్వమ్ । వర్త్మ మార్గమ్ । తీర్ణః ఉల్లఙ్ఘితవాన్ । 'రేవా తు నర్మదా సోమోద్భవా మేఖలకన్యకా' ఇత్యమరః । ఉపలవిషమే శిలాభిర్నిమ్నోన్నతే, స్థూలవికటస్థిత్యా శిలావద్విషమే వా । విన్ధ్యపాదే 'పాదాః పర్యన్త పర్వతాః' ఇత్యమరః । విశీర్ణామ్ ఉచ్చావచశిలాతలాస్ఫాలనస్ఖలితజర్జరితతయా బహు మార్గీకృతామ్। భక్తిచ్ఛేదైః విన్యాసవిచ్ఛిత్తివిశేషైః । భూతిం భస్మ । 'భూతిర్భసితం భస్మ' ఇతి హలాయుధః। విన్ధ్యస్య సమాసే గుణీభూతత్వేఽపి వస్తుతః ప్రాధాన్యాత్తస్యైవ గజేనోపమేయత్వమ్ । తుఙ్గత్వదర్శనీయత్వాదిః సాధారణో ధర్మః, రేవాభూత్యోస్తు స్వచ్ఛత్వపాపహరత్వాదిః । అత్ర దృష్టాన్తోఽలఙ్కారః ॥ 19 ॥

శ్లో॥ తస్యాస్తిక్తైర్వనగజమదైర్వాసితం వాన్తవృష్టి –
ర్జమ్బూకుఞ్జప్రతిహతరయం తోయమాదాయ గచ్ఛేః।
అన్తస్సారం ఘన! తులయితుం నానిలః శక్ష్యతి త్వాం
రిక్తః సర్వో భవతి హి లఘుః పూర్ణతా గౌరవాయ॥ 20

– మృణాళినీ వ్యాఖ్యా –

పదవిభాగము:– తస్యాః,+తిక్తైః,+వన–గజ–మదైః,+వాసితమ్, వాన్తవృష్టిః, జమ్బూ–కుఞ్జ–ప్రతిహత–రయమ్, తోయమ్, ఆదాయ, **గచ్ఛేః।** అన్తస్సారమ్, ఘన, తులయితుం న+అనిలః, **శక్ష్యతి** త్వామ్, రిక్తః, సర్వః, **భవతి,** హి, లఘుః, పూర్ణతా, గౌరవాయ॥

ప్రతిపదార్థము:– హే ఘన! – ఓ జలదా!

వాన్తవృష్టిః (సన్)	=	కురియబడిన వానగలవాడవగుచు,
తిక్తైః	=	చేదైన,
వన–గజ–మదైః	=	అడవి ఏనుగుల మదములచేత,
వాసితమ్	=	పరిమళింపజేయబడిన,
జమ్బ్వా...రయమ్	=	నేరేడు పొదలచేత అడ్డగింపబడిన వేగముగలదియునైన
తస్యాః	=	ఆ రేవానదియొక్క,
తోయమ్	=	జలమును,
ఆదాయ	=	గ్రహించి,
గచ్ఛేః	=	పొమ్ము,
అన్తస్సారమ్	=	అన్తస్సారకుడవైన,
త్వామ్	=	నిన్ను,
అనిలః	=	వాయువు,
తులయితుమ్	=	కదలించుటకు,
న శక్ష్యతి	=	సమర్థుడుకాడు గదా!
రిక్తః	=	అన్తస్సారము లేనట్టి,
సర్వః	=	ప్రతివాడును,
లఘుః భవతి	=	బరువు లేనట్లగును,
పూర్ణతా	=	నిండియుండుట,
గౌరవాయ	=	గౌరవము కొఱకు (భవతి)

తాత్పర్యము:– ఓ జలదా! కురియబడిన వానగలవాడవగుచు, చేదైన అడవి ఏనుగుల మదములచేత పరిమళింపజేయబడిన నేరేడు పొదలచేత అడ్డగింపబడిన వేగముగలదియునైన ఆ రేవానదీ జలమును గ్రహించిపొమ్ము, అన్తస్సారముగలవాడవైన నిన్ను వాయువు కదలించుటకు సమర్థుడుకాడు. అన్తస్సారము లేనట్టి ప్రతివాడును బరువు లేనట్లగును. నిండియుండుట గౌరవము కొఱకు (అగును).

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ తాం మత్ప్రియాం విజానీహీత్యాహ –– తాం జానీయా ఇత్యాది। పరిమితకథాం సత్యమధురహితార్థమల్పభాషిణీమ్, వాచాలతాయాం తథాత్వానుపపత్తేః 'న దృష్టాం దృష్టవాక్చల్యామ్' ఇతి నిషేధస్మృతేః। ఉపలక్షణం చైతత్ స్ఫుటహాసనివృత్తేరపి, 'స్ఫుటహసితనివృత్తిం శీలవృత్తిం చ కుర్యాత్' ఇతి భార్యాధికారికోక్తేః। జీవితం ప్రాణాన్। మే ఇతి। యద్విరహేణేదృశీ దశా యేన మయా సమనుభూయతే, తస్య మే ఇతి న కేవలముపచారవచనమిదమ్, అపి తు కార్యతో భవతా దృష్టమేవేత్యర్థః । జీవితమిత్యనేన తస్యా అపాయే స్వస్యాపి శరీరస్య సులభాపాయత్వం ద్యోత్యతే, ప్రాణాపాయే శరీరపతనస్య ప్రసిద్ధత్వాత్। ద్వితీయమ్ ఏతచ్ఛరీరవర్తిప్రాణవ్యతిరిక్తమ్ । ఏతేన లోకలోచనగ్రాహ్యం శరీరభేదమాత్రమేవ, న త్వాన్తరజీవితభేదశఙ్కాపీతి ధ్వన్యతే । దూరీభూతే న త్వదృష్టమాత్రే దూరదేశవర్తీ దూరః, తథాభూతే । సహచరే స్వప్నేప్యపృథ క్సఞ్చారిణి। సహచరే దూరీభూతే ఇతి, కదాచిదపి గగనకుసుమవదనసమ్భావితమేతత్ నిష్కారణవైరదారుణేన విధినా దూరీ భూతత్వం కథం మమోపనామితమితి దైవం ప్రతి సాసూయో వితర్కో ధ్వన్యతే । ఏకాం

చక్రవాకీమివ పరస్పరప్రేమపరతన్త్రతయా ప్రసిద్ధయోశ్చక్రవాకయోః సహచరవిరహేణా ద్వితీయాం విహారాహారనిస్పృహాం చిన్తాస్తిమితాం చక్రవాకీమివ సహృదయదయనీయదశా కబలితామిత్యర్థః। ఉపమానేన నిరన్తరాక్రన్దైకశరణత్వం స్వజనేఽప్యరతిర్నిశాసు నిద్రానిరాస ఇత్యాదిరనేకోఽర్థో వ్యజ్యతే। తాం మమ ద్వితీయం జీవితం జానీయా ఇతి విధినా న కశ్చిదత్ర సంశయ ఇతి నిశ్చాయయతి। ఏవం విజ్ఞాపితాయాస్తస్యాః సౌకుమార్యాతిరేకం దుఃసహతాం చ విరహాగ్నేర్నిరూప్య సవిషాదమాశఙ్క్యాహ-గాఢోత్కణ్ఠాగురుషు గాత్రశోషాది స్వకార్యసామగ్ర్యప్రచణ్డతరరణరణికాదుఃఖజ్ఞాపనాచార్యభూతేషు। ఏషు విరహావధిభూత వర్షావయవతయా ప్రస్తుతేషు। బాలా అష్టాదశవర్షదేశీయా, 'బాలాత్వా షోడశాబ్దాత్తదుపరి తరుణీ త్రింశతం యావత్' ఇతి రతిరహస్యోక్తేః, శ్రీహర్షచరితే చ -- 'కుమారీ కిఞ్చిదున్ముక్త బాలభావే భూషితనవయౌవనే వయసి వర్తమానా' ఇతి, కాదమ్బర్యాం చ -- 'దివ్యత్వాద పరిజ్ఞాయమానవయః ప్రమాణామప్యష్టాదశవర్షదేశీయామివోపలక్ష్యమాణామ్' ఇత్యష్టాదశవర్షత్వోక్తేః । 'బాలాథవాభినవయౌవనభూషితాఙ్గీ సా భామినీ భవముదాం పరమం రహస్యమ్' ఇతి బాలభావప్రశంసా, తత్ర బాలాశబ్దేన కౌమారకయౌవనమధ్యవర్తినీ దశాభిధీయతే। తతశ్చ మధురసుకుమారవయోఽవస్థాయిన్యాస్తస్యా లేశతోఽపి దుఃఖా నామసహ్యత్వాదన్యరూపత్వాశఙ్కా యుజ్యత ఏవేత్యర్థః । బాలేత్యనేన రతిరసాయనం వయస్తస్యా విషమగిరిప్రపాతపాదపవిటపకోటరగతమివ మధు నిరుపయోగమేవాతివర్తత ఇతి విషాదో ధ్వన్యతే। జాతా న తు జాయతే, విరహదివసాదారభ్య పఞ్చషదివసాతివాహన ఏవ తథాత్వం వృత్తమేవేత్యర్థః। మన్యే నిశ్చినోమి। శిశిర మథితా హిమపతనజనితశీతలత్వ యోగాద్ధేమన్తః శిశిర ఇత్యుచ్యతే హిమసేకవిపత్తిత్వాత్ పద్మిన్యాః। శిశిరఋతుర్వా, తత్రాపి తద్వినాశస్య సామ్యాత్। తేన మథితా వినాశితసౌన్దర్యా। అన్యరూపా అతికరుణప్రకారాన్తర భజనేన పూర్వద్రష్ట్రూణామప్రత్యభిజ్ఞేయాకారా । ఉపమానేన ప్రకృతికోమలత్వం శ్రీనివాసత్వం నిరతిశయకాన్తిదిగ్ధముగ్ధాఙ్గత్వం మ్రదీయసోఽపి దుఃఖస్య దుఃసహత్వ మిత్యాద్యనేకం ధ్వన్యతే । విరహదివసానాం శిశిరస్థానీయత్వం జ్ఞేయమ్ । రామాయణ -రసాయనపరాయణేన చ కవీన్ద్రేణ తదర్థచమత్కారతత్పరతయా తదర్థఛాయా యోనిరర్థో ఽస్మిన్పద్యే నివేశితః, స యథా -- 'హిమహతనలినీవ నష్టశోభా వ్యసన పరమ్పరయా నిపీడ్యమానా । సహచరరహితేవ చక్రవాకీ జనకసుతా కృపణాం దశాం ప్రపన్నా' ఇతి। అత్రాతిశయోక్తిరుపమా చాలఙ్కారః ॥ 79 ॥

శ్లో॥ నూనం తస్యాః ప్రబలరుదితోచ్ఛూననేత్రం ప్రియాయా
నిఃశ్వాసానామశిశిరతయా భిన్నవర్ణాధరోష్ఠమ్।
హస్తన్యస్తం ముఖమసకలవ్యక్తి లమ్బాలకత్వా-
దిన్దోర్దైన్యం త్వదనుసరణక్లిష్టకాన్తేర్బిభర్తి॥ 80

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- నూనమ్, తస్యాః, ప్రబల-రుదిత+ఉచ్ఛూన-నేత్రమ్, ప్రియాయాః, నిఃశ్వాసానామ్, +అశిశిరతయా, భిన్న-వర్ణ+అధర+ఓష్ఠమ్। హస్త-న్యస్తమ్, ముఖమ్, అ-సకల-వ్యక్తి, లమ్బ+అలకత్వాత్, ఇన్దోః,+దైన్యమ్, త్వత్+అనుసరణ-క్లిష్ట-కాన్తేః,+బిభర్తి॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

ప్రబల....నేత్రమ్	=	అమితరోదనముచే ఉబ్బిన కన్నులుగలదియు,
నిఃశ్వాసానామ్	=	నిట్టూర్పులయొక్క
అశిశిరతయా	=	వేడిమిచే,
భిన్న-వర్ణ+అధర+ఓష్ఠమ్	=	రూపుమాసిన అధరోష్ఠము గలదియు,
లమ్బ+అలకత్వామ్	=	వ్రేలాడుచున్న కురులు గలదియు,
అ-సకల-వ్యక్తి	=	అసంపూర్ణముగ కనబడునదియు, అగు
తస్యాః ప్రియాయాః	=	ఆ నా ప్రియురాలియొక్క
ముఖమ్	=	మోము,
హస్త-న్యస్తమ్	=	అరచేతియందుంచబడినదై,
త్వత్+....-కాన్తేః	=	నీ వడ్డగించుటచే క్షీణకాంతిగల,
ఇన్దోః	=	చంద్రునియొక్క
దైన్యమ్	=	దైన్యమును,
బిభర్తి	=	భరించుచున్నది,
నూనమ్	=	నిజము.

తాత్పర్యము:- ఓ మేఘుడా! అమితరోదనముచే ఉబ్బిన కన్నులు గలదియు, నిట్టూర్పుల వేడిమిచే రూపుమాసిన అధరోష్ఠముగలదియు, వ్రేలాడుచున్నకురులుగలదియు, అసంపూర్ణముగ కనబడునదియు అగు, ఆ నా ప్రియురాలియొక్క మోము అరచేతి యందుంచబడినదై నీ వడ్డగించుటచే క్షీణకాంతిగల చంద్రుని యొక్క దైన్యమును భరించుచున్నది నిజము.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

ప్రబల...నేత్రమ్-(ప్ర.ఏ.), నిఃశ్వాసానామ్-(ష.బ.), అశిశిరతయా-(తృ.ఏ.), భిన్న... ఓష్ఠమ్-(ప్ర.ఏ.), హస్తన్యస్తమ్-(ప్ర.ఏ.), లమ్బాలకత్వామ్-(ద్వి.ఏ.), అసకలవ్యక్తి-(ద్వి.ఏ.), తస్యాః-(ష.ఏ.), ప్రియాయాః-(ష.ఏ.), ముఖమ్-(ప్ర.ఏ.), త్వత్...కాన్తేః -(ష.ఏ.), ఇన్దోః-(ష.ఏ.), దైన్యమ్-(ద్వి.ఏ.), బిభర్తిః-(క్రియ), నూనమ్-(అవ్య.).

2) సమాసములు:-

అ) ప్రకృష్టం బలం యస్మింస్తత్ ప్రబలమ్ (బహువ్రీహిః), ప్రబలఞ్చ తత్ రుదితమ్ (కర్మధారయః), ఉచ్ఛూనే నేత్రే యస్య తత్ (బహువ్రీహిః), ప్రబలరుదితేన ఉచ్ఛూన నేత్రా (తృ.త.), ప్రబలరుదితోచ్ఛూననేత్రా, తత్, ప్రబల....నేత్రమ్.

ఆ) న శిశిరతా (నఞ్), తయా, అశిశిరతయా (హేతౌ తృతీయా).

ఇ) భిన్నో వర్ణో యస్య సః (బహువ్రీహిః), అధరశ్చాసౌ ఓష్ఠః, (కర్మధారయః), భిన్నవర్ణః అధరోష్ఠో యస్య తత్, (బహువ్రీహిః).

ఈ) హస్తే న్యస్తమ్ (స.త.) హస్తన్యస్తమ్.

ఉ) లమ్బా అలకా యస్య తత్ (బహువ్రీహిః), తస్మాత్ లమ్బాలకత్వాత్.

ఊ) న సకలా (నఞ్), అసకలా వ్యక్తిః యస్య తత్ (బహువ్రీహిః) అసకలవ్యక్తి.

ఋ) తవ అనుసరణమ్, త్వదనుసరణమ్, (ష.త.), క్లిష్టా కాన్తిః యస్య సః, (బహువ్రీహిః) త్వదనుసరణేన క్లిష్టకాన్తిః, (తృ.త.), త్వదనుసరణక్లిష్టకాన్తిః, తస్య, త్వ...కాన్తేః.

3) పాఠాంతరములు:– 1) ఉచ్ఛ్వాన > ఉత్స్వాన, 2) ప్రియాయాః > బహూనాం, 3) హస్తన్యస్తమ్>హస్తే న్యస్తమ్, 4) త్వదనుసరణ > త్వదుపసరణ, 5) బిభర్తి > బిభర్తు.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **ప్రబలరుతితోచ్ఛ్వాన – నేత్రమ్**

"అనవరతరుదితోచ్ఛ్వానతామ్రదృష్టిమ్" – అని దశకుమారచరితము.

ఆ) **భిన్నవర్ణాధరోష్ఠమ్** > అధరోష్టః, అధరౌష్టః।

1) *ఉణాదిసూత్రమ్ (2–4) – ఉషికృషిగార్తిభ్యస్థన్ (ఓష్ఠః–కోష్ఠః–గాథా–అర్థః).*

2) *ఓషతియో దహతి యేన వా స ఓష్ఠః, ముఖవయవో వా।*

3) *శ్లో॥ ముహురఙ్గులిసంవృతాధరోష్ఠం – ప్రతిషేధాక్షరవిక్లబాభిరామమ్।*
ముఖమంసవివర్తి పక్ష్మలాక్ష్యా–కథమప్యున్నమితం స చుమ్బితం తు॥

అభిజ్ఞానశాకున్తలమ్–3.22 > దుష్యన్తుడు > "మాటిమాటికి వ్రేలితో కప్పబడిన క్రింది పెదవి గలదియును, ప్రతిషేధాక్షరములను పలుకుటతో సుందరముగా నున్నదియును, అంసము వైపునకు త్రిప్పబడినదియును అగు ఈ కమలనయన (శకున్తల) యొక్క ముఖమును కేవలము పైకెత్తగలిగితినే కాని చుమ్బిమ్పలేక పోయితిని కదా!"

ఇ) **హస్తన్యస్తమ్:–** హస్తః > *ఉణాదిసూత్రమ్–3.86.*

1) **హసిమృగ్రిణ్వామిదమిలూపూధూర్విభ్యస్తన్।**

"హస్తః–మర్తః–గర్తః–ఏతః–వాతః–అన్తః–దన్తః–లోతః–పోతః–ధూర్తః"

2) *హసతీతి హస్తః, నక్షత్రం, కరోవా।*

3) అభి॥ శాకున్తలము–చతుర్థాంకము>ప్రియంవదా > అనసూయా – "అనసూయే! పశ్య తావదేనాం వామహస్తోపహితవదనామాలిఖితామివ ప్రియసఖీమ్। భర్త్రృ గతయా చిన్తయాత్మానమప్యేషా న విభావయతి। కిం పునరాగన్తుకమ్?" – "శకున్తలను చూడవే! అనసూయా! మన ప్రియసఖి ఎడమ అరచేతిపై ముఖము నుంచుకొని,

చిత్రించినట్లు నిశ్చలముగనున్నది. భర్తమీది ధ్యాసతో ఈమె తనను కూడా మరచిపోయినది అన్నచో ఇక ఆగన్తకుని మరచినదని వేరుగా చెప్పుటేల?"

4) "స్వభావశ్చాయం శోకాకులితచేతసాం సీమన్తినీనామ్" – 'మహిమ'

ఈ) **లమ్బాలకత్వాత్ :–**

శ్లో॥ క్రీడాం శరీరసంస్కారం సమాజోత్సవదర్శనమ్ ।
హాస్యం పరగృహే యానం త్యజేత్ ప్రోషితభర్తృకా॥

అని 'యాజ్ఞవల్క్య స్మృతి' పేర్కొన్నది. యక్షిణి ప్రోషితభర్తృక.

"లమ్బాః కర్తనాది సంస్కారాభావాత్ ప్రవృద్ధా అలకాః భాలావలమ్బినః కుటిలాః కేశాస్తేషాం భావః లమ్బాలకత్వం తస్మాత్ కపోలవిలమ్బికేశత్వాత్"– అని 'సారోద్ధారిణి' – ఆసక్తికరమైన అభిప్రాయాన్ని పేర్కొన్నది.

ఉ) **ఇన్దోర్దైన్యమ్ :–** For the face of a woman with the dishevelled hair hanging over it compared to the rising moon as yet hidden in the darkness of the night - *Nandargikar.*

శ్లో॥ ఉదయగూఢశశాఙ్కమరీచిభి–స్తమసి దూరమితః ప్రతిసారితే।
అలకసంయమనాదివ లోచనే–హరతి మే హరివాహన దిఙ్ముఖమ్॥

విక్రమోర్వశీయమ్–3వ అం. –రాజు>విదూషకుడు, 'చన్ద్రోదయమును వర్ణించుట' చెప్పబడినది.

5) క్రియారూపములు:– 1) **బిభర్తి**

1) డుభృఞ్(భృ) ధారణ పోషణయోః–సకర్మకమ్, జు.ప్ర., అనిట్,ఉభయపదీ. పరస్మైపదీ–లట్–ప్రథమపురుషైకవచనమ్ **బిభర్తి**–బిభృతః–బిభ్రతి.

6) అలంకారములు:– ఇందు 1) 'భిన్నవర్ణాధరోష్ఠమ్' అనుచోట 'పునరుక్తవదాభాసా లఙ్కారము',2)ప్రేయసి మోము చన్ద్రుని దైన్యము నెట్లు వహించునను విషయము బిమ్బ ప్రతిబిమ్బభావమున పరిహరించబడునదగుటవలన నిదర్శనాలఙ్కారమును చెప్పదగును.

1) **పునరుక్తావదాభాసాలంకారలక్షణమ్:–**

"యత్రార్థః ప్రముఖే కిఞ్చిద్భాసతే పునరుక్తవత్।
పునరుక్తవదాభాసోఽలఙ్కారస్సతాం మతః॥" – *ప్రతాపరుద్రీయే–శబ్దాలఙ్కార ప్రకరణమ్–6*

2) **నిదర్శనాలంకార లక్షణమ్:–**

కారికా:– ...నిదర్శనా। అభవన్ వస్తు సమ్బన్ధ ఉపమాపరికల్పకః।

వృత్తి:– నిదర్శనం దృష్టాన్తఃకరణమ్.

కుదరని పదార్థముల లేదా వాక్యార్థముల సంబంధము'ఉపమ' ను కల్పించినట్లయితే అది 'నిదర్శనాలంకారము'. – *కావ్యప్రకాశః 10–97*

సఞ్జీవినీవ్యాఖ్యా:– నూనమితి । ప్రబలరుదితేనోచ్ఛ్వానే ఉచ్ఛ్వసితే నేత్రే యస్య తత్ ।

ఉచ్ఛూనేతి శ్వయతేః కర్తరి క్తః । "ఓదితశ్చ" (పా. 8. 2. 45) ఇతి నిష్ఠానత్వమ్ । "వచిస్వపి–"(పా. 6. 1. 15) ఇత్యాదినా సమ్ప్రసారణమ్। "సమ్ప్రసారణాచ్చ" (పా. 6. 1. 108) ఇతి పూర్వరూపత్వమ్ । "హలః" (పా. 6. 4. 2) ఇతి దీర్ఘః । "ఛ్వోః శూడనునాసికే చ" (పా. 6. 4. 19) ఇత్యూఠాదేశే కృతే రూపసిద్ధిరితి వర్తమానసామీప్యప్రక్రియా ప్రామాదికీ త్యుపేక్ష్యా। తథా సతి ధాతోరికారస్య గత్యభావాదూఠాదేశే (?) ఛ్వోరన్త్యత్వేన విశేషణాచ్చేతి। ఏతేన విషాదో వ్యజ్యతే । నిఃశ్వాసానామశిశిరతయాఽన్తస్తాపోష్ణత్వేన భిన్నవర్ణో విచ్ఛాయోఽధరోష్ఠో యస్య తత్। హస్తే న్యస్తం హస్తన్యస్తమ్।ఏతేన చిన్తా వ్యజ్యతే। లమ్బాలకత్వాత్ సంస్కారాభావాల్లమ్బమానకున్తలత్వాదసకలవ్యక్తయసమ్పూర్ణాభివ్యక్తి తస్యాః ప్రియాయా ముఖం త్వదనుసరణేన త్వదుపరోధేన । మేఘానుసరణేనేతి యావత్। క్లిష్టకాన్తేః క్షీణకాన్తేరిన్దోర్దైన్యం శోచ్యతాం బిభర్తి । నూనమితి వితర్కే। "నూనం తర్కేఽర్థ నిశ్చయే" ఇత్యమరః । పూర్వవత్తథాపి న భ్రమితవ్యమితి భావః ॥ 80 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా: – నూనమితి । హే ప్రబల! వలవన్నిన్ద్రద్యుమ్న! నూనం తర్కే । ప్రియాయా మమ భక్తాయాస్తస్యాః సరస్వత్యాః హస్తే బాలకత్వాత్పుత్రకత్వాన్న్యస్తం ముఖం వదనమ్ । ఇన్ద్రోశ్చన్ద్రస్య చ దైన్యమభాగ్యవత్వం విభర్తి భరిష్యతి । ఆశంశాయాం భవిష్యతి లుట్ । ఇన్దోః కిం భూతస్య । తవ సరస్వతీవిషయే వరలాభపర్యన్తమనుసరణేనోపాసనేన క్లిష్టా అపగతా కాన్తిర్యస్య తస్య । ఆవయోర్భక్తిస్తుల్యైవ । ఏతన్ముఖస్య మమ చ కాన్తిస్తుల్యైవ। తథాప్యస్మిన్ స్నేహాతిరేకేణ క్రన్దతో బాలకస్య ముఖమప్యేవ వరలాభతృష్ణయా క్రన్దితమస్య ముఖం స్వయం హస్తే విభర్తి । మాం తు స్వలోచనాదృశ్యస్థానే చ కేశపాశే క్షిపతీతి చన్ద్రస్తథా భవిష్యతీత్యర్థః । ముఖం తవ కీదృశమ్ । ప్రసాదం కరిష్యతి న చేతి శఙ్కయా రుదితేనోచ్ఛూనం నేత్రమ్ । అతశ్చ నిఃశ్వాసానామశిశిరతయా భిన్నవర్ణోఽధర ఓష్ఠో యస్య తత్ । అసకలమసమ్పూర్ణం యథాస్యాత్తథా వ్యక్ వ్యజ్యమానం తిలం స్వరూపం యస్య । కర్మణి క్విప్ । మాతా హి లాభాయ క్రన్దతః పుత్రస్య ముఖం హస్తే కృత్వా ప్రవోధయతి । తస్యా లోకనమసన్దిగ్ధమాశంసతి ॥ 80 ॥

విద్యుల్లతావ్యాఖ్యా: – అథ తస్యాః సర్వాఙ్గప్రధానమమన్దసౌన్దర్యసుధానిధానం తన్మయత్వేనా నుభూయమానమాననం తదాత్వవిశేషణవిశిష్టమనుశోచన్నాహ –– నూనం తస్యాః ప్రబలరుదితోచ్ఛూనేత్యాది । నూనం నిశ్చితమ్ । తస్యాః తథావిధానురాగనిగలితత్వేనాను భూతాయాః । ప్రబలరుదితోచ్ఛూననేత్రమ్ అవిచ్ఛిన్నేన మహతా చాశ్రుమోక్షేణ సశోఫ నయనమ్ । ప్రియాయా ఇతి, తాదృశదశామగ్నత్వేన చిన్త్యమానా సా మమ ప్రాణ –సమత్వాన్మమ హృదయమతితరాం దహతీతి ధ్వన్యతే। నిఃశ్వాసానాం ముఖమారుతానామ్। అశిశిరతయా అన్తర్దాహతప్తత్వేనాశీతలత్వాత్ । భిన్నవర్ణాధరోష్ఠం భిన్నః అన్యథాకృతః వర్ణః స్నిగ్ధారుణత్వం యస్య ధూసరీకృత ఇత్యర్థః, సోఽధరోష్ఠో యస్య । హస్తన్యస్తం కరకమలతలనివేశితకపోలముకురమ్ । చిన్తాసన్తానస్య చాయమనుభావః, యథాహ కశ్చిత్ ––

అధికరతలతల్పం కల్పితస్వాపకేలీ పరిమలననిమీలత్పాణ్డిమా గణ్డపాలీ। సుతను కథయ కస్య వ్యఞ్జయత్యఞ్జసైవ స్మరనరపతిలీలాయౌవరాజ్యాభిషేకమ్' ఇతి। అసకలవ్యక్తి అపూర్ణదర్శనమ్। లమ్బాలకత్వాత్ అనలఙ్కృతత్వేన గలితవలీకస్వైరవిలమ్బినః ప్రగుణాయతాః కున్తలా యస్య, తత్త్వాత్। దైన్యం శోభావిరహమ్। త్వదనుసరణక్లిష్టకాన్తేః త్వచ్ఛబ్దేన పురోవర్తినః సలిలగర్భస్య మేఘస్య పరామర్శాత్ నవజలధరాసఙ్గకలుషిత లావణ్యస్యేత్యర్థః, అలకప్రతివస్తుత్వాజ్జలధరస్య। అత్ర నిదర్శనాలఙ్కారః ॥ 80 ॥

శ్లో॥ ఆలోకే తే నిపతతి పురా సా బలివ్యాకులా వా
మత్సాదృశ్యం విరహతను వా భావగమ్యం లిఖన్తీ।
పృచ్ఛన్తీ వా మధురవచనాం శారికాం పఞ్జరస్థాం
కచ్చిద్భర్తుః స్మరసి రసికే! త్వం హి తస్య ప్రియేతి॥ 81

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- ఆలోకే, తే, నిపతతి, పురా, సా, బలివ్యాకులా, వా, మత్+సాదృశ్యమ్, విరహ-తను, వా, భావ-గమ్యమ్, లిఖన్తీ। పృచ్ఛన్తీ, వా, మధుర-వచనామ్, శారికామ్, పఞ్జరస్థామ్, కచ్చిత్,+భర్తుః, స్మరసి, రసికే, త్వమ్, హి, తస్య, ప్రియా,+ఇతి॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

సా = ఆ నా ప్రియతమ,
బలివ్యాకులా వా = దేవతారాధన యందు నిమగ్నమైనదిగా గాని,
విరహతను = వియోగమున చిక్కినదియు,
భావగమ్యమ్ = ఊహాజనితమైనదియు నగు,
మత్+సాదృశ్యమ్ = నా రూపమును,
లిఖన్తీ వా = చిత్రించుచున్నదిగా గాని,
మధురవచనామ్ = తీయని పలుకలు కలదై,
పఞ్జరస్థామ్ = పంజరమందున్నదియు నగు,
శారికామ్ = గోరువంకను,
రసికే = ఓ రసికురాలా!
భర్తుః = నా స్వామిని,
స్మరసి కచ్చిత్ = స్మరించుచున్నావా?
త్వమ్ = నీవు,
తస్య = ఆయనకు,
ప్రియా హి = ఇష్టమైనదానవు గదా!
ఇతి = అని,
పృచ్ఛన్తీ వా = అడుగుచున్నదిగా గాని,
తే = నీయొక్క,
ఆలోకే = దృష్టిపథమునందు,
పురా నిపతతి = పడగలదు.

తాత్పర్యము:– ఓ మేఘుడా! ఆ నా ప్రియతమ, దేవతారాధనయందు నిమగ్నమైనదిగా గాని, వియోగమున చిక్కినదియు, ఊహాజనితమైనదియునగు నా రూపమును చిత్రించు చున్నదిగా గాని, తీయని పలుకులు కలదై పంజరమందున్నదియు నగు గోరువంకను, 'ఓ రసికురాలా! నా స్వామిని స్మరించుచున్నావా! నీవు ఆయనకు ఇష్టమైన దానవు గదా!' అని అడుగుచున్నదిగా గాని, నీయొక్క దృష్టిపథమునందుపడగలదు.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

సా–(ప్ర.ఏ.), బలివ్యాకులా–(ప్ర.ఏ.), వా–(అవ్య.), విరహతను–(ప్ర.ఏ.), భావగమ్యమ్ –(ద్వి.ఏ.), మత్సాదృశ్యమ్–(ద్వి.ఏ.), లిఖన్తీ–(ప్ర.ఏ.), వా–(అవ్య.), మధురవచనామ్–(ద్వి.ఏ.), పఞ్జరస్థామ్–(ద్వి.ఏ.), శారికామ్–(ద్వి.ఏ.), రసికే–(సం.ప్ర.ఏ.), భర్తుః –(ష.ఏ.), స్మరసి–(క్రియ), కచ్చిత్–(అవ్య.), త్వమ్–(ప్ర.ఏ.), తస్య–(ష.ఏ.), ప్రియా–(ప్ర.ఏ.), హి–(అవ్య.), ఇతి–(అవ్య.), పృచ్ఛన్తీ–(ప్ర.ఏ.), వా–(అవ్య.), తే–(ష.ఏ.), ఆలోకే–(స.ఏ.), పురా నిపతతి–(క్రియ).

2) సమాసములు:–

అ) బలిషు వ్యాకులా, (స.త.) బలివ్యాకులా.

ఆ) మమ సాదృశ్యమ్, (ష.త.) తత్ మత్సాదృశ్యమ్.

ఇ) విరహేణ తను, (తృ.త.) తత్ విరహతను.

ఈ) భావేన గమ్యమ్ (తృ.త.) తత్ భావగమ్యమ్.

ఉ) మధురం వచనం యస్యాః సా, (బహువ్రీహిః), తామ్, మధురవచనామ్.

ఊ) పఞ్జరే తిష్ఠతీతి, పఞ్జరస్థా, తామ్, (ఉపపదసమాసః) పఞ్జరస్థామ్.

3) పాఠాంతరములు:– 1) పురా > పురే, 2) విరహతను వా > విరహతనుతా, 3) మధురవచనాం > మధురవచనం, 4) రసికే > నిభృతే.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **నిపతతి పురా:– పురా**

1) *'ప్రబన్ధ**భవిష్యదాసత్తి**చిరతీతేషు వర్తతేఽ యమ్'।* – *అవ్యయకోశః (536)*

2) ***భవిష్యదాసత్తిః** – భవిష్యతః కార్యస్య సన్నిహితత్వమ్। 'గచ్ఛ, పురా దేవో వర్షతి'। అత్ర యావత్పురా నిపాతయోః (3.3.4) – ఇది భవిష్యత్యర్థే లట్ ।*

3) *శ్లో॥ తం వినిషిప్య కాకుత్స్థో పురా దూషయతి స్థలీమ్।*
గన్ధే నాశుచినా చేతి వసుధాయాం నిచఖ్నతుః॥ – *ర.వం. 12–30*

పురా దూషయతి > తప్పక చెడగొట్టగలదు.

ఆ) **వా** – అవ్యయకోశః (7.8)

1)'**వికల్పే**పమానద్వన్ద్వసముచ్చయావధారణానవకప్తివితర్కపాదపూరణాదిషు వర్తతే॥
(వికల్పే–ఉపమానే–ద్వన్ద్వే–సముచ్చయే–అవధారణే–అనవకప్తౌ–వితర్కే–పాదపూరణే)

2) "*యవైర్వా వ్రీహిభిర్వా యజేత।* – స్మృతి

3) *శ్లో॥ ధర్మార్థౌ యత్ర న స్యాతాం–శుశ్రుషా **వా**పి తద్విధా।*
తత్ర విద్యా న వప్తవ్యా–శుభం బీజమివోషరే ॥ – *మ.స్మృ. 112*

"ఎవనికి ధర్మముగాని, అర్థముగాని, లేక గురుశుశ్రూషణాపరాయణత్వముగాని ఉండవో అతనికి 'విద్య' నేర్పరాదు. అట్లు విద్య నేర్పినచో అది చవిటి నేలలోపడ్డ బీజమువలె వ్యర్థమగును."

ఇ) **కచ్చిద్భర్తుః స్మరసి:–**

1) *శ్లో॥ స **కచ్చిద్బ్రాహ్మణో** విద్వాన్–ధర్మనిత్యో మహాద్యుతిః।*
*ఇక్ష్వాకూణాముపాధ్యాయో–యథావ**త్తాత పూజ్యతే**॥*

అయోధ్యాకాణ్డమ్–100 సర్గః–9 – శ్రీరామచన్ద్రుడు భరతునకు కుశలమడుగుట అను వ్యాజముతో రాజనీతినుపదేశించు సందర్భము– "ఓ భరతా! వేదవేత్త, విద్వాంసుడు, ధర్మనిరతుడు, మహాతేజశ్శాలియైన ఇక్ష్వాకువంశ గురువైన 'వసిష్ఠుని' మునుపటివలె పూజించుచున్నావు కదా!

2) **భర్తుః** – *బిభర్తి ఇతి భర్తా ।*

'భృ' ధాతువుపై 'తృచ్' ప్రత్యయము వచ్చుటవలన 'భర్తా' అనురూపము నిష్పన్న మగును. 'భర్తుః' అనునది షష్ఠీవిభక్తి ఏకవచనము. ***'అధీగర్థ–దయేశాం కర్మణి–2.3.52'*** అనుసూత్రముచే 'స్మృ'ధాతువు యోగమున కర్మార్థమున చెప్పబడును.

ఈ) **మత్సాదృశ్యమ్:–** అనుచోట ద్వాదశమన్మథావస్థలలో 'మనస్సంగ' మనునది చెప్పబడినది. – *ప్రతాపరుద్రీయే–రసప్రకరణమ్–84/85*

1) *శ్లో॥ చక్షుః ప్రీతిర్మనస్సఙ్గస్సఙ్కల్పోఽథ ప్రలాపితా।*
జాగరః కార్శ్యమరతిర్లజ్జాత్యాగో సంజ్వరః॥
శ్లో॥ ఉన్మాదో మూర్ఛనఞ్చైవ–మరణం చరమం విదుః।
అవస్థా ద్వాదశ మతాః–కామశాస్త్రానుసారతః॥

2) "*మనస్సఙ్గః ప్రియతమే – నిత్యం చిత్తస్య విశ్రమః।*"
శ్లో॥ సదా మమ మనో విలగతి రుద్రనరేంద్రే కస్మాత్కుపితాః।
తేనాహమపి విముక్తా సఖ్యో యుష్మాసు కా వార్తా॥

5) క్రియారూపములు:– 1) **పురా నిపతతి**–క్రియారూపము పురాశబ్దముతో కూడినందున భవిష్యత్కాలమును సూచించును.

6) అలంకారములు:– 'సారోద్ధారిణి' ఇందు దీపకాలంకారమున్నదని పేర్కొని 'దండి మహాశయుడు' రచించిన కావ్యాదర్శమునందలి (3–97) లక్షణము నుదాహరించినది.

"జాతిక్రియా గుణద్రవ్య–వాచి నైకత్ర వర్తినా।
సర్వవాక్యాపకారశ్చేత్–తమాహుర్దీపకం యథా॥"

ఒక వాక్యమునందున్న జాతిక్రియాగుణద్రవ్యములలో ఏదో ఒకదానిని బోధించు పదముచే అన్ని వాక్యములకు ఉపకారమైనచో, దానిని 'దీపకము' గా చెప్పుచున్నారు. ఇచట *'తేఽ లోకే పురా నిపతతి'* అనునది స్వీకరింపదగును.

సఞ్జీవినీవ్యాఖ్యా:– సర్వవిరహిణీసాధారణాని లక్షణాని సమ్భావనయోత్ప్రేక్ష్యాణీత్యాహ ఆలోకే' ఇత్యాదిభిస్త్రిభిః ఆలోకేతి। హే మేఘ! సా మత్ప్రియా బలిషు నిత్యేషు ప్రోషితాగమనార్థేషు చ దేవతారాధనేషు వ్యాకులా వ్యాపృతా వా । విరహేణ తను కృశం భావగమ్యమ్ । తత్కార్శ్యస్యాదృష్టచరత్వాత్సమ్ప్రతి సమ్భావనయోత్ప్రేక్ష్యమిత్యర్థః । మత్సాదృశ్యం మదాకార సామ్యమ్ । మత్ప్రతికృతిమిత్యర్థః । యద్యపి సాదృశ్యం నామ ప్రసిద్ధవస్త్వన్తరగతమాకార సామ్యం తథాపి ప్రతికృతిత్వేన వివక్షితమ్, ఇతరథాలేఖ్యత్వా సమ్భవాత్ । అక్షయ్యకోశే "ఆలేఖ్యేఽపి చ సాదృశ్యమ్" ఇత్యభిధానాత్ । లిఖన్తీ క్వచిత్ఫలకాదౌ విన్యస్యన్తీ వా। చిత్రదర్శనస్య విరహిణీవినోదోపాయత్వాదితి భావః। ఏతచ్చ కామశాస్త్ర సంవాదేన సమ్యగ్వివేచితమస్మాభీ రఘువంశసఞ్జీవిన్యామ్ (8.92) "సాదృశ్యప్రతికృతి దర్శనైః ప్రియాయాః" ఇత్యత్ర । మధురవచనాం మఞ్జుభాషిణీమ్ । అత ఏవ పఞ్జరస్థామ్। హింస్రేభ్యః కృతసంరక్షణామిత్యర్థః। సారికాం స్త్రీపక్షివిశేషామ్ । హే రసికే! భర్తుః స్వామినః స్మరసి కచ్చిత్? "కచ్చిత్ కామప్రవేదనే" ఇత్యమరః । భర్తారం స్మరసి కిమిత్యర్థః। "అధీగర్థదయేశాం కర్మణి" (పా. 2. 3. 52) ఇతి కర్మణి షష్ఠీ । స్మరణే కారణమాహ –– హి యస్మాత్కారణాత్ త్వం తస్య భర్తుః । ప్రీణాతీతి ప్రియా। "ఇగుపధజ్ఞాప్రీకిరః కః" (పా. 3. 1. 135) ఇతి కప్రత్యయః । అతః ప్రేమాస్పదత్వాత్స్మర్తుమర్హసీతి భావః । ఇత్యేవం పృచ్ఛన్తీ వా । 'వా' శబ్దో వికల్పే । "ఉపమాయాం వికల్పే వా" ఇత్యమరః । తే తవాలోకే దృష్టిపథే పురా నిపతతి । సద్యో నిపతిష్యతీత్యర్థః । "స్యాత్ప్రబన్ధే పురాతీతే నికటాగామికే పురా" ఇత్యమరః । "యావత్పురానిపాతయోర్లట్" (పా. 3. 3. 4) ఇతి లట్ ॥ 81 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– ఆలోక ఇతి । హే ఇన్ద్రద్యుమ్న ! సరస్వతీపురః ప్రథమం తే తవ ఆలోకే దర్శనే నిపతతి నిపతిష్యతి, దృష్టా భవిష్యతీత్యాశంసా । సా కిం భూతా । బలివ్యాకులా వా । భక్తానాం వలౌ మహాపూజాయామ్ । కిం కిం దాస్యామీతి । వరాన్వేషణే వ్యాకులా వ్యగ్రా । విరహతనుతా దైన్యభావాత్మతా నిత్యశుద్ధబుద్ధముక్తస్వరూపత్వం తద్భావో గమ్యో జ్ఞేయా యస్మిన్ తమ్ । మమ సాదృశ్యం యస్మిన్ మామివ దుర్జ్ఞేయం వేదరాశిం లిఖన్తీ। లేఖనీపుస్తకోద్యత్కరయుగలేతి వచనాత్। వా పక్షాన్తరే । పఞ్జరస్థాం వీణాయాః। పఞ్జరేస్థితాం మధురవచనాం గుణాఘాతేన సమ్యక్ క్వణన్తీమ్ । సారికాం గజదన్త –వినిర్మాణం వీణాదణ్డావయవం సారికేతి ప్రసిద్ధః। పృచ్ఛన్తీ కిమ్। కచ్చిత్కామప్రవేదనే। హే నిభృతే గూఢవచనే! భర్తుః శ్రీజగన్నాథస్య స్మరసి । హి యస్మాత్త్వం తస్య ప్రియా। త్వద్వచనస్మరణే హి తస్య మహానాదరః ॥ 81 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:- అథ పతిదేవతాయాస్తస్యాః స్వవిరహసమయసముచితాన్వ్యాపారాన్సమ్భావితాన్ప్రతిపాదయన్, తదన్యతమవ్యగ్రా సా తవ నయనగోచరం గమిష్యతీత్యాహ--ఆలోకే తే ఇత్యాది । ఆలోకే ఆలోచనే దర్శనగోచర ఇతి యావత్ । నిపతతి పురా నిపతిష్యతి, దర్శనపథమవతరిష్యతీత్యర్థః। **'యావత్పురానిపాతయోర్లట్' ఇతి లృడర్థే లట్।** సా మమ ప్రియతమా। బలివ్యాకులా దేవతావిశేషాన్ గిరిజాగిరీశప్రభృతీనచిర సమాగమసమ్పాదకానుద్దిశ్య పూజోపహారవ్యగ్రా । వాశబ్దో వికల్పే । మత్సాదృశ్యం మచ్ఛరీర ప్రతిచ్ఛన్దమ్ । విరహతను వియోగదుఃఖేన కృశమ్ । తత్కథం తయా జ్ఞాయత ఇతి చేత్తత్రాహ--భావగమ్యం మనోవృత్తిజ్ఞేయమ్,అస్యా దశాయా ఈదృశం తదితి ప్రేమవశాత్ భావనయా పరిచ్ఛేద్యమిత్యర్థః । లిఖన్తీ తూలికయా చిత్రపటాదిష్వాకారయితుం ప్రయతమానా, న తు లిఖిత్వా పశ్యన్తీ । అనేన ప్రవహదశ్రుపటలపిహితనయనత్వేన సాధ్వససన్నస్విన్నకరకిసలయతయా చాశక్యలేఖనమప్యౌత్సుక్యవశాత్పునః పునరారభమాణేతి ద్యోత్యతే । పృచ్ఛన్తీ అనుయుఞ్జానా । మధురవచనాం శ్రవణసుభగసఞ్జల్పితామిత్యనేన ప్రియతమావచనసహచరతయా తద్వచసాం తస్యాః క్షణే క్షణే తదనుస్మారకత్వేన స్వపక్షపాతభూమిత్వం ప్రకాశ్యతే । శారికాం శుకాఙ్గనామ్ । పఞ్జరస్థాం న పునః ప్రకోష్ఠనివిష్టామ్ । అనేన నిర్వేదాత్తాదృశరసేష్వనుద్యోగో ధ్వన్యతే । కచ్చిత్ కిమిత్యర్థః । 'కచ్చిత్ప్రశ్నే సామవాదే' ఇతి వైజయన్తీ । భర్తుః స్మరసి మధురఫలమధురసాదిభిస్త్వత్పోషణపరస్య పితుః కిం స్మరసి । 'అధీగర్థదయేశాం కర్మణి' ఇతి కర్మణి షష్ఠీ । సుభగే సౌభాగ్యశాలిని । తదేవ సౌభాగ్యమాహ -- త్వం హి త్వం త్వితి విశేషార్థో హిశబ్దః, అస్మదాదిభ్యోఽపీత్యర్థః । ప్రియా ఇష్టా । అతస్త్వం కచ్చిత్స్మరసీతి పృచ్ఛన్తీ వేత్యన్వయః ॥ 81 ॥

శ్లో॥ ఉత్సఙ్గే వా మలినవసనే సౌమ్య! నిక్షిప్య వీణాం
మద్గోత్రాఙ్కం విరచితపదం గేయముద్గాతుకామా।
తన్త్రీమార్ద్రాం నయనసలిలైః సారయిత్వా కథఞ్చి-
ద్భూయో భూయః స్వయమపి కృతాం మూర్ఛనాం విస్మరన్తీ॥ 82

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- ఉత్సఙ్గే, వా, మలిన-వసనే, సౌమ్య!, నిక్షిప్య, వీణామ్,
మత్+గోత్ర+అఙ్కమ్,విరచితపదమ్, గేయమ్, ఉద్గాతుకామా।
తన్త్రీమ్, ఆర్ద్రామ్, నయన-సలిలైః, సారయిత్వా, కథఞ్చిత్,
భూయః, భూయః, స్వయమ్, అపి, కృతామ్, మూర్ఛనామ్, విస్మరన్తీ॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!
మలిన-వసనే = మాసిన చీరగల,

ఉత్సఙ్గే	=	తొడయందు,
వీణామ్	=	వీణను,
నిక్షిప్య	=	ఉంచి,
మత్–గోత్ర+అఙ్కమ్	=	నా నామచిహ్నముగలదియు,
విరచిత–పదమ్	=	చక్కని కూర్పుగలపదములు కలదియును, అగు,
గేయమ్	=	గీతమును,
ఉద్గాతుకామా	=	ఎలుగెత్తి పాడగోరినదై,
నయన–సలిలైః	=	కన్నీళ్ళచేత,
ఆర్ద్రామ్	=	తడిసిన,
తన్త్రీమ్	=	వీణతీగను,
కథఞ్చిత్	=	ఎటులనో,
సారయిత్వా	=	శ్రుతిచేసి,
భూయః భూయః	=	తరచుగా,
స్వయమ్	=	తానుగా,
కృతామ్, అపి	=	రచించినదైనను,
మూర్ఛనామ్	=	స్వరకల్పనను
విస్మరన్తీ	=	మఱచుచున్నదగుచు,
సా	=	ఆ నా ప్రియతమ, (నీ దృష్టిపథమున పడగలదు)

తాత్పర్యము:– ఓ సౌమ్యుడా! మేఘుడా! మాసిన చీరగల, తొడయందు వీణను ఉంచి నా నామచిహ్నము గలదియు, చక్కని కూర్పుగల పదములు కలదియును అగు గీతమును, ఎలుగెత్తి పాడగోరినదై, కన్నీళ్ళచేత తడిసిన వీణతీగను ఎటులనో శ్రుతిచేసి తరచుగా తానుగా రచించినదైనను, స్వరకల్పనను మఱచుచున్నదగుచు (ఆ నా ప్రియతమ నీ దృష్టిపథమున పడగలదు).

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

సౌమ్య!–(సం.ప్ర.ఏ.), మలినవసనే–(స.ఏ.), ఉత్సఙ్గే–(స.ఏ.), వీణామ్–(ద్వి.ఏ.), నిక్షిప్య–(కృత్తు), మద్గోత్రాఙ్గమ్–(ద్వి.ఏ.), విరచితపదమ్–(ద్వి.ఏ.), గేయమ్–(ద్వి.ఏ.), ఉద్గాతుకామా–(ప్ర.ఏ.),నయనసలిలైః–(తృ.బ.), ఆర్ద్రామ్–(ద్వి.ఏ.), తన్త్రీమ్–(ద్వి.ఏ.), కథఞ్చిత్–(అవ్య.), సారయిత్వా–(కృత్తు), భూయః(భూయః)–(అవ్య.) స్వయమ్–(అవ్య.),కృతామ్–(ద్వి.ఏ.), అపి–(అవ్య.), మూర్ఛనామ్–(ద్వి.ఏ.), విస్మరన్తీ–(ప్ర.ఏ.)

2) సమాసములు:–

అ) మలినం వసనం యస్మిన్ సః (బహువ్రీహిః) తస్మిన్, మలినవసనే.

ఆ) మమ గోత్రమ్ (షష్ఠీతత్పురుషః), మద్గోత్రమ్ అఙ్కః యస్మిన్ తద్ యథా తథా (బహువ్రీహిః) మద్గోత్రాఙ్కమ్

ఇ) విరచితాని పదాని యస్య తత్ (బహువ్రీహిః) తత్, విరచితపదమ్.

ఈ) ఉద్గాతుమ్ కామో యస్యాః సా (బహుప్రీహిః), ఉద్గాతుకామా.

ఉ) నయనయోః సలిలాని, తైః (ష.త.) నయనసలిలైః.

3) పాఠాంతరములు:– 1) గేయమ్ > గీతమ్, 2) తన్త్రీమార్ద్రామ్ > తన్త్రీరార్ద్రాః, 3) అపి కృతామ్ > అధికృతామ్.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **మలినవసనే :–**

*శ్లో॥ ఆర్తార్తే, ముదితే హృష్టా, **ప్రోషితే మలినా** కృశా।*
మృతా మ్రియేత యా పత్యౌ సా స్త్రీ జ్ఞేయా పతివ్రతా॥

అని ఆర్యోక్తి. అభిజ్ఞాన శాకున్తలమున మహాకవి కాళిదాసు ప్రోషితభర్తృకయగు 'శకున్తల' స్థితిని వర్ణించిన తీరు ఇచట అనుసంధానము చేసికొనదగును.

శ్లో॥ వసనే పరిధూసరే వసానా నియమక్షామముఖీ ధృతైకవేణిః।
అతినిష్కరుణస్య శుద్ధశీలా మమ దీర్ఘం విరహవ్రతం బిభర్తి॥ (21)

సప్తమాంకము > రాజు శకున్తలను చూచి > "ఇదిగో ఈమెయే పూజ్యురాలైన శకున్తల." అంతటా దుమ్ముకొట్టుకొనబడిన, మాసిన చీరలను కట్టుకొని వ్రత నియమములచే చిక్కిన ముఖము కలిగినదై ఒంటి జడగలదై, తాను పరిశుద్ధమైన నడవడిక కలిగియుండియు, అతికఠోర హృదయము కలిగిన నాయొక్క విరహ వ్రతమును చాలకాలమునుండి ధరించుచున్నది.

ఆ) **ఉద్గాతుకామా :–** 1) ఇచట 'సఞ్జీవినీవ్యాఖ్య' చూడగలరు.

2) శ్లో॥ యః పూరయన్ కీచకరన్ధ్రభాగాన్ దరీముఖోత్థేన సమీరణేన।
***ఉద్గాస్యతా**మిచ్ఛతి కిన్నరాణాం తానప్రదాయిత్వమివోపగన్తుమ్॥*

కుమారసమ్భవము>'హిమవన్నగవర్ణన' ప్రథమసర్గ–8 > 'గాంధారం'లో గానం చేయడం దేవజాతులకు సాధ్యమని – 'షడ్జ...దేవయోనిభిః' అను ఈ ఆర్యోక్తి చెప్పుచున్నది.

ఇ) **మూర్ఛనామ్** > మూర్ఛన :– 1) (In music) The rising of sounds, an intonation, a duly regulated rise and fall of sounds conducting the air and the harmony through the keys in a pleasing manner, changing the key or passing from the key to another modulation, melody. *- Practical Sanskrit - English Dictionary (Apte).*

2) *శ్లో॥ రణద్భిరాఘట్టనయా నభస్వతః–పృథగ్విభిన్నశ్రుతిమణ్డలైస్స్వరైః।*
*స్ఫుటీభవద్గ్రామవిశేష**మూర్ఛనా**–మవేక్షమాణం మహతీం ముహుర్ముహుః॥*

మాఘకావ్యమ్ – ప్రథమస్సర్గః – 10 > "గాలియొక్క తాకుడుచేత వేర్వేరుగా మ్రోగుచున్నవియు, విభిన్న శ్రుతిసమూహములుగల షడ్జాదిస్వరములచేత, వినబడు చున్న షడ్జాదిగ్రామముల ఆరోహణావరోహణములు గలిగిన మహతియను వీణను తరచుగా చూచుకొనుచున్నవాడును." –

3)శ్లో॥ సప్తస్వరాస్త్రయో గ్రామో ఏకవింశతి **మూర్ఛనాః**
తానాస్త్వేకోనపఞ్చాశత్త్రిస్రో మాత్రా లయాస్త్రయః॥ - పం.త. 5-51

గాడిద > నక్కతో..."సప్తస్వరాలు-మూడుగ్రామాలు-ఇరువది యొకటి మూర్ఛనలు, 49 తానములు మూడు మాత్రలు, మూడు లయలు గలవు." -

4)శ్లో॥ తం తస్య స్వరసంక్రమం మృదుగిరః శ్లిష్టం చ తంత్రీస్వనం
వర్ణానామపి **మూర్ఛనాం**తరగతం తారం విరామే మృదుమ్।
హేలా సంయమితం పునశ్చ లలితం రాగాద్ద్విరుచ్చారితం
యత్సత్యం విరతేఽపి గీతసమయే గచ్ఛామి శృణ్వన్నివ॥ 5

"గానము చేయు సమయము అయిపోయినప్పటికిని ఆ రేభిలకునియొక్క స్వర సంచారమును మృదుగీతి పదములను గాత్రముతో జత గలసిన వీణానాదమును, మూర్ఛనలలో వర్ణాల తారస్థాయిని, ముగింపులో మంద్రస్థాయిని, అలవోకగా పాడటము, సుకుమారమైనదియు, రాగమువలన రెండుసార్లు ఉచ్చరింప బడినదియును ఐన ఆ గానమును నిజముగా ఇప్పటికి వినుచున్నవానివలెనే నడుచుచున్నాను."

5) త్రిగ్రామమూర్ఛనా నామాని గ్రన్థాన్తరే।
లలితా మధ్యమా చిత్రా రోహిణీ చ మతఙ్గజా।
సౌవీరా వర్ణిమధ్యా చ షడ్జమధ్యా చ పఞ్చమీ।
మత్సరీ మృదుమధ్యా చ శుద్ధా చైవ కళావతీ।
తీవ్రా రౌద్రీ తథా బ్రాహ్మీ వైష్ణవీ ఖేచరీ వరా।
నాదవతీ విశాలా చ త్రిషు గ్రామేషు **మూర్ఛనాః**।
ఆహత్యైకవింశతిః - చూడామణిసారః - అని భరతకోశం పేర్కొన్నది.

ఈ) **భూయోభూయః :-** 1) "పునరర్థే వర్తతే" - అవ్యయకోశః (618)

2) శ్లో॥ **భూయోభూయః** సవిధనగరీరథ్యయా పర్యటన్తం
దృష్ట్వాదృష్ట్వా భవనవలభీతుఙ్గవాతాయనస్థా।
సాక్షాత్కామం నవమివ రతిర్మాలతీమాధవం య -
ద్గాఢోత్కణ్ఠా **లులితలులితై** రఙ్గకైస్తామ్యతీతి॥ - మా.మా. 1-15

5) క్రియారూపములు:-

6) అలంకారములు:- ఇందు 1) వికల్పాలంకారమున్నదని చెప్పబడినది.

లక్షణమ్ - "వాక్యన్యాయమూలప్రస్తావాద్వికల్ప ఉచ్యతే।
విరోధే తుల్యబలయోర్వికల్పాలంకృతిర్మతా॥" (221)

యత్ర తుల్యప్రమాణానుశిష్టయోర్విరుద్ధయోర్ద్వయోర్యుగపత్ప్రాప్తౌ ఏకస్యా సంభవస్తత్ర వికల్పః, ఔపమ్యాచ్చారుత్వమ్।

సమానబలయుక్తములగు రెండువస్తువులకు ఒకచోట ఒకసారిగనే ప్రాప్తికలుగగా, విరుద్ధములగు వానికి ఏకకాలమున ప్రాప్తి పొసగదు కావున వానిలో దేనికో ఒకదానికే సంభవము చెప్పిన నది 'వికల్పాలంకారము'గ చెప్పబడును.

సఞ్జీవినీవ్యాఖ్యా:– ఉత్సఙ్గేతి। హే సౌమ్య సాధో! మలినవసనే। "ప్రోషితే మలినా కృశా" ఇతి శాస్త్రాదిత్యర్థః । ఉత్సఙ్గే ఊరౌ వీణాం నిక్షిప్య । మమ గోత్రం నామాఙ్కశ్చిహ్నం యస్మింస్తన్మద్గోత్రాఙ్కం మన్నామాఙ్కం యథా తథా । "గోత్రం నామ్ని కులేఽపి చ" ఇత్యమరః। విరచితాని పదాని యస్య తత్తథోక్తం గేయం గానార్హం ప్రబన్ధాది । "గీతమ్" ఇతి పాఠే స ఏవార్థః। ఉద్గాతుముచ్చైర్గాతుం కామో యస్యాః సా। **"తుం కామమనసోరపి" ఇతి మకారలోపః ।** దేవయోనిత్వాద్గాన్ధారగ్రామేణ గాతుకామేత్యర్థః । తదుక్తమ్ –– షడ్జమధ్యమనామానౌ గ్రామౌ గాయన్తి మానవాః। న తు గాన్ధారనామానం స లభ్యో దేవయోనిభిః ॥" ఇతి । తథా నయనసలిలైః ప్రియతమస్మృతిజనితైరశ్రుభిరార్ద్రాం తన్త్రీం కథఞ్చిత్ కృచ్ఛ్రేణ సారయిత్వా ఆర్ద్రత్వాపహరణాయ కరేణ ప్రమృజ్య, అన్యథా క్వణనా–సమ్భవాదితి భావః। భూయో భూయః పునః పునః స్వయమాత్మనా కృతామపి। విస్మరణా నర్హామపీత్యర్థః। మూర్ఛనాం స్వరారోహావరోహక్రమమ్ । "స్వరాణాం స్థాపనాః సాన్తా మూర్చ్ఛనాః సప్త సప్త హి" ఇతి సఙ్గీతరత్నాకరే । విస్మరన్తీ వా । "ఆలోకే తే నిపతతి" ఇతి పూర్వేణాన్వయః । విస్మరణం చాత్ర దయితగుణస్మృతిజనితమూర్చ్ఛావశాదేవ । తథా చ రసరత్నాకరే –– "వియోగాయోగయోరిష్టగుణానాం కీర్తనాస్మృతేః। సాక్షాత్కారోఽథవా మూర్చ్ఛా దశధా జాయతే తథా ।" ఇతి । 'మత్సాదృశ్యమ్' ఇత్యాదినా మనః–సఙ్గానువృత్తిః సూచితా ॥ 82 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– ఉత్సఙ్గ ఇతి । హే సౌమ్య! వా పక్షాన్తరే । అమలినం శుభ్రం వసనం యస్మిన్ తాదృశే స్వస్య ఉత్సఙ్గే । వీణాం నిక్షిప్య । మమ గోత్రం నామ అఙ్కం చిహ్నం యస్య । విరచితం స్వకవితాకృతం మన్మాహాత్మ్యప్రకాశకం పదం యస్మిన్నీదృశం గేయముద్గాతుం కామోఽభిలాషో యస్యాః । అతశ్చ మన్మహాత్మ్యస్మరణాన్నయనోద్గ–తైర్నయనసలిలైరార్ద్రాస్తన్త్రీర్వీణాయా గుణాన్ సారయిత్వా కథఞ్చిత్స్వయం కృతామపి మూర్ఛనామ్। స్వరః సంమూర్ఛితో యత్ర రాగతాం ప్రతిపద్యతే। మూర్ఛనామితి తామాహుః కవయో గ్రామసమ్భవామిత్యుక్తలక్షణాం మూర్ఛనాం భూయో భూయః విస్మరన్తీ। ఇతి కర్తవ్యతాయాం చ తన్త్రీ వీణాగుణే మతా ॥ 82 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ వ్యాపారాన్తరమాహ –– ఉత్సఙ్గే ఇతి। ఉత్సఙ్గే అఙ్కే। మలినవసనే వాసోన్తరపరివర్తనాభావాద్ధరణిశయనాదినా రజోరూషితమ్ అమ్బరం యస్య । అనేన 'ఆర్తార్తే ముదితా హృష్టే ప్రోషితే మలినా కృశా । మృతే మ్రియేత యా పత్యౌ సా స్త్రీ జ్ఞేయా పతివ్రతా॥' ఇతి స్మరణాదుక్తేన మలినవసనత్వేన వక్ష్యమాణైర్వేణీధారణధరణిశయన శుద్ధస్నానాదిభిశ్చ ప్రియవిరహే పతివ్రతాధర్మావధానం ధ్వన్యతే। సౌమ్య శుద్ధహృదయ,

సతీనామాచారః శుద్ధచేతసా త్వయా పరిజ్ఞాయత ఏవేతి భావః। నిక్షిప్య స్తనకలశ–కలితాలుబుకాం నిహితచరణాఙ్కాం కృత్వా । వీణాం విపఞ్చీమ్ । మద్గోత్రాఙ్కం మదీయ నామాక్షరచిహ్నితమ్ । 'గోత్రం నామ్ని కులాచలయోః' ఇతి వైజయన్తీ । విరచితపదం స్వయం వివిధగుమ్ఫితశబ్దమ్ । గేయం గానయోగ్యం గాథాది । ఉద్గాతుకామా ఉత్కణ్ఠా వినోదనాయ ఉచ్చైర్గాతుమిచ్ఛన్తీ । తన్త్రీః గుణాన్ । ఆర్ద్రాః సిక్తత్వాన్మృదుభూతాః । నయనసలిలైః మయా సహ పురావృత్తం గీతోత్సవమనుస్మృత్య దుఃఖవశాన్నిష్పతద్భిర–శ్రుజలైః। బిన్దుప్రబన్ధవివక్షయా బహువచనమ్ । సారయిత్వా అఙ్గులీదలైరాస్రావ్య, ధ్వనిమాన్ద్యహేతుభూతామార్ద్రతాం కరకమలపరామర్శేనాపనీయేత్యర్థః। కథఞ్చిత్ ప్రయత్నేన, నిర్భరోద్భూతమన్యువశతరలితానామఙ్గులీనాం సంస్థాపనేనేత్యర్థః । భూయో భూయః పునః పునః । స్వయమధికృతాం దేశకాలదశానుగుణ్యేన స్వయా తదానీం ప్రయోజ్యతయా అఙ్గీకృతామ్ । మూర్ఛనాం రాగస్వరూపక్రమవ్యాప్తిమ్ । 'క్రమయుక్తాః స్వరాః సప్త మూర్ఛనా పరికీర్తితా' ఇతి నిఘణ్టుః। విస్మరన్తీ అన్యచిత్తతయా నావగచ్ఛన్తీ। భూయో భూయ ఇత్యనేన సకృద్విస్మృతాం పునర్యత్నతోఽన్విష్య సిద్ధాం పునరపి చిత్తవ్యాకులతయా ప్రభ్రంశితామితి ద్యోత్యతే ॥ 82 ॥

శ్లో॥ శేషాన్మాసాన్విరహదివసస్థాపితస్యావధేర్వా
విన్యస్యన్తీ భువి గణనయా దేహలీదత్తపుష్పైః।
సమ్భోగం వా హృదయనిహితారమ్భమాస్వాదయన్తీ
ప్రాయేణైతే రమణవిరహేష్వఙ్గనానాం వినోదాః॥ 83

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:– శేషాన్, మాసాన్, విరహ–దివస–స్థాపితస్య,+అవధేః,+వా, విన్యస్యన్తీ, భువి, గణనయా, దేహలీ–దత్త–పుష్పైః। సంభోగమ్, వా, హృదయ–నిహిత+ఆరమ్భమ్, ఆస్వాదయన్తీ, ప్రాయేణ,+ఏతే, రమణ–విరహేషు,+అఙ్గనానామ్, వినోదాః॥

ప్రతిపదార్థము:– హే మేఘ! – ఓ మేఘుడా!

విరహ–దివస–స్థాపితస్య= ఎడబాటు దినము మొదలు,
అవధేః = శాపావధి దినమువఱకు,
శేషాన్–మాసాన్ = మిగిలియున్న నెలలను,
దేహలీ–దత్త–పుష్పైః = గడపయందుంచబడిన పూలు,
గణనయా = లెక్కించుటచేత,
భువి = భూమిపై,
విన్యస్యన్తీ, వా = ఉంచుచున్నదై గాని,
హృదయనిహిత+ఆరమ్భమ్= చిత్తమందుంచబడిన ఆ సురతమునుగూర్చి,

సంభోగమ్	=	సురతమును,
ఆస్వాదయన్తీ, వా	=	అనుభవించుచున్నదిగా గాని (తే దృష్టిపథం పురా నిపతతి)
ప్రాయేణ	=	తఱుచుగా,
అఙ్గనానామ్	=	స్త్రీలకు,
రమణ–విరహేషు	=	ప్రియునియొక్క వియోగములందు,
ఏతే	=	ఇవే,
వినోదాః	=	వినోదములు గదా!

తాత్పర్యము:– ఓ మేఘుడా! ఎడబాటు దినమునుండి శాపావధి దినమువఱకు మిగిలియున్న నెలలకు గడపయందుంచబడిన పూలు లెక్కించుటచేత భూమిపై ఉంచు చున్నదిగా గాని, చిత్తమందుంచబడిన ఆ సురతమునుగూర్చి సురతమును అనుభవించు చున్నదిగా గాని (నీ దృష్టిపథమున పడగలదు). తఱచుగా స్త్రీలకు ప్రియునియొక్క వియోగములందు ఇవే వినోదములు గదా!

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

విరహదివసస్థాపితస్య–(ష.ఏ.), అవధే–(ష.ఏ.), శేషాన్ మాసాన్–(ద్వి.బ.), దేహళీదత్త పుష్పైః–(తృ.ఏ.), గణనయా–(తృ.ఏ.), భువి–(స.ఏ.), విన్యస్యన్తీ–(ప్ర.ఏ.), వా–(అవ్య.), హృదయనిహితారమ్భమ్–(ద్వి.ఏ.), సంభోగమ్–(ద్వి.ఏ.), ఆస్వాదయన్తీ–(ప్ర.ఏ.), వా–(అవ్య.), ప్రాయేణ–(అవ్య.), అఙ్గనానామ్–(ష.బ.), రమణవిరహేషు–(స.బ.), ఏతే–(ప్ర.బ.), వినోదాః–(ప్ర.బ.).

2) సమాసములు:–

అ) విరహస్య దివసః (ష.త.), తస్మాత్ స్థాపితః, (పం.త.), తస్య విరహదివసస్థాపితస్య.

ఆ) దేహల్యాం దత్తాని (స.త.), తాని చ తాని పుష్పాణి, తైః, (కర్మధారయః), దేహళీదత్త పుష్పైః.

ఇ) హృదయే నిహితః (స.త.), హృదయనిహితః, హృదయనిహిత ఆరమ్భో యస్య సః, హృదయనిహితారమ్భః, (బహువ్రీహిః), తమ్, హృదయ.... ఆరమ్భమ్.

ఈ) రమణస్య విరహః, (ష.త.), తేషు, రమణవిరహేషు.

3) పాఠాంతరములు:– 1) విరహ > గమన, మనసి, 2) దివస > దివసే, 3) స్థాపితస్య> ప్రస్థితస్య, 4) దత్తపుష్పైః>ముక్తపుష్పైః, 5) సమ్భోగం వా>మత్సఙ్గం వా, మత్సమ్భోగం, సంయోగే మే, మత్సంయోగం, సంయోగం వా, 6) నిహితా>విహితా, 7) ఆస్వాదయన్తీ >ఆసాదయన్తీ, 8) విరహేషు > విరహే హి.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **సంభోగమ్** – భావప్రకాశే > రతిలక్షణమ్.

1) శ్లో॥ సంపన్నైశ్వర్యసుఖయోరశేషగుణయుక్తయోః
నవయౌవనయోః శ్లాఘ్య ప్రకృత్యోః శ్లాఘ్యరూపయోః।
నారీపురుషయోస్తుల్యా పరస్పరవిభావితా
స్పృహాహ్వయా చిత్తవృత్తీ **రతి**రిత్యభిధీయతే॥

2) ఇందు సంకల్పావస్థ సూచితమైనది. మన్మథావస్థలు > సాహిత్యచిన్తామణౌ.
శ్లో॥ చక్షుఃప్రీతి శ్చిన్తా, **సఙ్కల్పో**, గుణమతిః క్రియాద్వేషః।
తాపో లజ్జా త్యాగోన్మాదౌ మూర్ఛా మృతిర్దశావస్థాః॥

3) అవస్థాభిస్తద్వద్ధిక్రమస్త్వేవమభిగన్తవ్యః – రమ్యాలమ్బన దర్శనేన అభిలాషతః ప్రథమం చక్షుఃప్రీతిః ప్రజాయతే, తతో మనస్సఙ్గః, తతః సంకల్పః, సంకల్పితే వస్తున్యాదరాతిశయేన గుణమతిః, తత్రైవానురక్తచిత్తతయా అన్యత్ర క్రియాద్వేషః తస్యాతిశయేన తాపః, తత్ప్రకర్షాసహిష్ణుత్వేన లజ్జాత్యాగః, తేన బుద్ధిశైథిల్యే సత్యున్మాదః, తేన బలక్షయే సతి మూర్ఛా, తదుద్రేకేణ మరణం సంభవతి. ఇమా అవస్థాః. అయోగవిప్రలమ్భే ప్రాయేణ భవన్తి. క్వచిత్ప్రవాసవిప్రలమ్భా దావపి – ఇతి పుష్పబాణవిలాసః–'శృఙ్గారచన్ద్రికా'

అ) కావ్యమున యక్షిణికి పద్మినీత్వం సూచింపబడినది. **తల్లక్షణమ్** > రతిరహస్యే
శ్లో॥ కమలముకుళమృద్వీం ఫుల్లరాజీవగన్ధః।
సురతపయసి యస్యాః సౌరభం దివ్యమఙ్గే॥
శ్లో॥ చకితమృగదృశాభే ప్రాన్తరక్తే చ నేత్రే।
స్తనయుగలమనర్ఘ్యం శ్రీఫలశ్రీవిడమ్బి॥ 11
శ్లో॥ తిలకుసుమసమానాం బిభ్రతీ నాసికాం చ।
ద్విజగురుసురపూజాం శ్రద్దధానా సదైవ॥
శ్లో॥ కువలయదళకాన్తిః కాపి చామ్పేయగౌరీ।
వికచకమలకోశాకారకామాతపత్రా॥ 12
శ్లో॥ వ్రజతి మృదు సలీలం రాజహంసీవ తన్వీ।
త్రివళిలలితమధ్యా హంసవాణీ సువేషా॥
శ్లో॥ మృదు శుచి లఘు భుఙ్క్తే మానినీ గాఢలజ్జా।
ధవళ కుసుమవాసో వల్లభా **పద్మినీ** స్యాత్॥ 13 ఇతి.

ఇ) **మన్మథావస్థలు**–'పదింటిని' చెప్పు కించిద్వైవిధ్యమున్న మరొక శ్లోకమును పరిశీలింపుదు.
శ్లో॥ నయనప్రీతిః ప్రథమం చిత్తాసఙ్గస్తతోఽథ సఙ్కల్పః।
నిద్రాచ్ఛేదస్తనుతా విషయనివృత్తిస్త్రపానాశః।
ఉన్మాదో మూర్ఛా మృతిరిత్యేతాః స్మరదశా దశైవ స్యుః॥

శ్లోకమున 'సఙ్కల్పావస్థ' సూచితమైనది. ప్రియవిషయక మనోరథము సంకల్పము. తల్లక్షణమ్ – "సఙ్కల్పో నాథవిషయే మనోరథ ఉదాహృతః".

5) క్రియారూపములు:– —

6) అలంకారములు:– ఇందు 1) వికల్పాలఙ్కారమును, 2) సామాన్యముచే విశేష సమర్థనమున,'అర్థాన్తరన్యాసాలఙ్కారము'ను, 3) ఉభయమునకు అంగాంగిభావమున 'సఙ్కరాలఙ్కారము'ను చెప్పదగును.

1) **వికల్పాలఙ్కారలక్షణమ్** > కువలయానన్దః–(114)

"విరోధే తుల్యబలయోర్వికల్పాలఙ్కృతిర్మతా।
సద్యః శిరాంశి చాపాన్వా నమయన్తు మహీభుజః॥"

అత్ర సంధివిగ్రహప్రమాణప్రాప్తయోః శిరశ్చాపనయనయోర్యుగపదుపస్థితయోర్యుగపత్కర్తుమశక్యయోర్వికల్పః॥

2) **అర్థాన్తరన్యాసాలఙ్కారలక్షణమ్** > కువలయానన్దః–(122/123)

ఉక్తిరర్థాన్తరన్యాసః స్యాత్ సామాన్యవిశేషయోః।
హనూమానబ్ధిమతరత్ దుష్కరం కిం మహాత్మనామ్॥ 122
గుణవద్వస్తుసంసర్గాద్యాతి స్వల్పోఽపి గౌరవమ్।
పుష్పమాలానుషఙ్గేణ సూత్రం శిరసి ధార్యతే॥ 123

సఞ్జీవినీవ్యాఖ్యా:– శేషానితి । అథవా విరహస్య దివసస్తస్మాత్స్థాపితస్య తత ఆరభ్య నిశ్చితస్యావధేరన్తస్య శేషాన్ గతావశిష్టాన్మాసాన్ దేహలీదత్తపుష్పైః దేహలీ ద్వారస్యాధారదారుః। "గృహావగ్రహణీ దేహలీ" ఇత్యమరః । తత్ర దత్తాని రాశీకృతత్వేన నిహితాని యాని పుష్పాణి తైర్గణనయా 'ఏకో ద్వౌ' ఇత్యాదిసఙ్ఖ్యానేన భువి భూతలే విన్యస్యన్తీ వా। పుష్పవిన్యాసైర్మాసాన్గణయన్తీ వేత్యర్థః । యద్వా, – హృదయే నిహితో మనసి సఙ్కల్పిత ఆరమ్భ ఉపక్రమో యస్య తమ్। అథవా, – హృదయనిహితా ఆరమ్భాశ్చుమ్బనాదయో వ్యాపారా యస్మింస్తం మత్సఙ్గం మత్సమ్భోగరతిమాస్వాదయన్తీ వా । "ఆలోకే తే నిపతతి" ఇతి పూర్వేణ సమ్బన్ధః। నను కథమయం నిశ్చయ ఇత్యాశఙ్కామర్థాన్తరన్యాసేన పరిహరతి – ప్రాయేణ బాహుల్యేనాఙ్గనానాం రమణవిరహేష్వేతే పూర్వోక్తా వినోదాః కాలయాపనోపాయాః । ఏతేన సఙ్కల్పావస్థోక్తా । తదుక్తమ్ – "సఙ్కల్పో నాథవిషయే మనోరథ ఉదాహృతః" ఇతి । త్రిభిః కులకమ్ ॥ 83 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– శేషానితి । వా పక్షాన్తరే । స్వస్య భక్త్యాః పూజాయాం దేహల్యామఙ్గణే ముక్తైఃపుష్పైః। గమనదివసే నీలమాధవ–మూర్త్రేర్మమాన్తర్ధానదినే । మయా స్థాపితస్య స్వారోచిషేఽన్తరే దారురూపేణాహమాయాస్యామీత్యేవం తదగ్రే కృతస్యావధేః శేషాన్ మాసాన్, భువి గణనయా విన్యస్యన్తీ । వా పక్షాన్తరే । హృదయే నిహిత ఆరమ్భో యస్య। ఈదృశం సంయోగం సమ్యక్ చ యోగం మద్రూపధ్యానాత్సర్వజం యోగమాస్వాదయన్తీ। హి యస్యాదేతే వలివ్యాకులత్వాదయః ప్రాయేణాఙ్గనానామితరాసామపి రమణవిరహేషు వినోదాః కాలహరణోపాయా భవన్తి । తత్పక్షే కాకవలికాన్తప్రతిమాలేఖనాదయోఽర్థా లోకప్రసిద్ధా ఏవ ॥ 83 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ వ్యాపారాన్తరమాహ––శేషానితి । శేషాన్ అవశిష్టాన్, అనతి––వాహితానిత్యర్థః । విరహదివసస్థాపితస్య తత్ప్రథమవిశ్లేషహేతుభూతే దివసే నిర్ణీతస్య। అవధేః కాలసీమాయాః, వర్షస్యేతి యావత్ । ఇతో దివసాదారభ్యైతావతో దివసానతివాహ్య ప్రక్షాలితశాపకలఙ్కః సమాగమిష్యామి, తావదస్య మజ్జీవితజీవాతోస్త్వదీయజీవితస్య పరిత్రాణే ప్రాణసమే ప్రయతస్వేతి బహుముఖం సమాశ్వాస్య మయా ప్రవసతా స్థాపితస్య తస్య కాలరాత్రిబాలమిత్రస్య సంవత్సరస్యావయవభూతాన్ గతశేషాన్మాసానిత్యర్థః। విన్యస్యన్తీ ఏకాదిక్రమేణ నిక్షిపన్తీ। భువి భూతలే । గణనయా సఙ్ఖ్యాపరిజ్ఞానహేతోః । హేతౌ తృతీయా। అథవా, సఙ్ఖ్యారూపేణ । దేహలీముక్తపుష్పైః 'గృహావగ్రహణీ దేహలీ' ఇత్యమరః । దేహల్యాం ద్వారాధఃస్థితఫలకాయామనుదినమేకైకశో నిహితైః పుష్పైః, కతిపయదినావసానే తైః సమ్పిణ్డితైర్గణితైర్గతదివసేయత్తాపరిజ్ఞానసౌకర్యాత్ । అథ మఙ్గలార్థం వా, దేహల్యాం నిహితైః పుష్పైః । మాసాన్ భువి గణనయా విన్యస్యన్తీత్యుక్తేః తస్యా ముగ్ధతాతిశయాద్దివస గణనద్వారేణ మాసగణనం ద్యోత్యతే, అన్యథా శిష్టస్య మాసచతుష్టయస్య గణనాయా–మీదృశయత్నప్రతిపాదనానుపపత్తేః । మాసోపాదానం తు తేషాం ఫలితత్వాత్, మౌగ్ధ్యరసభఙ్గప్రసఙ్గాచ్చ । తతశ్చ 'దివసగణనాతత్పరామ్' ఇత్యుక్తస్యానుసన్ధానాం చ కృతం వేదితవ్యమ్। మత్సంయోగం మయా సహ సమాగమమ్,ఆలిఙ్గనచుమ్బనాదిరూపమ్। హృదయనిహితారమ్భం మనసా సమ్పాదితప్రక్రమమ్, సఙ్కల్పపరికల్పితమిత్యర్థః। ఆస్వాదయన్తీ అనుభవన్తీ। వేత్యత్రాప్యనుషజ్యతే, అథ వా, సర్వవ్యాపారేష్వపి తత్సమాగమస్య మనసానుభూయమానస్య నిష్ప్రత్యూహతయానువృత్తే ర్వికల్పానుపాదానమ్, యథా శ్రీరామాయణే––'నైషా పశ్యతి రాక్షస్యో నేమాన్పుష్పఫల ద్రుమాన్ । ఏకస్థహృదయా నూనం రామమేవానుపశ్యతి ॥' ఇతి, 'నైవ దంశాన్న మశకాన్న కీటాన్న సరీసృపాన్। రాఘవోఽపనయేద్గాత్రాత్ త్వద్గతేనాన్తరాత్మనా ॥' ఇతి చ । ప్రాయేణ బాహుల్యేన, శాస్త్రతోఽనుభవతశ్చ సిద్ధత్వాదిత్యర్థః। 'గతవతి దయితే తు క్వాపి మఙ్గల్య మాత్రాణ్యపచితగురువిప్రా ధారయేన్మణ్డనాని। ఉపగురు శయనం చ స్వల్పతాం చ వ్యయస్య ప్రతిదినమపి కుర్యాదస్య వార్తానుసారమ్ ॥ అవహితవిధానం స్వస్య నిర్వాహయత్నం ప్రతిదిననియమం చ క్షేమసిద్ధ్యైర్విదధ్యాత్' ఇత్యాది భార్యాధికారోక్తేః, సీతాదిషు తథా వ్యాపారశ్రవణాచ్చ । ఏతే ఈదృశాః । రమణవిరహేషు దయితస్య భర్తుర్వియోగేషు । బహువచనేన కార్యబాహుల్యాన్మధ్యే మధ్యే ప్రవాసాదిభిర్విరహే విరహే తథైవ వృత్తిః సతీనామితి వ్యజ్యతే । అఙ్గనానామ్ ఉత్తమస్త్రీణామ్ । వినోదాః కాలక్షేపోపాయాః । ప్రాయేణేతి, గుర్వాదిసద్భావే తచ్ఛుశ్రూషాదీన్యపీతి ద్యోతయతి । ఏత ఇతి న పునరన్యే ఇతి, 'క్రీడాశరీరసంస్కారసమాజోత్సవదర్శనమ్। హాసం పరగృహే యానం త్యజేత్ ప్రోషితభర్తృకా॥' ఇతి స్మరణాత్ క్రీడాదీనామచిన్తనీయత్వం ధ్వన్యతే । అత్ర చ 'పితృమాతృసుత భ్రాతృశ్వశ్రూశ్వశురమాతులైః । న హీనా స్యాద్వినా భర్త్రా గర్హణీయాన్యథా భవేత్ ॥' ఇతి స్మృతస్యాధిష్ఠితత్వస్యాకథనం ప్రస్తుతరసానఙ్గత్వాద్వా, తాదృశీనాం సాధ్వీనాం

నిరుపమనిజతపః ప్రభావగుప్తానాం జానక్యా ద్రౌపద్యా దమయన్త్యా ఇవ చ గుప్త్యన్తరా-నపేక్షత్వాద్వా, 'శీలేన రక్ష్యతే నారీ' ఇత్యుక్తత్వాత్ । అత్ర ప్రకరణే స్వభావోక్త్యలఙ్కారః॥ 83 ॥

శ్లో॥ సవ్యాపారామహని న తథా పీడయేద్విప్రయోగః
శఙ్కే రాత్రౌ గురుతరశుచం నిర్వినోదాం సఖీం తే।
మత్సన్దేశైః సుఖయితుమలం పశ్య సాధ్వీం నిశీథే
తామున్నిద్రామవనిశయనాం సౌధవాతాయనస్థః॥ 84

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- సవ్యాపారామ్, అహని, న, తథా, పీడయేత్,+విప్రయోగః,
శఙ్కే, రాత్రౌ, గురుతర-శుచమ్, నిర్వినోదామ్, సఖీమ్, తే।
మత్+సన్దేశైః, సుఖయితుమ్, అలమ్, పశ్య, సాధ్వీమ్, నిశీథే,
తామ్, ఉన్నిద్రామ్, అవని-శయనామ్, సౌధ-వాతాయనస్థః॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

అహని = పగటియందు,
సవ్యాపారామ్ = పనులతో గూడిన,
తే = నీ యొక్క
సఖీమ్ = చెలియలిని,
విప్రయోగః = విరహము,
తథా = అంతగా,
న **పీడయేత్** = పీడించదు,
రాత్రౌ = రాత్రివేళలయందు,
నిర్వినోదామ్ = వేడుకలు లేని,
తే సఖీమ్ = నీ చెలియలిని,
గురుతరశుచమ్ = అధికతరమగు శోకము గలదానినిగా,
శఙ్కే = శంకింతును,
నిశీథే = అర్ధరాత్రియందు,
ఉన్నిద్రామ్ = నిద్రపట్టనిదై,
అవనిశయనామ్ = నేలపై పరుండియున్నదియు,
సాధ్వీమ్ = పతివ్రతయును అగు,
తామ్ = ఆ నీ చెలియలిని,
మత్సన్దేశైః = నా క్షేమవార్తలతో,
అలమ్ = చాలునట్లు,
సుఖయితుమ్ = సంతోషపెట్టుటకు,
సౌధ వాతాయనస్థః = ఇంటిగవాక్షమునందు ఉపవిష్టుడవగుచు,
పశ్య = చూడుము.

తాత్పర్యము:– ఓ మేఘుడా! పగటియందు పనులతో గూడిన నీయొక్క చెలియలిని విరహము అంతగా పీడించదు. రాత్రివేళలయందు వేడుకలులేని నీ చెలియలిని అధికతరమగు శోకముగలదానినిగా శంకింతును. అర్ధరాత్రియందు నిద్రపట్టనిదై నేలపై పరుండియున్నదియు, పతివ్రతయును అగు ఆ నీ చెలియలిని నా క్షేమవార్తలతో చాలునట్లు సంతోషపెట్టుటకు ఇంటిగవాక్షమునందు ఉపవిష్టుడవగుచు చూడుము.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

1) అహని–(స.ఏ.), సవ్యాపారామ్–(ద్వి.ఏ.), తే–(ష.ఏ.), సఖీమ్–(ద్వి.ఏ.), విప్రయోగః–(ప్ర.ఏ.), తథా–(అవ్య.), న–(అవ్య.), పీడయేత్–(క్రియ), రాత్రౌ–(స.ఏ.), నిర్వినోదామ్–(ద్వి.ఏ.), తే–(ష.ఏ.), సఖీమ్–(ద్వి.ఏ.), గురుతరశుచమ్–(ద్వి.ఏ.), శఙ్కే–(క్రియ), నిశీథే–(స.ఏ.), ఉన్నిద్రామ్–(ద్వి.ఏ.), అవనిశయనామ్–(ద్వి.ఏ.), సాధ్వీమ్–(ద్వి.ఏ.), తామ్–(ద్వి.ఏ.), మత్సన్దేశైః–(తృ.బ.), అలమ్–(అవ్య.), సుఖయితుమ్–(కృత్తు), సౌధవాతాయనస్థః–(ప్ర.ఏ.), పశ్య–(క్రియ).

2) సమాసములు:–

అ) వ్యాపారైః సహితా, (తుల్యయోగబహువ్రీహిః), సవ్యాపారైః, తామ్, సవ్యాపారామ్.
ఆ) గురుతరా శుక్ యస్యాః సా, తామ్ (బహువ్రీహిః), గురుతరశుచమ్.
ఇ) నిర్గతో వినోదో యస్యాః సా, తామ్ (బహువ్రీహిః) నిర్వినోదామ్.
ఈ) మమ సన్దేశాః (ష.త.), తైః మత్సన్దేశైః.
ఉ) అవనిరేవ శయనం యస్యాః సా(బహువ్రీహిః) తామ్ అవనిశయనామ్.
ఊ) వాతస్య ఆయనం వాతాయనమ్ (ష.త.), సౌధస్య వాతాయనమ్, (ష.త.) సౌధవాతాయనే తిష్ఠతీతి సౌధవాతాయనస్థః । (ఉపపదసమాసః).

3) పాఠాంతరములు:– 1) పీడయేత్>ఖేదయేత్, 2) విప్రయోగః>మద్వియోగః, 3) అలమ్>అతః, 4) శయనాం సౌధవాతాయనస్థః>శయనాసన్నవాతాయనస్థః, శయనాం సద్మవాతాయనస్థః.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **విప్రయోగః** – కావ్యమున ఈ పదము మఱి రెండుచోట్ల ప్రయోగింపబడినది.

1) శ్లో॥ *ఆశ్వాసితస్య మమ నామ సుతోపలబ్ధ్యా*
*సద్యస్త్వయా సహ కృశోదరి! **విప్రయోగః***
వ్యావర్తితాతపరుజః ప్రథమాభ్రవృష్ట్యా
వృక్షస్య వైద్యుత ఇవాగ్నిరుపస్థితో౾ యమ్॥ – *విక్రమోర్వశీయమ్–5.16*

"కృశోదరీ! సుతుని పొందుటచే ఊరడిల్లిన నాకు, ఇప్పుడు నీ తోడి ఈ వియోగ మేర్పడుట, తొలకరివానచే వేసవితాపము తీరిపోగా, వనవృక్షమునకు పిడుగు నందలి అగ్నివలె ఆత్మవినాశనముకే మార్గమైనది."

ఆ) **నిశీథే > ఉన్నిద్రామవనిశయనామ్** అనుచోట ఈ శ్లోకములో 'జాగరణ'మను ప్రోషితభర్తృకా వ్యాపారము సూచించినట్లయినది.

1) *శ్లో॥ దేశాన్తరగతే కాన్తే-ఖిన్నా ప్రోషితభర్తృకా।*
అస్యాస్తు జాగరః కార్శ్య నిమిత్తానవలోకనమ్॥

శ్లో॥ మాలిన్యమనవస్థానం-ప్రాయశ్శయ్యానిషేవణమ్।
జాడ్యచిన్తాప్రభృతయో విక్రియో కథితా బుధైః॥

అని భరతరసప్రకరణము 'ప్రోషితభర్తృక' లక్షణాన్నీ,ఆమె వ్యాపారాన్నీ విశదీకరించింది.

2) *శ్లో॥ దేశాన్తరగతే కాన్తే-దేహసంస్కారవర్జితా।*
చిన్తాదైన్యాశ్రు కార్శ్యాద్యై-రుక్తా ***ప్రోషితభర్తృకా॥***

3) *శ్లో॥ నానా కార్యాణి సన్ధాయ-యస్యావై ప్రోషితః ప్రియః।*
*ప్రరూఢాలకకేశాన్తా భవే***త్ప్రోషితభర్తృకా॥** *- భరతః*

4) *ప్రరూఢాః ప్రలమ్బీభూతా అలకాః కేశాన్తశ్చ కబరీభారః। ప్రరూఢే ఏకవేణీభూతే యస్యాః। అన్యేతు అకృతకర్మతయా కేశాన్తే లలాటే రోమ్ణా ముద్భేద ముత్ప్రరూఢం వర్ణయన్తి। - అభినవగుప్తః*

ఇ) తుల్యభావముగలదైన ఈ శ్లోకము విక్రమోర్వశీయము-3వ అంకమునందు 4వది.

శ్లో॥ కార్యాన్తరితోత్కణ్ఠం దినం మాయా నీతమనతికృచ్ఛ్రేణ।
అవినోదదీర్ఘయామా కథం ను రాత్రి ర్గమయితవ్యా॥

విక్రముడు (స్వగతమున) - "రాజకార్యములలో మునిగి యుండుటవలన నా ప్రియావిరహోత్కణ్ఠత మరుగున పడిపోగా, ఈ పగటికాలము ఎక్కువగా కష్టపడకుండగనే గడుపగలిగితిని కాని ఎట్టి వినోదములుండని దీర్ఘకాలమనిపించు జాములు కల ఈ రాత్రిని గడుపుటెట్లో."

5) క్రియారూపములు:- 1) పీడయేత్, 2) శఙ్కే, 3) పశ్య.

1) పీడ-అవగాహనే, చురాదిప్రకరణమ్, సకర్మకమ్, సేట్, ఉభయపదీ.
పరస్మైపదీ-విధిలిఙ్-ప్ర.పు.ఏ.వ. **-పీడయేత్**-పీడయతామ్-పీడయేయుః।

2) శకి-శఙ్కాయామ్, భ్వాదిప్రకరణమ్, సకర్మకమ్, సేట్, ఆత్మనేపదీ.
లట్-ఉత్తమపురుషైకవచనమ్-**శఙ్కే**-శఙ్కావహే-శఙ్కామహే।

3) దృశిర్(దృశ్) ప్రేక్షణే-చూచుట, భ్వాదిప్రకరణమ్, సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ.
లోట్-మధ్యమపురుషైకవచనమ్-**పశ్య/పశ్యతాత్**-పశ్యతమ్-పశ్యత.

6) అలంకారములు:- ఇందు 1) కావ్యలింగమలఙ్కారమున్నదని 'విద్యుల్లత' పేర్కొన్నది.
లక్షణమ్ > కా॥ "కావ్యలిఙ్గం హేతుర్వాక్యపదార్థతా" - *కావ్యప్రకాశః (10-114)*
ఏదైనా ఒక విషయం చెప్పి దానికి హేతువును చెప్పడం కావ్యలిఙ్గాలఙ్కారము. వాక్యము చేతగాని, ఒక పదముచేతగాని, రెండుమూడుపదాలచేతకాని హేతువు చెప్పదగును.

సఞ్జీవినీవ్యాఖ్యా:– సవ్యాపారామితి । హే సఖే! అహని దివసే సవ్యాపారాం పూర్వోక్తబలి చిత్రలేఖనాదివ్యాపారవతీం తే సఖీం స్వప్రియాం మద్వియోగో మద్విరహస్తథా తేన ప్రకారేణ । "ప్రకారవచనే థాల్" (పా.5.3.23) ఇతి థాల్ప్రత్యయః । న పీడయేత్ । యథా రాత్రావితి శేషః । కిన్తు రాత్రౌ నిర్వినోదాం నిర్వ్యాపారాం తే సఖీం గురుతరా శుక్ యస్యాస్తాం గురుతరశుచమతిదుర్భరదుఃఖాం శఙ్కే తర్కయామి । "శఙ్కా వితర్క –భయయోః " ఇతి శబ్దార్ణవే । అతో నిశీథేఽర్ధరాత్ర ఉన్నిద్రాముత్సృష్టనిద్రామ్ । అవనిరేవ శయనం శయ్యా యస్యాస్తామ్ । నియమార్థం స్థణ్డిలశాయినీమ్ । సాధ్వీం పతివ్రతామ్। "సాధ్వీ పతివ్రతా" ఇత్యమరః । అతో నాన్యథా శఙ్కితవ్యమితి భావః । తాం త్వత్సఖీం మత్సన్దేశైర్మద్వార్తాభిరలం పర్యాప్తం సుఖయితుమానన్దయితుం సౌధవాతాయనస్థః సన్ పశ్య । "సఖీ ధాత్రీ చ పితరౌ మిత్రదూతశుకాదయః। సుఖయన్తీష్టకథనసుఖోపాయై ర్వియోగినీమ్ ॥" ఇతి రత్నాకరే । దూతశ్చాయం మేఘ ఇతి భావః । అనేన జాగరావస్థోక్తా॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– అతః పరం సరస్వత్యా యోగాభ్యాసవర్ణనమ్ –– సవ్యాపారామితి। హే ఇన్ద్రద్యుమ్న! తథాపి అహని దివసే యోగాయాసేన ప్రాణాయామాదివ్యాపారవర్తీ సఖీం మమ సహచరీం తాం సరస్వతీం మత్ సన్దేశైరివ వచనైః "యా నిశా సర్వభూతానాం తస్యాం జాగర్తి సంయమీ। యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునే" రిత్యాదిభిః । మద్వియోగః । మయి కృతస్య యోగస్య విరామః । న ఈడయేత్ న ప్రీణయేత్ । దివసే యోగాసక్తిరేవ తస్యాః సుఖం కరోతి । శఙ్కే సమ్భావయామి । సాయం తృష్ణాం (వినా) తిష్ఠతి, తస్యాః పాషాణమయత్వేన న తథాభావః । కిన్తు మయి యోగాసక్తతయేతి భావః । రాత్రౌ యోగాసక్త్యభావాత్ నిర్వినోదాం సతతధ్యానేన గురుతరశుచం తాం సరస్వతీం తే వినోదాః సుఖయితుమలం సమర్థాః । అతస్త్వం నిశీథేఽర్ధరాత్రే ఉన్నిద్రాం యోగాదుపరతాం సాధ్వీం ప్రసన్నాం తాం, అవనిశయనే భూమిశయ్యాయాం ఆసన్ శయానః సన్ దణ్డప్రణామం కుర్వన్నిత్యర్థః । అయనే స్ఫీతతాయాం తిష్ఠతీతి అయనస్థః । న తు ప్రౌఢస్తిష్ఠన్నిత్యర్థః । ఏవంభూతః పశ్య । ఆసన్నిత్యాజ్ పూర్వాదాస్తేః శతృ॥84॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ సమాశ్వాసనోచితం తదుపసర్పణసమయమస్యోపదిశతి––సవ్యా –పారామిత్యాది । సవ్యాపారాం పూర్వోద్దిష్టవల్యాదివ్యాపారసహితామ్, తదానీం చిత్తస్య కిఞ్చిద్వ్యాక్షేపాత్ । అహని దివసే । తథా దుఃసహతయా ప్రసిద్ధేన రూపేణ । పీడయేత్ మోహాదిభిరవశీకుర్యాత్ । విప్రయోగః విరహః । గురుతరశుచం శఙ్కే అనల్పశోకాక్రాన్తేతి మన్యే । తత్ర హేతుః––నిర్వినోదామితి । నిరస్తకాలక్షేపోపాయామిత్యర్థః, తదానీం స్వైరలబ్ధా వసరతయా నిరఙ్కుశైర్నిరవధిభిరాధిభిరాధీయమానవైధైర్యత్వాత్ రోదనాదిరూపస్య శోకస్య దుర్నివారత్వమితి భావః। తే సఖీమితి, తవావశ్యరక్షణీయా నను సేతి ద్యోత్యతే, తతశ్చ నిశీథప్రతిపాలనసమాశ్వాసనాదిప్రయత్నేనాలస్యమపాస్యమితి ద్యోత్యతే।తదిత్యధ్యాహ్రియతే, తస్మాత్ । మత్సన్దేశైః మదీయవాచికైః । సుఖయితుమ్ అలమ్ అతితరామానన్దయితుమ్।

పశ్య నిరీక్షస్వ । కులవధూసవిధోపసర్పణానుచితే నిశీథసమయే తామేకాకినీం కథం నిరీక్ష ఇత్యత్రాహ -- సాధ్వీమితి । విజితేన్ద్రియతయా సదాచారైకనిరతామ్, 'పతిప్రియహితే యుక్తా స్వాచారా విజితేన్ద్రియా । ఇహ కీర్తిమవాప్నోతి ప్రేత్య చానుత్తమాం గతిమ్॥' ఇతి స్మరణాత్ । ఉన్నిద్రామ్ ఉద్ధూతనిద్రామ్ । అవనిశయనాసన్నవాతాయనస్థః క్షితితలవితతమేధ్యాజినాదిరూపతదీయశయనప్రదేశసంనికృష్టగవాక్షబహిర్భాగస్థితః। అనేన యోగ్యస్థానస్థితేశ్చ తవ న కశ్చిద్దోష ఇతి సూచ్యతే । అత్ర కావ్యలిఙ్గమలఙ్కారః॥ 84 ॥

శ్లో॥ ఆధిక్షామాం విరహశయనే సన్నిషణ్ణైకపార్శ్వాం
ప్రాచీమూలే తనుమివ కళామాత్రశేషాం హిమాంశోః।
నీతా రాత్రిః క్షణ ఇవ మయా సార్ధమిచ్ఛారతైర్యా
తామేవోష్ణైర్విరహమహతీమశ్రుభిర్యాపయన్తీమ్॥ 85

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- ఆధిక్షామామ్, విరహ-శయనే, సన్నిషణ్ణ+ఏక-పార్శ్వామ్, ప్రాచీ-మూలే, తనుమ్, ఇవ, కళా-మాత్ర-శేషామ్, హిమాంశోః। నీతా, రాత్రిః, క్షణః, ఇవ, మయా, సార్ధమ్, ఇచ్ఛా-రతైః, యా, తామ్, ఏవ+ఉష్ణైః+విరహ-మహతీమ్, అశ్రుభిః,+యాపయన్తీమ్॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

ఆధి-క్షామామ్	=	విరహముచే కృశించినదియు,
విరహ-శయనే	=	విరహశయ్యయందు,
సన్నిషణ్ణ+ఏక-పార్శ్వామ్	=	ప్రక్కకు ఒత్తిగిల్లినదియు,
ప్రాచీ-మూలే	=	తూర్పుదెస,
కళా-మాత్ర-శేషామ్	=	ఒక్క కళ మాత్రమే మిగిలియుండిన,
హిమ+అంశోః	=	చంద్రునియొక్క,
తనుమివ	=	ఆకారమును బోలియున్నదియు,
యా రాత్రిః	=	ఏ రాత్రి,
మయా సార్ధమ్	=	నాతోడి,
ఇచ్ఛా-రతైః	=	ఇష్టమువచ్చిన రతిక్రీడలచే,
క్షణః ఇవ	=	క్షణముగా,
నీతా	=	గడపబడినదో,
తామ్ ఏవ	=	ఆ రాత్రే,
విరహ-మహతీమ్	=	విరహమున గురతరమైనదిగా,
ఉష్ణైః	=	వేడియైన,
అశ్రుభిః	=	కన్నీళ్ళతో,
యాపయన్తీమ్	=	గడుపుచున్నదియునగు,
తామ్	=	యక్షిణిని,
పశ్య	=	చూడుము.

తాత్పర్యము:– ఓ మేఘుడా! విరహముచే కృశించినదియు, విరహశయ్యయందు ఒక ప్రక్కకు ఒత్తిగిల్లినదియు, తూర్పుదిస ఒక్కకళమాత్రమే మిగిలియుండిన చంద్రునియొక్క ఆకారమును బోలియున్నదియు, ఏ రాత్రి నాతోడి ఇష్టము వచ్చిన రతిక్రీడలచే క్షణముగా గడపబడినదో, ఆ రాత్రే విరహమున గురుతరమైనదిగా వేడియైన కన్నీళ్ళతో గడుపు చున్నదియునగు యక్షిణిని చూడుము.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

ఆధిక్షామామ్–(ద్వి.ఏ.), విరహశయనే–(స.ఏ.), సన్నిషణ్ణైకపార్శ్వామ్–(ద్వి.ఏ.), ప్రాచీమూలే–(స.ఏ.), కళామాత్రశేషామ్–(ద్వి.ఏ.), హిమాంశోః–(ష.ఏ.), తనుమ్–(ద్వి.ఏ.), ఇవ–(అవ్య.), యా–(ప్ర.ఏ.), రాత్రిః–(ప్ర.ఏ.), మయా–(తృ.ఏ.), సార్థమ్–(అవ్య.), ఇచ్ఛారతైః–(తృ.బ.), క్షణః–(ప్ర.ఏ.), ఇవ–(అవ్య.), నీతా–(ప్ర.ఏ.), తామ్–(ద్వి.ఏ.), ఏవ–(అవ్య.), విరహమహతీమ్–(ద్వి.ఏ.), ఉష్ణైః–(తృ.బ.), అశ్రుభిః–(తృ.బ.). యాపయన్తీమ్–(ద్వి.ఏ.), తామ్–(ద్వి.ఏ.), పశ్య–(క్రియ).

2) సమాసములు:–

అ) ఆధినా క్షామా, తామ్ (తృ.త.) ఆధిక్షామామ్.

ఆ) విరహస్య శయనం, విరహశయనమ్, (ష.త.), తస్మిన్, విరహశయనే.

ఇ) సన్నిషణ్ణమ్ ఏకం పార్శ్వమ్ యస్యాః సా, (బహువ్రీహిః) తామ్, స.....పార్శ్వామ్.

ఈ) ప్రాచ్యా మూలమ్ (ష.త.) ప్రాచీమూలమ్, తస్మిన్ ప్రాచీమూలే.

ఉ) కళామాత్రం శేషో యస్యాః సా, కళామాత్రశేషా, (బహువ్రీహిః) తామ్ కళామాత్ర శేషామ్.

ఊ) హిమా అంశవో యస్య సః, హిమాంశుః, తస్య (బహువ్రీహిః) హిమాంశోః.

ఋ)ఇచ్ఛయా రతాని, (తృ.త.), తైః, ఇచ్ఛారతైః.

ౠ)విరహేణ మహతీ, (తృ.త.), తామ్, విరహమహతీమ్.

3) పాఠాంతరములు:– 1) సన్నిషణ్ణైక > విప్రకీర్ణైక, సన్నికీర్ణైక, 2) క్షణ ఇవ > క్షణమివ, 3) మహతీమ్ > పతితైః, జనితైః.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **క్షణ ఇవ** – 'పర్వ్యా, సారోద్ధారిణి, మేఘలతా, మహిమా, వల్లభ, లక్ష్మీ, హరగోవిన్ద, విల్సన్ మొదలగువారు 'క్షణమివ' పాఠాన్తరమును స్వీకరించినారు. సారోద్ధారిణి – "క్షణమివముహూర్తమివ" । సుమతి – "క్షణమివ క్షణమాత్రమివ"।

భరత – "క్షణమితి లోకోక్త్యా అల్పకాలోపలక్షణమ్ । యద్యప్యమరకోషాదౌ తాస్తు త్రింశత్ క్షణ ఇతి క్షణశబ్దస్య పుంస్త్వం దృష్టం తథాపి । "క్షణమివ గమితో వాసరో వాసవేన" ఇతి । "నీతా రాత్రిః క్షణమివ మయా" ఇత్యాది ప్రయోగదర్శనాత్ నపుంసకత్వమవ్యాహతమ్"

శ్లో॥ కిమపి కిమపి మన్దమ్మన్దమాసత్తియోగా
దవిరళితకపోలం జల్పతోరక్రమేణ।
అశిథిల పరిరమ్భవ్యాపృతైకైకదోష్ణో
రవిదితగతయామారాత్రిరేవ వ్యరంసీత్॥ – *ఉ.రా.చ.–1.20*

“చిక్కని కౌగిలింతయందు మునిగిన ఒక్కొక్క బాహువు కూడుటవలన ఒకరి చెక్కునకు సందులేనందున మెల్లమెల్లగా ఏమేమో ఒక వరుసయనునది లేక మాటలాడుకొనుచున్న ఆ భగవతి భగవానులకు, జాముజాముగా రాత్రి గడచిపోవు చున్నను తెలియనే లేదు.”

ఆ) **ఇచ్ఛారతైః** – *‘అనఙ్గరఙ్గమ్’ (కల్యాణమల్లు) – 10–3*

శ్లో॥ ఉత్థానకం తిర్యగథాసితాఖ్యం స్థితం తథైవానతకం రతజ్ఞైః।
పఞ్చప్రకారం సురతం ప్రదిష్టం తస్య ప్రభేదాన్ క్రమతో బ్రవీమి॥

1) ఉత్థాన–Lying down in a flat position, 2) తిర్యక్–Lying cross wise, side way, 3) ఆసిత–Sitting, 4) స్థిత–Standing, 5) ఆనత–Bending down.

1) **ఉత్థానబన్ధమున** > a) *సముపాద,* b) *నాగర,* c) *త్రైవిక్రమ,* d) *వ్యోమపాద,* e) *స్మరచక్ర,* f) *అవిదారిత,* g) *సౌమ్య,* h) *జృంభిత,* i) *వేష్టిత,* j) *వేణువిదారిత,* k) *స్ఫుటములు.*

2) **తిర్యక్ బన్ధమున** > a) *సంపుటాసన,* b) *కర్కటాసనములు.*

3) **ఆసితబన్ధమున** > a) *పద్మాసన,* b) *ఉపపాదాసన,* c) *బంధురితాసన,* d) *ఫణిపాశాసన,* e) *సంయమాసన,* f) *కౌర్మాసన,* g) *పరివర్తితాసన,* h) *యుగ్మపాదాసన,* i) *విమర్దితాసన,* j) *మర్కటాసనములు.*

4) **స్థితబన్ధమున** > a) *జానుకూర్పరాసనము,* b) *హరివిక్రమాసనము,* c) *కీర్తిబంధము.*

5) **ఆనతబన్ధమున**>a) *ధేనుకాసన,*b) *గజాసన,*c) *ఐణ–సాకరక–గార్దభాదికాదులు.*

ఇ) ఇందు **‘ఆధిక్షామామ్’** అనుటతో – **‘కార్శ్యము’** అను మన్మథావస్థ సూచితమైనది.

5) క్రియారూపములు:– 1) **పశ్య.**

1) దృశిర్(దృశ్) ప్రేక్షణే–చూచుట, సకర్మకమ్, అనిట్, భ్వాదిప్రకరణమ్, పరస్మైపదీ. లోట్–మధ్యమపురుషైకవచనమ్–**పశ్య/పశ్యతాత్**–పశ్యతమ్–పశ్యత.

6) అలంకారములు:– ఇందు ‘హిమాంశోః తనుమివ’ – అనుచోట ‘ఉపమాలంకారము’ చెప్పదగును. **లక్షణమ్** > *“వక్రోక్తి జీవితమ్–తృతీయోన్మేషము” – 28, 29 C.K.De.*

కా॥ వివక్షితపరిస్పన్దమనోహారిత్వసిద్ధయే।
వస్తునః కేనచిత్ సామ్యం తదుత్కర్షవతోపమా॥

కా॥ తాం సాధారణధర్మోక్తౌ వాక్యార్థే వా తదన్వయాత్।
ఇవాదిరపి విచ్ఛిత్యా యత్ర వక్తి క్రియాపదమ్॥

సఞ్జీవినీవ్యాఖ్యా:– పునస్తామేవ విశినష్టి "ఆధిక్షామామ్" ఇత్యాదిభిశ్చతుర్భిః –– ఆధిక్షామామితి। ఆధినా మనోవ్యథయా క్షామాం కృశామ్। "పుంస్యాధిర్మానసీ వ్యథా" ఇత్యమరః। క్షాయతేః కర్తరి క్తః । "క్షాయో మః" (పా. 8. 2. 53) ఇతి నిష్ఠాతకారస్య మకారః। విరహే శయనం తస్మిన్విరహశయనే। పల్లవాదిరచిత ఇత్యర్థః। సంనిషణ్ణమేకం పార్శ్వం యస్యాస్తామ్ । అత ఏవ ప్రాచ్యాః పూర్వస్యా దిశో మూలే। ఉదయగిరిప్రాన్త ఇత్యర్థః। 'ప్రాచీ' గ్రహణం క్షీణావస్థాద్యోతనార్థమ్ । 'మూలగ్రహణం దృశ్యతార్థమ్ । కలామాత్రం కలైవ శేషో యస్యాస్తాం హిమాంశోస్తనుం మూర్తిమివ స్థితామ్। తథా యా రాత్రిర్మయా సార్ధమిచ్ఛయా కృతాని రతాని తైః । శాకపార్థివాదిత్వాన్మధ్యమపదలోపీ సమాసః । 'క్షణ ఇవ నీతా' యాపితా తాం తజ్జాతీయామేవ రాత్రిం విరహేణ మహతీం మహత్త్వేన ప్రతీయమానాముష్ణైరశ్రుభిర్యాపయన్తీమ్ । యాతేర్ణ్యన్తాచ్ఛతృప్రత్యయః । "అర్తిహీ––" (పా. 7. 3. 36) ఇత్యాదినా పుగాగమః। స ఏవ కాలః సుఖినామల్పః ప్రతీయతే। దుఃఖినాం తు విపరీత ఇతి భావః । ఏతేన కార్శ్యావస్థోక్తా ॥ 85 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– ఆధిక్షామామితి । వీతనిద్రామిత్యుక్తమ్, తత్ర హేతురయమ్ । యా రాత్రిర్మయా లక్ష్మ్యా సార్ధమిచ్ఛారతైః క్షణమివ నీతా । ఉష్ణైరేవాశ్రుభిస్తాం రాత్రి యాపయన్తీం యుగసహస్రమివ నయన్తీం, అతఏవ ఆసమన్తాదధికం క్షామాం ప్రాచీమూలే కలామాత్రశేషాం హిమాంశోస్తనుం మూర్తిమివ విరహశయనే సన్నిషణ్ణైకపార్శ్వామ్॥85॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ తస్యాస్తదానీన్తనం విరహవ్యథాయాః సతీత్వస్య మన్మథోన్మాదస్య చానుగుణం సమవస్థానమనురాగాతిశయవశాదుత్ప్రేక్షితం చతుర్భిః శ్లోకైర్వర్ణయతి–– ఆధిక్షామామిత్యాది। ఆధిక్షామాం మానసదుఃఖసంస్పర్శకర్శితామ్। విరహశయనే వియోగ–దశాసముచితే ధరణీశయనే। సంనిషణ్ణైకపార్శ్వాం సమ్యఙ్నిలీనైకపార్శ్వామ్ । అనేన ప్రియతమగతహృదయతయా పార్శ్వాన్తరపరివృత్తివిరహేణ ఏకేనైవ పార్శ్వేన లిఖితవ–దవస్థానం వ్యజ్యతే। ప్రాచీమూలే పూర్వదిఙ్ముఖే। తనుం మూర్తిమ్। కలామాత్రశేషాం కలా షోడశభాగ ఏవ శిష్టో యస్యాః। 'మాత్రం కార్త్స్న్యేఽవధారణే' ఇతి వైజయన్తీ। సురపరిపీతకలాన్తరత్వాదేకకలాత్మికామమావాస్యాయామిన్దుమూర్తిమివేత్యర్థః। ఉపమయా ప్రకృతికోమలత్వమ్, తాదృశే కృశత్వేఽప్యపరిలుప్తలావణ్యత్వమ్, రసికజనహృదయశల్యా–యమానకష్టదశావిశిష్టత్వం చేష్టతమాయా ద్యోత్యతే। నీతా అతివాహితా। క్షణ ఇవ నాడికాయాః షష్ఠో భాగ ఇవ, రసవ్యాక్షేపేణాచేతితాపయానాత్। ఇచ్ఛారతైః మనోరథాను–గుణకరణబన్ధబన్ధురైః సురతవిశేషైః। యా రాత్రిః। తామితి, రాత్రిత్వసామాన్యవివక్షయోచ్యతే।

ఏవేతి, పశ్యావయోర్విధివిలసితవైపరీత్యమితి ద్యోత్యతే । ఉష్ణైః, శోకజత్వాత్ । విరహ మహతీం మద్వియోగదుఃఖదీర్ఘీభూతామ్ । యాపయన్తీం గమయన్తీమ్ । అత్రోపమా విరోధశ్చాలఙ్కారః। 'ఆధిక్షామామ్' ఇత్యారభ్య 'న ప్రబుద్ధాం న సుప్తామ్' ఇత్యన్తానాం 'పశ్య సాధ్వీమ్' ఇత్యత్ర క్రియయాన్వయః ॥ 85 ॥

శ్లో॥ నిశ్వాసేనాధరకిసలయక్లేశినా విక్షిపన్తీం
శుద్ధస్నానాత్పరుషమలకం నూనమాగణ్డలమ్బమ్।
మత్సమ్భోగః కథముపనయేత్ స్వప్నజోఽపీతి నిద్రా-
మాకాంక్షన్తీం నయనసలిలోత్పీడరుద్ధావకాశామ్॥ 86

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- నిఃశ్వాసేన+అధర-కిసలయ-క్లేశినా, విక్షిపన్తీమ్,
శుద్ధ-స్నానాత్, పరుషమ్, అకలమ్, నూనమ్, ఆగణ్డలమ్బమ్।
మత్, సంభోగః, కథమ్,+ఉపనయేత్,స్వప్నజః,+అపి,+ఇతి, నిద్రామ్,
ఆకాంక్షన్తీమ్, నయన-సలిల+ఉత్పీడ-రుద్ధ+అవకాశామ్॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

శుద్ధస్నానాత్ = తైలాదిరహిత స్నానమువలన,
పరుషమ్ = బిరుసైనవియును,
ఆగణ్డలమ్బమ్ = చెక్కిళ్ల పర్యంతము వ్యాపించినవియు,
అలకమ్ = ముంగురులను (జాత్యేకవచనము),
అధర-కిసలయ-క్లేశినా=చిగురువంటిమోవిని పీడించుచున్న,
నిఃశ్వాసేన = నిట్టూర్పుచేత,
విక్షిపన్తీమ్ = త్రోయుచున్నదియు,
స్వప్నజః+అపి = స్వప్న జనితమైనదియునైన,
మత్సంభోగః = నాతోడి సురతము,
కథమ్ = ఏ విధముగ,
ఉపనయేత్ = పొందవచ్చునో,
ఇతి = అని,
నయనోత్పీడరుద్ధావకాశామ్= కన్నీళ్ళచే అడ్డగింపబడిన అవకాశముగల,
నిద్రామ్ = నిద్దురను,
ఆకాంక్షన్తీమ్ = కోరుచున్న (తామ్ పశ్య)

తాత్పర్యము:- ఓ మేఘుడా! తైలాదిరహిత స్నానమువలన బిరుసైనవియును, చెక్కిళ్ళ పర్యంతము వ్యాపించినవియు, ముంగురులను చిగురువంటిమోవిని పీడించుచున్న నిట్టూర్పుచేత త్రోయుచున్నదియు, స్వప్న జనితమైనదియునైన నాతోడి సురతము

ఏవిధముగ పొందవచ్చునో అని కన్నీళ్ళచే అడ్డగింపబడిన అవకాశముగల నిద్దురను కోరుచున్న....(యక్షిణిని చూడుము).

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

శుద్ధస్నానాత్-(పం.ఏ.), పరుషమ్-(ద్వి.ఏ.), ఆగణ్డలమ్బమ్-(ద్వి.ఏ.), అలకమ్-(ద్వి.ఏ.), అధరకిసలయక్లేశినా-(తృ.ఏ.), నిఃశ్వాసేన-(తృ.ఏ.), విక్షిపన్తీమ్-(ద్వి.ఏ.), స్వప్నజః-(ప్ర.ఏ.), మత్సంభోగః-(ప్ర.ఏ.), కథమ్-(అవ్య.), ఉపనయేత్- (క్రియ), ఇతి-(అవ్య.), నయనోత్పీడరుద్ధావకాశామ్ - (ద్వి.ఏ.), నిద్రామ్- (ద్వి.ఏ.), ఆకాంక్షన్తీమ్ -(ద్వి.ఏ.).

2) సమాసములు:-

అ) అధరః కిసలయమ్ ఇవ, అధరకిసలయమ్, (ఉపమితసమాసః), అధరకిసలయమ్ క్లిశినాతి ఇతి, అధరకిసలయక్లేశీ, (ఉపపదసమాసః), తేన అధరకిసలయక్లేశినా.

ఆ) శుద్ధఇ్చ తత్ స్నానమ్, తస్మాత్ (కర్మధారయః), శుద్ధస్నానాత్.

ఇ) ఆ గణ్డభ్యామ్ ఇతి లమ్బః, తమ్ (సుప్సుపాసమాసః).

ఈ) మమ సంభోగః, (ష.త.), మత్సంభోగః.

ఉ) నయనయోః సలిలా (ష.త.), తేషామ్ ఉత్పీడః (సమూహః), (ష.త.), రుద్ధః అవకాశః యస్యాః సా, (బహుబ్రీహిః), నయనసలిలోత్పీడేన రుద్ధావకాశా, తామ్ (తృ.త.), నయన....కాశామ్.

3) పాఠాంతరములు:- 1) నిఃశ్వాసేన > విశ్వాసేన, 2) ఆగణ్డలమ్బమ్ > ఆగణ్డలమ్బి, 3) మత్సంభోగః > మత్సంయోగః, 4) కథముపనయేత్ > కథముపనమేత్ > క్షణమపి భవేత్ > కథమపి భవేత్, 5) స్వప్నజోఽపీతినిద్రా > స్వప్నగోష్ఠీ విన్ద్రాం, 6) రుద్ధావకాశామ్ > రుద్ధాశ్రువృత్యా.

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణములు-కావ్యప్రయోగములు:-

ఈ శ్లోకమున "అశ్రువిసర్జనము" ప్రస్తావించుట వలన "లజ్జాత్యాగ" మను మన్మథావస్థ పేర్కొనబడినట్లైనది.

అ) **మత్సంభోగః** > మత్సంయోగః >

చాలామంది వ్యాఖ్యానకారులు 'మత్సంయోగః' పాఠాన్తరమునే స్వీకరించి వివరించి యున్నారు. *Prof. Eeswarachandra Vidyasagar also prefers this reading and says - 'అయమేవ పాఠః సాధీయాన్', స్వీకరింపదగిన పాఠము.*

శ్లో॥ హృదయమిషుభిః కామస్యాన్తః సశల్యమిదం సదా
కథముపలభే నిద్రాం స్వప్నే సమాగమకారిణీమ్।
న చ సువదనామాలేఖ్యేఽపి ప్రియామసమాప్య, తాం
మమ నయనయోరుద్బాష్పత్వం సఖే! న భవిష్యతి॥ - విక్రమోర్వశీయమ్. 2.10.

రాజు > విదూషకునితో "ఓ చెలికాడా! మన్మథ బాధను భరింపలేకున్నాను. అట్టి స్థితిలో స్వప్నములో ఆమెతో (ఊర్వశి) నాకు సమాగమమును కల్పించు నిద్రనెట్లు పొందగలను నేను? ఇక సుముఖియగు ప్రియురాలిని చిత్రమునందు రచింపగోరి అది పూర్తి కాకమునుపే నా కనుల నుండి విరహజన్యాశ్రువులు పొంగివచ్చును"

ఆ) **అధరకిసలయ-క్లేశినా** - *అభిజ్ఞానశాకున్తలమ్ - ప్రథమాఙ్కః - 21*

1) *శ్లో॥* ***అధరః కిసలయ**రాగః కోమలవిటసానుకారిణౌ బాహూ।*
కుసుమమివ లోభనీయం యౌవనమఙ్గేషు సన్నద్ధమ్॥

"ఈ కాన్తామణి మోము చిగురుటాకులకాన్తివంటి ఎఱ్ఱని కాన్తిగలదై....."

2) ***క్లేశః*** - *a) క్లిశ్ + భావే ఘఞ్ ।*

*శ్లో॥ ...... శ్రమస్తు క్లమః **క్లేశః** పరిశ్రమః ।*
ప్రయాసాయాసవ్యాయామా..........॥ - అభిధానచిన్తామణిః-2.33.

(శ్రమః, క్లమః, క్లేశః, పరిశ్రమః, ప్రయాసః, ఆయాసః, వ్యాయామః)

3) *శ్లో॥ అద్య ప్రభృత్యవనతాఙ్గి తవాస్మి దాసః*
క్రీతస్తపోభిరితి వాదిని చన్ద్రమౌళౌ।
*అహ్నాయ సా నియమజం **క్లమ**ముత్ససర్జ*
***క్లేశః** ఫలేన హి పునర్నవతాం విధత్తే॥*

".... అంతట శివుడు 'ఓ సుందరీ!, నీవు నన్ను నీ తపస్సులచేత వలచితివి. నేటి నుండి నేను నీ దాసుడనయితిని' అని పలుకుచుండగా పార్వతీదేవి తపఃక్లేశము తీఱి యథాపూర్వము సుఖమొందిన దాయెను. అట్లే గదా! లోకములో క్లేశము సఫలమైన యెడల అక్లేశమే యగును గదా! - *కుమారసమ్భవే-పఞ్చమస్సర్గః-86.*

5) క్రియారూపములు:- 1) ఉపనయేత్, ఉప-ఉపసర్గ.

1) ణీఞ్(నీ) ప్రాపణే, తీసికొనివెళ్ళుట, భ్వా.ప్ర., ద్వికర్మకమ్, పరస్మైపదీ. విధిలిఙ్, ప్ర.పు.ఏ.వ., **ఉపనయేత్**-ఉపనయేతామ్-ఉపనయేత.

6) అలంకారములు:- ఇందు 'అధరకిసలయక్లేశినా' - అనుచోట 'లుప్తోపమాలంకారము' చెప్పదగును.

సఞ్జీవినీవ్యాఖ్యా:- నిఃశ్వాసేనేతి। శుద్ధస్నానాత్తైలాదిరహితస్నానాత్ పరుషం కఠినస్పర్శం నూనమాగణ్డలమ్బమ్। సుప్సుపేతి సమాసః। అలకం చూర్ణకున్తలాన్। జాతావేకవచనమ్। అధరకిసలయం క్లేశయతి క్లిశ్నాతీతి వా తేన తథోక్తేన, ఉష్ణేనేత్యర్థః । క్లిశ్యతేర్ణ్యన్తాత్క్లిశ్నాతేరణ్యన్తాద్వా తాచ్ఛీల్యే ణినిః। నిఃశ్వాసేన విక్షిపన్తీం చాలయన్తీమ్। తథా స్వప్నజోఽపి స్వప్నావస్థాజన్యోఽపి, సాక్షాత్సమ్భోగాసమ్భవాదితి భావః। మత్సమ్భోగః కథం కేనాపి ప్రకారేణోపనయేదాగచ్ఛేత్ । ఇతి । ఆశయేనేతి శేషః । ఇతినైవోక్తార్థత్వాదప్రయోగః।

"ప్రయోగే చాపౌనరుక్త్యమ్" ఇత్యాలఙ్కారికాః। ప్రార్థనాయాం లిఙ్। నయనసలిలోత్పీడే– నాశ్రుప్రవృత్త్యా రుద్ధావకాశామాక్రాన్తస్థానామ్ । దుర్లభామిత్యర్థః । నిద్రామాకాఙ్క్షన్తీమ్, స్నేహాతురత్వాదితి భావః । అత్రాశ్రువిసర్జనేన లజ్జాత్యాగో వ్యజ్యతే ॥ 86 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– నిఃశ్వాసేనేతి । సరస్వతీం పునః కిమ్భూతామ్ । అధరకిసలయే క్లేశో గతాగతభావేన విరోధరూపోఽస్యాస్తీతి । ఈదృశేన నిఃశ్వాసేన కాకచఞ్చుపుటవత్పీతేన యత్ శుద్ధం స్నానం శరీరాన్తఃక్షాలనం తస్మాత్ మలమేవ మలకం ఇన్ద్రియదోషః । పరుషమసహ్యం మలకమిన్ద్రియాణాం దోషం విక్షిపన్తీం త్యజన్తీమ్। యదుక్తమ్ – "దహ్యన్తే ధ్మాయమానానాం ధాతూనాం హి యథా మలాః। తథేన్ద్రియాణాం దహ్యన్తే దోషాః ప్రాణస్య నిగ్రహాదితి ।" అధరకిసలయక్లేశినా ఇత్యనేన కాకచఞ్చుపుటాఖ్యప్రాణాయామః సూచితః । తదుక్తం **యోగశాస్త్రే** ––

రాజదన్తయుగలాదిమస్పృశన్ సన్నిధాయ రసనాం తదన్తికే।
కాకచఞ్చుపుటమారుతం పిబేత్ప్రాణసంయమనమేతదుత్తమమ్॥
కాకీచఞ్చుప్రకృష్టైర్మహురుదరదరీం పూరయిత్వా సమీరై –
రఙ్గుష్ఠాభ్యాముభాభ్యాం నతచివుకవరే తర్జనీభ్యాం చ నేత్రే।
నాసారన్ధ్రే నిరుధ్య విమలతమమతిర్మధ్యమాభ్యామథాస్యం
త్వన్యాభిర్నాతిగాఢం కమలజనిలయే స్థాపయేన్మానసం సః॥
యథా శక్త్యభ్యాసం ప్రతిదివసమేవం బిదధతః
సుషుమ్ణాన్తరశ్చాయం ప్రవిశతి శనైర్దేహపవనాః ఇత్యాది॥

గణ్డబిమ్బశ్చుమ్బనార్థం గణ్డస్థలే ముఖావలమ్బనమ్ । ఆగణ్డలమ్బః మత్సంయోగః స్వప్నజోఽపి నూనం కథమపి భవేదితి హేతోః । నయనసలిలేన మద్ధ్యానోత్థేన వాష్పేణ య ఉత్పీడస్తేన రుద్ధోఽవకాశో యస్యాస్తాం నిద్రాం యోగనిద్రామాకాంక్షన్తీమ్ ॥ 86 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– నిఃశ్వాసేనేతి । నిఃశ్వాసేన నితరామాయతేన శ్వాసేన । అధరకిసలయ క్లేశినా పల్లవవదరుణకోమలస్యాధరస్య మ్లానిమధౌసర్యసమ్పాదనేన క్లేశకారిణా। విక్షిపన్తీం వ్యాకులయన్తీమ్ । శుద్ధస్నానాత్ స్నేహాభ్యఙ్గనస్నానీయలేపవిరహేణ నియమార్థమభిషేకాత్। పరుషమ్ అస్నిగ్ధమ్, ధూసరీభూతమిత్యర్థః । అలకం చూర్ణకున్తలమ్ । జాత్యేకవచనమ్। నూనం నిశ్చితమ్ । ఆగణ్డలమ్బం కపోలం యావల్లమ్బమానమ్, ఉపేక్షయా భఙ్గురభఙ్గి భఙ్గాత్ప్రగుణాయతమిత్యర్థః । మత్సంయోగః మమ సంసర్గః మయా సహాలిఙ్గనాదిరూపః సమ్భోగ ఇత్యర్థః । కథముపనమేత్ కేన ప్రకారేణోపపద్యేత । స్వప్నజోఽపి స్వప్నావస్థా జనితోఽపి। అపీతి, జాగరదశాభావినోఽస్య దైవనివారితత్వాద్దౌర్లభ్యం భవతు నామ, స్వాప్నస్య తు క్షణికతయా కారుణికేన విధినాపి క్షన్తవ్యత్వమితి ద్యోత్యతే । ఇతి ఏవం నిరూపణేన హేతునా। నిద్రామ్, ఆకాఙ్క్షన్తీమ్ ఇచ్ఛన్తీమ్, న పునరనుభవన్తీమ్ । తత్ర హేతుః––నయనసలిలోత్పీడరుద్ధావకాశాం శోకజనితాశ్రుసమూహనిరస్తస్వావస్థాన స్థలామ్।

అత్ర కేనచిజ్జలాత్మనా మిత్రాభాసేన కదర్థీకృత్య దూరీకృతాయాం ప్రియ సమాగమోపాయ నిపుణాయాం సఖ్యాం తదీయప్రియసఖ్యాస్తదానయనచిన్తాసమాధి రనుసన్ధేయః। పరివృత్తిరలఙ్కారః ॥ 86 ॥

శ్లో॥ ఆద్యే బద్ధా విరహదివసే యా శిఖాదామ హిత్వా
శాపస్యాన్తే విగళితశుచా తాం మయోద్వేష్టనీయామ్।
స్పర్శక్లిష్టామయమితనఖేనాసకృత్సారయన్తీం
గణ్డాభోగాత్కఠినవిషమామేకవేణీం కరేణ॥ 87

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- ఆద్యే, బద్ధా, విరహ-దివసే, యా, శిఖాదామ, హిత్వా,
శాపస్య+అన్తే, విగళిత-శుచా, తామ్, మయా,+ఉద్వేష్టనీయామ్।
స్పర్శక్లిష్టామ్, అయమిత-నఖేన, +అసకృత్, సారయన్తీమ్,
గణ్డ+ఆభోగాత్, కఠిన-విషమామ్, ఏక-వేణీమ్, కరేణ॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

ఆద్యే	=	మొదటిది యగు,
విరహ-దివసే	=	యెడబాటుదినమున,
శిఖాదామ	=	సిగపూదండను,
హిత్వా	=	విసర్జించి,
యా	=	ఏ సిగ,
బద్ధా	=	ముడువబడినదో,
శాపస్య	=	శాపముయొక్క,
అన్తే	=	తుదను,
విగళిత-శుచా	=	శోకము తీరిన,
మయా	=	నాచే,
ఉద్వేష్యనీయామ్	=	విడదీయదగినదియు,
స్పర్శ-క్లిష్టామ్	=	అంటుటకు క్లిష్టమైనదియు,
కఠిన-విషమామ్	=	గడుసుబారినదియు,
తామ్	=	ఆ,
ఏక-వేణీమ్	=	ఒంటిపాయ జడను,
అయమిత-నఖేన	=	మట్టసముచేయని గోళ్ళుగల,
కరేణ	=	హస్తముచే,
అసకృత్	=	తఱచుగా,
సారయన్తీమ్	=	తొలగించుచున్న (తామ్ పశ్య=ఆమెను చూడుము)

తాత్పర్యము:- ఓ మేఘుడా! మొదటిదియగు యెడబాటుదినమున సిగపూదండను విసర్జించి, ఏ సిగ ముడువబడినదో, శాపముయొక్క తుదను శోకము తీరిన నాచే

విడదీయదగినదియు, అంటుటకు క్లిష్టమైనదియు, గడుసుబారినదియు అగు ఆ ఒంటిపాయ జడను మట్టసముచేయని గోళ్ళుగల హస్తముచే విశాలమగు కపోలము నుండి తఱచుగా తొలగించుచున్న.... (నా ప్రియతమను చూడుము).

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

ఆద్యే-(స.ఏ.), విరహదివసే-(స.ఏ.), శిఖాదామ-(ద్వి.ఏ.), హిత్వా-(కృత్తు), యా-(ప్ర.ఏ.), బద్ధా-(ప్ర.ఏ.), శాపస్య-(ష.ఏ.), అన్తే-(స.ఏ.), విగళితశుచా-(తృ.ఏ.), మయా-(తృ.ఏ), ఉద్వేష్టనీయామ్-(ద్వి.ఏ.), స్పర్శక్లిష్టామ్-(ద్వి.ఏ.), కఠినవిషయామ్-(ద్వి.ఏ.), తామ్-(ద్వి.ఏ.), ఏకవేణీమ్-(ద్వి.ఏ.), అయమితనఖేన-(తృ.ఏ.), కరేణ-(తృ.ఏ.), గణ్డాభోగాత్-(పం.ఏ.), అసకృత్-(అవ్య.), సారయన్తీమ్-(ద్వి.ఏ.)

2) సమాసములు:-

అ) విరహస్య దివసః విరహదివసః (ష.త.), తస్మిన్, విరహదివసే.

ఆ) విగళితా శుక్ యస్య స విగళితశుక్, తేన విగళితశుచా (బహువ్రీహిః).

ఇ) ఉద్గతం వేష్టనం యస్యాః సా, ఉద్వేష్టనా, (బహువ్రీహిః), (అనీయర్+టాప్ ప్రత్యయము), ఉద్వేష్టనీయా, తామ్, ఉద్వేష్టనీయామ్.

ఈ) స్పర్శే క్లిష్టా, స్పర్శక్లిష్టా, (స.త.), తామ్ స్పర్శక్లిష్టామ్.

ఉ) న యమితాః, (నఞ్) అయమితా నఖా యస్య సః, అయమితనఖః తేన అయమితనఖేన.

ఊ) గణ్డస్య ఆభోగః గణ్డాభోగః, (ష.త.), తస్మాత్, గణ్డాభోగాత్.

ఋ)కఠినా చాఽసౌ విషమా, (కర్మధారయః), కఠినవిషమా, తామ్, కఠినవిషమామ్.

ౠ)ఏకా చాసౌ వేణీ (కర్మధారయః), ఏకవేణీ, తామ్ ఏకవేణీమ్.

3) పాఠాంతరములు:- 1) అయమిత>అపమిత, 2) సారయన్తీమ్>తారయన్తీ, 3) యా>సా, 4) ఉద్వేష్టనీయామ్>ఉన్మోచనీయా, 5) గణ్డా>గల్లా, 6) విషమామ్ >విషమాత్.

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణములు-కావ్యప్రయోగములు:-

ఇందు 'చిత్తవిభ్రమ' యను మన్మథావస్థ సూచితము - 1) స్పర్శక్లిష్టామ్, 2) కఠిన విషమామ్, 3) ఏకవేణీమ్, 5) ఉద్వేష్టనీయామ్ - అనుటచే

అ) **ఏకవేణీమ్** > వేణిః - 1) *ఉ.సూ(4-48) "వీజ్యాజ్వరిభ్యో నిః"। వేణిః,జ్యానిః,జూర్ణిః*

2) వీయతే క్షిప్యతే స వేణిః, కేశవిన్యాసో వా ।

3) శ్లో॥ వసనే పరిధూసరే వసానా నియమక్షామముఖీ ధృతైవేణీ।
అపి నిష్కరుణస్య శుద్ధశీలా మమ దీర్ఘం విరహవ్రతం బిభర్తి॥

- అభిజ్ఞానశాకున్తలమ్ 7.21

ఆ) **ఉద్వేష్టనీయామ్** - *రఘువంశమ్ 6-76.*

1) శ్లో॥ *ఆలోకమార్గం సహసా వ్రజన్త్యా-కయాచిదుద్వేష్టనవాన్తమాల్యః।*
బన్ధుం న సమ్భావిత ఏవ తావత్-కరేణ రుద్ధోఽపి చ కేశపాశః॥

పురసుందరీమణుల విలాస చేష్టితములు > "ఒకతెకు, అజుని చూచుటకై కిటికీకి దగ్గరకు వేగముగ నడుచుటవలన, కొప్పుముడి వీడి, దాని నుండి పూలు జారుచుండగా, తన కేశపాశమును చేతితో పట్టుకొని నడిచినదే కాని, మరల దానిని ముడివేసికొనవలయునను ఆలోచనయే రాలేదు".

ఇ) **శిఖా** – *ఉ.సూ.(5-24)* 1) *"శీఙో హ్రస్వశ్చ" – శిఖా ।*

2) *"ఖః। శేతేఽసౌ శిఖా, చూడా కేశభేదో జ్వాలా వా। హ్రస్వవిధానసామర్థ్యాద్ గుణాభావః ॥" – శ్రీ దయానన్దసరస్వతి స్వామివారు.*

3) ***శిఖాదామన్ :–*** A garland worn on the top of the head. - *Apte.* శిఖాయామ్ దామన్ శిఖాదామన్, (స.త.), తామ్ శిఖాదామ. ద్వితీయావిభక్తి ఏకవచనరూపముగ గ్రహింపదగును.

5) క్రియారూపములు:–

6) అలంకారములు:– ఇందు 'స్వభావోక్త్యలంకార'మున్నదని చెప్పదగును.

లక్షణమ్ :– కా॥ *"స్వభావోక్తిస్తు డిమ్భాదేః స్వక్రియారూపవర్ణనమ్॥"*

వృ॥ *"స్వయోః తదేకాశ్రయయోః రూపం వర్ణః సంస్థానం చ"।*

"శిశువులు మొదలైన వానియొక్క వానికి మాత్రమే సంబంధించిన క్రియల యొక్క రూపం యొక్క వర్ణనము" – "స్వభావోక్త్యలంకారము". ఏ డింభాదులు వర్ణించబడుతున్నారో వారికి, లేదా వాటికి మాత్రమే సంబంధించిన క్రియలు, రంగు, అవయవ సంనివేశం మొదలైన వాటిని మనోహరంగా వర్ణిస్తే అది స్వభావోక్తి. దీనికే 'జాతి' అని ప్రాచీనాలంకారికులిచ్చిన పేరు. – *కావ్యప్రకాశః 10-11 – బాలానందినీవ్యాఖ్యా.*

సఞ్జీవినీవ్యాఖ్యా:– ఆద్య ఇతి । ఆద్యే విరహదివసే దామ మాలాం హిత్వా త్యక్త్వా యా శిఖా బద్ధా గ్రథితా శాపస్యాన్తే విగలితశుచా వీతశోకేన మయోద్వేష్టనీయాం మోచనీయాం స్పర్శక్లిష్టామ్, స్పర్శే సతి మూలకేశేషు సవ్యథామిత్యర్థః । కఠినా చ సా విషమా నిమ్నోన్నతా చ తామ్ । ఖఞ్జకుబ్జాదివదన్యతరస్య ప్రాధాన్యవివక్షయా "విశేషణం విశేష్యేణ బహులమ్" (పా. 2.1.57) ఇతి సమాసః । ఏకవేణీమేకీభూతవేణీమ్ । "పూర్వకాల--" (పా. 2.1.49) ఇత్యాదినా తత్పురుషః । తాం శిఖామ్ । అయమితా అకర్తితోపాన్తా నఖా యస్య తేన కరేణ గణ్డాభోగాత్కపోలవిస్తారాదసకృన్ముహుర్ముహుః సారయన్తీమపసారయన్తీమ్ । "తాం పశ్య" ఇతి పూర్వేణ సమ్బన్ధః । అసకృత్సారణాచ్చిత్తవిభ్రమదశా సూచితా ॥ 87 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– ఆద్య ఇతి । యా సరస్వతీ, ఆశాపస్య ఊర్ధ్వదిక్పాలస్య బ్రహ్మణః అన్తే వినాశకాలే ఆద్యే విరహదివసే ప్రథమే జగద్విగమదినే। శిఖా దామ హిత్వా శిఖాస్థితపుష్పమాలాం పృథక్ కృత్య । స్వదేహే జగతః ప్రవేశనసమయే । ఆదరాతిశయా–

స్పదత్వేన మయా మూర్ధ్ని నివేశ్య స్వశిఖా చూడా వద్ధా । అతః పరం పునః సృష్ట్యారమ్భే జగత్సృజనార్థం సృష్టేన బ్రహ్మణా సృష్టిశ్రమే గృహీతే విగలితశుచా మయా పునః పుష్పమాలా పృథక్కృతా । స్వదేహోద్దేవానాం వినిర్గమకాలే ఆవిర్భావసమయే యా శిఖా ఉద్వేష్టనీయా। వాఙ్మయీమేతాం దృష్ట్వా పూర్వసృష్టివత్సృజేతి బ్రహ్మణః శిఖాస్వరూపా యా ఘటనీయేత్యర్థః । తాం సరస్వతీం ఇతి విశేషణాన్తరమ్ । పునః కిమ్భూతామ్ । వీణావాదనార్థమయమితనఖేనాత్మనః కరేణ । కృతవర్ధనతయా స్పర్శక్లిష్టామేకవేణీం కఠినవిషమాం ఆత్మనో వినిర్గమద్వారం మమ గణ్డాభోగాదసకృత్ సారయన్తీం వినిర్గమాయ ప్రసారయన్తీం, నిహితో హి గ్రన్థిదీర్ఘనఖేన కరేణ భేత్తుం శక్యతే ॥ 87 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– ఆద్యేత్యాది । ఆద్యే తత్రప్రథమే । బద్ధా తదనుగుణేనాకారేణ గ్రథితా। విరహదివసే వియోగహేతుభూతే దివసే । శిఖాదామ ధమ్మిల్లభూషణభూతాం నవకుసుమ మాలికామ్ । హిత్వా న పునరపనీయ, తద్గతేన కౌతుకేన సహ తృణవద్దూరతస్త్యక్త్వేత్యర్థః । శాపస్యాన్తే వర్షపరిపూరణేన శాపస్యావసానే జాతే। విగలితశుచా విశేషేణాపునరుద్భవాయ గలితా నష్టా శుక్ దుఃఖం యస్య తేన, విగలితశుచేతి, ఉపరి ఈదృశానాం ప్రమాదానాం పరిహారేణ మతిపూర్వం ప్రవర్తనాత్ప్రియావిరహదుఃఖస్య న కదాచిదపి సమ్భావనేతి భావః । ఉద్వేష్టనీయాం ఉద్వేష్టయితుం **శిథిలగ్రన్థిబన్ధీకర్తుం** యోగ్యామ్, యథాపుర మత్యుదారబన్ధనాయ। స్పర్శక్లిష్టాం కుసుమదామకోమలేష్వఙ్గేషు ఆసఙ్గే కణ్టక –వత్ప్రచణ్డతోదవేదనాసమ్పాదకేన తస్యాః స్పర్శేన మ్లానీకృతామ్ । అయమితనఖేన అకల్పితత్వాత్స్వేచ్ఛావివృద్ధకరరుహేణ । అసకృత్ బహుశః, పునః పునః పతనాత్ । సారయన్తీం పరతోఽపసారయన్తీమ్। గణ్డాభోగాత్ కపోలస్థలాత్ । కఠినవిషమాం కర్కశాముచ్చావచాం చ । అయం చ స్పర్శక్లిష్టత్వే హేతుః, స్పర్శక్లిష్టత్వం చాపసారణే। ఏకవేణీమ్ ఏకజటాత్మకకేశబన్ధనవిశేషరూపాం వేణీమ్ । కరేణ న తు అఙ్గులీభిః। అనేన స్నిగ్ధాసితబహులబర్బరదీర్ఘసూక్ష్మమృదులానాం భిన్నాగ్రాణాం చ కేశానాం వేణ్యాకారేణ సన్దష్టతయా ఘనీభూయ భారాయమాణత్వాత్కరకమలేనైవ యత్నతో ఽపసారణీయత్వమ్, న పునరతిదుర్బలైరఙ్గులిదలైః శక్యాపసారత్వమితి ద్యోత్యతే। అత్ర పరివృత్తిః, కావ్యలిఙ్గమ్, స్వభావోక్తిశ్చాలఙ్కారః॥87॥

శ్లో॥ పాదానిన్దోరమృతశిశిరాన్ జాలమార్గప్రవిష్టాన్
పూర్వప్రీత్యా గతమభిముఖం సన్నివృత్తం తథైవ।
ఖేదాచ్చక్షుః సలిలగురుభిః పక్ష్మభిశ్ఛాదయన్తీం
సాభ్రేఽహ్నీవ స్థలకమలినీం న ప్రబుద్ధాం న సుప్తామ్॥ 88

– మృణాలినీ వ్యాఖ్యా –

పదవిభాగము:– పాదాన్, ఇన్దోః+అమృత–శిశిరాన్, జాల–మార్గ–ప్రవిష్టాన్
పూర్వ–ప్రీత్యా, గతమ్, అభిముఖమ్, సన్నివృత్తమ్, తథా+ఏవ।

ఖేదాత్+చక్షుః, సలిల–గురుభిః, పక్ష్మభిః+ఛాదయన్తీమ్,
సాభ్రే, అహ్ని+ఇవ, స్థల–కమలినీమ్, న, ప్రబుద్ధామ్, న, సుప్తామ్॥

ప్రతిపదార్థము:– హే మేఘ! – ఓ మేఘుడా!

జాల–మార్గ–ప్రవిష్టాన్	=	గవాక్షమార్గమున లోపల జొచ్చిన,
అమృత–శిశిరాన్	=	అమృతముచేత చల్లనైన,
ఇన్దోః	=	చంద్రునియొక్క,
పాదాన్	=	కిరణములనుగూర్చి,
పూర్వప్రీత్యా	=	మునుపటిప్రీతిచే,
అభిముఖమ్	=	ఎదురుగా,
గతమ్	=	వెళ్ళినదియు,
తథా+ఏవ	=	అదే రీతిని,
సన్నివృత్తమ్	=	వెను తిరిగినదియును,
చక్షుః	=	నేత్రమును,
ఖేదాత్	=	దుఃఖమువలన,
సలిలగురుభిః	=	కన్నీటిచే బరువైన
పక్ష్మభిః	=	కనురెప్పలచేత,
ఛాదయన్తీమ్	=	కప్పుచున్నదియు,
సాభ్రే	=	మేఘముతోకూడిన,
అహ్ని	=	పగటి సమయమునందు,
న ప్రబుద్ధామ్	=	వికసించనిదియు,
న సుప్తామ్	=	ముకుళించనిదియునగు,
స్థలకమలినీమ్+ఇవ–స్థితామ్	=	మెట్టతామరవలెనున్నదియగు, (తామ్ పశ్య)

తాత్పర్యము:– ఓ మేఘుడా! గవాక్షమార్గమున లోపల జొచ్చిన అమృతముచేత చల్లనైన చంద్రునియొక్క కిరణములనుగూర్చి మునుపటి ప్రీతిచే ఎదురుగా వెళ్ళినదియు అదే రీతిని వెనుదిరిగినదియును, నేత్రమును దుఃఖమువలన కన్నీటిచే బరువైన కనురెప్పలచేత కప్పుచున్నదియు, మేఘముతో కూడిన పగటి సమయమునందు వికసించనిదియు, ముకుళించనిదియునగు మెట్టతామరవలెనున్నది.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

జాలమార్గప్రవిష్టాన్–(ద్వి.బ.), అమృతశిశిరాన్–(ద్వి.బ.), ఇన్దోః–(ష.ఏ.), పాదాన్–(ద్వి.బ.), పూర్వప్రీత్యా–(తృ.ఏ.), అభిముఖమ్–(ప్ర.ఏ.), గతమ్–(ప్ర.ఏ.), తథా, ఏవ–(అవ్య.), సన్నివృత్తమ్–(ద్వి.ఏ.), చక్షుః–(ద్వి.ఏ.), ఖేదాత్–(పం.ఏ.), సలిల గురుభిః–(తృ.బ.), పక్ష్మభిః–(తృ.బ.), ఛాదయన్తీమ్–(ద్వి.ఏ.), సాభ్రే–(స.ఏ.), అహ్ని –(స.ఏ.), న–(అవ్య.), ప్రబుద్ధామ్–(ద్వి.ఏ.), సుప్తామ్–(ద్వి.ఏ.), స్థలకమలినీమ్–(ద్వి.ఏ.), ఇవ–(అవ్య.), స్థితామ్–(ద్వి.ఏ.).

2) సమాసములు:–

అ) అమృతేన ఇవ శిశిరాః, తాన్ (తృ.త.) అమృతశిశిరాన్.

ఆ) జాలస్య మార్గః (ష.త.), జాలమార్గః, తేన ప్రవిష్టాః (తృ.త.) తాన్, జాలమార్గ ప్రవిష్టాన్.

ఇ) పూర్వా చాసౌ ప్రీతిః, తయా (కర్మధాయః) పూర్వప్రీత్యా.

ఈ) సలిలేన గురుభిః, సలిల గురుణి, తైః, సలిలగురుభిః (తృ.త.).

ఉ) అభ్రేణ సహితమ్, తస్మిన్, (తుల్యయోగబహువ్రీహిః) సాభ్రే.

3) పాఠాంతరములు:– 1) అభిముఖగతమ్ > గతమభిముఖమ్, 2) ఖేదాత్ చక్షుః > చక్షుః ఖేదాత్, 3) సలిల > సజల, 4) ఛాదయన్తీమ్ > ఛాదయిత్వా.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **సన్నివృత్తమ్** > 1) *విక్రమోర్వశీయమ్ 3-20 > రాజు > ఊర్వశితో ...*

శ్లో॥ పాదాన్త ఏవ శశినః సుఖయన్తి గాత్రం
బాణాస్త ఏవ మదనస్య మమానుకూలాః।
సంరమ్భరూక్ష మివ సున్దరి! యద్యదాసీ
త్త్వత్సఙ్గమేన మమ తత్తదివానునీతమ్॥

"ఏ చంద్రకిరణములు (ఒకప్పుడు విరహతాపమును పెంచినవి) నేడు సుఖము నిచ్చుచున్నవి. ఏ మన్మథుని బాణములు (ఒకప్పుడు దుర్భరములైనవి) నేడు అనుకూలములైనవి. ఓ సుందరీ! ఒకప్పుడు ఏవి నాకు భరింపరాని దుఃఖకారకము లైనవో నేడు అవియన్నియు నీ కలయిక వలన సుఖప్రదములై నన్నోదార్చుచున్నవి."

2) *శ్లో॥ తవ కుసుమశరత్వం శీతరశ్మిత్వమిన్ద్వో*
ర్ద్వయమిదమయథార్థం దృశ్యతే మద్విధేషు।
విసృజతి హిమగర్భైరగ్నిమిన్దుర్మయూఖై
స్త్వమపి కుసుమబాణాన్ వజ్రసారీకరోషి॥ – *అ.శా. 3-3.*

విరహతప్తుడైన దుష్యన్తుని వేదన – "మన్మథునకు పూలు బాణములగుట, చంద్రునకు చల్లని కిరణములుండుట, నా వంటి ప్రేమికుల విషయమునందు ఈ రెండునూ అబద్ధములే అనిపించును. చంద్రుడు శీతల కిరణముల ద్వారమున అగ్నిని కురుపించుచున్నాడు. నీవు (మన్మథుడు) కూడ పూలబాణములను వజ్రాయుధము వలె పదునెక్కించి వేధించుచున్నావు."

ఆ) **ఇన్దోః** > ఇన్దుః – ఉ.సూ. 1-12. 1) "ఉన్దేరిచ్చాదేః" ఇన్దుః ।

వృ:– *ఉన్ద ధాతోరుః ప్రత్యయ ఆదివర్ణస్యేకారాదేశశ్చ। ఉనత్త్యార్ద్రీకరోతి పదార్థానితి ఇన్దుః చన్ద్రమా వా। – శ్రీ స్వామి దయానందసరస్వతివారు.*

2) a. ఉనత్తి అమృతధారయా భువం క్లిన్నాం కరోతి ఇతి । -హ.కో.వృత్తి.

b. శ్లో॥ **ఇన్దు** శ్చన్ద్రశ్చన్ద్రమా ఔషధీశః-సోమో రాజా రోహిణీవల్లభోబ్జః॥
ఋక్షేశః స్యాదత్రినేత్రప్రసూతః-ప్రాలేయాంశుః శ్వేతరోచిః శశాఙ్కః॥

శ్లో॥ ద్విజరాజో రజనీకరః పీయూషరుచిర్నిశీథినీ నాథః॥
జైవాతృకో మృగాఙ్కో విధుశ్చ దాక్షాయణీరమణః॥ -హ.కో.

3) శ్లో॥ చన్ద్రమాః కుముదబాన్ధవో దశశ్వేతవాజ్యమృతసూస్తిథిప్రణీః॥
కౌముదీకుముదినీభదక్షజారోహిణీద్విజనిశౌషధీపతిః॥
జైవాతృకోఽబ్జశ్చ కలాశశైణాచ్ఛాయభృ**దిన్దు** ర్విధురత్రిదృగ్జః॥
రాజా నిశౌ రత్నకరో చ చన్ద్రః సోమోఽమృతశ్వేతహిమద్యుతిర్గ్లౌః॥

అని 'అభిధానచిన్తామణి' - చంద్రునకు '32' నామముల నుదాహరించినది.

ఇ) ఇందు 'విషయద్వేషాఖ్య' మను 6వ మన్మథావస్థ సూచితము.

5) క్రియారూపములు:- —

6) అలంకారములు:- ఇందు 1) 'అమృతశిశిరాన్' అనుచోట 'లుప్తోమాలంకారము'ను, 2) 'స్థలకమలినీమ్ ఇవ' అనుచోట, 'శ్రౌతీ ఉపమాలంకారము'ను, 3) ఉభయమునకు నిరపేక్షతన 'సంసృష్ట్యలంకారము'ను చెప్పదగును.

సఞ్జీవినీవ్యాఖ్యా:- పాదానితి । జాలమార్గప్రవిష్టాన్ గవాక్షవివరగతానమృతశిశిరానిన్దోః పాదాన్ రశ్మీన్ పూర్వప్రీత్యా పూర్వస్నేహేన । పూర్వవదానన్దకరా భవిష్యన్తీతి బుద్ధ్యేతి భావః॥ అభిముఖం యథా తథా గతం తథైవ సంనివృత్తం యథాగతం తథైవ ప్రతినివృత్తమ్॥ తదా తేషామతీవ దుఃసహత్వాదితి భావః॥ చక్షుర్దృష్టిం ఖేదాత్సలిలగురుభిరశ్రుదుర్భరైః పక్ష్మభిశ్ఛాదయన్తీమ్ । అత ఏవ సాభ్రే దుర్దినేఽహ్ని దివసే న ప్రవృద్ధాం మేఘావరణాద-వికసితాం న సుప్తామహరిత్యముకులితామ్ । ఉభయత్రాపి నఞర్థస్య నశబ్దస్య సుప్సుపేతి సమాసః । స్థలకమలినీమివ స్థితామ్ । ఏతేన విషయద్వేషాఖ్యా షష్ఠీ దశా సూచితా॥ 88॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:- పాదానితి । హే ఇన్ద్రద్యుమ్న! సరస్వతీం పునః కిమ్భూతాం, అమృతేన శిశిరాన్ ముఖమభిలక్షీకృత్య । జాలం జలస్య సమ్బన్ధినం మార్గం ప్రవిష్టాన్ జలవన్ముఖం ప్రీణయతః । జలం యథా తత్క్రమం సన్ముఖం సుఖయతి, తద్వత్ ఇత్యర్థః । ఈదృశానిన్దోః స్వశిరస్థచన్ద్రస్య పాదాన్ పూర్వప్రీత్యా యోగానాసఙ్గకాలప్రత్యాగతం తథైవ సన్నివృత్తం చ । యోగానాసఙ్గకాలోఽయమత్ర నాసాగ్రావలోకనమేవ యుక్తమ్ । న పునశ్చన్ద్రపాదావలోకనమితి తత్ సన్నివృత్తం స్వచక్షుఃఖేదాత్ పవనధారణశ్రమాత్ చన్ద్రరశ్మిసమ్భూతసలిలేన గురుభిః పక్ష్మభిచ్ఛాదయిత్వా సాభ్రే మేఘచ్ఛన్నేఽహ్ని స్థలకమలినీ మివ యోగాసక్త్యా వహిర్వ్యాపారోపరమేణ ప్రవృద్ధాం న । స్వభావతో నిద్రాపగమే సుప్తాం చ న ॥ 88 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– పాదానిన్దోరిత్యాది। పాదాన్ కిరణాన్ । అమృతశిశిరాన్ పీయూషమ–యత్వేన శీతలాన్ । జాలమార్గప్రవిష్టాన్ గవాక్షవివరైరన్తరాగతాన్। పూర్వప్రీత్యా మత్సహావస్థానసమయోపభోగసమ్భృతేన స్నేహేన । గతం ప్రాప్తమ్ । అభిముఖం ప్రతీపమితి గమనక్రియావిశేషణమ్, ప్రియాతిథీనివాభ్యుద్గతమిత్యర్థః । సంనివృత్తమ్ ఇతోముఖమేవాగతమ్ । తథైవ తత్రానాసాదితరసతయా గమనదశాతో నిర్విశేషత్వాత్ ఝటిత్యేవ నివారితప్రసరమిత్యర్థః । ఖేదాత్ దుఃఖాతిశయనిఃసహతయా। సలిలగురుభిః అశ్రుబిన్దుదన్తురాన్తరాలతయా గౌరవాక్రాన్తైః । పక్ష్మభిః నయనపటలరోమావలిభిః । ఛాదయిత్వా పిధాయ, నిమీల్యేత్యర్థః। సాభ్రే మేఘసహితే, నీలజలదజాలజాలికా–నిచులితతరణిబిమ్బతయా తిమిరపరాగనికురుమ్బకరమ్బిత ఇత్యర్థః। అహ్ని స్వతః సిద్ధప్రసిద్ధప్రకాశసమ్బన్ధే దివస ఇత్యర్థః । స్థలకమలినీం పఙ్కమన్తరేణ భూమిమాత్రే పరోహన్తీం కమలినీమ్ । కమలిన్యన్తరాత్తస్యాః సౌన్దర్యసౌకుమార్యాతిశయాత్తదుపాదానమ్, యథా భల్లటః––**'న పఙ్కాదుద్భూతిర్న జలసహవాసవ్యసనితా వపుర్దిగ్ధం కాన్త్యా స్థలనలిన రత్నద్యుతిముషా'** ఇతి । న ప్రబుద్ధాం ప్రకృష్టబోధరహితామ్, నిమీలితనయనత్వాత్తీవ్రదుః–ఖాభిఘాతతిరస్కృతబాహ్యవిషయపరిజ్ఞానత్వాచ్చ, అన్యత్ర నిరర్గలతరణికరసంసర్గసుఖ విరహాదసమగ్రలబ్ధవికాసత్వాత్ । న సుప్తాం నిఖిలేన్ద్రియవిశ్రామజనకస్య నిద్రారసప్రసఙ్గస్య భఙ్గాత్, అన్యత్ర దివసస్వాభావ్యాదేవ దరదలితదలసంపుటత్వమాత్రవిశిష్టత్వాత్ । కమలినీశబ్దో యద్యపి కన్దమృణాలపలాశకుసుమాదిసముదాయే ప్రసిద్ధః, సుప్తిప్రబోధౌ చ తత్ప్రసూనమాత్రగతౌ, తథాప్యవయవధర్మస్యావయవిన్యప్యుపచారోపపత్తే స్తద్గతత్వేన తయోరుక్తిః, మహాకవిప్రయుక్తేశ్చ, యథా రత్నావల్యామ్

> ***'యాతోఽస్మి పద్మనయనే సమయో మమైష సుప్తా మయైవ భవతీ ప్రతిబోధనీయా।***
> ***ఆశ్వాసనామయమితీవ సరోరుహిణ్యాః సూర్యోఽస్తమస్తకనివిష్టకరః కరోతి॥'*** ఇతి ।
> అత్రోపమా విరోధశ్చాలఙ్కారః ॥ 88 ॥

శ్లో॥ **సా సంన్యస్తాభరణమబలా పేశలం ధారయన్తీ**
శయ్యోత్సఙ్గే నిహితమసకృద్దుఃఖదుఃఖేన గాత్రమ్।
త్వామప్యస్రం నవజలమయం మోచయిష్యత్యవశ్యం
ప్రాయస్సర్వో భవతి కరుణావృత్తిరార్ద్రాన్తరాత్మా॥ **89**

– మృణాలినీ వ్యాఖ్యా –

పదవిభాగము:– సా, సంన్యస్త+ఆభరణమ్, అబలా, పేశలమ్, ధారయన్తీ
శయ్యా+ఉత్సఙ్గే, నిహితమ్,+అసకృత్,+దుఃఖేన, గాత్రమ్।
త్వామ్, అపి,+అస్రమ్, నవ–జలమయమ్, మోచయిష్యతి,+అవశ్యమ్
ప్రాయః,+సర్వః, భవతి, కరుణా–వృత్తిః, ఆర్ద్ర+అన్తరాత్మా॥

ప్రతిపదార్థము:– హే మేఘ! – ఓ మేఘుడా!

అబలా	=	బలహీనురాలు,
సంన్యస్త+ఆభరణమ్	=	త్యజింపబడిన యాభరణములుగలదియు,
అసకృత్	=	పలుమార్లు,
దుఃఖ దుఃఖేన	=	అత్యన్త దుఃఖముచేత,
శయ్యా+ఉత్సఙ్గే	=	పడకమీద,
నిహితమ్	=	ఉంచబడినదియు,
పేశలమ్	=	మృదువైనదియునగు,
గాత్రమ్	=	దేహమును,
ధారయన్తీ	=	ధరించుచున్నదియు అగు,
సా	=	ఆ నా ప్రియతమ,
త్వామ్–అపి	=	నిన్నును,
నవజలమయమ్	=	నూతన జలమయమైన,
అస్రమ్	=	కన్నీటిని,
అవశ్యమ్	=	తప్పక,
మోచయిష్యతి	=	విడుచునట్లొనర్చును,
(తథాహి) ప్రాయః	=	తఱచుగా,
ఆర్ద్ర+అన్తరాత్మా	=	సున్నితమైనమనస్సుగల,
సర్వః	=	ప్రతివాడును,
కరుణా–వృత్తిః	=	కారుణ్యముగలవాడు,
భవతి	=	అగుచున్నాడు.

తాత్పర్యము:– ఓ మేఘుడా! బలహీనురాలు, త్యజింపబడిన యాభరణములుగలదియు, పలుమార్లు అత్యన్తదుఃఖముచేత పడకమీద ఉంచబడినదియు, మృదువైనదియునగు దేహమును ధరించుచున్నదియు, అగు ఆ నా ప్రియతమ నిన్నును నూతనజలమయమైన కన్నీటిని తప్పక విడుచునట్లొనర్చును. తరచుగా సున్నితమైన మనస్సుగల ప్రతివాడును కారుణ్యము గలవాడు అగుచున్నాడు.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

అబలా–(ప్ర.ఏ.), సన్న్యస్తాభరణమ్–(ద్వి.ఏ.), అసకృత్–(అవ్య.), దుఃఖదుఃఖేన–(తృ.ఏ.), శయ్యోత్సఙ్గే–(స.ఏ.), నిహితమ్–(ద్వి.ఏ.), పేశలమ్–(ద్వి.ఏ.), గాత్రమ్–(ద్వి.ఏ.), ధారయన్తీ–(ప్ర.ఏ.), సా–(ప్ర.ఏ.), త్వామ్–(ద్వి.ఏ.), అపి–(అవ్య.), నవజలమయమ్–(ద్వి.ఏ.), అస్రమ్–(ద్వి.ఏ.), అవశ్యమ్–(అవ్య.), మోచయిష్యతి–(క్రియ), ప్రాయః–(అవ్య.), ఆర్ద్రాన్తరాత్మా–(ప్ర.ఏ.), సర్వః–(ప్ర.ఏ.), కరుణావృత్తిః–(ప్ర.ఏ.), భవతి–(క్రియ).

2) సమాసములు:–

అ) సంన్యస్తాని ఆభరణాని యస్మాత్ తత్, (బహువ్రీహిః), సంన్యస్తాభరణమ్.

ఆ) శయ్యాయా ఉత్సఙ్గః, శయ్యోత్సఙ్గః, (ష.త.), తస్మిన్ శయ్యోత్సఙ్గే.

ఇ) నవఞ్చ తత్ జలమ్, నవజలమ్, (కర్మధారయః), (మయట్ ప్రత్యయమ్)

ఈ) కరుణామయా వృత్తిః యస్య సః, (బహువ్రీహిః), కరుణావృత్తిః

ఉ) అన్తర్గత ఆత్మా అన్తరాత్మా, (గతిసమాసః), ఆర్ద్రః అన్తరాత్మా యస్య సః (బహువ్రీహిః), ఆర్ద్రాన్తరాత్మా.

3) పాఠాంతరములు:- 1) పేశలమ్ > పేలవమ్, కోమలమ్, 2) అస్రమ్ > అశ్రమ్, అశ్రు, 3) నవజల > జలకణ, జలలవ.

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణములు-కావ్యప్రయోగములు:-

అ) ఇందు 'మృదువైన తన శరీరాన్ని ప్రక్కపై తఱచుగా చేర్చుతూ అత్యన్త దుఃఖముతో దేహాన్ని ధరిస్తూందని చెప్పడంవల్ల వివిధ మన్మథావస్థల్లో 'మూర్ఛ' అనునది సూచితమైనది. అంటే సమాహితచిత్తాన్ని పోగొట్టుకొని అసహనంగా తిరగడం, శయ్యపై అటూ ఇటూ పొర్లడం లాంటివి చెయ్యడం.

ఆ) **అసకృత్** > 1) పౌనఃపున్యే - అవ్యయకోశః (129).

'సకృత్' ఇతి సదైక వారార్థయోః స్వరాదిషు పఠ్యతే । తస్యైవ నఞుపసృష్టాత్ అసకృత్ ఇతి పునః స్వరాదిషు పాఠః । 'ఏకస్య సకృచ్చ' (5-4-19) ఇతి క్రియాభ్యా- వృత్తిగణేన వర్తమానస్య ఏకశబ్దస్య సుచ్ప్రత్యయః, ప్రకృతేః సకృత్ ఇత్యాదేశాశ్చ విధీయతే । .....

2) శ్లో॥ ***అసకృదే**కరథేన తరస్వినా - హరిహయాగ్రసరేణ ధనుర్భృతా।*
దినకరాభిముఖా రణరేణవో - రురుధిరే రుధిరేణ సురద్విషామ్॥

ర.వం. 9-23>దశరథుడు పత్నులను స్వీకరించుట>"అత్యద్భుతమైన రథము గలవాడును, బలవంతుడును, ఇంద్రుని కంటె ముందుగా నడుచువాడును, ధనుస్సును ధరించినవాడును అగు దశరథమహారాజుచేత **పలుమార్లు** సూర్యుని కెదురుగా యుద్ధరేణువులు, దేవతలకు శత్రువులగు రాక్షసుల నెత్తుటిచే అడ్డగింపబడినవి.

ఇ) **ప్రాయః** > 1) అవ్యయకోశః (580) - 'బాహుల్యార్థకమిదమవ్యయమ్'।

2) శ్లో॥ *త్వత్సమ్భావితమాత్మానం - బహు మన్యామహే వయమ్।*
***ప్రాయః** ప్రత్యయమాధత్తే - స్వగుణేషూత్తరమాదరః॥ - కు.సం. 6.20*

సప్తఋషులు సమీపించి శివుని స్తుతించుట "నీచే సమ్భావితమైన మమ్ము మేము గొప్పగ భావించుకొనుచున్నాము. ఏలయన, గొప్పవారు చూపిన ఆదరణము తమ గుణములందు **తఱచుగా** విశ్వాసము కలిగించును."

ఈ) 1) **కరుణావృత్తిః** > **కరుణ**రసలక్షణం తు సాహిత్యచిన్తామణౌ.

ధర్మనాశో౽ ర్థనాశశ్చ-బాన్ధవేష్టధనక్షయః।
వధో బన్ధశ్చ దారిద్ర్యం-పదభ్రంశః పరాజయః।
దేవోపఘాతధిక్కారౌ-వ్యాధిఃశాపో౽ భిశంసనమ్।
ఇత్యాద్యాలమ్బనం దృష్ట-మనుభూతం శ్రుతఞ్చ వా।
యస్య చోద్దీపనం జ్ఞేయ-మాలమ్బనగుణాదికమ్।
కేశపాశాఙ్గసంస్కార-వైధుర్యం స్రస్తగాత్రతా।
శిరశ్ఛేదశ్చితం చాధో -ముఖం పరివిలోకితమ్।
రక్తాభో ముఖరాగశ్చ-సబాష్పా మన్థరా చ దృక్।
భూపాతో ముఖశోషశ్చ-బాహుపాదవిమర్దనమ్।
విన్యాసో హస్తయోర్మూర్ధ్ని-నిశ్శ్వాసోచ్ఛ్వాసదీర్ఘతా।
ఉరశ్శిరోముఖస్యాపి-తాడనం లుణ్ఠనం భువి।
హాహాకారస్తథాక్రన్దో-విలాపః పరిదేవనమ్।
భావాః స్తమ్భాదయః సర్వే-భవేయురనుభావకాః।
ఉత్తమాధమమధ్యేషు-యథాయోగం భవన్త్యమీ।
నిర్వేదో దైన్యమాలస్య-మున్మాదవ్యాధిసుప్తయః।
నిద్రామోహః శ్రమో గ్లాని-శ్చిన్తా మరణచాపరే।
వివాదో జాడ్యమౌత్సుక్యం-శఙ్కా స్మృతిరపస్మృతిః।
*సశోకస్థాయికస్త్వద్రీ-**కరుణో** రస ఇష్యతే ॥ ఇతి ॥*

2) శాపక్లేశోపఘాతాద్యై-ర్జాయతే కరుణో రసః।
అశ్రు విశ్వాస వైవర్ణ్య-స్రస్తాఙ్గత్వస్మృతిక్షయైః॥
పరిదేవితశోషాద్యై-రభినేయ స్సు సూరిభిః।
స్వరభేదాశ్రునిర్వేద-విషాదావేగమృత్యవః॥
మోహాపస్మారజడతా-చిన్తౌత్సుక్యం చ వేపథుః।
దైన్యం వైవర్ణ్యమాలస్యం-వ్యాధిర్గ్లానిస్తథా శ్రమః॥
స్తమ్భాద్యాశ్చ చరా భావాః-స్థాయీ శోకో౽ స్య చ స్మృతః।
*బ్రహ్మసంవిత్ సమాస్వాదః-**కరుణో** యత్సుఖాత్మకః॥* ***- సాగరః***

3) కరుః క్లేశ ఇతి ఖ్యాతః క్లేశం న సహతే యతః।
*యస్య ధీః కరుణా సా స్యా-త్తత్పత్యయే **కరుణో** భవేత్॥*
పరాశ్రితానాం క్లేశానా మసహిష్ణుత యోచ్యతే।
*మానసో యాదృశో భావః-సవై **కరుణా** ఉచ్యతే॥* ***- శారదాతనయః***

మఱియు విప్రదాసాదుల నిర్వచనములను చూడదగును.

5) క్రియారూపములు:– 1) **మోచయిష్యతి,** 2) **భవతి.**

1) మోచ (ముచ్)–మోచనే–విడుచుట–సకర్మకమ్,తుదాది ప్ర., అనిట్, ఉభయపదీ. ణిచ్–పరస్మైపదీ–లృట్–ప్ర.పు.ఏ. –**మోచయిష్యతి**–మోచయిష్యతః–మోచయిష్యన్తి.

6) అలంకారములు:– ఇందు నాలుగవపాదమున 'ప్రాయః....రాత్మా'–'కోమల హృదయు లందరును కరుణాపూరితచిత్తవృత్తి గలవారే' యను సామాన్య ఉక్తిచే మూడవపాద మందలి,'త్వామప్యస్రం....అవశ్యమ్' 'నా ప్రియతమ నీచేగూడ అశ్రుజలములు విడుచు నట్లొనర్చును' అను విశేషోక్తియొక్క సమర్థనమున 'అర్థాన్తరన్యాసాలంకారము'న్నదని చెప్పదగును.

లక్షణమ్ :– *జ్ఞేయః సోఽర్థాన్తరన్యాసో వస్తు ప్రస్తుత్య కిఞ్చన।*
తత్సాధనసమర్థస్య–న్యాసో యోఽన్యస్య వస్తునః॥

"ఒకానొక వస్తువును ప్రస్తుతించి, దానిని సమర్థించుటకు సమర్థమైన మరొక వస్తువును న్యాసము గావించిన యెడల, అది అర్థాన్తరన్యాసముగా గ్రాహ్యమగును.

–సరస్వతీకణ్ఠాభరణము–(67) – వ్యాఖ్యాత 'స్ఫూర్తిశ్రీ'

సఞ్జీవినీవ్యాఖ్యా:– సేతి । అబలా దుర్బలా సంన్యస్తాభరణం కృశత్వాత్పరిత్యక్తాభరణ మసకృదనేకశో దుఃఖదుఃఖేన దుఃఖప్రకారేణ । "ప్రకారే గుణవచనస్య" (పా. 8.1.12) ఇతి ద్విర్భావః । శయ్యోత్సఙ్గే నిహితం పేశలం మృదులం గాత్రం శరీరం ధారయన్తీ వహన్తీ, అనేనాత్యన్తాశక్త్యా మూర్ఛావస్థా సూచ్యతే । సా త్వత్సఖీ త్వామపి నవజల –మయం నవామ్బురూపమస్రం బాష్పమవశ్యం సర్వథా మోచయిష్యతి । "ద్వికర్మసు పచాదీనా ముపసఙ్ఖ్యానమ్" ఇతి ముచేః పచాదిత్వాద్ద్వికర్మకత్వమ్ । తథా హి–ప్రాయః ప్రాయేణార్ద్రాన్తరాత్మా మృదుహృదయః।మేఘస్తు ద్రవాన్తఃశరీరః।సర్వః కరుణా కరుణామయీ వృత్తిరన్తఃకరణవృత్తిర్యస్య స కరుణావృత్తిర్భవతి । హి యస్మాత్, అస్మిన్నవసరే సర్వథా త్వయా శీఘ్రం గన్తవ్యమనన్తరదశాపరిహారాయేతి సన్దర్భాభిప్రాయః। నను కిమిదమాది –మాం చక్షుఃప్రీతిముపేక్ష్యావస్థాన్తరాణ్యేవ తత్రభవాన్కవిరాదృతవాన్? ఉచ్యతే,–– "సమ్భోగో విప్రలమ్భశ్చ ద్విధా శృఙ్గార ఉచ్యతే। సంయుక్తయోస్తు సమ్భోగో విప్రలమ్భో వియుక్తయోః । పూర్వానురాగమానాఖ్యప్రవాసకరుణాత్మనా। విప్రలమ్భశ్చతుర్ధాత్ర ప్రవాసస్తత్ర చ త్రిధా। కార్యతః సమ్భ్రమాచ్ఛాపాదస్మిన్కావ్యే తు శాపజః। ప్రాగసఙ్గతయోర్యూనోః సతి పూర్వానురఞ్జనే। చక్షుఃప్రీత్యాదయోఽవస్థా దశ స్యుస్తత్క్రమో యథా। దృఙ్మనఃసఙ్గసఙ్కల్పా జాగరః కృశతా రతిః। హ్రీత్యాగోన్మాదమూర్ఛాన్తా ఇత్యనఙ్గదశా దశ। పూర్వసఙ్గతయోరేవ ప్రవాస ఇతి కారణాత్। న తత్రాపూర్వవచ్చక్షుఃప్రీతిరుత్పత్తుమర్హతి। సత్సఙ్గస్య తు సిద్ధస్యాప్య –విచ్ఛేదోఽత్ర వర్ణ్యతే। అన్యథా పూర్వవద్వాచ్యా ఇతి తావద్వ్యవస్థితేః। వైయర్థ్యాదాదిమాం హిత్వా వైరస్యాదన్తిమాం తథా । హృత్సఙ్గాదిరిహాచష్ట కవిరష్టావితి స్థితిః । మత్సాదృశ్యం లిఖన్తీతి పద్యేఽస్మిన్ప్రతిపాదితా । చక్షుఃప్రీతిరితి ప్రోక్తం నిరుత్తరకృతాననమ్। చక్షుః

ప్రీతిర్భావేచ్చిత్రేష్వదృష్టచరదర్శనాత్ । యథా మాలవికారూపమగ్నిమిత్రస్య పశ్యతః । ప్రోషితానాం చ భర్తౄణాం క్వ దృష్టాఽదృష్టపూర్వతా । అథ తత్రాపి సన్దేహే స్వకలత్రాణి పృచ్ఛతు । కిం భర్తృప్రత్యభిజ్ఞా స్యాత్కిం వైదేశికభావనా । ప్రవాసాదాగతే స్వస్మిన్నిత్యలం కలహైర్వృథా॥" ఇతి ॥ 89 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– సా సంన్యస్తేతి । హే ఇన్ద్రద్యుమ్న! అవలా మమ కాన్తా సా సరస్వతీ। శయ్యోత్సఙ్గే నిహితమసకృద్దుఃఖదుఃఖేన స్వశయనే నిహితం యోగవలేన సూక్ష్మతయా స్థాపితమ్ । తత్ పల్లవం మృదు । సమ్యఙ్న్యస్తమాభరణం యస్మిన్నీదృశం గాత్రం శరీరం ధారయన్తీ తవాప్యన్తస్తిష్ఠన్త్యత్ర త్వామపి వక్ష్యమాణ మదీయ స్తుతిపాఠ సమయే భక్త్యావేగేన నవజలమయమస్రం వాష్పమవశ్యం మోచయిష్యతి । కరుణావృతిః సర్వో జనో మత్కథాశ్రవణాదిషు ప్రాయేణార్ద్రాన్తరాత్మా భవతి । అశ్రుపులకాదికం కరోతి ॥89॥

విద్యుల్లతావ్యాఖ్యా:– ఏవం తస్యాస్తదానీన్తనీం దశాం వర్ణయిత్వా తాదృశదశావిశిష్టాయా స్తస్యా దర్శనే తత్కరుణారసపరాధీనచేతాస్త్వం భవిష్యతీత్యాహ –సా సంన్యస్తాభరణ మిత్యాది। సా ఏవముక్తప్రకారా। సంన్యస్తాభరణం 'గతవతి దయితే తు క్వాపి మఙ్గల్య మాత్రాణ్యపచితగురువిప్రా ధారయేన్మణ్డనాని' ఇత్యనుమతేః కణ్ఠసూత్రాదిమఙ్గల్యాభరణ వ్యతిరేకేణ సంన్యస్తాని త్యక్తాని ఆభరణాని కేవలశోభార్థాని యేన । అబలేతి, తాదృశామతి సుకుమారాణాం కృశానాం స్వాఙ్గానామపి ధారణే న శక్తిరిత్యహో సత్త్వే సంశయితజీవితం మమ జీవితమితి శఙ్కాతఙ్కసఙ్కటమనుశోచనమ్ । పేలవమ్ అతికోమలమ్ । శయ్యోత్సఙ్గే తల్పమధ్యే । అసకృదితి, రణరణికావ్యాకులహృదయతయా పునః పునరుత్థానం శయనతలే నిపతనం చ ద్యోత్యతే । దుఃఖదుఃఖేన అధిభిరుపహతత్వాదన్యదీయమివ భారాయమాణ మతిక్లేశేన వహన్తీ । త్వామపి పూర్వదశాదర్శినం జనమ్, కిం పునస్తత్కాలోపనతం భవన్తమివ తదాత్వికదౌఃస్థ్యవివశతాదర్శినమిత్యర్థః । అస్రమ్ అశ్రు । నవజలమయమితి, జలధరానుగుణ్యాత్ । అస్రం మోచయిష్యతి కరుణాద్రవద్రుతహృదయతయా శోకా-శ్రువర్షిణం కరిష్యతీత్యర్థః । అవశ్యం నిశ్చితమ్ । నిశ్చయమేవోపపాదయతి––ప్రాయః అవ్యభిచారేణ। సర్వః, జన ఇతి శేషః । కరుణావృత్తిః అనుకమ్పాయాం ప్రవృత్తిర్యస్య, **'అనుకమ్పా తు సా జ్ఞేయా దుఃఖితాన్ ప్రతి దేహినః । ఉపకారపరత్వం యా కురుతే చిత్తవిక్రియా'** ఇతి దివాకరః । ఆర్ద్రాన్తరాత్మా ఆర్ద్రః సర్వత్ర మైత్రః అన్తరాత్మా మనో యస్య సః, 'యద్యదస్య ప్రియం వేత్తి తస్య తస్యాశుకారితామ్ । యోగ్యతామార్ద్రతా మాహుర్మనః కాలుష్యనాశినీమ్ ॥' ఇతి దివాకరః। సుఖిదుఃఖిజననిర్విశేషమార్ద్రాన్తఃకరణో యః, తస్య దుఃఖితమదుఃఖోచితం జనం దృష్ట్వా నిర్వ్యాజకారుణ్యవశ్యత్వమవశ్యం భవతీత్యర్థః। అర్థాన్తరన్యాసోఽలఙ్కారః ॥ 89 ॥

శ్లో॥ జానే సఖ్యాస్తవ మయి మనః సమ్భృతస్నేహమస్మా-
దిత్థంభూతాం ప్రథమవిరహే తామహం తర్కయామి।
వాచాలం మాం న ఖలు సుభగమ్మన్యభావః కరోతి
ప్రత్యక్షం తే నిఖిలమచిరాద్భ్రాతరుక్తం మయా యత్॥ 90

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- జానే, సఖ్యాః, తవ, మయి, మనః, సంభృత-స్నేహమ్, అస్మాత్, ఇత్థంభూతామ్, ప్రథమ-విరహే, తామ్, అహమ్, తర్కయామి। వాచాలమ్, మామ్, న, ఖలు, సుభగంమన్య-భావః, కరోతి, ప్రత్యక్షమ్, తే, నిఖిలమ్, అచిరాత్, భ్రాతః,+ఉక్తమ్, మయా, యత్॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

తవ	= నీ,
సఖ్యాః	= చెలియలియొక్క
మనః	= మనసు(ను),
మయి	= నాయందు,
సంభృత-స్నేహమ్	= కూడిన యనురాగముగల దానినిగా
జానే	= ఎఱుగుదును,
అస్మాత్	= ఇందువలన,
ప్రథమవిరహే	= తొలియెడబాటున,
తామ్	= ఆ నా ప్రియతమను,
ఇత్థంభూతామ్	= ఇట్లయిన దానినిగా,
తర్కయామి	= ఊహింతును.
సుభగమ్మన్యభావః	= అందగాడనని తలంచుట,
మామ్	= నన్నును,
వాచాలమ్	= వాచాలునిగా,
న **కరోతి** ఖలు	= చేయకున్నది గదా!,
హే భ్రాతః	= ఓ సోదరా!,
యత్	= ఏది,
మయా	= నాచే,
ఉక్తమ్	= చెప్పబడినదో,
తత్ నిఖిలమ్	= అదంతయూ,
అచిరాత్	= అనతికాలముననే,
తే	= నీకు,
ప్రత్యక్షమ్	= ప్రత్యక్షము,
(భవతి	= అగును.)

తాత్పర్యము:- ఓ మేఘుడా! నీ చెలియలియొక్క మనసు(ను) నా యందు చేర్చబడిన యనురాగముగలదానినిగా ఎఱుగుదును. ఇందువలన తొలి యెడబాటున ఆ నా

ప్రియతమను ఇట్లయిన దానినిగా ఊహింతును. అందగాడనని తలంచుట నన్నును వాచాలకునిగా చేయకున్నది గదా! సోదరా! ఏది నాచే చెప్పబడినదో అదంతయూ అనతికాలముననే నీకు ప్రత్యక్షము అగును.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు: –

తవ–(ష.ఏ.), సఖ్యాః–(ష.ఏ.), మనః–(ప్ర./ద్వి.ఏ.), మయి–(స.ఏ.), సంభృతస్నేహమ్–(ద్వి.ఏ.), జానే–(క్రియ), అస్మాత్–(పం.ఏ.), ప్రథమవిరహే–(స.ఏ.), తామ్–(ద్వి.ఏ.), ఇత్థంభూతామ్–(ద్వి.ఏ.), తర్కయామి–(క్రియ), సుభగమ్మన్యభావః–(ప్ర.ఏ.), మామ్–(ద్వి.ఏ.), వాచాలమ్–(ద్వి.ఏ.), న–(అవ్య.), కరోతి–(క్రియ), ఖలు–(అవ్య.), భ్రాతః–(సం.ప్ర.ఏ.), యత్–(ప్ర.ఏ.), మయా–(తృ.ఏ.), ఉక్తమ్– (ప్ర.ఏ.), తత్–(ప్ర.ఏ.), నిఖిలమ్–( ), అచిరాత్–( ), తే–(ష.ఏ.), ప్రత్యక్షమ్–(ప్ర.ఏ.)

2) సమాసములు: –

అ) సంభృతః స్నేహో యస్య తత్ (బహువ్రీహిః), సంభృతస్నేహమ్.

ఆ) ఇత్థం భూతా ఇతి, ఇత్థంభూతా (సుప్సుపాసమాసః), తామ్, ఇత్థం భూతామ్.

ఇ) ప్రథమః చాసౌ విరహః, ప్రథమవిరహః, తస్మిన్ ప్రథమవిరహే (కర్మధారయః).

ఈ) సుభగం మన్యస్య భావః, (ష.త.) సుభగమ్మన్యభావః.

3) పాఠాంతరములు: – 1) సుభగంమన్యభావః > సుభగంమత్ర్పభావః, సుభగంమన్య భావం, సుభగంమన్యమానః, 2) తామహమ్ > త్వత్సఖీమ్, 3) యత్ > తే, తత్, 4) నిఖిలమ్ > సకలమ్.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు: –

అ) ఇత్థంభూతామ్: –

1) *లక్షణేత్థంభూతాఖ్యాన–భాగ–వీప్సాసు ప్రతి–పర్యనవః।* – *పాణినీయమ్(1..4.90)*

2) *శ్లో॥ విదితం వో యథా స్వార్థా న – మే కాశ్చిత్ ప్రవృత్తయః।*
నను మూర్తిభిరష్టాభి – రిత్థంభూతోఽస్మి సూచితః॥ – *కు.సం.6–26*

శివుడు > మునులతో – “నా వ్యాసంగములేవియు నా కొఱకైనవి గావని మీకు తెలియుచునేయున్నది. మఱి ‘పంచభూతసూర్యచన్ద్రయజమాను’ లనెడి ‘8’ మూర్తుల చేతను పరార్థపరాయణత్వమునే పొందినవాడనుగా తెలుపబడినవాడనైయున్నాను”.

ఆ) **ప్రత్యక్షమ్: –** తర్క సంగ్రహము – ప్రత్యక్షపరిచ్ఛేదము.

“ఇంద్రియార్థ సన్నికర్షజన్యం జ్ఞానం ప్రత్యక్షమ్।”

ఇంద్రియములకూ వాటి విషయములైన అర్థములకూ ఏర్పడిన సంబంధములో కలుగు జ్ఞానము ప్రత్యక్ష జ్ఞానము.

జ్ఞానేంద్రియములు ఆరు. అవి 1) ఘ్రాణము, 2) జిహ్వా, 3) చక్షుస్సు, 4) త్వక్,

5) శ్రోత్రము, 6) మనస్సు, గంధాదులు వీని యర్థములు:

1) ఘ్రాణము	- పృథివికి సంబంధించినది	- గంధమును,
2) జిహ్వా	- జలమునకు సంబంధించినది	- రసమును,
3) చక్షుస్సు	- తేజస్సుకు సంబంధించినది	- రూపమును,
4) త్వక్	- వాయువుకు సంబంధించినది	- స్పర్శను,
5) శ్రోత్రము	- ఆకాశమునకు సంబంధించినది	- శబ్దమును,
6) మనస్సు	- స్వతంత్రద్రవ్యమునకు సంబంధించినది- బుద్ధి, సుఖదుఃఖేచ్ఛాదిద్వేషములను గ్రహించును.	

5) క్రియారూపములు:- 1) జానే, 2) తర్కయామి, 3) కరోతి.

1) జ్ఞా-అవబోధనే - తెలిసికొనుట, భ్వాదిప్రకరణమ్, సకర్మకమ్, అనిట్,ఉభయపదీ. ఆత్మనేపదీ-లట్-ఉత్తమపురుషైకవచనమ్-**జానే**-జానీవహే-జానీమహే.

2) తర్క-భాషాయామ్-ఊహించుట-సకర్మకమ్, చురాదిప్రకరణమ్, సేట్,ఉభయపదీ. పరస్మైపదీ-లట్-ఉత్తమపురుషైకవచనమ్-**తర్కయామి**-తర్కయావః-తర్కయామః

3) డుకృఞ్ (కృ) కరణే-చేయుట, సకర్మకమ్, తనాదిప్రకరణమ్, అనిట్, ఉభయపదీ. పరస్మైపదీ-లట్-ప్రథమపురుషైకవచనమ్-**కరోతి**-కురుతః-కుర్వన్తి.

6) అలంకారములు:- ఇందు 1) తృతీయచరణార్థమునుగూర్చి చతుర్థచరణగత వాక్యార్థము హేతువగుటచే 'వాక్యార్థహేతుక కావ్యలిఙ్గాలఙ్కారము'ను చెప్పదగును.

లక్షణమ్:- *సమర్థనీయస్యార్థస్య కావ్యలింగం సమర్థనమ్।*
జితోఽసి మన్ద! కన్దర్ప! మచ్చిత్తేఽస్తి త్రిలోచనః॥
అంతర్భేదములకు 'కువలయానన్దము' చూడగలరు.

సఞ్జీవినీవ్యాఖ్యా:- నన్వీదృశీం దశామాపన్నేతి కథం త్వయా నిశ్చితమత ఆహ-- జాన ఇతి। హే మేఘ! తవ సఖ్యా మనో మయి సమ్భృతస్నేహం సఞ్చితానురాగం జానే। అస్మాత్ స్నేహజ్ఞానకారణాత్ ప్రథమవిరహే, 'ప్రథమ' గ్రహణం దుఃఖాతిశయద్యోతనార్థమ్ । తాం త్వత్సఖీమిత్థంభూతాం పూర్వోక్తావస్థామాపన్నాం తర్కయామి । నను సుభగమానినా-మేష స్వభావో యదాత్మని స్త్రీణామనురాగప్రకటనం తత్రాహ--వాచాలమితి । సుభగ-మాత్మానం మన్యత ఇతి సుభగమ్మన్యః।'ఆత్మమానే ఖశ్చ' (పా. 3. 2. 83) ఇతి ఖశ్ప్రత్యయః। "అరుర్ద్విషత్-" (పా. 6. 3. 67) ఇత్యాదినా ముమాగమః । తస్య భావః సుభగంమన్యభావః సుభగమానిత్వం మాం వాచాలం బహుభాషిణం న కరోతి ఖలు, సౌన్దర్యాభిమానితాం న ప్రకటయామీత్యర్థః। "స్యాజ్జల్పకస్తు వాచాలో వాచాటో బహుగర్హ్యవాక్" ఇత్యమరః । "ఆలజాటచౌ బహుభాషిణి" (పా. 5. 2. 125) ఇత్యాలచ్ప్రత్యయః । కిన్తు, హే భ్రాతః! మయోక్తం యత్ "ఆధిక్షామామ్" ఇత్యాది తన్నిఖిలం సర్వమ్ । అచిరాచ్ఛీఘ్రమేవ తే తవ ప్రత్యక్షమ్ భవిష్యతీతి శేషః ॥ 90 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:- జానే సఖ్యా ఇతి । అయి కోమలానున్నుమ (?) గేహే సుభగమ్మన్య! మదాత్మానం భక్తం మన్యమానః స్నేహాతిరేకేణ హే భ్రాతరితి సమ్బోధనమ్। హే ఇన్ద్రద్యుమ్న! అహం ప్రథమవిరహే మద్గుణానువాదాభావప్రథమకాలే తాం సరస్వతీం ఇత్థమ్భూతాం "ప్రాయేణైతే రమణవిరహేష్విత్యాదినోక్తవినోదవతీం జానే । అతః సఖ్యాః సరస్వత్యాః మనసా సమ్భృతస్నేహం స్తవం స్తుతిం తర్కయామి । భర్తుర్మిత్రం ప్రియమిత్యాది వక్ష్యమాణసప్తదశగ్రన్థేనాకలయామి । వాచా వచనేన వహునోక్తేనాలమ్ । భావో భక్తః అచిరాన్మాం ప్రత్యక్షం కరోతి। న ఖల్వితి శిరశ్చాలనే। పురుషస్య చ కర్తవ్యం యద్యాత్రాదర్శన క్షేత్రవాసాదిరుపం యమనియమాది నిఖిలం సర్వం తే తవ మయా ఉక్తం కథితమ్ ॥90॥

విద్యుల్లతావ్యాఖ్యా:- అథ దయితాదశాదౌఃస్థ్యస్య స్వానురాగహేతుకతయా స్వకృతస్య తద్వర్ణనస్య స్వసౌభాగ్యశ్లాఘాపరత్వదోషమాశఙ్క్య పరిహరతి -- జానే సఖ్యా ఇత్యాది। జానే బహుశః పరీక్ష్య నిశ్చినోమి। తవ సఖ్యాః నిసర్గత ఏవ పరిశుద్ధశీలతయా తవ సఖీవ్యపదేశయోగ్యాయా ఇత్యర్థః । మనః హృదయమేవ, న తు గణికానామివ వాగాదిభి రహృదయపూర్వకైర్వ్యాపారైర్జలతయా వఞ్చితస్తాం స్నిగ్ధాం జానామీత్యర్థః । మయి సమ్భృత స్నేహం మద్విషయే సమ్పూర్ణప్రేమరసత్వేనాభేద్యమ్, 'అనన్యా రాఘవేణాహం భాస్కరేణ ప్రభాయథా' ఇత్యుక్తవత్ । అస్మాత్ అతో హేతోః । ఇత్థమ్భూతాం ఏవమ్ప్రకారవిశిష్టామ్। ప్రథమవిరహే ఇతి । ఇదం ప్రథమే వియోగే, పూర్వం ముహూర్త మపి విరహదుః ఖస్యావిదితత్వాద్దైవదోషాద్ద్రాఘీయసి తస్మిన్నుపనతే ప్రేమార్ద్రమనసస్తస్యా ఇతోఽపి దౌః స్థ్యం సమ్భావ్యత ఇతి భావః, **'న తథా బాధ్యతే కృష్ణ ప్రకృత్యా నిర్ధనో జనః। యథా భద్రాం శ్రియం ప్రాప్య తయా హీనః సుఖైధితః ॥'** ఇత్యుక్తత్వాత్ । తాం తాదృశీం గుణశాలినీం భార్యామ్ । అహం నిరతిశయోపలాలన నిపుణతయా యో గృహీతతదీయ హృదయః, సోఽహమ్। తర్కయామి ఉపపత్త్యా సమ్భావయామి । వాచాలం బహుభాషిణమ్, తద్విరహదశావర్ణనవచనముఖరమిత్యర్థః। ఖలు వాక్యాలఙ్కారే, అనునయే వా। సుభగంమన్యభావః సుభగం యువతిజన వల్లభమాత్మానం మన్యత ఇతి సుభగం మన్యః। 'ఆత్మమానే ఖశ్' 'అరుర్ద్విషదజన్తస్య ముమ్' ఇతి ముమాగమః । తస్య భావస్తత్త్వమ్। ప్రత్యక్షమ్ అనుభవగోచరః, భవిష్యతీతి శేషః । నిఖిలం సర్వమ్ । అచిరాత్ అవిలమ్బితమేవ। భ్రాతరితి। మత్కార్యార్థం ద్రుతతరగతిరప్యసీతి భావః । యత్ వస్తుగృహసమ్బద్ధం గృహిణీ-సమ్బద్ధం చ । అత్ర కావ్యానుమానమలఙ్కారః ॥ 90 ॥

శ్లో॥ రుద్ధాపాఙ్గప్రసరమలకైరఞ్జనస్నేహశూన్యం
ప్రత్యాదేశాదపి చ మధునో విస్మృతభ్రూవిలాసమ్।
త్వయ్యాసన్నే నయనముపరిస్పన్ది శఙ్కే మృగాక్ష్యా
మీనక్షోభాచ్చలకువలయశ్రీతులామేష్యతీతి॥ 91

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- రుద్ధ+అపాఙ్గ-ప్రసరమ్, అలకైః,+అఞ్జన-స్నేహ-శూన్యమ్, ప్రత్యాదేశాత్, అపి, చ, మధునః, విస్మృత-భ్రూవిలాసమ్। త్వయి,+ఆసన్నే, నయనమ్, ఉపరి-స్పన్ది, శఙ్కే, మృగ+అక్ష్యాః, మీన-క్షోభాత్,+చల-కువలయ-శ్రీ-తులామ్, ఏష్యతి,+ఇతి॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

అలకైః = ముంగురులచే,
రుద్ధ+అపాఙ్గ-ప్రసరమ్ = అడ్డగింపబడిన క్రీగంటిచూపుల ప్రసారముగలదియు,
అఞ్జన-స్నేహ-శూన్యమ్ = కాటుకస్పర్శలేనిదియు,
అపి చ = మఱియు,
మధునః = మద్యముయొక్క (ను),
ప్రత్యాదేశాత్ = నిరాకరించుటవలన,
విస్మృత-భ్రూ-విలాసమ్ = మరచిన కనుబొమల విలాసము గలదియు,
త్వయి = నీవు,
ఆసన్నే (సతి) = సమీపించుచున్నవాడవగుచుండగా,
ఉపరిస్పన్ది = మీద నదరునదియునగు,
మృగాక్ష్యాః = లేడి కన్నులవంటి కన్నులుగలదానియొక్క
నయనమ్ = కన్ను,
మీనక్షోభాత్ = చేప కదలుటవలన,
చల-కువలయ-శ్రీతులామ్=కదలిన కలువకాన్తితో సామ్యమును,
ఏష్యతి = పొందగలదు,
ఇతి = అని,
శఙ్కే = ఊహింతును.

తాత్పర్యము:- ఓ మేఘుడా! ముంగురులచే అడ్డగింపబడిన క్రీగంటిచూపుల ప్రసారము గలదియు, కాటుక స్పర్శలేనిదియు, మఱియు మద్యమును నిరాకరించుట వలన మరచిన కనుబొమల విలాసముగలదియు, నీవు సమీపించుచున్నవాడ వగుచుండగా మీద నదరునదియునగు లేడి కన్నులవంటి కన్నులుగలదానియొక్క కన్ను చేప కదలుటవలన కదలిన కలువకాన్తితో సామ్యమును పొందగలదు అని ఊహింతును.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

అలకైః-(తృ.ఏ.), రుద్ధాపాఙ్గప్రసరమ్-(ప్ర.ఏ.), అఞ్జనస్నేహశూన్యమ్-(ప్ర.ఏ.), అపి, చ > (అవ్య.), మధునః-(ష.ఏ.), ప్రత్యాదేశాత్-(పం.ఏ.), విస్మృతభ్రూవిలాసమ్-(ప్ర.ఏ.), త్వయి-(స.ఏ.), ఆసన్నే-(స.ఏ.), ఉపరిస్పన్ది-(ప్ర.ఏ.), మృగాక్ష్యాః-(ష.ఏ.), నయనమ్-(ప్ర.ఏ.), మీనక్షోభాత్-(పం.ఏ.), చలకువలయశ్రీతులామ్-(ద్వి.ఏ.), ఏష్యతి-(క్రియ), ఇతి-(అవ్య.), శఙ్కే-(క్రియ).

2) సమాసములు:-

అ) అపాఙ్గయోః ప్రసరః, (స.త.), రుద్ధా అపాఙ్గప్రసరా యస్య తత్, (బహువ్రీహిః), రుద్ధాపాఙ్గప్రసరమ్.

ఆ) అఞ్జనేన స్నేహః (తృ.త.) తేన శూన్యమ్, (తృ.త.) అఞ్జనస్నేహశూన్యమ్.

ఇ) భ్రువోః విలాసః, (ష.త.) భ్రూవిలాసః, విస్మృతో భ్రూవిలాసో యేన తత్ (బహువ్రీహిః), విస్మృతభ్రూవిలాసమ్.

ఈ) మృగస్య ఇవ అక్షిణీ యస్యాః సా మృగాక్షీ, (వ్య. బహువ్రీహిః), తస్యాః, మృగాక్ష్యాః

ఉ) మీనేన క్షోభః (తృ.త.), తస్మాత్ మీనక్షోభాత్.

ఊ) చలఞ్చ తత్ కువలయమ్ (కర్మధారయః), తస్య శ్రీః (ష.త.), చలకులవయశ్రీః చలకువలయశ్రియాః తులా, (ష.త.), తామ్ చల .... తులామ్.

3) పాఠాంతరములు:- 1) ఉపరి > అపరి, 2) స్పన్ది > స్యన్ది, 3) క్షోభాచ్చల > క్షోభాకుల.

4) పదవ్యుత్పత్తి-నిఘంటుప్రమాణములు-కావ్యప్రయోగములు:-

అ) **అఞ్జనస్నేహశూన్యమ్ > అఞ్జనమ్** - అజ్యతే అనేన, అఞ్జ్ ల్యుట్।

1) శ్లో॥ *విలోచనం దక్షిణమఞ్జనేన-సమ్భావ్య తద్వఞ్చితవామనేత్రా।*
తథైవ వాతాయనసన్నికర్షం-యయౌ శలాకామపరా వహన్తీ॥

రఘువంశమ్ 7-8 > పురసుందరీమణుల విచేష్టితములు “ఒక స్త్రీ, తన కుడికంటిని కాటుకతో అలంకరించుకొని, ఎడమకంటికి కాటుక పెట్టుకొనకుండగనే ఉన్నది ఉన్నట్లుగా, కాటుక పెట్టుకొను పుల్లను అట్లే పట్టుకొని కిటికీ వద్దకు వెళ్ళెను”.

ఆ) **రుద్ధాపాఙ్గప్రసరమ్** > అపాఙ్గ.

శ్లో॥ *దుర్లభః ప్రియో మే తస్మిన్ భవ హృదయ! నిరాశమ్*
అహో **అపాఙ్గో** *మే పరిస్ఫురతి కిమపి వామకః।*
ఏష స చిరాద్దృష్టః కథముపనేతవ్యో
నాథ! మాం పరాధీనాం త్వయి గణయ సతృష్ణామ్॥

మాళవికాగ్నిమిత్రమ్ -2.4 - “నా ప్రియుడు దుర్లభుడు. ఓ హృదయమా! వానియందు ఆశను పెట్టుకొనకుము. అహో! నా ఎడమ క్రీగన్ను ఏలనో అదురుచున్నది. చాలకాలమునకు కనబడిన ఈతని చేరుట ఎట్లు? నన్ను పరాధీననుగను, నీ యందు తృష్ణను కలిగిన దానినిగా లెక్కింపుము.”

ఇ) **మీనక్షోభాచ్చలకువలయశ్రీతులామ్** > మీనక్షోభాకులకువలయశ్రీతులామ్।
“భరతుడు, హరగోవిందుడు, విల్సన్” మొదలగువారు ‘క్షోభాకుల’ అను పాఠమును స్వీకరించి వివరించినారు.

"మీనస్య మత్స్యస్య క్షోభేణ సంఘట్టనేన ఆకులం చఞ్చలం యత్కువలయం నీలోత్పలం తస్య యా శ్రీః శోభా తస్యాస్తులాం సాదృశ్యమ్।" ఈశ్వరచన్ద్రుడు 'అయమేవపాఠః సాధీయాన్'

ఈ)వామభాగములో 'అదురుట' తనకు శుభాన్ని తీసుకొని రాబోతుందనే ఆశ 'యక్షిణి కంటిలో వెలుగును నింపింది. లోతుగా పరిశీలిస్తేనే కవితాసౌందర్యం బహిర్గత మయ్యేది. అందుకే – "సఙ్గీతమపి సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయమ్" అని, "ఏకమాపాతమధురం అన్యదాలోచనామృతమ్" అని ఆర్యోక్తులు. వీనిని శ్రీకళావ్యాఖ్య పేర్కొన్నది.

ఉ) ఈ శ్లోకభావమునకు తుల్యభావముగలదియగు *(శ్రీమద్రామాయణము–సుందరకాండము–29.2)* శ్లోకమును ఇచట అనుసంధానము చేసికొనదగును.

శ్లో॥ తస్యాః శుభం వామమరాళపక్ష్మ–రాజీవృతం కృష్ణవిశాలశుక్లమ్।
ప్రాస్పన్దతైకం నయనం సుకేశ్యా–మీనాహతం పద్మమివాభితామ్రమ్॥

"అందమైన కేశపాశముగల ఆమె (సీతాదేవి) యొక్క మంగళకరమైనదీ, వంకరగా ఉన్న రెప్పల వెంట్రుకల పంక్తికలదీ, నల్లగాను, విశాలముగాను, తెల్లగాను ఉన్నదీ, ఐన **ఎడమనేత్రము**, చేపచేత కొట్టబడిన ఎఱ్ఱనైన ఒక పద్మమువలె అదిరెను"–

5) క్రియారూపములు:– 1) **శఙ్కే**

6) అలంకారములు:–ఇందు 1) 'ఉపమాలఙ్కారము'న్నదని చెప్పదగును. 'మృగాక్ష్యాః'.

లక్షణమ్:– *ప్రసిద్ధేరనురోధేన యః పరస్పరమర్థయోః।*
భూయోఽవయవసామాన్యయోగః సేహోపమా మతా॥

సరస్వతీకణ్ఠాభరణము (4–5) – ప్రసిద్ధియొక్క బలముచేత ఉపమానోపమేయములైన అర్థములయొక్క సమానములైన అనేకావయవములకు పసర్పరయోగము చెప్పబడిన యెడల, అది ఇచట 'ఉపమా' యని భావింపబడును.

సఞ్జీవినీవ్యాఖ్యా:– రుద్ధేతి। అలకై రుద్ధా అపాఙ్గయోః ప్రసరా యస్య తథోక్తమ్। అఞ్జనేన స్నేహః స్నైగ్ధ్యం తేన శూన్యమ్, స్నిగ్ధాఞ్జనరహితమిత్యర్థః। అపి చ కిఞ్చ మధునో మద్యస్య ప్రత్యాదేశాన్నిరాకరణాత్,పరిత్యాగాదిత్యర్థః।'ప్రత్యాదేశో నిరాకృతిః' ఇత్యమరః। విస్మృతో భ్రూవిలాసో భ్రూభఙ్గో యేన తత్, నయనస్య రుద్ధాపాఙ్గప్రసరత్వాదికం విరహసముత్పన్నమితి భావః। త్వయ్యాసన్నే సతి, స్వకుశలవార్తాశంసినీతి శేషః। ఉప ర్యూర్ధ్వభాగే స్పన్దతే స్ఫురతీత్యుపరిస్పన్ది। తథా చ నిమిత్తనిదానే–– "స్పన్దాన్మూర్ధ్ని చ్ఛత్రలాభం లలాటే పట్టమంశుకమ్। ఇష్టప్రాప్తిం దృశోరూర్ధ్వమపాఙ్గే హానిమాదిశేత్।" ఇతి। మృగాక్ష్యాస్తత్సఖ్యా నయనమ్, వామమితి శేషః। "వామభాగస్తు నారీణాం పుంసాం శ్రేష్ఠస్తు దక్షిణః। దానే దేవాదిపూజాయాం స్పన్దేఽలఙ్కరేణఽపి చ।" ఇతి స్త్రీణాం

వామభాగప్రాశస్త్యాత్ । మీనక్షోభాన్మీనచలనాత్ చలస్య కువలయస్య శ్రియాః శోభాయాస్తులాం సాదృశ్యమేష్యతీతి శఙ్కే తర్కయామి । 'తుల్యార్థైరతులోపమాభ్యాం తృతీయా' (పా. 2. 3. 72) ఇతి కృద్యోగే తృతీయా(?) ॥ 91 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– రుద్ధాపాఙ్గేతి । అవశ్యవక్తవ్యత్వాద్విస్మృతమపి స్మృత్వాహ మహాపురుషసఙ్గబ్రహ్మచర్యాచ్చ । హే ఇన్ద్రద్యుమ్న! తత్ర శ్రీపురుషోత్తమే । అపగతమఙ్గం యస్య సోఽపాఙ్గోఽనఙ్గః । తస్య ప్రసర ఏవ మలం పాపహేతుత్వాత్ । రుద్ధమనఙ్గప్రసర ఏవ మలం యైః । అకృతసమాసాన్తాద్వేతి కః । కృతకామజయైస్తైః సహ । అఞ్జనస్నేహాభ్యాం శూన్యం యథాస్యాత్తథా । విస్మృతో భ్రువోర్విలాసో యస్మిన్. ఏవంభూతం చ యథాస్యాత్తథేత్యాసన్నక్రియావిశేషణే । మధునః క్షౌద్రస్య ప్రత్యాదేశాద్వర్జనాదపి చ । ప్రత్యాదేశం విధాయేతి । యద్గర్భాదేరితి పఞ్చమీ । త్వయి ఆసన్నే బ్రహ్మచర్యం విధాయ సఙ్గతే సతి । అనన్తరమేవ క్షేత్రవాస–సాధుసఙ్గ–బ్రహ్మచర్యాణాం మహిమ్నా అజ్ఞానిభిః పరమోపాదేయత్వేన (ప్రతీన్ద్రియా) మృగాక్ష్యాః స్త్రియాః సురతప్రార్థనయా ఉపరిస్పన్దిరూప –సాత్త్వికవికారయుక్తం నయనం మీనక్షోభాకులకువలయదర్శనేన మనోవికారో న భవతి తథా తాదృక్ నయనస్పన్దిదర్శనేఽపీత్యర్థః ॥ 91 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ సన్దేశహారిణి మమ ప్రియసుహృది త్వయి ప్రత్యాసన్నే సమాసన్న మత్సమాగమసూచకం సునిమిత్తమపి తస్యాః పాదుర్భవిష్యతీత్యాహ శ్లోకద్వయేన–– రుద్ధాపాఙ్గప్రసరమిత్యాది । నివారితకటాక్షవ్యాపారమ్, అలకైః కపోలస్యైవాచ్ఛాదనాత్ । అఞ్జనస్నేహశూన్యమ్, కాలాఞ్జనజనితేన స్నిగ్ధశ్యామత్వేన రహితమ్, తస్యైవ వర్జనాత్ । ప్రత్యాదేశాత్ పరిత్యాగాత్ । 'ప్రత్యాదేశో నిరాకృతిః' ఇత్యమరః । అపి చేతి సముచ్చయే। మధునః మదిరాయాః । విస్మృతభ్రూవిలాసం విస్మృతాని భ్రూలతాయాశ్చతురచేష్టితాని యేన । విస్మరణం నామ సంస్కారమాత్రస్యాపి విలోపః । ప్రేక్షితాఙ్గత్వేనైవ భ్రూవిలాసానాం చమత్కారకారిత్వాత్ విస్మృతభ్రూవిలాసత్వం నయనవిశేషణత్వేనోక్తమ్ । ఆసన్నే మత్సన్దేశ వి–వక్షయా సమీపోపసర్పిణి । నయనమిత్యేకవచనేనైకత్వమ్, స్త్రీత్వౌచిత్యాత్ 'వామశ్చ' ఇత్యుత్తరత్ర చకారాచ్చ వామత్వం సిద్ధ్యతి । ఉపరిస్పన్ది కనీనికాయా ఉపరిభాగే స్పన్దన విశిష్టమ్ । శఙ్కే నిరూపయామి । మృగాక్ష్యా ఇతి, సునిమిత్తప్రసఙ్గేనౌత్సుక్యహర్షకౌతుకాది క్షోభితహృదయతయా తాదాత్వికతారల్యమధురతరవిపులనీలస్నిగ్ధముగ్ధస్య నయన యుగలస్య నికామప్రేక్షణీయత్వం ద్యోత్యతే । మీనక్షోభాత్ విహరణతరలమత్స్యసఙ్ఘట్టనాత్, న తు వాతక్షోభాత్, వాయునా క్షోభే సుజాతయోః సంనికృష్టనివిష్టయోర్ద్వయోరిన్దీవరయో రన్యతరచలనానుపపత్తేః, మీనక్షోభే తు తదుపపత్తేరేకనయనస్ఫురణౌపమ్యయోగాత్ తదుపాదానమ్ । చలకువలయశ్రీతులాం స్పన్దమానస్య కువలయస్య శోభయా సామ్యమ్। ఏష్యతి ప్రాప్స్యతి । ఇతిశ్శఙ్కాప్రకారే । అన్యచ్ఛాయాయోనిశ్చాయమర్థః । 'ప్రాస్పన్దతైకం నయనం సుకేశ్యా మీనాహతం పద్మమివాభితామ్రమ్' ఇతి శ్రీరామాయణోక్తేః । ఉపమాత్రాలఙ్కారః ॥ 91 ॥

శ్లో॥ వామశ్చాస్యాః కరరుహపదైర్ముచ్యమానో మదీయై-
ర్ముక్తాజాలం చిరపరిచితం త్యాజితో దైవగత్యా।
సమ్భోగాన్తే మమ సముచితో హస్తసంవాహనానాం
యాస్యత్యూరుః సరసకదలీస్తమ్భగౌరశ్చలత్వమ్॥ 92

- మృణాళినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- వామః,+చ,+అస్యాః, కర-రుహ-పదైః,+ముచ్యమానః, మదీయైః, ముక్తా-జాలమ్, చిర-పరచితమ్, త్యాజితః, దైవగత్యా। సంభోగాన్తే, మమ, సముచితః, హస్త-సంవాహనానామ్, యాస్యతి+ఊరుః, సరస-కదలీ-స్తమ్భ-గౌరః,+చలత్వమ్॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

మదీయైః = నావియగు,
కర-రుహ-పదైః = నఖక్షతములచేత,
ముచ్యమానః = విడువబడినదియు,
దైవ-గత్యా = దైవగతిచేత,
చిరపరిచితమ్ = చిరకాలపరిచితమగు,
ముక్తా-జాలమ్ = ముత్యాలసరమును,
త్యాజితః = త్యజింపజేయబడినదియు,
సమ్భోగ+అన్తే = రతిక్రీడాంతమున,
మమ = నాయొక్క,
హస్త-సంవాహనానామ్=హస్తమర్దనములకు,
సముచితః = తగినదియు,
సరస-కదలీ-స్తమ్భ-గౌరః= పుష్టిగలిగిన యరటిస్తంభమువలె తెల్లనిదియు అగు,
అస్యాః = ఈ నా ప్రియతమయొక్క,
వామః = ఎడమదగు,
ఊరుః = తొడ,
చలత్వమ్ = అదురుటను,
యాస్యతి చ = పొందును గూడ.

తాత్పర్యము:- ఓ మేఘుడా! నావియగు నఖక్షతములచేత విడువబడినదియు, దైవగతిచేత చిరకాలపరిచితమగు ముత్యాలసరమును త్యజింపజేయబడినదియు, రతిక్రీడాంతమున నాయొక్క హస్తమర్దనములకు తగినదియు, పుష్టిగలిగిన యరటి స్తంభమువలె తెల్లనిదియు నగు, ఈ నా ప్రియతమయొక్క ఎడమదగు తొడ అదురుటను పొందును గూడ.

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

మదీయైః-(తృ.బ.), కరరుహపదైః-(తృ.బ.), ముచ్యమానః-(ప్ర.ఏ.), దైవగత్యా-(తృ.ఏ.), చిరపరిచితమ్-(ద్వి.ఏ.), ముక్తాజాలమ్-(ద్వి.ఏ.), త్యాజితః-(ప్ర.ఏ.),

సమ్భోగాన్తే–(స.ఏ.), హస్తసంవాహనానామ్–(ష.బ.), సముచితః–(ప్ర.ఏ.), సరస–కదళీస్తమ్భగౌరః–(ప్ర.ఏ.), అస్యాః–(ష.ఏ.), వామః–(ప్ర.ఏ.), ఊరుః–(ప్ర.ఏ.), చలత్వమ్–(ద్వి.ఏ.), యాస్యతి–(క్రియ), చ–(అవ్య.).

2) సమాసములు:–

అ) కరరుహాణాం పదాని, కరరుహపదాని, (ష.త.) తైః, కరరుహపదైః.

ఆ) ముక్తానాం జాలం, తత్ (ష.త.), ముక్తాజాలమ్.

ఇ) చిరం పరిచితమ్, చిరపరిచితమ్, (సుప్సుపా సమాసః).

ఈ) సంభోగస్య అన్తః, సమ్భోగాన్తః, తస్మిన్, సమ్భోగాన్తే (ష.త.).

ఉ) హస్తాభ్యాం సంవాహనాని, హస్తసంవాహనాని, తేషామ్, హస్తసంవాహనానామ్, (తృతీయా తత్పురుషః).

ఊ) సరసః చాసౌ కదళీస్తమ్భః (కర్మధారయః), సరసకదళీస్తమ్భ ఇవ గౌరః సరసకదళీస్తమ్భగౌరః.(ఉపమానసమాసః)

3) పాఠాంతరములు:– 1) చిరపరిచితమ్ > నవపరిచితమ్, చిరవిరచితమ్, 2) సంవాహనానామ్>సంవాహనస్య, 3) సరస>సరళ, కనక, 4) స్తమ్భగౌరః > గర్భగౌరః

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **త్యాజితో దైవగత్యా** – 1) "*దైవగత్యా దైవబలేన త్యాజితో మోచితో యతో దైవగతిర్బలీయసీ। ఉక్తఞ్చ।" "విషమప్యమృతం క్వచిద్భవేదమృతం వా విషమీశ్వరేచ్ఛయా।" "భ్రమన్ వనాన్తే నవమంజరీణాం న షట్పదో గన్ధఫలీమజిఘ్రత్। సా కిం న రమ్యా స చ కిం న రన్తా గరీయసీ కేవలమీశ్వరేచ్ఛా॥" – మహిమ.*

2) **త్యాజితః** – కాలేమహాశయుని వివరణ "Read in the commetary" కర్మణి క్తః instead of 'కర్మకర్తరిక్తః'. Some grammanians include roots like త్యజ్, ముచ్ మొదలగునవి, in the list of the ద్వికర్మక roots on the authority of చ in the *Patanjali's Karika* - 'నీవహ్యోర్హరతేశ్చాపి గత్యర్థానాం తథైవ చ। ద్వికర్మకేషు గ్రహణం ద్రష్టవ్యమితి నిశ్చయః॥

శ్లో॥ త్యాజితైః ఫలముత్ఖాతై–ర్భగ్నైశ్చ బహుధా నృపైః।
తస్యాసీదుల్బణోమార్గః–పాదపై రివ దన్తినః॥ – రఘువంశమ్ 4–33

'Malli' commenting on - రఘువంశమ్ 15.88 remarks *గ్రహిత్యజ్యోర్ణ్యన్తయోర్ద్వికర్మకత్వమ్।* Some commentators do not hold his view. Kaiyata commenting on *అకథితం చ* says - *గవా పయస్త్యాజయతి.*

ఆ) **సంవాహనమ్ >**

శ్లో॥ కిం శీతలైః క్లమవినోదిభిరార్ద్రవాతా
న్సఞ్చారయామి నళినీదళతాళవృన్తైః।

అఙ్కే నిధాయ కరభోరు, యథాసుఖం తే
సంవాహయామి చరణావుతపద్మతామ్రౌ॥ – అ.శా. – 3.19.

శకున్తలతో > దుష్యన్తమహారాజు > "హే కరభోరు! నీ శ్రమశాంతించునట్లు నళినీదళతాళ వృన్తములచే చల్లని వాయువులు వీచునటుల విసురుదునా?, పద్మముల వలె తామ్రవర్ణముగల నీ పాదద్వంద్వమును నా ఒడిలో పెట్టుకొని సుఖము కలుగునటుల మర్దన చేయుదునా?"

ఇ) **సరసకదలీస్తమ్భగౌరః** > కుమారసమ్భవమ్ – 1.36.

శ్లో॥ నాగేన్ద్రహస్తాస్త్వచి కర్కశత్వా–దేకాన్తశైత్యాత్కదలీవిశేషాః
లబ్ధ్వాపి లోకే పరిణాహి రూపం–జాతాస్తదూర్వోరుపమానబాహ్యాః॥

పార్వతీదేవియొక్క రూపమును వర్ణించుట "చర్మమునందు కర్కశము వలన ఏనుగుల తొండములును, మిక్కిలి చల్లదనమును కలిగియుండుట వలన అరటి బోదెలును, భువిలో విశాలమైన యాకారమును పొందియు ఆ పార్వతీదేవియొక్క తొడలకు సాటివి కానివాయెను".

ఈ) **ఊరుః చలత్వమ్** >

1) "ఊరోః స్పన్దాద్రతిం విద్యాదూర్వోః ప్రాప్తిం సువాససః" అని నిమిత్తనిదానము.

2) శ్లో॥ *గజేన్ద్రహస్తప్రతిమశ్చ పీన–స్తయోర్ద్వయోస్సంహతయోస్సుజాతః।*
ప్రస్పన్దమానః పునరూరురస్యా–రామం పురస్తాత్ స్థితమాచచక్షే॥

శ్రీమద్రామాయణము–సుందరకాండము–29.4–సీతకు కొన్ని శుభశకునములు కనబడుట> "దగ్గరగా కలిసి ఉన్న ఆ రెండు తొడలలో, ఏనుగు తొండముతో సమానమూ, బలిసినదీ, సుందరమైనదీ అయిన ఈమె (సీతాదేవి) యొక్క ఎడమతొడ అదురుచు, శ్రీరామచంద్రుని ఎదుటనే ఉన్నవానినిగా చెప్పెను".

ఉ) శ్లోకమున 'చ' ప్రయోగము ధ్వనిభరితము.

5) క్రియారూపములు:– 1) **యాస్యతి.**

1) యా–ప్రాపణే–పొందుట–అదాదిప్రకరణమ్, సకర్మకమ్, అనిట్, పరస్మైపదీ. లృట్–ప్రథమపురుషైకవచనమ్–**యాస్యతి**–యాస్యతః–యాస్యన్తి.

6) అలంకారములు:– ఇందు ఉపమాలఙ్కారము మరియు స్వభావోక్తియు నున్నదని చెప్పదగును.

సఞ్జీవినీవ్యాఖ్యా:– వామ ఇతి । మదీయైః కరరుహపదైర్నఖపదైః । "పునర్భవః కరరుహో నఖోఽస్త్రీ నఖరోఽస్త్రియామ్" ఇత్యమరః। ముచ్యమానః పరిహీయమాణః, నఖాఙ్కరహిత ఇత్యర్థః। ఊర్వోర్నఖపదాస్పదత్వం తు రతిరహస్యే––"కణ్ఠకుక్షికుచపార్శ్వభుజోరః శ్రోణిసక్థిషు నఖాస్పదమాహుః" ఇతి । చిరపరిచితం చిరాభ్యస్తం ముక్తాజాలం మౌక్తిక

సరమయం కటిభూషణం దైవగత్యా దైవవశేన త్యాజితః, సమ్ప్రతి నఖపదోష్మాభావేన శీతోపచారస్య తస్య వైయర్థ్యాదితి భావః। త్యజతేర్ణ్యన్తాత్ కర్తరి క్తః। “ద్వికర్మసు పచాదీనాం చోపసఙ్ఖ్యానమిష్యతే” ఇతి పచాదిత్వాద్ద్వికర్మకత్వమ్। సమ్భోగాన్తే మమ హస్త సంవాహనానాం హస్తేన మర్దనానామ్।‘సంవాహనం మర్దనం స్యాత్’ ఇత్యమరః। సముచితో యోగ్యః। సరసో రసార్ద్రః పరిపక్వో న శుష్కశ్చ స ఏవ వివక్షితః। తత్రైవ పాణ్డిమసమ్భవాత్। స చాసౌ కదలీస్తమ్భశ్చ స ఇవ గౌరః పాణ్డురః ॥ “గౌరః కరీరే సిద్ధార్థే శుక్లే పీతేఽరుణేఽపి చ” ఇతి మాలతీమాలాయామ్। అస్యాః ప్రియాయా వామ ఊరుః చలత్వం స్పన్దనం యాస్యతి ప్రాప్స్యతే। “ఊరోః స్పన్దాద్రతిం విద్యాదూర్వోః ప్రాప్తిం సువాససః” ఇతి నిమిత్తనిదానే ॥ 92 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:–పిశిపఙ్క్త్యావనద్ధాస్థిపఞ్జరమయ్యాస్త్రియా అనుపాదేయతామాహ(?) –– వామశ్చాస్యా ఇతి। చకారః స్వభావస్యానుక్తస్య సముచ్చయార్థః। హే ఇన్ద్రద్యుమ్న! అస్యాః స్త్రియాః। కరరుహపదః కరరుహా నఖాః,పదాని చిహ్నాని సిన్దూరాఞ్జనపత్రావల్యాదీని। అలఙ్కారవస్తూని వా కఙ్కణాదీని, తైః। మదః మృగమదః। తదీయైరామోదైరిత్యర్థః। ముచ్యమానస్తథా చిరపరిచితం ముక్తాజాలం త్యాజితః। స్వభావో వామ ఏవ ప్రతీప ఏవ అసున్దర ఏవేత్యర్థః। హారాదిశోభాముక్తస్త్రియాః సౌన్దర్యం నాస్త్యేవ। అఙ్గులిశోభా నఖైః, హస్తశోభా కఙ్కణేన,కాఞ్చ్యా కటిశోభా,పాదశోభా నూపురేణ, గ్రీవాశోభా గ్రైవేయకేణ, మూర్ధశోభా కేశైః, శరీరశోభా దుకూలవస్త్రేణ, అధరశోభా తామ్బూలరాగేణ,కర్ణశోభా కుణ్డలేన, ఆమోదః కస్తురికాయాః పుష్పచన్దనయోశ్చ। ఏతే గుణా ఏతేషామేవ, న తు స్త్రీదేహస్య। తస్య తు ముఖే లాలాదికం స్వాభావికమ్। నాసికాయాం సింహాణమ్। నేత్రయోర్దూషికా। కర్ణయోర్మలమ్। కట్యాం మూత్రపురీషే। రక్తమాంసాస్థిమయ్యాస్తస్యార్హారాది –భిర్ముచ్యమానో వామ ఏవ స్వాభావః। అత ఏవాస్యా వామేతి నామ కృతం విధాత్రా। న తు సౌన్దర్యాద్వామేతి। “వామౌ వల్గు ప్రతీపౌ ద్వౌ”। పదం వ్యవసితి త్రాణస్థాన–లక్ష్మాఙ్ఘ్రివస్తుషు। మదో రేతసి కస్తూర్యాం గర్వే హర్షేభదానయోః। అపి చ। హే అమమ! మమేతి భావప్రధానమవ్యయమ్। నిర్మమవన్మమతా రహితః। దైవగత్యా సమ్భోగాన్తే సతి సమ్భోగే వర్తమానదేహారమ్భకాదృష్టానాం సమ్పూర్ణత్వేన భోగః। తస్యాఽద్రేరవసానే ప్రాణప్రయాణే సతి అస్యా య ఊరుః। జీవనకాలే కనకకదలీస్తమ్భగౌరః ప్రతీతః। మరణానన్తరం స ఏవ అహస్తసంవాహనానాం సముచితః హస్తస్పర్శాయోగ్య ఇత్యర్థః। స ఏవోరుః చలత్వం శృగాలాదిభిః కృష్యమాణతాం కూర్మ్యాదిజఙ్గమభావం వా యాస్యతి। యథేయం తథాప్సరసః। యథా భూః, తథా ద్యౌః ॥ 92 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– వామశ్చేత్యాది। వామః దక్షిణేతరః। కరరుహపదైః నఖక్షతకిణైః। ముచ్యమానః న తు ముక్తః, కాలక్రమేణ తేషాం తిరోధీయమానత్వాత్। మదీయైః తదూరుదణ్డసౌకుమార్యకదర్థీకారకాతరేణ మయా సదయం న్యస్తైరిత్యర్థః। తచ్చ

ముచ్యమానత్వే హేతుః । ముక్తాజాలం ముక్తాభిర్విరచితో మేఖలాదామని లమ్బమానో జాలాకారో భూషణవిశేషో ముక్తాజాలమ్, యథా హారయష్టిప్రభేదాధికారే కౌటిల్యః -- 'సువర్ణసూత్రాన్తరం సోపానం మణిమధ్యం వా మణిసోపానకం తేన శిరోహస్తకటీ -కలాపజాలకవికల్పా వ్యాఖ్యాతాః' ఇతి । చిరవిరచితం చిరకాలవిన్యస్తమ్, అవిరహేణైవ చిరకాలాతివాహనాత్। అథ వా, చిరేణ నిర్మితం విశ్వకర్మణా శిల్పవికల్పకల్పనా సంరమ్భాత్। త్యాజితః న తు త్యాజ్యమానః, తస్య విరహదివస ఏవ నిరస్తత్వాత్ । దైవగత్యా విధేః ప్రకారేణాస్థిరతాలక్షణేన,న పునరీదృశీ దశా స్వప్నేఽప్యుత్ప్రేక్షితేతి భావః। సమ్భోగాన్తే సురతావసానే । ప్రతిసమ్భోగావసానం తదాశ్వాసనపరతయా స్వేన నియత -కృత్యత్వేనానుష్ఠీయమానత్వాత్సముచితత్వోక్తిః । హస్తసంవాహనానాం కోమలతయా కరతలేనైవ ముష్టిగృహీతేన శ్రమశమనాయ సుఖసంమర్దనానామ్ । 'సంవాహనం మర్దనం స్యాత్' ఇత్యమరః। సరసకదలీస్తమ్భగౌరః సారోత్తరధరాతలవస్థానాత్సమయావసేకాచ్చా -విదితశోషదణ్డకదలీకాణ్డవత్ శ్లక్ష్ణవృత్తవిపులత్వసహచరితవిమలవర్ణవిశిష్టః । గౌరవర్ణత్వం చ వరవర్ణినీనాం గణ్డముకురకుచమణ్డలోరుకాణ్డేషు స్మరేణ యౌవనోష్మణా చ కావ్యేషు ప్రసిద్ధమ్ । చలత్వం స్పన్దనమ్, వామోరుస్పన్దనస్య ప్రియసమాగమసూచకేషు ప్రశస్తత్వాత్। తదుపాదానే నిమిత్తాన్తరప్రతిపాదననివృత్తిః, 'ప్రస్పన్దమానః పునరూరురస్యా రామం పురస్తాత్స్థితమాచచక్షే' ఇత్యుక్తత్వాత్ । అత్ర స్వభావోక్త్యలఙ్కారః ॥ 92 ॥

శ్లో॥ తస్మిన్కాలే జలద! యది సా లబ్ధనిద్రాసుఖా స్యా-
దన్వాస్యైనాం స్తనితవిముఖో యామమాత్రం సహస్వ।
మా భూదస్యాః ప్రణయిని మయి స్వప్నలబ్ధే కథఞ్చిత్
సద్యః కణ్ఠచ్యుతభుజలతాగ్రన్థి గాఢోపగూఢమ్॥ 93

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- తస్మిన్, కాలే, జలద!, యది, సా లబ్ధ-నిద్రా-సుఖా, స్యాత్, అన్వాస్య,+ఏనామ్, స్తనిత-విముఖః, యామ-మాత్రమ్, సహస్వ। మా భూత్, అస్యాః, ప్రణయిని, మయి, స్వప్న- లబ్ధే, కథఞ్చిత్, సద్యః, కణ్ఠ-చ్యుత-భుజలతా-గ్రన్థి, గాఢ+ఉపగూఢమ్॥

ప్రతిపదార్థము:- హే మేఘ! - ఓ మేఘుడా!

తస్మిన్ కాలే	= ఆ కాలమందు,
సా	= ఆ నా ప్రియతమ,
లబ్ధ-నిద్రా-సుఖా	= పొందబడిన నిద్రయందలి సౌఖ్యము గలది,
స్యాత్ యది	= అయినట్లయితే,
ఏనామ్	= ఈమెను,

అన్వాస్య = అనుసరించియుండి,
స్తనిత-విముఖః (సన్)= ఉఱుములులేనివాడవై,
యామ-మాత్రమ్ = జాముసేపుగూర్చి,
సహస్వ = సహించియుండుము,
అస్యాః = ఈ నా ప్రియతమకు,
ప్రణయిని = ప్రియతముడనగు,
మయి = నేను,
కథఞ్చిత్ = ఎటులనో,
స్వప్న-లబ్ధే (సతి) = స్వప్నమున దొరికినవాడను కాగా,
గాఢ+ఉపగూఢమ్ = బిగికౌగిలి,
సద్యః.....గ్రన్థి = తత్ క్షణమున కంఠము నుండి జారిన లతలవంటి బాహువుల బంధము గలదిగా,
మా భూత్ = కాకుందు గాక!

తాత్పర్యము:- ఓ మేఘుడా! ఆ కాలమందు నా ప్రియతమ పొందబడిన నిద్రయందలి సౌఖ్యముగలది అయినట్లయితే ఆమెను అనుసరించియుండి ఉఱుములులేని వాడవై జాముసేపుగూర్చి సహించి(వేచి)యుండుము. ఈ నా ప్రియతమకు ప్రియతముడనగు నేను ఎటులనో స్వప్నమున దొరికినవాడను కాగా, బిగికౌగిలి తత్ క్షణమున కంఠము నుండి జారిన లతవంటి బాహువుల బంధము గలదిగా కాకుండుగాక!

- పదాదర్శః -

1) విభక్తులు-అవ్యయములు-కృత్తులు-క్రియలు:-

తస్మిన్-(స.ఏ.), కాలే-(స.ఏ.), సా-(ప్ర.ఏ.), లబ్ధనిద్రాసుఖా-(ప్ర.ఏ.), స్యాత్-(క్రియ) యది-(అవ్య.), ఏనామ్-(ద్వి.ఏ.), అన్వాస్య-(ల్యబన్తము), స్తనితవిముఖః-(ప్ర.ఏ.), యామమాత్రమ్-(ద్వి.ఏ.), సహస్వ-(క్రియ), అస్యాః-(ష.ఏ.), ప్రనయిని-(స.ఏ.), మయి-(స.ఏ.), కథంచిత్-(అవ్య.), స్వప్నలబ్ధే-(స.ఏ.), గాఢోపగూఢమ్-(ప్ర.ఏ.), సద్యఃకణ్ఠచ్యుతభుజలతాగ్రన్థి-(ప్ర.ఏ.), మా భూత్-(క్రియ).

2) సమాసములు:-

అ) నిద్రాయాః సుఖమ్(ష.త.), నిద్రాసుఖమ్, లబ్ధం నిద్రాసుఖమ్ యయా సా, (బహువ్రీహిః), లబ్ధనిద్రాసుఖా.

ఆ) స్తనితాత్ విముఖః, స్తనితవిముఖః, (పం.త.)

ఇ) స్వప్నే లబ్ధః (స.త.), స్వప్నలబ్ధః తస్మిన్, స్వప్నలబ్ధే.

ఈ) సమానేఽహని, సద్యః, కంఠాత్ చ్యుతః,(పం.త.), భుజౌ లతే ఇవ భుజలతే, (ఉపమితకర్మధారయః),భుజలతయోః గ్రన్థిః,(ష.త.),సద్యః కణ్ఠచ్యుతః, (సుప్సుపా సమాసః) సద్యఃకణ్ఠచ్యుతో భుజలతాగ్రన్థిః యస్య తత్ (బహువ్రీహిః).

ఉ) గాఢం చ తత్ ఉపగూఢమ్, (కర్మధారయః), గాఢోపగూఢమ్.

3) పాఠాంతరములు:– 1) అన్వాస్యైనామ్>తత్రాసీనః, అన్వాసీనః, 2) సహస్వ>క్షమస్వ, సమేథాః, 3) మయి>జనే.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **యామమాత్రమ్**>1) యామః–ఉణాదిసూత్రమ్ 1–140

"ఆర్తిస్తుసుహుస్సృధృక్షిక్షుభాయావాపదియక్షినీభ్యో మన్"। అర్మః – స్తోమ– సోమః –హోమః–సర్మః–ధర్మః–క్షేమమ్–క్షోమమ్–భామః–యామః–వామః–పద్మమ్–యక్ష్మః। నేమః।" వృత్తి:– యాయతే ప్రాప్యతే స యామః ప్రహరో వా।

2) A Watch, one eighth part of a day, a period of three hours - Apte. *శ్లో॥ అతిథిం నామ కాకుత్థ్సాత్పుత్రం ప్రాప కుముద్వతీ।*
పశ్చిమాద్యామినీ యామాత్ ప్రసాదమివ చేతనా॥

రఘువంశమ్–17–1 అతిథివర్ణనము "రాత్రియొక్క నాలుగవ జామువలన, ప్రసాద గుణమును బుద్ధిపొందునట్లు,కుముద్వతికుశునివలన 'అతిథి' అను పుత్రుని కనెను".

*3) శ్లో॥ **పద్మినీ** యామనిద్రా చ ద్విప్రహరా చ చిత్రాణీ।*
హస్తినీ యామత్రితయా ఘోరనిద్రా చ శఙ్ఖినీ॥ – 'కామశాస్త్రమ్'

నాయిక అగు 'యక్షపత్ని' ఉత్తమస్త్రీయైన 'పద్మినీ' జాతికి చెందినదగుటచే జాము కాలము నిద్రను మాత్రమే పొందును. మేఘుడు యక్షపత్నిని చూచునప్పటికి ఒక వేళ నిద్రిస్తూండి ఉంటే ఒక 'యామం' వేచి ఉండమని అర్థించుచున్నాడు యక్షుడు.

ఆ) **గాఢోపగూఢమ్**:– కుమారసంభవమ్–4–17.

శ్లో॥ శిరసా ప్రణత్య యాచితా–న్యుపగూఢాని సవేపథూని చ।
సురతాని చ తాని తే రహ–స్స్మరసంస్మృత్య న శాన్తిరస్తి మే॥

రతిదేవి విలాపము > "ఓ మన్మథుడా! శిరస్సుతో ప్రణమిల్లి వేడికొనుటలును, జలదరింతలతో కూడిన కౌగిలింతలును, ఆ యేకాంత రతిక్రీడలును తలచుకొను చున్న నాకు శాన్తి లేదు".

5) క్రియారూపములు:– 1) **మాభూత్,** 2) **సహస్వ**

1) 'మాఙ్' యోగమున 'భూ' ధాతువునకు 'మాఙిలుఙ్' సూత్రమున 'లుఙ్' మఱియు 'న మాఙ్యోగే' సూత్రమున మాఙ్ యోగముచే, 'లుఙ్' న 'అట్' ఆగమమునకు నిషేధమువలన 'మా భూత్' రూపము నిష్పన్నమగును.

2) షహ (సహ) మర్షణే భ్వాదిప్రకరణమ్, సకర్మకమ్, సేట్ ఆత్మనేపదీ. లోట్, మధ్యమపురుషైకవచనమ్, **సహస్వ**–సహేథామ్–సహధ్వమ్.

6) అలంకారములు:– ఇందు 1) 'యామమాత్రం సహస్వ' అను పూర్వార్ధవాక్యమునకు ఉత్తరార్ధవాక్యము హేతువగుట 'కావ్యలిఙ్గాలంకారము'ను, 2) 'భుజలతా' యను చోట

'లుప్తోపమాలంకారము'ను, 3) ఉభయుమునకు అంగాంగిభావమున 'సంకరాలంకారము'ను చెప్పదగును.

1) లక్షణమ్:- *"పదవాక్యార్థతా హేతోః కావ్యలింగం ప్రకీర్త్యతే।"*
పదార్థతా వాక్యార్థతా చ । పదార్థతా చ ద్వివిధా-ఏకపదార్థతానేకపదార్థతా చేతి.

2) లుప్తోపమాలక్షణమ్:- *"యథా కథఞ్చిత్ సాధర్మ్యముపమా' సాభవేద్ద్విదా।*
పూర్ణాలుప్తేతి ।............లుప్తా తు లోపతః।
ధర్మవాద్యుపమానానామేకద్విత్రిక్రమేణహి॥"

"ధర్మాదీనామేకస్య ద్వయోస్త్రయాణాం వా లోపతో లుప్తా భవతీత్యర్థః।"

3) సంకరాలంకారలక్షణమ్:- *"సంసృష్ట్యా సంకరేణాపి భూయః సంసృష్టిరప్యసౌ।*
క్రియాశబ్దార్థోభయభూః సా క్రమేణ ప్రదర్శ్యతే॥
సంకరస్త్వఙ్గాఙ్గి భావః.....అలంకార కౌస్తుభః (18)

సఞ్జీవినీవ్యాఖ్యా:- తస్మిన్నితి । హే జలద! తస్మిన్కాలే త్వదుపసర్పణకాలే సా మత్ప్రియా లబ్ధం నిద్రాసుఖం యయా తాదృశీ స్యాద్యది స్యాచ్చేత్ । ఏనాం నిద్రాణామన్వాస్య, పశ్చాదాసిత్వేత్యర్థః। ఉపసర్గవశాత్సకర్మకత్వమ్ । స్తనితవిముఖో గర్జితపరాఙ్ముఖో నిఃశబ్దః సన్, అన్యథా నిద్రాభఙ్గః స్యాదితి భావః । యామమాత్రం ప్రహరమాత్రమ్ । "ద్వౌ యామప్రహరౌ సమౌ" ఇత్యమరః । సహస్వ ప్రతీక్షస్వ । ప్రార్థనాయాం లోట్ । శక్తయోరేక వారసురతస్య యామావధికత్వాత్స్వప్నేఽపి తథా భవితవ్యమిత్యభిప్రాయః । తథా చ రతిసర్వస్వే -- "ఏకవారావధిర్యామో రతస్య పరమో మతః। చణ్డశక్తిమతో యూనోరద్భుత క్రమవర్తినోః॥" ఇతి। యామసహనస్య ప్రయోజనమాహ--మా భూదితి॥ అస్యాః ప్రియాయాః ప్రణయిని ప్రేయసి మయి కథఞ్చిత్ కృచ్ఛ్రేణ స్వప్నలబ్ధే సతి । గాఢోపగూఢం గాఢాలిఙ్గనమ్ । నపుంసకే భావే క్తః । సద్యస్తత్క్షణం కణ్ఠాచ్చ్యుతః స్రస్తో భుజలతయోర్గ్రన్థిర్బన్ధో యస్య తన్మా భూన్మాఽస్తు, కథఞ్చిల్లబ్ధస్యాలిఙ్గనస్య సద్యో విఘాతో మా భూదిత్యర్థః। న చాత్ర నిద్రోక్తిః "తామున్నిద్రామ్" ఇతి పూర్వోక్తేన నిద్రాచ్ఛేదేన విరుధ్యతే, పునః సప్తమ్యాద్యవస్థాసు పాక్షికనిద్రాసమ్భవాత్। తథా చ రసరత్నాకరే--"ఆసక్తీ రోదనం నిద్రా నిర్లజ్జానర్థవాగ్భ్రమః। సప్తమాదిషు జాయన్తే దశాభేదేషు వాసుకే ॥" ఇతి ॥93॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:- తస్మిన్ కాల ఇతి । స త్వం రాత్రౌ వీతనిద్రాముపేయా ఇతి ప్రాగుక్తమనుస్మారయతి । సేవయా జలం దదాది వహతీతి జలదః సేవకః । హే జలద! మమ భక్త ఇన్ద్రద్యుమ్న! తస్మిన్ కాలే నిశీథే । లబ్ధా చాసౌ నిద్రా చేతి లబ్ధనిద్రా ప్రాప్తా నిద్రా యది సుఖా సుఖకరీ స్యాత్ । "సుఖశబ్దాన్నామణిజన్తాత్పచాదిజ్" । తదా తత్ర నిద్రాయామాసీనః వర్తమానః । నిద్రాసీనః సన్నిత్యర్థః । స్తనితవిముఖః పఠనాదిధ్వని విముఖత్వం యామమాత్రం తృతీయప్రహరం కేవలం సహేథాః ప్రతీక్షస్వ । కిమర్థమ్ । అస్యాః సరస్వత్యాః సర్వశరీరస్థితాయాః స్వప్నలబ్ధే ప్రాక్ (జ్ఞ) స్వరూపే ప్రణయిని మయి

గాఢోపగూఢమేతి భావః । కథఞ్చిత్సద్యః కణ్ఠచ్యుతభుజలతాగ్రన్థివిఘటితం మా భూత్॥93॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథాస్య తదుపగమసమయే తస్యాః కమప్యవస్థాన్తరం సమ్భావ్య తదనుగుణాం స్థితిం సహేతుకముపదిశతి––తస్మిన్కాల ఇత్యాది । తస్మిన్ 'త్వయ్యాసన్నే' ఇతి ప్రకృతే త్వదాసత్తికాలే । జలదేతి, స్వకీయశీకరనికరశిశిరమారుతస్పర్శేన తస్యా నిర్వాపితశరీరతయా సుఖనిద్రోపపత్తిర్ద్యోత్యతే। అథ వా, స్తనితస్యైవ నిషేధాద్వృథావస్థాన పరిహారాయ తత్సమీపే స్థిత్వైవ బహిః శనైఃశనైర్నిఃశబ్దం జలమోక్షణవినోదః కార్య ఇతి వ్యజ్యతే । అథ వా, విరహిజనజీవితహరత్వేన ప్రసిద్ధస్య భవతో దర్శనే సా యథా ప్రాణాన్న జహ్యాత్, తథా కర్తవ్యమితి। సా 'నిద్రామాకాఙ్క్షన్తీమ్' ఇత్యుక్తప్రకారేణ దుర్లభనిద్రా। యది స్యాదితి। అత్ర న తు నిశ్చయ ఇతి భావః। అన్వాస్య ఉపాస్య, సమీపే నిషద్యేత్యర్థః । స్తనితవిముఖః గర్జనాద్విరతః, తదకాలప్రబోధశఙ్కయా తత్రాసపరిజిహీర్షయా చ । యామమాత్రం ముహూర్తత్రయమాత్రమ్, తావతోఽవధేరన్యూనాతిరిక్తతయా రమణీయత్వాత్సమాగమసుఖస్య తావతా నిర్వృత్తత్వేన స్వాప్నవిరహస్య తాదృశదుఃఖా –వహత్వాభావాత్ । ప్రథమయామే చిన్తాసన్తాపేన నిద్రయా విహీనే, ద్వితీయయామే శ్రమేణ స్వాభావికకాలశైత్యాచ్చ కథఞ్చిన్నిద్రోపపత్తేస్తృతీయయామే పునః ప్రబోధాచ్చోత్తమ స్త్రీణామతిచిరనిద్రాయా అయుక్తత్వాచ్చ యామమాత్రమిత్యుక్తమ్ । సహస్వ క్షమస్వ, అప్రబోధయంస్తూష్ణీమాస్స్వేత్యర్థః। అన్యథాకరణే దోషమాహ –– ప్రణయిని నిరతిశయ ప్రేమార్ద్ర ఇతి, భుజగ్రన్థిగాఢత్వహేతుః । కథఞ్చిత్స్వప్నలబ్ధే ప్రయత్నేన సమాసాదితే సతి। సద్యః ప్రాప్త్యనన్తరమేవ, కఞ్చిత్కాలం విలమ్బే తు తదావర్జనీయత్వాద్యుక్తమేవేతి భావః। కణ్ఠచ్యుతభుజలతాగ్రన్థి మత్కణ్ఠదేశాద్విగలితో భుజలతయోర్వలయాకారేణ బన్ధన రూపో గ్రన్థిర్యస్య। సద్యః కణ్ఠచ్యుతేతి, తదానీం తస్య శోచ్యతాతిశయం ధ్వనయతి। గాఢోపగూఢం దృఢతరం తర్షోత్కర్షాదాలిఙ్గనమ్ । కిమర్థమసౌ న ప్రబోధ్యత ఇతి కార్యే పృష్టే కారణస్యాభిధానాదప్రస్తుతప్రశంసాలఙ్కారః ॥ 93 ॥

శ్లో॥ తాముత్థాప్య స్వజలకణికాశీతలేనానిలేన
ప్రత్యాశ్వస్తాం సమమభినవైర్జాలకైర్మాలతీనామ్।
విద్యుద్గర్భః స్తిమితనయనాం త్వత్సనాథే గవాక్షే
వక్తుం ధీరః స్తనితవచనైర్మానినీం ప్రక్రమేథాః॥ 94

– మృణాలినీ వ్యాఖ్యా –

పదవిభాగము:– తామ్, ఉత్థాప్య, స్వ–జల–కణికా–శీతలేన, అనిలేన,
ప్రత్యాశ్వస్తామ్, సమమ్, అభినవైః,+జాలకైః,+మాలతీనామ్।
విద్యుద్గర్భః, స్తిమిత–నయనామ్, త్వత్, +సనాథే, గవాక్షే,
వక్తుమ్, ధీరః, స్తనిత–వచనైః, +మానినీమ్, ప్రక్రమేథాః॥

ప్రతిపదార్థము:– హే మేఘ! – ఓ మేఘుడా!

తామ్	= ఆ నా ప్రియతమను,
స్వ–జల–కణికా–శీతలేన	= నీ జలబిందువులచే చల్లనైన,
అనిలేన	= వాయువుచే,
ఉత్థాప్య	= మేలుకొలిపి,
అభినవైః	= క్రొత్తవి యగు,
మాలతీనామ్ జాలకైః సమమ్	= జాజిమొగ్గలతో గూడ,
ప్రత్యాశ్వస్తామ్	= ఊఱడిల్లినదియు,
త్వత్+సనాథే	= నీ వుండిన,
గవాక్షే	= గవాక్షమందు,
స్తిమిత–నయనామ్	= స్థిరమైన చూపులు గలదియును,
మానినీమ్	= అభిమానవతియగు నా ప్రియతమను,
విద్యుత్+గర్భః	= మెఱుపులు గర్భమందుగలవాడవై,
ధీరః (సన్)	= స్థిరుడవై,
స్తనిత–వచనైః	= గర్జితవాక్కులతో,
వక్తుమ్	= చెప్పుటకు,
ప్రక్రమేథాః	= ఉపక్రమింపుము.

తాత్పర్యము:– ఓ మేఘుడా! ఆ నా ప్రియతమను నీ జలబిందువులచే చల్లనైన వాయువుచే మేలుకొలిపి క్రొత్తవియగు జాజిమొగ్గలతో గూడ ఊరడిల్లినదియు, నీ వుండిన గవాక్షమందు స్థిరమైన చూపులు గలదియును అభిమానవతి యగు నా ప్రియతమను మెఱుపులు గర్భమందు గలవాడవై స్థిరుడవై గర్జితవాక్కులతో చెప్పుటకు ఉపక్రమింపుము.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

తామ్–(ద్వి.ఏ.), స్వ....శీతలేన–(తృ.ఏ.), అనిలేన–(తృ.ఏ.), ఉత్థాప్య–(ల్యబన్తము), అభినవైః–(తృ.బ.), మాలతీనామ్–(ష.బ.), జాలకైః–(తృ.బ.), సమమ్–(అవ్య.), ప్రత్యాశ్వస్తామ్–(ద్వి.ఏ.), త్వత్సనాథే–(స.ఏ.), గవాక్షే–(స.ఏ.), స్థిమిత నయనామ్–(ద్వి.ఏ.), మానినీమ్–(ద్వి.ఏ.), విద్యుద్గర్భః–(ప్ర.ఏ.), ధీరః–(ప్ర.ఏ.), స్తనితవచనై–(తృ.బ.), వక్తుమ్–(కృత్తు), ప్రక్రమేథాః–(క్రియ).

2) సమాసములు:–

అ) జలస్య కణికాః(ష.త.), జలకణికాః, తాభిః శీతలః, జలకణికాశీతలః (తృ.త.), తేన జలకణికాశీతలేన,

ఆ) విద్యుత్ గర్భః యస్య సః (బహువ్రీహిః).

ఇ) స్థిమితే నయనే యస్యాః సా, తామ్, (బహువ్రీహిః)

ఈ) త్వయా సనాథః, త్వత్సనాథః, (తృ.త.), తస్మిన్ త్వత్సనాథే.

ఉ) స్తనితాని ఏవ వచనాని, తైః (రూపకసమాసః) స్తనితవచనైః.

3) పాఠాంతరములు:– 1) తాముత్థాప్య>ప్రోత్థాప్యైనాం, 2) స్వజల>సజల, 3) ప్రత్యాశ్వస్తామ్>ప్రత్యస్వస్థామ్, 4) జాలకైర్మాలతీనామ్>మాలతీనాం రజోభిః, 5) విద్యుద్గర్భః స్తిమితనయనామ్,విద్యుద్గర్భో నిహితనయనామ్, విద్యుద్గర్భస్తనితనయనామ్, విద్యుద్గర్భస్తిమితనయనామ్, విద్యున్నేత్రస్తిమితనయనామ్, 6) ధీరః స్తనితవచనైః> ధీరధ్వనిత వచనైః, ధీరస్తనితవచనైః, ధీరస్తనితవచనః.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **విద్యుద్గర్భః స్తిమితనయనామ్>విద్యుద్గర్భస్తిమితనయనామ్.**

1) **'సారోద్ధారిణి'** – *"కథంభూతస్త్వం విద్యుద్గర్భః విద్యుత్ గర్భే మధ్యే యస్య సః స్త్రీద్వితీయః। పరనారీ సంభాషణమేకాకినో నోచితమ్। అథ హే విద్యుద్గర్భ! అన్తర్గూఢవిద్యుతా భవతా భావ్యం అన్యథా భీరుత్వాత్సా భేష్యతీతి । ...."*

2) **'కళ్యాణమల్ల'** – *"హే విద్యుద్గర్భ విద్యుద్గర్భే యస్య సః। తథా సంబోధన ద్వారేణోపదేశం దదాతి । భవతా అన్తర్గతవిద్యుతా తత్ర భవితవ్యమితి భావః। అన్యథా భీరుస్వభావత్వాద్వనితానామ్। సా భేష్యతీతి।"*

3) **'మహిమ'**–*"విద్యుద్గర్భే విద్యుత్సౌదామినీ గర్భే మధ్యే యస్యాసౌ విద్యుద్గర్భః। తస్య సంబోధనం హే విద్యుద్గర్భ । ఇతి సంబోధనద్వారేణోపదేశం దదాతి! హే మేఘ సౌదామినీ గర్భే ఏవ స్థాప్య బహిర్న ప్రకాశ్య కథం విద్యుద్దామ చమత్కారచేష్టితైః సా భేష్యతి అత ఏవ భీరుతయా అబలత్వేన తస్యా ధైర్యే కుతః।" > Nandargikar.*

ఆ) **మానినీ:**–1) A woman possessed of self-respect, a strong-minded, resolute, or proud woman (in a good sense) - Apte.

2) *శ్లో॥ ఇయం మహేన్ద్ర ప్రభృతీనధిశ్రియ–శ్చతుర్దిగీశా నవమత్య**మానినీ**।*
అరూపహార్యం మదనస్య నిగ్రహాత్–పినాకపాణిం పతిమాప్తుమిచ్ఛతి॥

కుమారసమ్భవమ్–5.53 > పార్వత్యా ప్రత్యుత్తరీకరణే సఖీం ప్రతి నిర్దేశనమ్> "అభిమానవతి యగు పార్వతి, అధిక ఐశ్వర్యముగల ఇంద్రాది దిక్పాలకులను తిరస్కరించి, మన్మథుని అణచినందువలన, సౌందర్యముచే వంచింప శక్యముకాని వాడును, పినాకపాణిని భర్తగా పొందుటకు ఇచ్ఛగించుచున్నది".

5) క్రియారూపములు:– 1) ప్రక్రమేథాః – ప్ర – ఉపసర్గ.

1) ప్రక్రమేథాః – 'ప్ర' – ఉపసర్గపూర్వక 'క్రమ' ధాతువు, "ప్రోపాభ్యాం సమర్థాభ్యామ్' అను సూత్రము 'ఆరంభించు' అను అర్థములో 'ఆత్మనేపది' గా వచ్చును.

a) క్రమ–పాదవిక్షేపే–సకర్మకమ్–సేట్, పరస్మైపదీ–భ్వాదిప్రకరణమ్.
ఆత్మనేపదీ–విధిలిఙ్, మ.పు.ఏ.వ. –**ప్రక్రమేథాః**–ప్రక్రమేయాథామ్–ప్రక్రమేధ్వమ్.

6) అలంకారములు:- ఇందు 1) 'జాలకైః సమమ్' అనుచోట 'సహోక్త్యలంకారము'ను, 2) 'స్తనిత' మందు వాగారోపణ ప్రకృతోపయోగియగుటచే 'పరిణామాలంకారము'ను 3) అన్యోన్యనిరపేక్షతన 'సంసృష్ట్యలంకారము' ను చెప్పదగును.

1) లక్షణమ్:- *"వస్తుద్వయక్రియయోస్తుల్యకాలయోరేకపదాభిధానం సహోక్తిః"*

"వస్తుద్వయక్రియయోస్తుల్యకాలయోరేకేన పదేనాభిధానం సహార్థశబ్దసామర్థ్యాత్ సహోక్తిః" -కావ్యాలంకారసూత్రాణి -(6.28)

"ఒకేకాలమున జరిగిన రెండు వస్తువుల క్రియలను ఒకపదముచే చెప్పుట సహోక్తి".

2) లక్షణమ్:- *"పరిణామః క్రియార్థశ్చేద్విషయీ విషయాత్మనా।*
ప్రసన్నేన దృగబ్జేన వీక్షతే మదిరేక్షణా॥" - కువలయానన్దః - 21

యత్రారోప్యమాణో విషయీ కిఞ్చిత్ కార్యోపయోగిత్వేన నిబధ్యమానః స్వతస్తస్య తదుపయోగిత్వాసమ్భవాత్ప్రకృతాత్మనా పరిణతిమపేక్షతే తత్ర ***పరిణామాలఙ్కారః***

సఞ్జీవినీవ్యాఖ్యా:- తామితి। తాం ప్రియాం స్వస్య జలకణికాభిర్జలబిన్దుభిః శీతలేనానిలే నోత్థాప్య ప్రబోధ్య, ఏతేన తస్యాః ప్రభుత్వాద్వ్యజనానిలసమాధిర్వ్యజ్యతే । యథాహ భోజరాజః--"మృదుభిర్మర్దనైః పాదే శీతలైర్వ్యజనైస్తనౌ । శ్రుతౌ చ మధురైర్గీతైర్నిద్రాతో బోధయేత్ప్రభుమ్ ॥" ఇతి । అభినవైర్న్యూతనైర్మాలతీనాం జాలకైః సమం జాతీముకులైః సహ । "సుమనా మాలతీ జాతిః" ఇతి । "సాకం సత్రా సమం సహ" ఇతి । "క్షారకో జాలకం క్లీబే కలికా కోరకః పుమాన్" ఇతి చామరః। ప్రత్యాశ్వస్తాం సుస్థితామ్ । అన్యచ్చ పునరుచ్ఛ్వసితామ్। శ్వసేః కర్తరి క్తః । **"ఆదితశ్చ"** ఇతి చకారాదిట్ప్రతిషేధః। ఏతేనాస్యాః కుసుమసౌకుమార్యం గమ్యతే । త్వత్సనాథే త్వత్సహితే। "సనాథం ప్రభు మిత్యాహుః సహితే చిత్తతాపిని" ఇతి శబ్దార్ణవే। గవాక్షే స్తిమితనయనాం 'కోఽసావితి విస్మయాన్నిశ్చల నేత్రాం మానినీం మనస్వినీమ్ । జనానౌచిత్యాసహిష్ణుమిత్యర్థః । విద్యుద్గర్భో ఽన్తఃస్థో యస్య స విద్యుద్గర్భః, అన్తర్లీనవిద్యుత్క ఇత్యర్థః। "గర్భోఽపవరకేఽన్తఃస్థే గర్భోఽగ్నౌ కుక్షిణో ఽర్భకే" ఇతి శబ్దార్ణవే। దృష్టిప్రతివాతేన వక్తుర్ముఖావలోకన ప్రతిబన్ధకత్వాన్న విద్యుతా ద్యోతితవ్యమితి భావః। ధీరో ధైర్యవిశిష్టశ్చ సన్। అన్యథాశీలత్వాదినైతదనాశ్వాసన ప్రసఙ్గాదితి భావః। స్తనితవచనైః స్తనితాన్యేవ వచనాని తైర్వక్తుం ప్రక్రమేథా ఉపక్రమస్వ। విధ్యర్థే లిఙ్ । "ప్రోపాభ్యాం సమర్థాభ్యామ్" (పా. 1.3.42) ఇత్యాత్మనేపదమ్ ॥ 94 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:- తర్హి కదా వక్తవ్యేత్యాహ -- తాముత్థాప్యేతి । హే ఇన్ద్రద్యుమ్న! నిశీథాదనన్తరం తృతీయప్రహరే సుషుప్త్యా పరమాత్మానుభవజనితా నిద్రా శ్రీరూపస్వ జలకణికయా శీతలేనానిలేన ప్రాణపవనేన । త్వయా సనాథే గవాక్షే గవాక్షాకారే సజీవాత్మని దేహే । అభినవైర్మాలతీనాం జాలకైః కోరకైః సమం సహ ప్రత్యాశ్వస్తాం తాం సరస్వతీ ముత్థాప్య ప్రసాద్య । రాత్రేరన్త్యామే హి మాలతీకోరకాః పుష్యన్తి । తత్ర కవీనామపివుద్ధినై

ర్మల్యాత్సరస్వతీ ప్రాదుర్భవతి । తృతీయప్రహరానన్తరముపరి సన్ధ్యాయాః సారస్వతే కాలే। ధీరైస్తనితైః ఉచ్చైర్వచనైస్తాం వాచం నామకీర్తనగుణానువాదాదిరూపాం వక్ష్యమాణస్తుతి రూపాం వక్తుం ప్రక్రమేథాః స్తుహీత్యర్థః । సరస్వతీ కిమ్భూతా । మానో౽స్త్యస్యాం బ్రహ్మాదీనా మితి తథా తామ్ । విద్యుత్ కమ్ప ఇవ స్తిమితం నయనం యస్యాస్తామ్ ॥ 94 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథ తామవసరే ప్రబోధ్య, సన్దేశశ్రవణాయాభిముఖీకుర్విత్యాహ–– తాముత్థాప్యేత్యాది । తాం స్వప్నసమాగమసుఖనిర్వృతామ్ । ఉత్థాప్య ప్రబోధ్య। స్వజలకణికాశీతలేన త్వదుదరనిర్గతత్వేన త్వత్సమ్బన్ధిజలబిన్దుసంసర్గశిశిరేణ । ప్రత్యాశ్వస్తాం స్వప్నసమాగమసుఖభఙ్గప్రతినవీకృతవిరహదుఃఖతయా శనైః పునరుపపన్నప్రసాదామ్। మాలతీజాలకానాం తు ప్రత్యాశ్వాసో నామ దివాతనసన్తాపగ్లానివిరహేణోల్లాసః। సమం సహ, తేషామపి ప్రదోషసమయే వికాసాత్। తతశ్చ తస్యా అపి సన్తాపాసహసౌకుమార్యత్వం ధ్వన్యతే । అభినవైః తత్కాలవికసితైః। జాలకైః కుట్మలైః, సమూహైర్వా। మాలతీ జాతిః। దుఃఖావహేనాపి జలదపవనేన విరహిణ్యాః సమాశ్వాసనకథనం తస్య స్వభావతః సన్తప్తశరీరనిర్వాపకత్వాద్విరహదుఃఖస్య సన్దేశేనానన్తరమేవ నిర్వాపయిష్యమాణత్వాచ్చేతి గ్రాహ్యమ్ । విద్యుద్గర్భః ఉదరనియమితతటిల్లతః । తత్ఫలమాహ –– స్తిమితనయనామ్ అతర్కితోపనతేన భవద్దర్శనేన విస్మయచిన్తౌత్సుక్యాదివివశతయా నిశ్చలన్యస్తదృష్టిమ్, తటితో బహిః స్ఫురణే స్తిమితనయనాత్వం న సమ్భవతీతి భావః । త్వత్సనాథే త్వయా నాథవతి, సహిత ఇత్యర్థః । గవాక్షే వాతాయనే । ధీర ఆవిష్కృతేన్ద్రియేతి వచనౌచిత్యమ్ । అథ వా, ధీరస్తనితవచనైః గమ్భీరగర్జితరూపైర్వాక్యైః । మానినీం స్వచారిత్రపరిరక్షణాభిమానశాలినీమ్, తతో౽పి తవ తయా సంలాపే న దోష ఇతి భావః। అథ వా,ఏతావతో దివసాన్ దుఃఖి–తాయా మమాశ్వాసనాయ వార్తామాత్రమపి న కస్యచిన్ముఖేన కఠినహృదయేన ప్రేషితమితి మయి ప్రణయప్రకోపవతీమిత్యర్థః । వక్తుం ప్రక్రమేథా ఇతి । 'ఏవం బ్రూయాః' ఇతి వక్ష్యమాణస్య సన్దేశస్యావసరలాభాయాభిముఖీకుర్విత్యర్థః । అత్ర సహోక్తిరలఙ్కారః॥94॥

శ్లో॥ భర్తుర్మిత్రం ప్రియమవిధవే! విద్ధి మామమ్బువాహం
తత్సన్దేశైర్హృదయనిహితైరాగతం త్వత్సమీపమ్।
యో బృన్దాని త్వరయతి పథి శ్రామ్యతాం ప్రోషితానాం
మన్ద్రస్నిగ్ధైర్ధ్వనిభిరబలావేణిమోక్షోత్సుకాని॥ 95

– మృణాలినీ వ్యాఖ్యా –

పదవిభాగము:– భర్తుః,+మిత్రమ్, ప్రియమ్, అవిధవే!, విద్ధి, మామ్, అమ్బువాహమ్, తత్–సన్దేశైః,+హృదయ–నిహితైః, ఆగతమ్, త్వత్–సమీపమ్। యః, బృన్దాని, త్వరయతి, పథి, శ్రామ్యతామ్, ప్రోషితానామ్, మన్ద్ర–స్నిగ్ధైః,+ధ్వనిభిః,+అబలా–వేణి–మోక్ష+ఉత్సుకాని॥

ప్రతిపదార్థము:– హే అవిధవే! – ఓ సౌభాగ్యవతీ!

మామ్ = నన్ను,
భర్తుః = నీ భర్తకు,
ప్రియమ్ మిత్రమ్ = ప్రేమగల మిత్రుడుగాను,
హృదయ–నిహితైః = హృదయమున పదిలపఱచబడిన,
తత్–సన్దేశైః = అతని వార్తలతో,
త్వత్–సమీపమ్ = నీ సమీపమునకు,
ఆగతమ్ = వచ్చిన,
అమ్బువాహమ్ = మేఘునిగా,
విద్ధి = తెలిసికొనుము.
యః = ఏ మేఘుడు,
అబలా–వేణి–మోక్షోత్సుకాని= స్త్రీలకేశబంధములను విప్పుటయందు ఆసక్తులైన,
పథి = మార్గమున,
శ్రామ్యతామ్ = ఖేదపడుచున్న,
ప్రోషితానామ్ = దేశాంతరగతులైన వారియొక్క,
బృన్దాని = సమూహములను,
మన్ద్ర–స్నిగ్ధైః = గంభీరములు, మధురములు నగు,
ధ్వనిభిః = గర్జనలచే,
త్వరయతి = త్వరపెట్టుచున్నాడు.

తాత్పర్యము:– ఓ సౌభాగ్యవతీ! నన్ను నీ భర్తకు ప్రేమగల మిత్రుడుగా, హృదయమున పదిలపఱచబడిన అతని వార్తలతో నీ సమీపమునకు వచ్చిన మేఘునిగా తెలిసికొనుము. ఏ మేఘుడు స్త్రీ కేశబంధములను విప్పుటయందు ఆసక్తులైన, మార్గమున ఖేదపడుచున్న దేశాంతరగతులైన వారియొక్క సమూహములను, గంభీరములు, మధురములునగు గర్జనలచే త్వరపెట్టుచున్నాడు.

- పదాదర్శః -

1) విభక్తులు–అవ్యయములు–కృత్తులు–క్రియలు:–

మామ్–(ద్వి.ఏ.), భర్తుః–(ష.ఏ.), ప్రియమ్, మిత్రమ్–(ద్వి.ఏ.), హృదయనిహితైః–(తృ.బ.), తత్సన్దేశైః–(తృ.బ.), త్వత్సమీపమ్–(సహాయక క్రియ), ఆగతమ్– (ద్వి.ఏ.), అమ్బువాహమ్–(ద్వి.ఏ.), విధి–(క్రియ), యః–(ప్ర.ఏ.), అబలా....కాని– (ద్వి.బ.), పథి–(స.ఏ.), శ్రామ్యతామ్–(ష.బ.), ప్రోషితానామ్–(ష.బ.), బృన్దాని– (ద్వి.బ.), మన్ద్రస్నిగ్ధైః–(తృ.బ.), ధ్వనిభిః–(తృ.బ.), త్వరయతి–(క్రియ).

2) సమాసములు:–

అ) విగతః ధవః యస్యాః సా విధవా (బహువ్రీహిః), న విధవా (బహువ్రీహిః), అవిధవా, తత్సమ్బుద్ధౌ, (నఞ్ సమాసః).

ఆ) హృదయే నిహితాః, హృదయనిహితాః, తైః, హృదయనిహితైః, (స.త.)

ఇ) మన్ద్రాశ్చ తే స్నిగ్ధాః, తైః, (కర్మధారయః), మన్ద్రస్నిగ్ధైః.

ఈ) అబలానాం వేణయః (ష.త.), అబలావేణయః, తాసాం మోక్షః, (ష.త.) అబలావేణి మోక్షః, తస్మిన్ ఉత్సుకాని, అబలావేణిమోక్షోత్సుకాని, (స.త.)

3) పాఠాంతరములు:– 1) అవిధవే > అభిదధే, 2) తత్సన్దేశైర్హృదయనిహితైః > తత్సందేశైర్మనసినిహితై, తత్సందేశాద్ హృదయనిహితాత్, త్వత్సన్దేశాన్మనసి నిహితాత్. తత్సందేశన్మనసి నిహితాత్, 3) మన్ద్ర > మన్త్ర, సాన్ద్ర, 4) మన్ద్రస్నిగ్ధైర్ధ్వనిభిః > మన్ద్రస్నిగ్ధధ్వనిభిః.

4) పదవ్యుత్పత్తి–నిఘంటుప్రమాణములు–కావ్యప్రయోగములు:–

అ) **అంబువాహమ్ –** 1) అమ్బువహతీత్యమ్బువాహః, తమ్ అమ్బువాహమ్. అమ్బువాహమ్ – అమ్బువాహౌ–అమ్బువాహాన్, అమ్బువాహశబ్దః, అకారాన్తః పుంలిఙ్గో ద్వితీయైకవచనాన్తః.

2) శ్లో॥ *తతశ్శరచ్చన్ద్రకరాభిరామై–రుత్సర్పిభిః ప్రాంశుమివాంశుజాలైః।*
బిభ్రాణమానీలరుచం పిశఙ్గీ–ర్జటాస్తటిత్వన్తమివామ్బువాహమ్॥

"పిమ్మట శరచ్చన్ద్రుని కిరణములవలె ఆహ్లాదకరములైనట్టియు, ప్రసరించుచున్నట్టి కిరణములయొక్క సమూహములచే ఉన్నతుడువలె నున్నట్టియు, నల్లనికాన్తిని కల్గినట్టియు, పచ్చనైన జడలను ధరించునట్టియు, మెఱుపులు కలిగిన మేఘమువలె నున్నట్టియు, > ఇది శ్రీవ్యాసభగవానుని స్వరూపము. – *కిరాతార్జునీయము–3.1.*

ఆ) **మన్ద్రః** – ఉణాదిసూత్రమ్– 2–13

1) *"స్ఫాయితఞ్చివఞ్చిశకిక్షిపిక్షుదిసృపితృపిదృపివన్ద్యున్దిశ్వితివృత్యజినీపదిమదిముదిఖిదిఛిదిభిదిమన్దిచన్దిదహిదసిదమ్భివసివాశిశోఙ్హసిసిధిశుభిభ్యోరక్"॥ స్ఫారమ్। తక్రమ్। వక్రః। శక్రః। క్షిప్రమ్। క్షుద్రః। సృప్రః। తృప్రః। దృప్రః వన్ద్రః। ఉద్రః। శ్విత్రమ్। వృత్రః। వీరః। నీరమ్। పద్రః। మద్రః। ముద్రా। ఖిద్రః। ఛిద్రమ్। భిద్రమ్।* ***మన్ద్రః।*** *చన్ద్రః। దహ్రః। దస్రః। దభ్రః। ఉస్రః। వాశ్రః। శీరః। హస్రః। సిధ్రః । శుభ్రమ్.*

2) మన్దతే స్తౌతీతి **మన్ద్రః**, *గమ్భీరధ్వనిర్వా।*

3) శ్లో॥ *యమాత్మనస్సద్మని సన్నికృష్టో–***మన్ద్ర***ధ్వనిత్యాజితయామతూర్యః।*
ప్రాసాదవాతాయనదృశ్యవీచిః–ప్రబోధయత్యర్ణవ ఏవ సుప్తమ్॥

"తన గృహమునందు శయించిన ఏ హేమాంగదరాజును, ఆ ప్రాసాదగవాక్షాలలో నుండి కనబడెడు అలలు గల సముద్రుడు కాలము సూచించుటకై ప్రతిజామునకు వాయింపబడెడి వాద్యముల ధ్వనిని మించి తన గమ్భీరమైన మ్రోతవలన నిదుర లేపుచున్నాడు".

5) క్రియారూపములు:– 1) విద్ధి, 2) త్వరయతి.

1) (విద్) విద–జ్ఞానే–తెలియుట–అదాదిప్రకరణమ్–సకర్మకమ్–సేట్, పరస్మైపదీ లోట్–మ.పు.ఏ.వ. –**విద్ధి / విత్తాత్**–విత్తమ్–విత్త.

2) ఞిత్వరా – సమ్భ్రమే–అకర్మకమ్–సేట్–భ్వాదిప్రకరణమ్–ఆత్మనేపదీ. ణిజన్తమ్– పరస్మైపదీ– లట్ – ప్ర.పు.ఏ.వ. –**త్వరయతి**–త్వరయతః–త్వరయన్తి।

6) అలంకారములు:– ఇందు 'అవిధవే' యను సంభోదనము భర్తృసజీవత్వసూచకము అగుటచే 'పరికరాలంకారము'న్నదని చెప్పదగును.

లక్షణమ్:– *"విలసతి విశేషణానాం – ప్రతీయమానార్థగర్భతా యత్ర।*
సహృదయహృదయాహ్లాదీ – పరికరనామా స నిర్దిష్టః॥

"విశేషణములు ప్రతీయమానార్థగర్భములుగా నుండునేని 'పరికరము' అను అలంకార మగును." సాభిప్రాయవిశేషణములతో నుండుట పరికరాలంకార మగును.

–ఏకావళి – మాధవీయవివృతి.

సఞ్జీవినీవ్యాఖ్యా:– సమ్ప్రతి దూతస్య శ్రోతృజనాభిముఖీకరణచాతురీముపదిశతి– భర్తురితి। విధవా గతభర్తుకా, న భవతీత్యవిధవా సభర్తృకా, హే అవిధవే! అనేన భర్తృజీవనసూచనా దనిష్టాశఙ్కాం వారయతి । మాం భర్తుస్తవ పత్యుః ప్రియం మిత్రం ప్రియసుహృదమ్ । తత్రాపి హృదయనిహితైర్మనసి స్థాపితైస్తత్సన్దేశైస్తస్య భర్తుః సన్దేశైస్త్వత్సమీపమాగతమ్ । భర్తుః సన్దేశకథనార్థమాగతమిత్యర్థః। అమ్బువాహం మేఘం విద్ధి జానీహి। న కేవలమహం వార్తాహరః, కిన్తు ఘటకోఽపీత్యాశయేనాహ ––యోఽమ్బువాహో మేఘో మన్ద్రస్నిగ్ధైః స్నిగ్ధగమ్భీరైర్ధ్వనిభిర్గర్జితైః కరణైః అబలానాం స్త్రీణాం వేణయస్తాసాం మోక్షే మోచన ఉత్సుకాని పథి శ్రామ్యతాం శ్రాన్తిమాపన్నానాం ప్రోషితానాం ప్రవాసినామ్, పాన్థానామిత్యర్థః । వృన్దాని సఙ్ఘాస్త్వరయతి । పాన్థోపకారిణో మే కిము వక్తవ్యం సుహృదుపకారిత్వమితి భావః ॥ 95 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– అథ సప్తదశశ్లోకీ వ్యాఖ్యాయతే। అష్టాఙ్గో యోగో మోక్షసాధన మిత్యష్టాఙ్గయోగముక్త్వా శ్రీమాన్ శ్రీ జగన్నాథః స్వముఖేన భక్తచూడామణిమిన్ద్రద్యుమ్నం భక్తవాత్సల్యేనేదానీం చతుర్థామూర్త్యుపాసనరూపం యోగచూడామణిమాహ–భర్తుర్మిత్ర మితి । హే అవిధ! నవిద్యతే విధా ఏతాదృగితి ప్రకారో యస్య సనిరాకార ఇత్యర్థః । హే జగన్నాథ! తవ ప్రియం – పూజానామకీర్తనాదికం పరలోకోపకారిత్వాత్ మిత్రం హితం, భర్తు–(స్త్రీ శ్వియ్యేన దధానస్య) త్వద్భక్తస్యామ్బువాహ మమ్బు వహన్తం మాం త్వం వేవిద్ధి । త్వద్భృత్యభృత్యం మాం విద్ధి। విద జ్ఞాన ఇత్యస్య యఙ్లుకి లోట్ మధ్యమపురుషైకవచనే రూపమ్ । తతః కిమ్ ? తస్య మద్గురోః సన్దేశాదుపదేశవచనాత్ త్వద్భక్తియోగరూపాత్ మనసి నిహితాత్ సాదరం గృహీతాత్సమీపమాగతం మామిత్యస్య విశేషణమ్ । యో భక్తియోగః మద్గురుస్తద్భృత్యో వా। పథి శ్రుతిస్మృత్యుదితమార్గే ప్రోషితానాం ప్రస్థితానాం

శ్రామ్యతాం భోగాయాఽపవర్గాయ చ తపస్యతాం జనానాం వృన్దాని । "శ్రము తపసి ఖేదే చ" యథాక్రమం మన్ద్రస్నిగ్ధైర్ధ్వనిభిర్విత్తవ్యయాయాసాదికం వినైవ త్వద్గుణానువాద శబ్దైరేవ భోగార్థినామవలావేణ్యుత్సుకాని అపవర్గార్థినాం మోక్షోత్సుకాని నిఃశ్రేయసోత్సుకాని త్వరయతి । శ్రుతిస్మృత్యుక్తమార్గేణాతివిలమ్బేన భోగాపవర్గౌ సన్దిగ్ధౌ । భక్త్యా తు తత్క్షణమేవేత్యర్థః ॥ 95 ॥

విద్యుల్లతావ్యాఖ్యా:- అథ అభీష్టవస్తుసంకీర్తనరూపమభిముఖీకరణప్రకారమాహ -- భర్తురితి। భర్తురితి, న కేవలం ప్రియేతి తస్య మదన ఏవ, అపి తు ధర్మపత్నీతి శోకోఽపి త్వద్విరహే వర్తత ఇతి ద్యోత్యతే, **'పత్నీ నష్టేతి శోకేన ప్రియేతి మదనేన చ'** ఇతి శ్రీరామాయణోక్తేః । అతశ్చ తవ ధర్మపత్న్యాః సమాశ్వాసనమవశ్యకర్తవ్యమేవ తస్యేతి ద్యోత్యతే । మిత్రం సుహృదమ్, ఈదృశేషు కార్యేషు మిత్రాణామేవాధికృతత్వాత్ । తేషామప్యపణ్డితత్వానాత్మవిత్త్వాదిదోషవత్త్వాదప్రియత్వే బాహ్యత్వమాశఙ్క్యాహ--ప్రియ మితి । నిర్ఘోషోఽయమితి మాం హృదయనిర్విశేషం మన్యమానః పరమమన్త్రేష్వన్తరఙ్గీ- కరోతీత్యర్థః, **'నాసుహృత్పరమం మన్త్రం భారతార్హతి వేదితుమ్ । అపణ్డితో వాపి సుహృత్పణ్డితో వాప్యనాత్మవాన్'** ఇతి మహాభారతోక్తేః। అవిధవే జీవద్భర్తృకే ఇత్యామన్త్రణేనైవ తవ ప్రాణసమో జీవత్యేవ, న ఖలు తజ్జీవితే త్వయా శఙ్కా కర్తవ్యేతి తస్యా హృదయమవ స్థాపయతి, సతి ధర్మిణి ధర్మాశ్చిన్త్యన్త ఇత్యన్యేషాం విశేషాణామత్వరయైవ వక్తవ్యత్వాత్। విద్ధి విజానీహి । అమ్బువాహమితి, స్వభావత ఏవ పరోపకారైకపరత్వం ద్యోతయన్, విశ్వాస్యతామాత్మనః ప్రకాశయతి । అథ కిం తన్మిత్రత్వమాత్రేణ మద్దర్శనాయాగత ఇతి చేత్తత్రాహ--తత్సన్దేశాత్ తదీయాత్ త్వద్విషయాత్సన్దేశాద్ధేతోః । మనసి నిహితాత్ న తు లేఖార్పితాత్ । అనేన మమ నిసృష్టార్థతామాప్తతాం చావగమ్య మన్ముఖే తేన దత్తో మయా చావధానేన హృదయే నిక్షిప్త ఇతి ద్యోత్యతే । త్వత్సమీపమ్ ఆగతం త్వద్దర్శనమేవ ప్రధానప్రయోజనత్వేనోద్దిశ్య దూరదేశాదాగతమ్, న పునరానుషఙ్గికత్వద్దర్శనార్థమిత్యనేన తద్దర్శనస్య గౌరవం ధ్వనితమ్ । అచిరాచ్చ త్వయా సహ తం ఘటయిష్యామీతి ద్యోతయన్, ఆత్మనో విరహిజనసఙ్ఘటనవ్యాపారసామర్థ్యమాహ--య ఇతి । బృన్దాని సమూహాన్। అనేన వివిధకార్యవ్యగ్రచేతసామనేకేషాం జనానాం తత్తత్కార్యోపేక్షణేన సమ్భూయ నివర్తనం సూచితమ్ । త్వరయతి శీఘ్రగమనాయ ప్రేరయతి । పథి శ్రామ్యతాం స్థపుటగిరికటక సరిదవటతరువిటపాదిసఙ్కటే మార్గే సీదతామ్ । అనేన తాదృశక్లేశశతానిరూపణేనైవ తేషామవిశ్రమం ప్రవృత్తిర్వ్యజ్యతే । అధ్వగానాం పథికానామ్, అర్థాద్విరహిణామితి లభ్యతే। మన్ద్రస్నిగ్ధైః గమ్భీరైరరుక్షైశ్చ । ధ్వనిభిః గర్జితశబ్దైః । ధ్వనిభిరితి, త్వరణకార్యసౌకర్యం సూచ్యతే । బహువచనేన ఖేదేఽపి తేషాం మధ్యే విలమ్బచిన్తాపరిహారాయ ధ్వనిపరమ్పరయా విభీషికా ద్యోత్యతే । త్వరాయా హేతుమాహ--అబలావేణిమోక్షోత్సుకానీతి । విరహవ్యక్త దౌర్బల్యానాం ప్రేయసీనామేతచ్ఛబ్దశ్రవణే జీవితసంశయోఽపి స్యాదితి ఆశఙ్క్య తత్పరిహారాయ ఝటిత్యుపగమేన తాసామేకవేణీబన్ధనోద్వేష్టనార్థముత్కణ్ఠితానీత్యర్థః।

త్వరయతి న పునస్త్వరయామీతి పరోక్షనిర్దేశః ప్రసిద్ధామ్బువాహస్వభావప్రతిపాదనేన సహృదయసంవాదమస్యాః సమ్పాద్య స్వస్య తద్భావప్రకాశనాత్స్వసామర్థ్యే విస్రమ్భ జననాయ। యస్త్వరయతి, తమమ్బువాహం మాం త్వత్సమీపమాగతం విద్ధీత్యుక్తేః, అత్రాపి మమ శక్తిరస్త్యేవ, కిం తు విధివిహితస్యావధేరలఙ్ఘ్యత్వాత్తదీయదూతత్వేనాగతోఽస్మి, కిం కరోమి మాన్యశీలే, నాన్యా గతిరస్తీత్యనుకమ్పా సన్తాపశ్చ ధ్వన్యతే । అత్రాప్రస్తుత ప్రశంసాలఙ్కారః, కార్యద్వారేణ స్వసామర్థ్యస్య కారణస్య ప్రతిపాదనాత్ ॥ 95 ॥

శ్లో॥ ఇత్యాఖ్యాతే పవనతనయం మైథిలీవోన్ముఖీ సా
త్వాముత్కణ్ఠోచ్ఛ్వసితహృదయా వీక్ష్య సమ్భావ్య చైవ।
శ్రోష్యత్యస్మాత్పరమవహితా సౌమ్య! సీమన్తినీనాం
కాన్తోదన్తస్సుహృదుపనతః సఙ్గమాత్కిఞ్చిదూనః॥ 96

- మృణాలినీ వ్యాఖ్యా -

పదవిభాగము:- ఇతి,+ఆఖ్యాతే, పవన-తనయమ్, మైథిలీ,+ఇవ,+ఉన్ముఖీ, సా, త్వామ్,+ఉత్కణ్ఠ+ఉచ్ఛ్వసిత-హృదయా, వీక్ష్య, సంభావ్య, చ,+ఏవ। శ్రోష్యతి,+అస్మాత్,+పరమ్, అవహితా, సౌమ్య! సీమన్తినీనామ్, కాన్త+ఉదన్తః, సుహృత్,+ఉపనతః, సఙ్గమాత్, కిఞ్చిత్,+ఊనః॥

ప్రతిపదార్థము:- హే సౌమ్య! - ఓ సాధుస్వభావా! మేఘుడా!

ఇతి = ఇలాగున,
అఖ్యాతే (సతి) = చెప్పినవాడవు కాగా,
పవన-తనయమ్ = హనుమంతుని,
మైథిలీ+ఇవ = జానకివలె,
సా = ఆ నా ప్రియతమ,
ఉన్ముఖీ = మొగమును ఎత్తినదై,
ఉత్కణ్ఠ+ఉచ్ఛ్వసిత-హృదయా= ఔత్సుక్యముచే వికసించిన మనసుగలదై,
త్వామ్ = నిన్ను,
వీక్ష్య = చూచి,
సంభావ్య చ = గౌరవించియు,
అస్మాత్ పరమ్ = ఇట్లు నిన్ను తెలిసికొన్న తరువాత,
అవహితా ఏవ (సతీ) = ఏమఱుపాటు లేనిదే యగుచు,
శ్రోష్యతి = వినును,
సీమన్తినీనామ్ = కాంతలకు,
సుహృత్-ఉపనతః = మిత్రుని ద్వారా వచ్చిన,
కాన్త+ఉదన్తః = కాన్తుని వృత్తాంతము,
సఙ్గమాత్ = కామకలాపము కంటె,
కిఞ్చిత్ ఊనః = కొంచెము తక్కువ.

తాత్పర్యము: – ఓ స్వాదుస్వభావా, మేఘుడా! ఇలాగున చెప్పినవాడవు కాగా, హనుమంతుని జానకివలెను, ఆ నా ప్రియతమ మొగమును ఎత్తినదై ఔత్సుక్యముచే వికసించిన మనసుగలదై, నిన్ను చూచి గౌరవించియు, ఇట్లు నిన్ను తెలిసికున్న తరువాత ఏమఱపాటులేనిదే యగుచు వినును. కాంతలకు మిత్రుని ద్వారా వచ్చిన కాన్తుని వృత్తాన్తము కామకలాపము కంటె కొంచెము తక్కువ.

- పదాదర్శః -

1) విభక్తులు –అవ్యయములు –కృత్తులు –క్రియలు: –

ఇతి –(అవ్య.), ఆఖ్యాతే –(స.ఏ.), పవనతనయమ్ –(ద్వి.ఏ.), మైథిలీ –(ప్ర.ఏ.), ఇవ –(అవ్య.), సా –(ప్ర.ఏ.), ఉన్ముఖీ –(ప్ర.ఏ.), ఉత్కణ్ఠోచ్ఛ్వసితహృదయా –(ప్ర.ఏ.), త్వామ్ –(ద్వి.ఏ.), వీక్ష్య –(కృత్తు), సంభావ్య –(ల్యబన్తము), చ –(అవ్య.), అస్మాత్ –(పం.ఏ.), పరమ్ –(అవ్య.), అవహితా –(ప్ర.ఏ.), కాన్తోదన్తః –(ప్ర.ఏ.), సఙ్గమాత్ –(పం.ఏ.), కిఞ్చిత్ –(అవ్య.), ఊనః –(ప్ర.ఏ.).

2) సమాసములు: –

అ) పవనస్య తనయః, పవనతనయః, (ష.త.) తమ్, పవనతనయమ్.

ఆ) ఉన్నతం ముఖం యస్యాః సా, (బహువ్రీహిః) ఉన్ముఖీ.

ఇ) ఉచ్ఛ్వసితం హృదయం యస్యాః సా, (బహువ్రీహిః), ఉత్కణ్ఠయా ఉచ్ఛ్వసిత–హృదయా, (తృ.త.), ఉత్కణ్ఠోచ్ఛ్వసితహృదయా.

ఈ) కాన్తస్య ఉదన్తః (ష.త.) > కాన్తోదన్తః < కాన్తశ్చాసౌ ఉదన్తః, కర్మధారయః.

ఉ) సుహృదా ఉపగతః సుహృదుపగతః (తృ.త.) – పాఠాన్తరము.

3) పాఠాంతరములు: –1) తనయమ్>తనయే, 2) సంభావ్య చైవ>సంభాష్య చైవం, 3) పరమవహితా>పరమపి హితం, పరమవహితమ్, 4) సుహృదుపనతః>సుహృదుపగతః సుహృదుపహృతః, 5) కాన్తోదన్తః>కాన్తోపాన్తాత్.

4) పదవ్యుత్పత్తి –నిఘంటుప్రమాణములు –కావ్యప్రయోగములు: –

అ) **ఉన్ముఖీ –** శ్రీమద్రామాయణము–సుందరకాండము– 31.17

శ్లో॥ తతః సా వక్రకేశాన్తా (సుకేశీ కేశసంవృతమ్) క్లేశసంవృత చేతనా।
***ఉన్నమ్య వదనం** భీరుః శింశుపావృక్షమైక్షత॥*

“పిమ్మట, వంకరగా ఉన్న కేశాంతములుగల, భయస్వభావముగల, దుఃఖముతో కప్పివేయబడిన చైతన్యముగల, ఆ ‘మైథిలి’ ముఖమును ఎత్తి శింశుపావృక్షమును చూచెను.”

ఆ) **సంభావ్య చ** – 1) శ్రీమద్రామాయణము–సుందరకాండము– 36.7/8/9/10

‘మైథిలి’ ఏవిధముగ హనుమంతుని సంభావించినదో, అట్లే ‘యక్షపత్ని’ మేఘుని సంభావించుననియు యక్షుడు మేఘునకు తెలుపుట చెప్పబడినది.

శ్లో॥ విక్రాన్తస్త్వం సమర్థస్త్వం - ప్రాజ్ఞస్త్వం వానరోత్తమ! ।
యేనేదం రాక్షసపదం - త్వయైకేన ప్రధర్షితమ్॥ 7

శ్లో॥ శతయోజనవిస్తీర్ణః - సాగరో మకరాలయః।
విక్రమశ్లాఘనీయేన - క్రమతా గోష్పదీకృతః॥ 8

శ్లో॥ న హి త్వాం ప్రాకృతం మన్యే - వానరం వానరర్షభ! ।
యస్య తే నాస్తి సంత్రాసో - రావణాన్నాపి సంభ్రమః॥ 9

శ్లో॥ అర్హసే చ కపిశ్రేష్ఠ! - మయా సమభిభాషితుమ్।
యద్యసి ప్రేషితస్తేన - రామేణ విదితాత్మనా॥ 10

".......ఓ వానరశ్రేష్ఠుడా! .... నాతో మాటలాడుటకు తగియున్నావు."

2) దూతలక్షణము 'రత్నాకర' మను గ్రంథమందిట్లున్నదని 'చన్ద్రకలా' వ్యాఖ్యానము ఒక శ్లోకమును ఉదాహరించినది.

శ్లో॥ బ్రహ్మచారీ బలీ ధీరో - మాయావీ మానవర్జితః।
ధీమానుదారో నిశ్శఙ్కో - వక్తా ***దూతః*** *స్త్రియాం భవేత్॥*

ఇ) **సీమన్తినీనామ్** - 1) సీమ్నః అన్తః సీమన్తః, 2) సీమ+అన్తః>సీమన్తః, 3) 'శకన్ధ్వాదిషు పరరూపం వాచ్యమ్।, 4) సీమన్తః అస్తి ఆసాం తాః సీమన్తిన్యః, తాసామ్,సీమన్తినీనామ్,5) సీమన్త+ఇనిః+ఙీప్>'సీమన్తినీ'రూపము నిష్పన్నమగును.

6) *శ్లో॥ నిరుత్సాహం నిరానన్దం నిర్వీర్యమరినన్దనమ్।*
మా స్మ ***సీమన్తినీ*** *కాచిజ్జనయేత్ పుత్రమీదృశమ్॥*

హితోపదేశము-సుహృద్భేదము-1.7 "ఉత్సాహము, ఆనందము, పరాక్రమము మొదలైన సుగుణాలు లేనివాడూ, శత్రువులకు ఆనందం కలిగించేవాడూ ఐన కుమారుణ్ణి ఏ **కాంత**యు కనకుండు గాక!"

5) క్రియారూపములు:- 1) **శ్రోష్యతి.**

1) శ్రు-శ్రవణే-వినుట-భ్వాదిప్రకరణమ్-సకర్మకమ్-అనిట్, పరస్మైపదీ లృట్-ప్రథమపురుషైకవచనమ్-**శ్రోష్యతి**-శ్రోష్యతః-శ్రోష్యన్తి

6) అలంకారములు:- ఇందు 1) ఉపమా, 2) అర్థాన్తరన్యాసాలంకారములు చెప్పదగును.

అర్థాన్తరన్యాసాలంకారలక్షణమ్:-

కా॥ *వాక్యార్థాన్తరవిన్యాసో ముఖ్యతాత్పర్యసామ్యతః।*
జ్ఞేయః సోఽర్థాన్తరన్యాసః యః సమర్పకతయా హితః॥ (37)

వక్రోక్తిజీవితము-తృతీయోన్మేషము ఈ కారిక వృత్తిసహాయముచే కూర్పబడినదని - 'బాలానన్దినీవ్యాఖ్యా' తెలిపినది. "ప్రధాన వస్తువుయొక్క తాత్పర్యముతో సామ్యము వలన, తత్సమర్థకముగ చేయబడిన మరియొక వాక్యార్థముయొక్క విన్యాసము 'అర్థాన్తరన్యాసము' గ తెలియదగినది.

సఞ్జీవినీవ్యాఖ్యా:– భర్తృసఖ్యాదిజ్ఞాపనస్య ఫలమాహ – ఇతీతి । ఇత్యేవమాఖ్యాతే సతి పవనతనయం హనూమన్తం మైథిలీవ సీతేవ సా మత్ప్రియా। ఉన్ముఖ్యుత్కణ్ఠ్యౌత్సుక్యే-నోచ్ఛ్వసితహృదయా వికసితచిత్తా సతీ త్వాం వీక్ష్య సమ్భావ్య సత్కృత్య చ । అస్మాద్భర్తృ మైత్రీజ్ఞాపనాత్పరం సర్వం శ్రోతవ్యమ్। అవహితాఽప్రమత్తా సతీ శ్రోష్యత్యేవ ॥ అత్ర సీతాహనుమదుపాఖ్యానాదస్యాః పాతివ్రత్యం మేఘస్య దూతగుణసమ్పత్తిశ్చ వ్యజ్యతే । తద్గుణాస్తు రత్నాకరే । "బ్రహ్మచారీ బలీ ధీరో మాయావీ మానవర్జితః । ధీమానుదారో నిఃశఙ్కో వక్తా దూతః స్త్రియాం భవేత్ ॥" ఇతి। నను వార్తామాత్రశ్రవణాదస్యాః కో లాభ ఇత్యాశఙ్క్యార్థాన్తరముపన్యస్యతి––హే సౌమ్య సాధో! సీమన్తినీనాం వధూనామ్ । "నారీ సీమన్తినీ వధూః" ఇత్యమరః । సుహృదా సుహృన్ముఖేనోపనతః ప్రాప్తః సన్ । 'సుహృత్' పదం విప్రలమ్భశఙ్కానివారణార్థమ్ । కాన్తస్యోదన్తో వార్తా కాన్తోదన్తః । "వార్తా ప్రవృత్తిర్వృత్తాన్త ఉదన్తః స్యాత్" ఇత్యమరః ॥ సఙ్గమాత్ కాన్తసమ్పర్కాత్కిఞ్చిదూనః, ఈషదూనస్తద్వదేవానన్దకారీత్యర్థః ॥ 96 ॥

బ్రహ్మప్రకాశికావ్యాఖ్యా:– భక్తియోగస్య కిం స్వరూపమిత్యాహ–– ఇత్యాఖ్యాత ఇతి। సౌమ్య సున్దర! పవనతనయే హనూమతి ఆఖ్యాతే రామవార్తాం కథితవతి సతి । ఉత్కణ్ఠోచ్ఛ్వసిత -హృదయా పరమవిహితా శ్రోష్యతి । ఉన్ముఖీ సా మైథిలీ సీతేవ త్వాం జగన్నాథస్వరూపిణం దారుబ్రహ్మ వీక్ష్య సమ్భాష్య స్తుత్వా సఙ్కీర్త్య చ స్థితో జనోప్యేవమ్। ఇతి హేతోః సఙ్గమాద్ధేతోః సుహృదుపనతః సీమన్తినీనాం యువతీనాం కాన్తోదన్తః కాన్తస్య వార్తా । అస్మాద్భక్తియోగాత్కిఞ్చిదూన ఇతి సదృశ ఇత్యర్థః । యువతీనాం యథా యూని యూనాం చ యువతౌ యథేత్యుక్తత్వాత్ । తవ దర్శనం కీర్తనం చ త్వద్భక్తిరిత్యర్థః॥96॥

విద్యుల్లతావ్యాఖ్యా:– అథైతద్వచనానన్తరం తస్యాః ప్రవృత్తిమాహ––ఇత్యాఖ్యాత ఇత్యాది। ఇతి అనేన ప్రకారేణ నిజకర్ణరసాయనాయమానమన్నామసఙ్కీర్తనపురఃసరం కథిత ఇత్యర్థః । 'వానరోఽహం మహాభాగే దూతో రామస్య ధీమతః। రామనామాఙ్కితం చేదం పశ్య దేవ్యఙ్గులీయకమ్॥' ఇత్యాదివాదినమ్, పవనతనయం పైతృకబలావలేపతృణీకృత దుర్లఙ్ఘలఙ్కాదుర్గం స్వసమీపమాగతం హనూమన్తమ్ । మైథిలీత్యనేన, న కేవలం సీరధ్వజస్యైవ, కిన్తు మిథిలాభవానామతీతానామాగామినాం చ రాజర్షీణామతిపవిత్రేణ నిజచరిత్రేణ పావనీ అలఙ్కారభూతా చేతి ధ్వన్యతే । మైథిలీవ వీక్ష్యేత్యనేన, యథా దేవీ సీతా వాతాత్మజం హర్షవిస్మయస్నేహబహుమానవిశ్వాసోత్కణ్ఠాశబలితహృదయ -మవలోకితవతీ, తథా త్వాం మద్గేహినీతి వ్యజ్యతే । ఉపమానేన దుష్కరకార్యశక్తత్వమ్, మిత్రకార్యేష్వనిర్వేదః, బన్ధుజనానురాగః, విశుద్ధశాస్త్రోద్భాసితప్రతిభాప్రసరత్వమ్, విజితేన్ద్రియత్వం చ మేఘస్య, నిజచరిత్రనిష్కలఙ్కత్వమ్, మహాభిజనత్వమ్, స్త్రీరత్నత్వం చ నాయికాయాః ప్రకాశ్యతే । ఉన్ముఖీ ఉన్నమితవదనా । ఉత్కణ్ఠోచ్ఛ్వసితహృదయా మద్వార్తాశ్రవణౌత్సుక్యవికసితహృదయా । ఉచ్ఛ్వసితం పూర్వసఙ్కోచవిరహాదుల్లసితమ్,

